ప్రజాశక్తి

PV02C424
C
P/20

మన మెతుకుసీమ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ

మెదక్ జిల్లా

ఎం.రాజయ్య
రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి

కూడు, గూడ, మరియు గుడ్డ ప్రతి మనిషి జీవితంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. 1979 సంవత్సరంలో గూడులేని నిరుపేదలకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భవించింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం ఇళ్ళు లేని నిరుపేదలకు లక్షలాది గృహాలు నిర్మిస్తూ దేశంలోనే రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అగ్రస్థానంలో ఉంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మెదక్ జిల్లాకు 1996-97 సం॥లో వివిధ పథకాల ద్వారా 16594 గృహాలు కేటాయించనైనది. 1996-97 సం॥లో 1-14-1996 నుండి 30-6-1997 వరకు గత సంవత్సరం నందలి మిగిలి ఉన్న గృహాలు మరియు ప్రస్తుత సం॥ మంజూరుగావించిన గృహాలతో కలిపి మొత్తం 15711 గృహాలు పూర్తి కావించనైనది. గత 1996 సం॥లో పూర్తి గావించిన 6639 గృహాలతో పోలిస్తే ఈ సం॥ సాధించిన ప్రగతి 236.65 శాతం ఎక్కువ. గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది అధికారులు మరియు ప్రజానాయకులందరి కృషి ఫలితమే ఈ సం॥ సాధించిన ప్రగతికి మూల కారణం 1997-98 సం॥లో కూడా ఎక్కువ ఫలితాలు సాధించుటకుగాను నిర్విరామ కృషి జరుగుతున్నది. 1996-97 సం॥లో సాధించిన ప్రగతి ఇందు వెంట జతపర్చనైనది.

నిర్మితి కేంద్రములు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అనుబంధంగా నిర్మితి కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. పర్యావరణ సంరక్షణ, వాతావరణ సమతుల్యానికి అనువుగా కలపకు బదులుగా గృహానికి సంబంధించిన గృహ సామగ్రిని తయారు చేయడమే. ఇట్టి కేంద్రాలలో ముఖ్య ఉద్దేశం నిర్మితి కేంద్రాలలో తక్కువ ఖర్చులో ఎక్కువ నాణ్యత కలిగిన సిమెంటు ద్వారా బందరాలు, కిటికీలు, సిమెంటు ఇటుకలు మరియు పై కప్పనకు సంబంధించిన గృహ సామగ్రీ తయారు అగుచున్నది. మెదక్ జిల్లానందు ప్రస్తుతం సంగారెడ్డి, మెదక్ మరియు సిద్దిపేటనందు నిర్మితి కేంద్రాలు ఏర్పాటు చేయడమైనవి. అంతే కాకుండా పంచాయతీ సమితులందు కూడా ఇట్టి నిర్మితి కేంద్రములు ఏర్పాటుకుగాను, ఏర్పాట్లు జరుగుతున్నవి.

యునిసెఫ్ అంతర్జాతీయం ద్వారా గ్రామీణ పారిశుధ్యంపై గృహ నిర్మాణ సంస్థ ఇంజనీరింగ్ సిబ్బందికి 3 రోజులు శిక్షణ ఇవ్వనైనది. ఇట్టి శిక్షణ తరగతులు 25.9.1997 నుండి 29.9.97 వరకు సంగారెడ్డి నందలి నిర్మిత కేంద్రమున జిల్లా నందలి సుమారు 90 మంది శిక్షణ పొందినారు ఇట్టి శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా గ్రామాలలో పారిశుధ్యంపై తాపీ మేస్త్రీలకు మరియు ప్రజలకు పారిశుధ్యం యొక్క ఆవశ్యకతను మరియు తీసుకొనవలసిన జాగ్రత్తలను గూర్చి తెలియచేస్తారు. గృహ నిర్మాణ సంస్థ ద్వారా ప్రస్తుత సం॥ జన్మభూమి కార్యక్రమం నందు 4437 మరుగుదొడ్లు నిర్మించుటకు లక్ష్యంగా ఉంది. వీటి నన్నింటిని అక్టోబరు 1997 వరకు నిర్మించుటకు లక్ష్యంగా ఉంది.

రుణముల తిరిగి చెల్లింపులు గురించి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ గత 18 సంవత్సరాల నుండి మెదక్ జిల్లానందు వివిధ పథకాల యందు 1996-97 జూన్ వరకు 82,873ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ పోగా రు.38.484 కోట్ల రూ॥ రుణముగా ఇచ్చి నిర్మించడమైనది. ఇంతవరకు సంబంధిత లబ్దిదారులు రూపాయలు 0.293 కోట్లు వడ్డీతో సహా కలిపి చెల్లించి 38.324 కోట్లు అసలు ఇంకను చెల్లించవలసి యున్నారు. వీరు చెల్లించవలసిన రుణం మొత్తం హెచ్చుగా ఉండుటచే భవిష్యత్‌లో నూతన పథకాలు చేపట్టుటకు ఆర్థిక రీత్యా ప్రభుత్వానికి కష్టతరంగా ఉన్నది. అందుచేత గృహ నిర్మాణ సంస్థ లబ్దిదారులు అందరు తమతమ బకాయిలను సకాలంలో తిరిగి చెల్లించి మీతోటి గ్రామస్థులకు కూడా ఈ సంస్థ ద్వారా రుణ సౌకర్యం కలుగుటకు సహకరించగలరు. ప్రస్తుతం మా సిబ్బంది పై విషయమై మీ వద్దకు వచ్చినప్పుడు మీ బకాయిలు చెల్లించి సరైన రశీదును పొంది ఈ సంస్థకు సహకరించి మాతోటి పేద ప్రజలకు మరింత గృహవసతి కల్పించుటకు సహకరించగలరు.

జి. నారాయణ
జిల్లా మేనేజర్ (హౌసింగ్)

శ్రీ రాజీవ్‌రంజన్ మిశ్రా ఐ.ఏ.ఎస్.
జిల్లా కలెక్టర్, మెదక్ జిల్లా

PV02C424

సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజి

ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసుదగ్గర, సంగారెడ్డి, మెదక్ జిల్లా

Recognised by IMRGLTA, KARNATAKA, Approved by Medical & Health Department.
Member of ST.John Ambulence Association, Hyderabad.

స్వయం ఉపాధి, స్వదేశీ, విదేశీ ఉద్యోగావకాశాలు
గల పేరా మెడికల్ కోర్సులకు ఇండియాలో
పేరెన్నికగన్న మా సంస్థ ఆధ్వర్యంలో
మీకు చేరువలో సంగారెడ్డి పట్నంలో ఆఫర్ చేస్తున్న
ఒక ఏడాది పేరా మెడికల్ కోర్సులు

కోర్సులు	విద్యార్హత	ఫీజు వివరాలు
1. మెడికల్ లాబ్ టెక్నీషియన్	10వ తరగతి (ఉత్తీర్ణత)	రు.3,500/-
2. 'X' రే టెక్నీషియన్	"	రు.3,000/-
3. అప్టిషియన్ (ఐ.టెక్నీషియన్)	"	రు.3,000/-
4. ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్	"	రు.3,000/-
5. ఫిజియోథెరపీ అసిస్టెంట్	"	రు.6,000/-
6. డిప్లొమా ఇన్‌ఫార్మశీ (గుంటూరు)	"	రు.12,000/-

- బి.సి., ఎస్.సి., ఎస్.టి., అభ్యర్థులకు ఫీజులో రాయితీ కలదు.
- కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు సంస్థచే అప్రెంటీస్, ఉపాధి కల్పించబడును.
- అత్యాధునిక సాంకేతిక పరికరములు కలిగిన లేబరేటరీ సౌకర్యం కలదు.

అడ్మిషన్లు జరుగుచున్నవి

- అప్లికేషన్లు, ప్రాస్పెక్టసు కొరకు స్వయంగా సంప్రదించండి. లేదా రూ.50 డి.డి. లేదా ఎం.ఓ. చేసి పొందవచ్చు.

డైరెక్టర్ :
డా.కె.వి. సురేష్

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

జై జన్మభూమి

కలసి శ్రమిద్దాం ప్రగతి సాధిద్దాం

4వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మనూరు మండలం డప్పూరు తాండాలో మంచినీటి పథకం ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి

మెదక్ జిల్లాలో జన్మభూమిలో చేపట్టిన పనులు

మొత్తం మండలములు	45
నివాస ప్రాంతములు	1640
జన్మభూమిలో మంజూరి అయిన పనులు సంఖ్య.	5542
పనుల విలువ	రు.9087.40 లక్షలు
ప్రారంభించిన పనులు	4186
పనులు విలువ	రు.6839.24 లక్షలు

యింత వరకు ఖర్చుచేసిన నిధులు

పనుల సంఖ్య - 1720 విలువ - 1107.31 లక్షలు

జన్మభూమిలో చేపట్టిన వివిధ రకముల. పనులు వివరములు.

క్రమ సంఖ్య	శాఖ వివరణ	పనులు సంఖ్య.	విలువ రు. లక్షలలో
1.	నీటిపారుదల	1184	1361.85
2.	రహదారులు	1511	3699.18
3.	భవనములు	872	1587.12
4.	త్రాగునీటి పనులు.	522	505.39
5.	మురికి కాలువలు నిర్మాణము	994	1187.89
6.	మున్సిపల్ పనులు.	394	612.01
7.	ఇతరములు	65	128.50
		5542	9087.94

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతముగా అమలు చేయుటలో తోడ్పడిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్వచ్ఛంద సంస్థలకు, ప్రజానీకానికి మనసారా అభినందిస్తున్నాం. ఇకముందు నిర్వహించే జన్మభూమి కార్యక్రమములకు రెట్టింపు స్ఫూర్తితో విజయవంతముగా నిర్వహించేందుకు తోడ్పడుతారని ఆశిస్తున్నాము.

జై జన్మభూమి



రాజీవ్ రంజన్ మిశ్రా
ఐ.ఎ.ఎస్
జిల్లా కలెక్టర్, మెదక్

తెలుగు జాతికి జయం జయం
తెలుగు నేలకు శుభం శుభం

50 సంవత్సరాల స్వర్ణోత్సవాల సందర్భంగా

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు

"ప్రజాశక్తి" **మెతుకుసీమ** ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న

రైతుబిడ్డ, ఆపద్భాందవుడు, నిరాడంబరుడు

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు

రాష్ట్ర రవాణాశాఖా మాత్యులగారికి ఇవే

మా హార్ధిక శుభాకాంక్షలు

శ్రీమతి బూర విజయమల్లేష్

జడ్.పి.టి.సి., సిద్దిపేట

శ్రీ పి. మల్లేశం

జడ్.పి.టి.సి., చిన్నకోడూర్.

శ్రీ డి. మల్లయ్య

జడ్.పి.టి.సి., నంగునూరు

పురపాలక సం

శ్రీ నంది ఎల్లయ్య
పార్లమెంటు సభ్యులు, సిద్ధిపేట

భారతదేశ 50సంవత్సరాల స్వాతంత్ర్య
ప్రజాశక్తి దినపత్రిక వారు “మెతుకు
తీసుకొస్తున్న శుభ సందర్భంగా, మా

హార్థిక

పల్లె ఉప్పలయ్య గౌడ్ ఉప ఛైర్మన్

ఎం.బాలరాజ్

కనకయ్య

శ్రీమతి జె.సులోచన

పి.వెంకటయ్యగౌడ్

కె.రాజనర్స్

ఆర్.పరశురాములు

పి.వెంకటేశ్వరరావు (చిన్నా)

పి.చంద్రశేఖర్

శ్రీమతి ఎం.పద్మ

శ్రీమతి కె.రమణమ్మ



ఎం.ఇజాజ్ అఫీజ్

శ్రీమతి జె.జె.లక్ష్మి

అఫ్జల్ మొహినొద్దీన్

కో-ఆప్షన్ మెంబర్లు:- కలీటర్ రహెమాన్,

ఘం - సిద్ధిపేట

స్వర్ణోత్సవ సందర్భంగా
సీమ ప్రత్యేక సంచిక"
"పురపాలక సంఘం" వారి
శుభాకాంక్షలు

శ్రీ బాసంగారి రమేష్
మున్సిపల్ చైర్మన్, సిద్ధిపేట

శ్రీ వెంకటేశ్వరరావు
మున్సిపల్ కమిషనర్, సిద్ధిపేట

శ్రీమతి ఎస్.వెంకటమ్మ

సి.హెచ్.విద్యాసాగర్

శ్రీమతి పి.విజయ

జి.మోహన్‌లాల్

బి.శ్రీనివాస్

కె.దుర్గయ్య

షార్‌తొద్దీన్

శ్రీమతి ఎం.పెంటమ్మ

ఎస్.శివప్ప

శ్రీమతి హెచ్.జయ

శ్రీమతి బోనాల శ్రీలత

శ్రీమతి వి.రమాదేవి

తాడూరి చంద్రశేఖర్



జి.శ్రీనివాస్

బొమ్మల నాగయ్య ఖాజామెహినొద్దీన్

అభివృద్ధి పథంలో తుప్రాన్ మండల పరిషత్

మెదక్ జిల్లా



గౌ॥ శ్రీ నారాచంద్రబాబునాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి

డా॥ విజయరామారావు ఎమ్.ఎల్.ఏ.
గజ్వేల్

శ్రీ. గంగుల ఎలక్షన్‌రెడ్డి
డిసిసిబి అధ్యక్షులు

శ్రీ. గంగుల ప్రతాప్‌రెడ్డి
మండల అధ్యక్షులు తుప్రాన్

అభివృద్ధి పనులు

1. జన్మభూమి క్రింద రు. 1.25 కోట్లతో మండలంలో 76 పనులు చేపట్టడం జరిగింది.
2. రు. 40లక్షలతో ఒట్టూరు బ్రిడ్జి నిర్మాణం
3. రు. 25లక్షలతో తూప్రాన్, కిష్టాపూర్ ల మధ్య చెక్‌డ్యాం నిర్మాణం
4. ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీం క్రిందరు. 49.25 లక్షలతో మండలంలో 30 రక్షిత మంచినీటి పథకాలు
5. రు. 15 లక్షలతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం.
6. రు. 4లక్షలతో పోలీసు స్టేషన్ భవననిర్మాణం.
7. రు. 4లక్షలతో బ్యాంక్ భవన నిర్మాణం.
8. 7వ నంబర్ జాతీయ రహదారినుండి ముప్పిరెడ్డిపల్లి మీదుగా కొండాపూర్‌కు, హైవేనుండి కూచారం జీడిపల్లి గ్రామాల వరకు రు.24 లక్షలతో బి.టి.రోడ్ల నిర్మాణం.
9. రు. 3లక్షలతో డిఎస్పి కార్యాలయభవన నిర్మాణం మండలంలో విద్యాభివృద్ధికి 45 మంది ఉపాధ్యాయుల నియామకానికి కృషి.

ఎం.పి.టి.సి. సభ్యులు

1. శ్రీ గంగుల ప్రతాప్ రెడ్డి - గుండ్రెడ్డిపల్లి అధ్యక్షులు
2. శ్రీమతి బోయిని లక్ష్మి - మల్కాపూర్
3. భేమరి శంకర్ - తూప్రాన్ - 2
4. శ్రీమతి కె. లక్ష్మి - ఘనపూర్
5. భూమన్నగారి లక్ష్మి - అల్లాపూర్
6. వడ్ల భారతి - రంగాయిపల్లి
7. బలరాంగారి భారతి - మనోహరాబాద్
8. బైండ్ల సత్తయ్య - పూచారం
9. భవాని అంజయ్య - బ్రాహ్మణపల్లి
10. పి. మధుసూధన్ రెడ్డి - నాగులపల్లి
11. ఇంద్రకరణ్ సత్యనారాయణరెడ్డి - కాళ్ళకల్ (మరణించారు)
12. లక్ష్మినారాయణ - తూప్రాన్ - 2 (మరణించారు)

మనవి

రాష్ట్ర రాజధానికి సమీపంలో వున్న మెదక్ జిల్లా వివిధ మతాల, జాతుల, సంస్కృతుల సమ్మేళనం. శాతవాహనుల చరిత్రను గర్భంలో దాచుకొన్న జిల్లా ఇది. అచ్చ తెనుగులో "యయాతి చరిత్ర"ను రాసిన పొన్నగంటి తెలుగన్న ఈసీమవాడే. 1930లో ఆంధ్రజన మహాసభ మొదటి మహాసభ జరిగి ఆంధ్ర మహాసభగా రూపుదిద్దుకొన్నది ఈనేలలోనే.

నేడు జిల్లాలో కొంతభాగం పారిశ్రామికంగా అభివృద్ధి చెందగా, విస్తారమైన ప్రాంతం ఇంకా వెనకబడి వుంది. భూములు సారవంతమైనవే అయినప్పటికీ సాగునీటి వసతిలేక రైతుల పరిస్థితిలో పెద్దగా మార్పులేదు. ఆర్థిక వెనకబాటుతనాన్ని అనుసరించి సాంఘిక వెనకబాటుతనం కూడా కొనసాగుతోంది. భూస్వామ్య విధానం అంతరించలేదు. దాని దుష్ట సాంప్రదాయాలూ అంతరించలేదు. గ్రామసీమల్లో ఆకలి, అజ్ఞానం రాజ్యమేలుతోంది. బాణామతి, చేతబడుల సాకుతో హత్యాకాండ జరుగుతోంది.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో కూడా ఉపాధికి అవకాశాలు పెరగడం లేదు. ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి ఉద్యోగులు, కార్మికులను రోడ్లపైకి తోసివేయడానికి నేటి ఆర్థిక విధానాలు దోహదపడుతున్నాయి. పరిశ్రమలు సృష్టించిన కాలుష్యం, జిల్లాలోని అనేక గ్రామాలను యమకూపాలుగా మార్చేసింది. మెదక్‌జిల్లా చరిత్రతోపాటు దాని పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధిలతోపాటు జిల్లాలోని సమస్యలను, వెలుగులోకి తేవడానికి ఈ ప్రత్యేకసంచిక "మన మెతకుసీమ"లో ప్రయత్నించాం.

గతంలో మేము ప్రచురించిన 'మనవిజయవాడ', 'మనవిశాఖ', 'మన రాజధాని', 'మన చిత్తూరుజిల్లా', సింహపురి దర్శిని'వంటి సంచికలు విశేషాదరణ పొందాయి. వరంగల్, నల్గొండ, ప్రకాశం జిల్లాలపై కూడా ప్రత్యేక సంచికలు వేశాం.

అదే కోవలో 'మన మెతుకుసీమ' మీ అభిమానం చూరగొంటుందని మా విశ్వాసం. ఈ సంచిక రూపకల్పనకు సహకరించిన అధికారులు, అనధికారులు, ప్రకటన కర్తలు, వ్యాసకర్తలు, ప్రతిఒక్కరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఎడిటర్.

తేది: 26-11-1997

viii

విషయసూచిక

1. మెదక్ జిల్లా భౌగోళస్థితి 1
2. మెతుకుసీమ గర్భాన శాతవాహన చరిత్ర............................. 3
3. గ్రామనామాల్లో మెదక్ జిల్లా చరిత్ర.............. 5
4. జిల్లాలో దర్శనీయ స్థలాలు 21
5. మెదక్‌జిల్లా రతనాల హారం బి.హెచ్.ఇ.ఎల్ 25
6. అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి 29
7. పోలీసులచే 'ట్రీటెండ్' కార్యక్రమం 31
8. ఆదరణకు నోచుకోని పురాతన కట్టడాలు .. 33
9. వెలుగు రేఖలు నింపిన సోలార్ ప్లాంటులో అంధకారం.................................. 34
10. జిల్లాలో కష్టజీవులు - కార్మికోద్యమాలు 39
11 ప్రచారానికి నోచుకోని అపురూప పురావస్తుశాల 41
12. కాలుష్యపు కోరల్లో చిక్కిన మెతుకు సీమ.. 47
13. మెదక్ రైతుల చిరకాల వాంఛ సింగూరు నీరు 49
14. శంకుస్థాపన జరిగి 18 ఏళ్ళయినా పూర్తికాని హల్దీవాగు ప్రాజెక్టు.............................. 53
15. అంతర్జాతీయంగా పేరుగాంచిన మెదక్ చర్చి 54
16. బాగుపడని బీడీ కార్మికుల బతుకులు 56
17. జిల్లాలో అక్షరప్రభ కృషి 58
18. కాంట్రాక్టు కార్మికులపేర నిలువు దోపిడి ... 60
19. షూటింగ్ స్పాట్‌గా నర్సాపూర్................ 61
20. మెదక్ జిల్లా సర్పంచ్‌ల జాబితా............. 63
21. మెతుకుసీమలో వెల్లివిరిసిన సాహితీ సౌరభం 72
22. మెతుకుసీమకు వన్నెతెచ్చిన రాజయ్య 74
23. బాతిక్ చిత్రకారుడు బాలయ్య................. 76
24. శిధిలావస్థలో కిచన్నపల్లి కోనేరు............ 77
25. కుటుంబ నియంత్రణకు పెద్దపీట 77
26. శాశ్వత మంచినీటి పథకానికి కృషి......... 78
27. జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి......... 81
28. ప్రభుత్వ ఆదరణ కరువైన ఆర్ట్స్ అకాడమి ... 83
29. మెతుకుసీమ రాజధానిగా విలసిల్లిన ఆందోలు 84
30. జిల్లా పరిషత్ ఛైర్మన్లు........................... 84
31. కాలగర్భంలో కలుస్తున్న కాల సూచిక....... 85
32. జిల్లాలో వాటర్‌షెడ్ పథకాలు................... 86
33. సమస్యల వలయంలో సొసైటీలు 87
34. 'మాభూమి' నిర్మాతది ఈభూమే 87
35. ఎస్.సి.ల అభ్యున్నతికి రు.3.85 కోట్లతో కార్యాచరణ పథకం 88
36. వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందిన సిద్దిపేట . 89
37. అభివృద్ధి పథంలో ఎస్.ఎఫ్.ఐ. ఉద్యమం .. 90
38. ఇంటర్ డైలింగ్ సౌకర్యం 93
39. అభివృద్ధి పథంలో ఆందోలు...................... 93
40. సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ.. 94

41. మూగజీవుల రక్షణ నిలయం 95
42. అభివృద్ధి దిశలో ఉన్న సంఘం 96
43. జోగిపేటలో వెలుగులు నింపిన స్కోర్ 98
44. డి.ఆర్.డి.ఏ. ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు 98
45. పారిశ్రామిక ప్రాంతాల్లో పలు మార్పులు 99
46. దినదినాభివృద్ధి చెందుతున్న వ్యవసాయ మార్కెట్ 99
47. ఒకే ఆవరణలో మందిర్ - మసీద్ 100
48. బలహీనవర్గాలకు గూడు నిస్తున్న గృహనిర్మాణ సంస్థ 101
49. విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్......... 101
50. ఒకనాడు రాజవీడు నేడు మెదక్ 102
51. అంతరించని అంధ విశ్వాసాలు 103
52. నిర్లక్ష్యానికి సాక్ష్యం మెదక్ స్టేడియం 103
53. కాగితాలకే పరిమితం అప్పన్నపేట రైలు మార్గం 104
54. ఉత్తమ విద్యనందిస్తున్న హత్నూర్ విద్యా సంస్థలు 105
55. విధుల నిర్వహణలో గ్రామీణ మహిళల చైతన్యం 106
56. అంతరించిపోతున్న జానపద కళారూపాలు 108
57. జిల్లా జడ్జీలు 110
58. ఉత్తమ రైతు 111
59. పెరుగుతున్న బోర్లు, భారమవుతున్న సేద్యం 112
60. అమలుకు నోచుకోని పారిశ్రామికవాద ప్రతిపాదన 115
61. గ్రామీణ యువకులకు తోడ్పాటు మా ప్రధాన బాధ్యత 116
62. జన్మభూమి జయప్రదం చేశాం 116
63. వ్యవసాయ కార్మికుల దుర్భర జీవితాలు . 117
64. ప్రగతి పథంలో పాదం శెట్టి గ్రామపంచాయతీ 118
65. శాస్త్రీయ పరిజ్ఞానం లేక రైతులు నష్టపోయారు 119
66. సైనిక వ్యూహంతో నిర్మించిన గుడి 119
67. జిల్లాలలో అభివృద్ధి పనులు 119
68. పంచాయతీ సభ్యుల హక్కులు, విధులు 120
69. సహకార సంఘాల ఏర్పాటు, నిర్వహణ 122
70. సర్పంచుల పదవీచ్యుతి విధానం 124
71. పంచాయతీ సమావేశ నిర్వహణ ఎలా . 125
72. ఓపెన్‌స్కూళ్ల ద్వారా సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తాం 126
73. గ్రామ సేవకులు స్థితిగతులు 127
74. ఇరవైపదేళ్ళు పూర్తి చేసుకున్న ఇక్రిసాట్ 129
75. ప్రముఖుల ఫోన్ నెంబర్లు 130
76. గ్రామపంచాయతీ సమావేశాలు పిలిచే విధానం 140

చట్ట సభల ప్రతినిధులు

శ్రీ కల్వకుంట చంద్రశేఖర్‌రావు
రాష్ట్ర రవాణా శాఖామంత్రి

శ్రీ మల్యాల రాజయ్య
రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి



శ్రీ నంది ఎల్లయ్య
పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట



శ్రీ ఎం.బాగారెడ్డి
పార్లమెంట్ సభ్యులు, మెదక్

శ్రీ సోలిపేట రాంచంద్రారెడ్డి
రాజ్యసభ సభ్యులు



శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి
శాసనసభ్యులు, నర్సాపూర్



శ్రీ కరణం రాంచంద్రారావు
శాసనసభ్యులు, మెదక్



శ్రీ సిహెచ్. ముత్యంరెడ్డి
శాసనసభ్యులు, దొమ్మాట

శ్రీ కె.సదాశివరెడ్డి
శాసనసభ్యులు, సంగారెడ్డి

శ్రీ చెంగల్ బాగన్న
శాసనసభ్యులు, జహీరాబాద్

డాక్టర్ విజయరామారావు
శాసనసభ్యులు, గజ్వేల్

శ్రీ దేవర వాసుదేవరావు
శాసనసభ్యులు, రామాయంపేట



శ్రీ ఎం.విజయపాల్‌రెడ్డి
శాసనసభ్యులు, నారాయణఖేడ్

మెదక్ జిల్లా భౌగోళికస్థితి

మెదక్ పట్నం వలన ఈ జిల్లాకు మెదక్ అని పేరు వచ్చింది. అయితే జిల్లా ప్రధాన కేంద్రం సంగారెడ్డి. మెదక్‌ను పూర్వం మెతుకు దుర్గం అని పిలిచేవారు. కాలక్రమేణా ఇది మెతుకుగా మారింది. దీనికి కారణం ఇక్కడ బియ్యం అధికంగా పండటమే.

ఈ జిల్లా 17028-189019 ఉత్తర అక్షాంశ రేఖలకు, 78028-79010 తూర్పు దీర్ఘాంశ రేఖలకు మధ్య వున్నది. ఉత్తరాన కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు, దక్షిణాన హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు, తూర్పున వరంగల్, నల్గొండ జిల్లాలు, పశ్చిమాన కర్నాటక రాష్ట్రం ఉన్నాయి. దీని వైశాల్యం 9,699 చ.కి.మీలు. ఇది రాష్ట్ర వైశాల్యంలో 3.53 శాతం. జిల్లా జనాభా రాష్ట్ర జనాభాలో 3.41 శాతం వుంటుంది.

జిల్లా వివిధ పర్వతశ్రేణులు, చిన్న చిన్న కొండలతో నిండివుంది. ఒక పర్వత శ్రేణి ఉత్తరానవున్న రామాయంపేట నుండి నిజామాబాద్ జిల్లా దక్షిణభాగం వరకు విస్తరించి మళ్ళీ దక్షిణానికి తిరిగి మెదక్ జిల్లాలో ప్రవేశిస్తుంది. మరో పర్వతశ్రేణి వాయువ్యదిశ నుండి తూర్పువైపుకు విస్తరించి వుంది. మెదక్ కోట ఈ పర్వతశ్రేణిలోనే ఉన్న ఒక పర్వతపు పైభాగాన వుంది. ఇది మెదక్ పట్టణానికి పశ్చిమంగా ఉంది.

వేసవి చాలా వేడిగా వుంటుంది. వాతావరణం మామూలుగా పొడిగా వుంటుంది. జిల్లాకు నైఋతి ఋతుపవనాల ద్వారా వర్షం ఎక్కువగా కురుస్తుంది. మార్చి నుండి మే నెలవరకూ వేసవి కాలం, జూన్ నుండి సెప్టెంబర్ వరకు వర్షాకాలం, అక్టోబర్-నవంబర్ నెలలు వర్షాలు కాలం, డిసెంబరు నుండి ఫిబ్రవరి వరకు చలికాలం వుంటాయి. .

జిల్లాలో దక్షిణం నుండి ఉత్తరంవైపుకు పోయినకొద్దీ వర్షపాతం ఎక్కువవుతూ వుంటుంది. మామూలుగా జిల్లాలో సాలుకు 959 మి.మీ.ల వర్షం పడుతుంది. దీనిలో నైఋతి పవనాల వలన 810 మి.మీ.లు, ఈశాన్య ఋతుపవనాల వలన 89 మి.మీ.లు, వేసవిలో 52 మి.మీ.లు, శీతాకాలంలో 8 మి.మీ.ల వర్షపాతం వుంటుంది.

జిల్లాలో మంజీరానది ముఖ్యమైనది. ఇది గోదావరికి ఉపనది. ఈ నది బీదర్ జిల్లాలోని పటోడా పీఠభూమి ప్రాంతంలో పుట్టి ఉస్మానాబాద్, బీదర్ జిల్లాలోప్రయాణం చేసి ఈ శాన్య దిక్కునుండి మెదక్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఇది జిల్లాలో పశ్చిమ, వాయువ్యప్రాంతాల్లో వున్న నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి, నర్సాపూర్ తాలూకాల్లో 96 కి.మీ.ల పాటు ప్రయాణం చేస్తుంది.

మంజీరుకు మరో ఉపనది పేరు హల్దివాగు. దీనిని పసుపు ఏరు అని కూడా పిలుస్తారు. ఇది జిల్లాలో ఉత్తర దిశ నుండి ప్రవేశించి మెదక్ పట్టణంలో ప్రవహిస్తుంది.

జిల్లాలో కుడ్లేరు అనే వాగు కూడా ముఖ్యమైనది.

ఖనిజసంపద

జిల్లాలో క్వార్ట్జ్ తెల్లబంకమన్ను అధికంగా లభిస్తుంది. గాజు పరిశ్రమలో ఉపయోగించే క్వార్ట్జ్ ను కూడా ఇక్కడ కొన్ని ప్రత్యేక ఖనిజ క్షేత్రాల నుండి సంగ్రహిస్తారు. తక్కువ లోతులో ఈ ఖనిజం లభించే క్షేత్రాలు ముఖ్యంగా మూడు వున్నాయి. శంకరపల్లికి నైరుతి దిశగా మూడు కిలో మీటర్ల దూరంలో ఒకటి, ఈ శంకరపల్లికె తూర్పుగా ఆరు కి.మీ. దూరంలో మరొక గని, పాపన్నపేట దగ్గర మరో గని వున్నాయి. ఇవన్నీ జోగిపేట తాలూకాలోని అందోల్‌లో ఉన్నాయి. ఇక్కడ లభించిన క్వార్ట్జ్ గాజు పరిశ్రమలో ఉపయోగిస్తారు. గనులు, భూగర్భశాస్త్ర శాఖవారు 1958లో ఇక్కడ వున్న నిల్వలను అంచనా కట్టే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో నర్సాపూర్‌కు దక్షిణ, తూర్పుభాగాల్లో అత్యధిక నిల్వలు ఉన్నట్లు నిర్ణయించారు. మొదటి క్షేత్రంలో 8,39,310 మెట్రిక్ టన్నులు, రెండవ క్షేత్రంలో 74,740 మెట్రిక్ టన్నుల మేలురకం క్వార్ట్జ్ నిల్వలు ఉన్నట్లు నిర్ణయించారు. ఈ క్షేత్రాలు హైదరాబాద్‌కు ఉత్తరంగా 51 కి.మీ.ల దూరంలో వున్నాయి. ఇక్కడ మేలురకం క్వార్ట్జ్ లభించే అవకాశం ఉన్నప్పటికీ దీనిని రవాణా చేయడానికి అత్యధికంగా ఖర్చయ్యే అవకాశం ఉన్నందు వల్ల వ్యాపార సరళిలో ఈ ఖనిజాన్ని ఉత్పత్తి చేయడానికి కొంత సంకోచిస్తున్నారు. అందోల్‌లో ఉన్న క్షేత్రంలో 5,55,000 మెట్రిక్ టన్నుల న్విలలు ఉన్నట్లు అంచనా వేసినప్పటికీ ఇక్కడ కూడా వ్యాపారసరళిలో ఉత్పత్తి ప్రారంభించడానికి పైన చెప్పిన కారణమే అడ్డుగా నిలుస్తుంది. ఇక్కడవున్న క్షేత్రం హైదరాబాద్‌కు 94 కి.మీ.ల దూరంలో వుంది. జిల్లాలో 1980-90 సంవత్సరాలో 9,413 టన్నుల క్వార్ట్జ్‌ను వెలికి తీశారు.

షైకాపూర్ గ్రామానికి నైరుతి దిశగా రెండు కిలోమీటర్ల దూరంలో తెల్లబంకమట్టి నిల్వలు ఉన్నాయి. ఈ ప్రాంతం జహీరాబాద్ రైల్వేస్టేషన్‌కు దక్షిణంగా 10 కి.మీ.ల దూరంలో ఉంది. ఇక్కడ చెప్పుకోదగ్గ బంకమట్టి నిల్వలు వున్నాయి. అయితే ఈ మట్టికి కరిగిపోయే గుణం వుంది. దీనిని కాల్చినప్పుడు తెలుపుతో కూడిన పసుపుపచ్చరంగుకు మారుతుంది. దీనిని 14000సెంట్రీగ్రేడ్ వరకు వేడిచేస్తే గాజుగా మారుతుంది. ఇక్కడి బంకమన్నుతో తయారు చేసిన వస్తువులు చాలా గట్టిగా వుంటాయి.

జిల్లాలోని అడవుల విస్తీర్ణం 97,092 హెక్టార్లు. ఇది జిల్లా వైశాల్యంలో 10 శాతం. ఈ అడవులలో మంచిటేకు లభ్యమవుతుంది.

మెదక్ జిల్లా చిత్రపటం



మెతుకుసీమ గర్భాన శాతవాహన చరిత్ర

నేటి మెదక్ ప్రాంతం ఒకప్పుడు కాకతీయ మహాసామ్రాజ్యంలో భాగంగా వుండేది. అయితే రాష్ట్ర కూటులు, దేవగిరి యాదవులు, ద్వారసముద్రపు హోయసలులు ఈ ప్రాంతంపై వరుసగా ఆధిపత్యం వహించి పతనం చెందిన తర్వాతనే ఈ ప్రాంతం కాకతీయుల వశమైంది. మెదక్ పట్టణానికి పడమరగా శిథిలమైన వున్న కోట కాకతీయ సామ్రాజ్య చివరి పాలకుడైన ప్రతాపరుద్రుడు కట్టించినదని రూఢిగా తెలుస్తోంది. అయితే 16వ శతాబ్దిలో ముస్లిం రాజులు ఈ కోటను మరలా నిర్మించి ఉండవచ్చని, ప్రస్తుతం మిగిలివున్న కోట భాగం అదేనని చరిత్రకారుల విశ్వాసం. సంగారెడ్డి తాలూకాలో గల పటాన్ చెరువులో జైనమతం ఉచ్ఛస్థితినందుకొన్న 7-8 శతాబ్దాలలో ఆ మతానికి కేంద్రంగా విలసిల్లినట్లు త్రవ్వకాల వల్ల తెలుస్తోంది. జైనమతం అంతరించి శైవ, వైష్ణవ మతాలు ఆదరించబడిన కాకతీయుల కాలపు బ్రాహ్మణ మందిరాలు కూడా ఇక్కడ బయల్పడ్డాయి. ఇందువల్ల కూడా ఈ జిల్లా ప్రాంతం కాకతీయ సామ్రాజ్యంలో అంతర్భాగమని చెప్పవచ్చు. ఓరుగల్లు సామ్రాజ్య పతనానంతరం జిల్లా చరిత్ర కొంతవరకు తెలుస్తోంది.

సంగారెడ్డి తాలూకాలో వున్న కొండాపురం వద్ద 1941లో జరిగిన పురాతత్వ శాఖవారి త్రవ్వకాలలో బయల్పడిన అనేక ఆధారాలను బట్టి కొండాపురం శాతవాహన రాజుల కేంద్రంగా విలసిల్లినట్లు తెలుస్తోంది.

ప్రముఖ శాతవాహన రాజులైన గౌతమీపుత్ర శాతకర్ణి, రెండవ వాసిష్ఠీపుత్ర పులమావుల కాలం నాటి చైత్యమంటపాలు, స్థూపాలు, గోపురాలు త్రవ్వకాలలో బయల్పడ్డాయి. ఈ కొండాపురాన్ని దక్షిణాపథ తక్షశిలగా చరిత్రకారులు ప్రశంసిస్తున్నారు. త్రవ్వకాలలో లభ్యమైన రోమను నాణెములను బట్టి క్రీస్తుపూర్వం నుండే ఆంధ్రులకు రోమనులతో వర్తక వాణిజ్య సంబంధాలుండేవని వూహించవచ్చు.

అందోలు తాలూకా 15వ శతాబ్ది ఆరంభం నుండి 18వ శతాబ్దంలో నిజాం వంశం స్థాపించే వరకు రెడ్డిరాజుల సంస్థానంగా ఉన్నట్లు "మెదక్ సంస్థానాధీశ్వర చరిత్ర" వల్ల బోధపడుతున్నది. రెడ్డిరాజులకు మూలపురుషుడైన రామినీయుడు క్రీ.శ.1485 వరకు కల్పగూరు రాజధానిగాను, అతని తర్వాత ముసాలారెడ్డి అందోలు రాజధానిగాను, ఆ తర్వాత రాజా నరసింహారెడ్డి రాజధానిని 1610లో రాచవీడు (నేటి మెదక్ పట్టణం)కు మార్చి ఈ ప్రాంతాన్ని పరిపాలించినట్లు తెలుస్తున్నది. సంగారెడ్డి, కంది, నంది, వెంకటాపురం గ్రామాల్లో కనిపించే దేవాలయాలు రెడ్డిరాజులకాలపు రామినీయుడు వంశపురాణి మణిశంకరమ్మ కాలంలో నిర్మించినవేనని భావిస్తున్నారు. రెడ్డిరాజుల సంస్థానంలో రాజభక్తి గలిగిన 'సిద్ధిక్' సేనాధిపతులుండేవారని, వారి పేరుననే సిద్ధిపేట ఏర్పడినట్లు స్థానికుల నమ్మకం.

అల్లా ఉద్దీన్ ఖిల్జీ సేనా నాయకుడగు మాలిక్ కాఫర్ 1309లో దక్షిణాపథంపై దండయాత్రలు చేసి విజయ పరంపరలు సాధించిన దశలో మెదక్ జిల్లా కూడా అతని స్వాధీనమైంది. తర్వాత బహమనీ రాజ్యాధిపత్యంలో ఉండి, అనంతరం గోలుకొండ కుతుబ్‌షాహీల వశమైంది. గోలుకొండ రాజ్యపతనానంతరం మొగల్ రాజ్యంలో భాగమై, 18వ శతాబ్దంలో నిజాం రాజ్య భాగమైంది. గోలుకొండ సుల్తానులు మెదక్‌కు గుల్షనాబాద్ అనే పేరు పెట్టగా, నిజాం దాన్ని మెదక్‌గా మార్చాడు. మెదక్ పదం మెతుకు అనే పదానికి రూపాంతరం. తెలంగాణా జిల్లాలలోకెల్లా ఈ మండలంలో వరి ఎక్కువగా పండుతుండటం వల్ల ఈ పేరు వచ్చివుండవచ్చు. 1948లో నిజాం సంస్థానం రద్దుగావడంతో మిగిలిన తెలంగాణా జిల్లాలతోపాటు హైదరాబాద్ రాష్ట్రంలో అంతర్భాగమై, 1956లో ఆంధ్రప్రదేశ్‌లో ఒక జిల్లాగా ఏర్పడింది.

1905కు పూర్వం ఈ జిల్లాలో మెదక్, రామాయణ్‌పేట, కల్పగూరు, అందోలు, టేకుమల్ల తాలూకాలు, కొన్ని జాగీరు ప్రాంతాలు ఉండేవి. 1905లో జిల్లాల పునర్నిర్మాణంలో కొన్ని మార్పులు జరిగి సిద్ధిపేట, భగత్, కల్పగూరు (సంగారెడ్డి), అందోలు, మెదక్ తాలూకాలు ఏర్పడ్డాయి.

1956 నవంబరులో జరిగిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో వికారాబాద్ తాలూకా, సంగారెడ్డి తాలూకాలోని 11 గ్రామాలు హైదరాబాద్ జిల్లాకు, నవరగాం నిజామాబాద్ జిల్లాకు బదిలీ చేసి, బీదరు జిల్లా నుండి నారాయణఖేడ్ తాలూకా, జహీరాబాద్ తాలూకాలోని జహీరాబాద్-కోహీర్, ఝురాసంఘం ఫిర్కాలు, బీదరు తాలూకాలోని న్యాలకల్లు (నాయల్కి) ఫిర్కాలు జహీరాబాద్ తాలూకాగా చేసి ఈ జిల్లాలో కలిపారు. వరంగల్ జిల్లాలో జనగాం తాలూకా నుండి తీగల్ నరసాపురం గ్రామం కూడా ఈ జిల్లాలో చేర్చబడింది. 1961-71 మధ్య కాలంలో హైదరాబాదు జిల్లా వికారాబాద్ తాలూకాకు చెందిన రెండు గ్రామాలు, నిజామాబాద్ జిల్లాలో బాన్సువాడ తాలూకాకు చెందిన మూడు గ్రామాలు ఈ జిల్లాకు చేర్చబడ్డాయి.

జిల్లా ఆవిర్భావం

ఈ జిల్లాలోని వివిధ భాగాలు చరిత్రలోని వివిధ సమయాల్లో వివిధ రాజవంశాల పరిపాలన క్రింద వున్నాయి. ఈ రాజవంశాలలో ముఖ్యంగా శాతవాహనులు, బాదామి, చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కాకతీయులు, బహమనీలు, బరిద్‌షాహీలు, కుతుబ్‌షాహీలు, మొగలులు, అసఫ్‌షాహీల వంశాలు పేర్కొనదగినవి. 1910లో ఈ జిల్లాలో ఆరు తాలూకాలు ఉండేవి. అవి మెదక్, రామాయణ్‌పేట, భగత్, కల్పగూర్, అందోల్, టేకుమల్ల. ఇవిగాక జిల్లాలో మరికొన్ని జాగీర్లు ఉండేవి. 1905లో టేకుమల్లను అందోల్‌లోను, రామాయణ్‌పేటకు చెందిన కొంత భాగాన్ని కామారెడ్డి తాలూకాలోను, మిగిలిన భాగాన్ని నిజామాబాద్ జిల్లాలోను విలీనం

చేశారు. అదే సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం తాలూకాను, కరీంనగర్ జిల్లాలో సిద్ధిపేట తాలూకాను ఈ జిల్లా తన సొంతం చేసుకొంది. ఇబ్రహీంపట్నం తాలూకాను భగత్‌కు కలిపారు. దీనితో 1905 నాటికి ఈ జిల్లాలో ఐదు తాలూకాలు మాత్రమే వున్నాయి. అవి మెదక్, సిద్ధిపేట, భగత్, కల్పగూరు, అందోల్. ఈ శతాబ్దపు రెండవ దశాబ్దంలో హుత్నూరు, దౌల్తాబాద్ జాగీర్లను కలిపి వికారాబాద్ జిల్లాను ఏర్పరిచారు. తరువాత 1931లో భగత్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడేవరకు జిల్లాలో పెద్ద మార్పులేమీ జరగలేదు. అదే దశాబ్దంలో మెదక్ జిల్లా నిజామాబాద్ జిల్లా నుండి ఎల్లారెడ్డి తాలూకాను తీసుకొంది. ఆ తరువాత 1941-50 మధ్య కాలంలో సర్ఫ్-ఏ-ఖాన్, ఆత్రాఫ్ ఏ బల్దా, భగత్ జిల్లాలను రద్దు చేసి హైదరాబాద్ జిల్లా ఏర్పరిచారు. ఇది 1948లో జరిగింది. 1950లో జాగీర్లను రద్దు చేయడంతో నర్సాపూర్, గజ్వేల్, పరగణాలు నర్సాపూర్, గజ్వేల్‌లను ప్రధాన కేంద్రాలుగా చేసుకొని తాలూకాలుగా ఏర్పడ్డాయి. 1954లో వరంగల్ జిల్లాలోని జనగాం తాలూకా నుండి బదిలీ చేయబడిన తీగలనర్సాపురంను గజ్వేల్ తనలో కలుపుకుంది. 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు ఈ జిల్లాకు నారాయణఖేడ్ తాలూకాను జహీరాబాద్‌కు సంబంధించి 1,949 చ.కి.మీ.ల వైశాల్యాన్ని బదిలీ చేశారు. అయితే అప్పుడు వికారాబాద్ తాలూకాను హైదరాబాద్‌కు బదిలీ చేశారు. అంతేగాక నారాయణఖేడ్ తాలూకాలోని సవరగాంను నిజామాబాద్ జిల్లాలో మద్నూర్ స్వతంత్ర సబ్ తాలూకాకు బదిలీ చేశారు. మళ్ళీ 1958లో ఈ జిల్లా 100 చ.కి.మీ.ల విస్తీర్ణంలో వున్న సంగారెడ్డి తాలూకాలోని పది గ్రామాలను, హైదరాబాద్ జిల్లాలోని చేవెళ్ళ తాలూకాకు కోల్పోయింది. ఆ తరువాత 1962లో సంగారెడ్డి తాలూకాలోని రామచంద్రాపురంను భారత్ భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమను ప్రారంభించడంవలన హైదరాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. ఆతరువాత ఇప్పటివరకూ జిల్లాస్వరూపంలో ఎట్టిమార్పులూ జరగలేదు.

గ్రామాలు-పట్టణాలు

జిల్లాలో మొత్తం 1265 గ్రామాలు ఉన్నాయి, 809 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లా ప్రధాన కేంద్రం సంగారెడ్డి. సంగారెడ్డి తాలూకాయే గాక రెవెన్యూ డివిజన్ కూడా. ఇది హైదరాబాద్ నుండి 59 కి.మీ.ల దూరంలో ఉంది. సంగారెడ్డిపట్నం చుట్టూ ఒక గోడ వుంటుంది. జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు వున్నాయి. అవి సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట.

నియోజకవర్గాలు:

జిల్లాలో రెండు లోక్‌సభ నియోజకవర్గాలు వున్నాయి. అవి మెదక్, సిద్ధిపేట (షెడ్యూల్డు కులాలకు ప్రత్యేకించబడింది.) 10 అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నాయి. వీటిలో గజ్వేల్, అందోల్ నియోజకవర్గాలు షెడ్యూల్డు కులాల వారికి కేటాయించబడ్డాయి. మిగిలినవి సిద్ధిపేట, దొమ్మాట, నర్సాపూర్, జహీరాబాద్, నారాయణఖేడ్, రామాయంపేట్, సంగారెడ్డి, మెదక్.

రెండు సంవత్సరాల కాలంలో అభివృద్ధి పథంలో

గవ్వలపల్లి గ్రామ పంచాయతీ

చిన్నశంకరంపేట మండలం-మెదక్ జిల్లా

డి. వాసుదేవరావు
ఎం.ఎల్.ఎ.

ఎ.కె. గంగాధర్‌రావు
డి.సి.ఎం.ఎస్. ఛైర్మన్



ఒగడం బాగయ్య, గ్రామ సర్పంచ్

ప్రతిపాదనలు
మురికి కాలువల మరమ్మతుకు రు.లక్ష (జన్మభూమిలలో)
రు.లక్షలతో మెయిన్ రోడ్డు
'అగ్రహారం' కాలనీ పాఠశాల ప్రహరీగోడకు రు.50 వేలు మంజూరుకై.
25 గృహాలకు ఎస్.టి.లకు నిర్మించాలని ప్రతిపాదన.

రెండు సంవత్సరాల పాలనలో

జన్మభూమి కార్యక్రమంలో రు.1.20 వేలతో గవ్వలపల్లి తాండా నుండి కొండపూర్‌కు రోడ్డు నిర్మాణం.
ఎస్.సి. కాలనీ నుండి జడ్.పి. రోడ్‌కు లింకురోడ్డు.
50 వేలతో శ్రమదానం కింద బి.సి., ఎస్.సి. కాలనీల్లో పి.డబ్ల్యు.డి. పైపు లైనుల ఎక్స్‌టెన్షన్.
రు.70 వేలతో అంగన్‌వాడీ బోధనా భవనం.
జె.ఆర్.వై. నిధులు రు.50 వేలతో మురికి కాలువల నిర్మాణం.
జె.ఆర్.వై. నిధుల నుండి గవ్వలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల 'అగ్రహారం' కాలనీలో మంచినీటి పథకానికైరు.30 వేల ఖర్చు.
75 కొత్త రేషన్ కార్డులు మంజూరు.
రు.4 లక్షలతో ఎస్.సి.లకు31 ఇళ్ళు నిర్మాణం.
'అగ్రహారం' కాలనీలో బి.సి.లకు రు.1.20 వేలతో 11 గృహాల నిర్మాణం.

డైరెక్టర్స్	డైరెక్టర్స్
శ్రీమతి కె. సుగుణ	శ్రీ పి. సిద్ధిరాములు
శ్రీమతి డి. దేవమ్మ	శ్రీ పి. రాములు
శ్రీ భూపాల రాములు	శ్రీ ఎం. బాలయ్య

శ్రీమతి ఎస్. కొమురమ్మ ఉపసర్పంచ్

గ్రామనామాల్లో మెదక్‌జిల్లా చరిత్ర

మెదక్ జిల్లా గ్రాము నామాల్లోని వ్యక్తి, కుటుంబ, వంశనామాల్ని బట్టి, కొందరు సుప్రసిద్ధ వ్యక్తుల పేర్లను బట్టి, వారి ప్రభావం తెలుస్తుంది. పాలకుల, రాజోద్యోగుల, వీరుల నామాలు ఈ గ్రామ నామాల్లో చోటు చేసుకున్నాయి. ఈజిల్లాలో వ్యక్తి నిర్దేశక నామాలు (790) ఉన్నాయి. గ్రామ నామాల్ని బట్టి నిజమైన చరిత్ర తెలుసుకోవడం కష్టసాధ్యం. కొన్నిచోట్ల లోక నిరుక్తివల్ల, శాసనాధారాలు, కైఫియత్తులు మొదలైన వాటి సహాయంతో కొంతవరకు చరిత్రను నిర్ణయించే వీలుంటుంది. కాని ఈ సామగ్రి చాలా తక్కువగా వున్నప్పుడు ఖచ్చితమైన చరిత్రను తెలుసుకోలేము. అయినప్పటికీ చారిత్రక, భాషా సంస్కృతుల అవగాహనతోను, నైసర్గికాది ప్రత్యక్ష సాక్ష్యాధారాలతోను గ్రామనామాల్ని చక్కని వ్యుత్పత్తితో విశ్లేషించడం ద్వారా స్థానిక చరిత్రను ఏ కొంతైనా తెలుసుకోవడానికి ఎంతో వీలుంటుంది. ఈ వ్యాసంలో అలాంటి ప్రయత్నమే జరిగింది.

రాజుల-రాణుల పేర్లతో ఏర్పడిన గ్రామాలు

శంకరంపేట	-శంకరమ్మ. పేట
రంగంపేట	-రంగమ్మ. పేట
రామాయంపేట	-రామాయమ్మ. పేట
సదాశివపేట	-సదాశివ(రెడ్డి). పేట
అల్లాదుర్గం	-అల్లమచౌదరి. పేట
నార్సాపూర్	-నర్సింహ్మ. రెడ్డి

నార్సాఖేడ్- నర్సింహ్మ రెడ్డి నార్సింగి

మహమ్మదీయ పాలకుల ప్రభావంతో ఏర్పడిన గ్రామనామాలు (303) ఉన్నాయి. ఔరంగానగర్, ఔరంగాబాద్, నిజాంపేట, నవాబ్‌పేట, ఇబ్రహీంనగర్, బీబీపేట మొదలైనవి. ఆధారాలు లభ్యమైనంత వరకుకొన్ని గ్రామ నామాల చరిత్రను ఇక్కడ ఇవ్వడం జరిగింది.

"మెదక్-లేక-మెతుకు"

దీనికి 'పులాక రాష్ట్ర' మని పేరు. ఇక్కడ సన్నని వరిధాన్యాన్ని పెద్దఎత్తున పండించడం వల్ల దీనికి అన్న సమృద్ధిని బట్టి 'మెతుకు సీమ' అనే పేరు కలిగి 'త' కారం ఉచ్చారణలో 'సారళ్యాన్ని పొంది 'మెదుకు' మెదక్‌గా మారింది. బహమనీ రాజుల ఏలుబడికి ముందు

అభివృద్ధి పథంలో ఉప్పర్‌పల్లి
చేగుంట మండలం-మెదక్ జిల్లా

శ్రీ నారా చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి

దేవర వాసుదేవరావు, రామాయంపేట శాసనసభ్యులు

ఆకారం బాపిరాజు
ఎం.పి.టి.సి.

- ఉప్పర్‌పల్లిలో రు.2 లక్షల 10 వేలతో పాఠశాల భవన నిర్మాణం.
- గోవిందరావుపూర్ నుండి ఉప్పర్‌పల్లికి రు.50 వేలతో రోడ్డు నిర్మాణం.
- రు.30 వేలతో చేతి పంపు ఏర్పాటు
- 50 శాతం శ్రమదానం కింద గ్రామంలోని మెయిన్ రోడ్డు నిర్మాణం.
- వెనుకబడిన తరగతులకు 1.92 వేలతో 16 గృహాలు మంజూరు.
- రు.3.5 లక్షలతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదన
- గోవిందరావు పూర్ నుండి ఉప్పర్‌పల్లికి రు.3 లక్షలతో మెటల్ రోడ్డు.

ఇది 'సదాపూర్ మెదక్'గా పిలువబడేది. గోల్కొండ రాజుల కాలంలో ఇది 'గుల్షనాబాద్'గా పునర్నామీకరణాన్ని పొందింది. తర్వాత నిజాంలు దీన్ని మెతుకు దుర్గంగా మలచుకున్నారు. క్రీ.శ. 12-13 శతాబ్దాల్లో మెతుకు దుర్గం ముఖ్యాంతర్భాగం నిర్మించబడింది. ఇది అత్యంత ప్రాచీనమైన నగరం. శాతవాహనుల కాలం నుంచీ ఇది చాలా రాజకీయ ఒత్తిడులకు లోనైంది. ఇక్కడి చర్చి ఆసియా ఖండంలోనే ద్వితీయ స్థానాన్ని ఆక్రమించింది. నిజాం నవాబు 'మూసారైమండ్' అనే ఫ్రెంచి నాయకునికి మెదక్‌తోపాటు మరికొన్ని స్థలాలను సైనిక స్థావరాల కోసం ఇచ్చాడు. దానికి బదులుగా ఫ్రెంచి వారు నిజాంకు సంవత్సరానికి లక్ష టంకాలు కప్పంగా చెల్లించేవారు. ఈ ఒప్పందం రైమండ్ బ్రతికినంతకాలం సాగింది. ఆ కాలంలోనే ఇక్కడ చర్చి నిర్మించబడినది. దీనికి సౌత్ ఇండియన్ చర్చి అని పేరు.

నార్సింగి

ధర్మ ప్రభువుగా పేరొంది అపర శిబి బిరుదాంచితుడైన 'నర్సింహ్మారెడ్డి' పేరుతో 'నార్సింగి' (ఆరోపాలు 2 ఉన్నాయి) మొదలైన గ్రామాలు వెలిశాయి. ఇతని పేరుతో ఉన్న గ్రామాలు (8). నార్సింగిగా పిలువబడుతున్న 'నార్సింపేట' అనే గ్రామాన్ని ఇతడి భార్య నిర్మించింది.

ఇతడు పాపన్నపేట సంస్థానాధీశ్వరుడు.

లింగంపల్లె

నర్సింహ్మారెడ్డి పట్ట మహిషి అయిన రాణి "లింగాంబ" (1680-1692) తన పేరు మీద ఈ గ్రామాన్ని 'బిలాల్‌పురం' నార్సింపేట మొదలైన గ్రామాల్ని నిర్మించిందట. ఈమె కాలంలోనే "సిద్ది బిలాలుడు" 300 గ్రామాలకు కోటలను నిర్మించాడట.

కృష్ణాపురం

రాణి లింగాయమ్మ దత్త పుత్రుడిగా మాచిరెడ్డి వంశస్థుడైన "కృష్ణారెడ్డి"ని పెంచుకొంది. ఇతడు తన పేర "కృష్ణాపురం" అనే గ్రామాన్ని నిర్మించి బ్రాహ్మణులకు అగ్రహారంగా దానం ఇచ్చాడు. ఈ గ్రామం మెదక్ సమీపంలో 'పసుపేరు' తీరంలో ఉంది. ఇతడు తన వివాహ సందర్భంలో భువనగిరికి దగ్గరలో ఉన్న 'అమ్మనబోలు' మొదలైన గ్రామాలను అరణంగా పొందాడు.

రామాయంపేట

కృష్ణారెడ్డి పట్ట మహిషి అయిన "రామాయమ్మ" (క్రీ.శ. 1700-1705) తన పేరుతో "రామాయమ్మ పేట" అనే గ్రామాన్ని నిర్మించింది. ఈమె తన పరిపాలనా కాలంలో "సిరిపురం" మొదలైన గ్రామాలను నూతనంగా ఆర్జించింది. ఈమె తన చెల్లెలి కుమారుడైన 'బెల్లమరెడ్డి'ని దత్తు తీసుకొంది. ఈ బెల్లమ రెడ్డికే ఇంకో పేరు 'లింగారెడ్డి'.



లింగారెడ్డిపేట

రామాయమ్మ దత్తపుత్రుడు రాజాలింగారెడ్డి తన పేరుమీద 'లింగాపురం' లింగారెడ్డి పేట మొదలైన గ్రామాలను నిర్మించాడు. తన పూర్వనామమైన 'బెల్లమరెడ్డి' పేరుతో 'బెల్లాపూర్' అనే గ్రామాన్ని కూడా నిర్మించాడు.

శివ్వంపేట

లింగారెడ్డి తన పట్ట మహిషి అయిన "శివ్వాయమ్మ" పేరు మీద "శివాయమ్మ పేట" అనే గ్రామాన్ని నిర్మించాడు. ఇవి (ఆరోపాలు 8). ఈమెకు సంతానం లేనందువల్ల తనకు లభించిన బాలుని పెంచుకొని "రాజా వెంకట నర్సింహారెడ్డి" అని పేరు పెట్టింది.

శంకరంపేట

లింగారెడ్డి-శివ్వాయమ్మల దత్త పుత్రుడైన వెంకట నర్సింహారెడ్డి కల్పగూరు ప్రాంతంలో పర్యటిస్తూ 'శంకరాంబ' అనే కాపు పడుచును చూసి, ప్రేమించి వివాహమాడాడు. ఈమె మిక్కిలి ధీరురాలు. స్వయంగా రాజ్యపాలన చేసింది. నిజాం కాలంలో తిరుగుబాటు చేసిన పీష్వాలను ఓడించి నిజాం నుండి "రాయేబాగిన్' ' (రాజ్ఞి శార్దూల) అనే బిరుదును పొందింది. ఈమె తన పేరుతో శంకరంపేట అనే రెండు గ్రామాల్ని నిర్మించింది. ఇవి కాక

సీ) ధరణిలోపల శాశ్వతంబుగ దన తండ్రి పేర
సంగారెడ్డి పేట గట్టె,
రాజమ్మ పేటయు, రాయెబాగిని రెండు
తల్లిపేరొప్ప భూస్థలిని నిలిపె
తొంటెడు లక్ష్మిల తోపురంపు బిల్మక్త
లిరువది పరగణాలేలిమి నేలె
రాయెబాగిని శంకరాంబకు తమ్ములై
జగతి పుల్లా రెడ్డి శంభురెడ్డి
మనెడి వారలు శేరీల కధిపులగుచు
పరగ శంకరంపేట, పాపన్నపేట
సాహుకార్లు వసింపంగ సకల భోగ
భాగ్యముల పేటలను కట్టి ప్రజలనేలె.

కిచ్చెన్నపల్లెలో వెంకటేశ్వర స్వామిని ప్రతిష్ఠించి, దివ్యమైన పుష్కరిణిని నిర్మించి బ్రాహ్మణులకు అనేక అగ్రహారముల నిచ్చింది. అందొక గ్రామంలో రంగనాథ స్వామి దేవాలయాన్ని ఈమె నిర్మించింది. ఈమె సమాధి 'శంకరమ్మ గుడి' అనే పేరుతో మంజీరానది తీరంలో ఉంది.

సంగారెడ్డి

సంగారెడ్డిపేట అని దీన్ని పూర్వం పిలిచేవారు. రానురాను 'పేట'లోపించి 'సంగారెడ్డి'గానే పిలువబడుతోంది. రాణి శంకరాంబ తన తండ్రి పేరిట ఈ గ్రామానికి ముగ్గు పోయించింది. ఈ గ్రామం మెదక్ జిల్లాకు ఇప్పుడు ముఖ్య పట్టణం. ఇది మెదక్ జిల్లా కన్నా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్నందు వలన జిల్లా ముఖ్య పట్టణమైంది. దీని చుట్టూ కోటగోడలు, కందకము,

అభివృద్ధిపథంలో రంగధాంపల్లి గ్రామ పంచాయతీ

సిద్ధిపేట మండలం, మెదక్ జిల్లా



శ్రీ కె.చంద్రశేఖరరావు,
రాష్ట్ర రవాణాశాఖ మంత్రి





వంగ నాగిరెడ్డి,
పర్సన్ ఇన్‌చార్జ్

అభివృద్ధి కార్యక్రమాలు

✻ హరిజనవాడ ముందు రు.79,000లతో పి.డబ్ల్యూ.ఎస్. పైపులైన్స్ బోర్‌వెల్ మోటార్ బిగించనైనది. ✻ 3 లక్షల వ్యయంతో రోడ్డు మరియు కల్వర్టు - రంగాథంపల్లి నుండి బొగ్గులం బండలం వరకు పనిని ప్రారంభించబడినది. ✻ 35మంది బలహీనవర్గాలు వారికి పక్కాగృహనిర్మాణములు మంజూరీ చేయబడినవి. ✻ 9మంది పేదరైతులకు ఇన్‌వెల్‌బోర్‌వెల్ మంజూరీ చేయబడినవి. ✻ గ్రామములోని ప్రాథమిక పాఠశాలలో 6, 7వ తరగతుల మంజూరీకై గ్రా.పం. నిధుల నుండి డబ్బు చెల్లించబడినది. ముగ్గురు టీచర్లకు (అదనము) గ్రా.పం. నుండి జీతములు ఇవ్వబడుచున్నవి. ✻ జె.ఆర్.వై. నిధులు రు.50,000లతో గ్రామములో మురికికాలువల నిర్మాణం చేయబడినది. ✻ రు.20వేల ఖర్చుతో గ్రా.పం.నిధుల ఖర్చుతో గ్రా.ప్రజలకు నీటి సరఫరా పథకం మోటార్ రిపేర్లు, పైప్‌లైన్లు మొదలగునవి ఏర్పాటు చేసినీటిసరఫరా సక్రమంగా నడుపబడుచున్నది. ✻ గ్రామములో వీధిదీపములు బాగుచేయించి వీధిదీపములు ఏర్పాటు చేయించబడినవి. ✻ జె.ఆర్.వై. మరియు గ్రా.పం.నిధులతో గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణమునైనది. ✻ జన్మభూమి కార్యక్రమంలో 300మీ. పైపులైను మరియు రెండు పాఠశాలలకు అదనపు గదుల పనులను ప్రారంభించబడినది.

రెండు సంవత్సరాల కాలంలో

మాసాయిపేట

గ్రామ పంచాయతి

చేగుంట మండలం

డి.వాసుదేవరావు
ఎం.ఎల్.ఏ.

ఫసుల కిష్టయ్య
ఉప సర్పంచ్

భ్యాగరి భూదయ్య సర్పంచ్



పి.బాలయ్య
వార్డు మెంబర్

గవ్వలపల్లి సత్తమ్మ
వార్డు మెంబర్

బి.రాజయ్య
వార్డు మెంబరు

టి.స్వామి
వార్డు మెంబర్



జె.నర్సింలు
వార్డు మెంబర్

కె.సత్తెమ్మ
వార్డు మెంబర్



జి.రాజయ్య
వార్డు మెంబర్

- ఎం.ఎల్.ఏ. అధ్వర్యంలో 33 పొరంబోకు పట్టాల పంపిణి
- గ్రామంలో రు.1.80 లక్షలతో 15 మందికి 12వేల చొప్పన మహిళా మండలి సభ్యులకు బర్రెల రుణాలు మంజూరు.
- 400 కొత్త రేషను కార్డుల పంపిణీ
- 500 మెగావాట్ల విద్యుత్ సరఫరాను 85 మెగావాట్ల సరఫరాగా పెంచుట.
- చావిడినుండి హైవే రోడ్డు వరకు రు.1.80 లక్షలతో బి.టి.రోడ్డు నిర్మాణం.
- బీడి కార్మికులకు 40 గృహాల నిర్మాణం
- రు.20 వేలతో పంచాయతీ భవన మరమ్మతు.
- రు.45వేలతో బస్సు షెల్టరు
- రు.80వేలతో మాసాయిపేట గ్రామం నుండి వడ్డెర కాలనీకి రోడ్డు నిర్మాణం 30 శాతం శ్రమదానంతో
- 7 చేతిపంపుల ఏర్పాటుకై రు.1.20 వేల ఖర్చు.
- పి.ఎం.ఆర్.వై. 30వేలతో రోడ్డు నిర్మాణం
- వందశాతం శ్రమదానంతో చెరువు కింద రు.1.60 వేలతో కాలువ నిర్మాణం
- జె.ఆర్.వై. నిధులు 1.30 లక్షలతో చావిడి నిర్మాణం.
- రు. 3 లక్షలతో 25 గృహాలు బలహీనవర్గాలకు నిర్మాణం.
- రు.60వేలతో ఆరు అగ్ని ప్రమాదంలో బూడిదైన గృహాల నిర్మాణం

ప్రతిపాదనలు

- రు. 3 లక్షలతో గ్రామానికి మంచినీటి పథకం మంజూరు
- మహిళా మండలి కమ్యూనిటీ హాలు నిర్మాణం
- అంగన్‌వాడీ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 శాతం శ్రమదానం కింద రు.1.60 లతో ప్రహరిగోడ
- వడ్డెర కాలనీలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు
- 6 సంవత్సరాల కింద మంజూరైన 20 స్తంభాలు అలాగే తీగెలు లేక నిరుపయోగంగా ఉన్నవి. లైనుల ఏర్పాటుకై ఎం.ఎల్.ఎ. సహకరించాలని కోరుతున్నాం

బి. నర్సయ్య	పి.సత్తయ్య	సురంపల్లి నర్సమ్మ	టి.రామమ్మ	యు.యశోధ
వార్డు మెంబర్	వార్డు మెంబర్	వార్డు మెంబర్	వార్డు మెంబర్	వార్డు మెంబర్

పెద్ద చెరువు, మొదలైనవి ఉన్నాయి. ఈ నగర ప్రాచీన వైభవానికి ఇవన్నీ మూగ సాక్ష్యాన్ని పలుకుతున్నాయి. పాపన్నపేట రాజులు ఈ గ్రామాన్ని పాలించారు. రామినేడు రాజధాని అయిన 'కల్పగూరు' ఈ గ్రామానికి సమీపంలో ఉంది.

రాజంపేట

ఈ గ్రామం సంగారెడ్డికి చాలా సమీపంలో ఉంది. ఈ గ్రామం చుట్టూ కోటగోడలు, కందకం ఉన్నాయి. రాణి శంకరాంబ తన తల్లి పేరిట ఈ గ్రామాన్ని, రాజపల్లె అనే మరొక గ్రామాన్ని నిర్మించింది.

రంగంపేట

శంకరమ్మ దత్త పుత్రుడైన రాజా సదాశివరెడ్డి సుప్రసిద్ధుడైన రాజు, వీరుడు, నిజాంను కూడా ఎదిరించిన వాడు. ఇతని పేరుతో ఉన్న 'సదాశివరెడ్డి కథ' అనే వీర గాథను జానపదులు తందాన పాట రూపంలో మూడు రాత్రులు పాడుతారు.

తల్లి పేరిట శాశ్వతంబై వసియింపు
గట్టించె మేటి 'రంగమ్మపేట'
గజవాజి తండంబు కాల్బలంబులు గొల్వ
తత్పురిజ రాజధాని చేసె.

సదాశివపేట

సుమారు 500ఏళ్ల క్రితం పాపన్నపేట సంస్థానాధీశ్వరుడైన సదాశివరెడ్డి తన పేరుతో ఈ గ్రామాన్ని నిర్మించాడు.

మన్‌సానిపల్లె

మన్‌సాని అనే ఈమె మెదక్ రాజవంశమునకు మూల పురుషుడైన రామినేని భార్య. ఆమె పేరుమీదనే 'మన్‌సాని పల్లె' నిర్మించబడింది. దీన్ని నిర్మించినవాడు రామినేని మనుమడైన పెద్దారెడ్డి. ఇతని కాలం క్రీ.శ. 1491-1515 ప్రాంతం. పెద్ద మన్‌సాని పల్లె రెండవ ఆరోపము.

అక్కసానిపల్లె

రామినేని రెండవ భార్య అయిన 'అక్కసాని' పేరుమీద ఈ గ్రామం నిర్మించబడింది. కాబట్టి ఈ గ్రామానికి 'అక్కసాని పల్లె' అనే పేరు వచ్చింది.

ముసలాపురం

రామినేని పెద్ద కొడుకైన 'ముసలారెడ్డి' (క్రీ.శ.1451-1490) పేరుమీద ఈ గ్రామాన్ని అతని కుమారుడైన 'పెద్దారెడ్డి' నిర్మించాడు. ఈ గ్రామాన్నీ, పెద్దాపురం గ్రామాన్నీ, నిజాం నవాబు తమ తల్లికి 'పాన్‌దాన్' (తాంబూలం) ఖర్చుల నిమిత్తం అరణంగా ఇచ్చాడు. ఈ ముసలారెడ్డి పాపన్నపేట సంస్థాన ప్రభువుల మూల పురుషుడు.

కంసానిపల్లె

మెదక్ రాజుల పూర్వీకుల్లో ఒక రాణి పేరు 'కంసాని' ఆమె పేరు మీద పెద్దారెడ్డి ఈ గ్రామాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది.

2సంవత్సరాల పాలనలో

పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ

కొల్చారం మండలంచ, మెదక్‌జిల్లా

అభివృద్ధి కార్యక్రమాలు

- 80వేలతోటి 50% జన్మభూమి కింద పంత్యాతండా నుండి ఎల్మకన్నవరకు లింక్ రోడ్.
- 20% జె.ఆర్.వై. కింద రూ.1లక్షా 65వేల తోటి సుమారు 6 హెక్టామీటర్ల పొడవు పోతిరెడ్డిపల్లి నుండి కొట్టాల వరకు రోడ్డు.
- 85వేలతోటి 50% జన్మభూమి కింద పోతిరెడ్డిపల్లి వయా తుమ్మరపల్లి వరకు రోడ్డు నిర్మాణం.
- లక్షా అరవై వేలతోటి 50% జన్మభూమి తిమ్మాయిపల్లి తాండ నుండి ఎల్మకన్న వరకు క్లావల్ రోడ్ నిర్మాణం.
- 35వేల తోటి 15% జె.ఆర్.వై. మరియు 65% జె.ఆర్.వై. కొత్త ఫార్మేషన్ కింద 1.8 కి.మీ. ఆర్. అండ్ బి రోడ్‌నుండి పంచాయతీ ఆఫీస్ వరకు రోడ్డు నిర్మాణం.
- 25గృహాలు బలహీనవర్గాలకు 8 గృహాలు ఇందిరా యోజన పథకం కింద మంజూరు అయినవి. (శాశ్వత గృహాలు)
- 16 కొత్త రేషన్ కార్డులు ఇప్పించడం జరిగింది.
- సి.ఎం. కోటా కింద 100కె.వి. ట్రాన్స్‌ఫార్మర్ శాంక్షన్ అయింది.
- 20వేలతోటి 15% జె.ఆర్.వై. కింద హంసాన్‌పల్లి నుండి పోతిరెడ్డిపల్లి వరకు నాలుగు కల్వర్టుల నిర్మాణం జరిగింది.
- స్కూల్‌కు అదనపుగదులు (3) మంజూరు.
- 2లక్షల తోటి 40వేల లీటర్ల శాశ్వత మంచినీటి పథకంకై ప్రపోజల్ పెట్టినారు.

వీటన్నిటికి ఎం.ఎల్.ఎ. శ్రీ దేవరవాసుదేవరావు ఎంతో సహకరించినందుకు కృతజ్ఞతలు

డి.వాసుదేవరావు
ఎం.ఎల్.ఎ.,

లంబాడి నర్సింగ్
సర్పంచ్


వి.నారాయణరెడ్డి
ఉపసర్పంచ్


లంబాడి రూప్‌లా
ఎం.పి.టి.సి.

డైరెక్టర్స్:

ఎన్. మానయ్య, ఎం. నారాయణ, లంబాడి భూలి, ఆర్.ఏశమ్మ, ఎం.డి. బీజాన్ బీ, లంబాడి తుక్యా, లంబాడి బాల్‌సింగ్.

పెద్దారెడ్డి పేట

ముసలారెడ్డి కుమారుడు పెద్దారెడ్డి తన పేరు మీద ఐదు గ్రామాలను నిర్మించాడు.

మాచిరెడ్డిపల్లె

ముసలారెడ్డి తన పినతండ్రి అయిన 'మాచిరెడ్డి' పేర ఈ గ్రామాన్ని నిర్మించాడు. ఇతడు రామినేని తమ్ముడు. ఇతడు రాజ్యపాలనలో అన్నకు మిక్కిలి సహాయపడేవాడు.

పోతరెడ్డిపల్లె

రామినేని రెండవ కుమారుడైన 'పోతరెడ్డి' పేరు మీద ఈ గ్రామాన్ని ముసలారెడ్డి నిర్మించాడు. దీన్నిబట్టి ముసలారెడ్డికి తన తమ్ముని మీద ఉన్న ఆదరణ తెలుస్తుంది.

అల్మాయిపేట

అల్లమరెడ్డి చౌదరి (క్రీ.శ.1575-1660) ఇతడు తన పేరుతో 'అల్లంపేట' (అల్మాయిపేట) గ్రామాన్ని నిర్మించాడు. ఇతడు ఇబ్రహీం కులీకుతుబ్‌షాకు సమకాలికుడు.

పోసానిపల్లె

అల్లమరెడ్డి చౌదరీ తన పట్టమహిషి అయిన 'పోసానమ్మ' పేరుతో ఒక గ్రామాన్ని నిర్మించాడు. దీన్నే 'కానుబాగు. పోసానిపల్లె' - అని వ్యవహరిస్తారు. ఇక్కడ ఫలవృక్షాలు, పుష్పవృక్షాలు ఉన్న ఉద్యానవనం ఉన్నందున రెండు మోటబావులు కూడా ఉండేవి. ఈ ఉద్యానవనం చుట్టూ వేప, ఇప్పచెట్లు ఉండేవి. ఈ రెండు బావులే నీటిని సరఫరా చేయుచుండేవి. ఇక్కడి శ్రీవైష్ణవులు ఆచార వ్యవహారాలతో నివసించేవారు. వారికి ఈ గ్రామం అగ్రహారంగా ఇవ్వబడింది. ఇది ఇంచుమించు 20 ఎకరాల్లో ఉండేది.

రామిరెడ్డిపేట

రామిరెడ్డి (క్రీ.శ.1595-1632) పేర ఈ గ్రామం ఏర్పడింది.

సిద్ధిపేట

రామిరెడ్డి కుమారుడు సదాశివరెడ్డి. ఇతనికి పురుష సంతానం లేనందువల్ల కూతురు లింగమ్మకు సింగూరుకు చెందిన నర్సింహారెడ్డితో వివాహం జరిపి ఇల్లరికం తెచ్చుకున్నాడు. ఇతడు ఔరంగజేబుకు విశ్వాసపాత్రుడు. ఇతని కాలంలోనే 700 గ్రామాలున్న విశాల రాజ్యం చేకూరింది. మెదక్ కేంద్రమైంది. ఇతడు నమ్మినబంటు అయిన సిద్ధిబిలాలున్ని చేరదీసి, సైన్యాధిపతి పదవి ఇచ్చాడు. సిద్ధిబిలాలుడు తన పేరు మీద 'సిద్ధిపేట' అనే గ్రామాన్ని నిర్మించాడు. ఈ గ్రామాన్ని ఒక సిద్ధుడు నిర్మించినట్లు; అతడే భోగేశ్వరస్వామి ఆలయాన్ని కూడా నిర్మించినట్లు తెలుస్తుంది.

బిలాల్‌పూర్

సిద్ధిబిలాలుడనే సైన్యాధిపతి పేరు మీద వెలసిన ఈ గ్రామానికి 'బిలాల్‌పూర్' అనే పేరు వచ్చింది.

గుర్రాలగొంది

సిద్ధిబిలాలుడనే సైన్యాధిపతి సిద్ధిపేటను నిర్మించి, అక్కడనే ఉండి పరిపాలన చేస్తూ తన అశ్విక సైన్య స్థావరంగా ఒక గ్రామాన్ని

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో...

సదాశివపేట రూరల్ బ్యాంకు

రిజిష్టార్ నెం.21335, తేది.2.2.1956 **సంగారెడ్డి** బ్యాంకు ప్రారంభం : 16.6.1956

జి. సుధీర్‌రెడ్డి, ఛైర్మన్

బ్యాంకు పరిధి గ్రామాలు

సదాశివపేట, రేజింతల్, కంబాలపల్లి, మద్దికుంట, తంగేడ్‌పల్లి, సురారం, ఆరూర్, కోనాపూర్, అంకెనపల్లి, ఇస్రీతాబాద్, ఎంకెపల్లి, మోల్గిర్‌పేట.

మెంబర్లు : 3527

షేర్ అమౌంట్ : రు.3,70,500

డైరెక్టర్లు
డి. చనివీరయ్య (ఉపాధ్యక్షులు)
ఎన్. శ్రీనివాస్‌గౌడ్
ఎ. మల్లేశం
ఎస్. నిరంజన్‌గౌడ్
ఎన్. అనురాధ
సి. నర్సింహులు
ఎస్. బస్వరాజ్
ఎన్. శాంతమ్మ
బి. చంద్రయ్య
జి. అశోక్
ఎల్. యోగ్యా
కె. రాజయ్యా
సిబ్బంది
ఎ. అయ్యప్ప (సెక్రటరీ)
ఎం. విజయకుమార్ (సెక్రటరీ)
వి. ఈశ్వరయ్యా (అటెండర్)

ఎస్.టి. లోన్స్ : రు.17,33,300 (360 మంది సభ్యులకు మాత్రమే)

ఎల్.టి. లోన్స్ : రు.15,86,000 (61 మంది సభ్యులకు మాత్రమే)

వ్యవసాయం లేని వారి లోన్‌లు : రు.40 వేలు (నలుగురికి మాత్రమే)

జి.ఎస్.ఐ.ఎల్., ఆర్.సి.సి. లోన్స్ : రు.5,49,000 (37 మంది సభ్యులకు మాత్రమే)

ఎస్.టి. స్పెషల్ లోన్స్ : రు.56,400 (18 మందికి మాత్రమే)

ఏర్పరచి, అశ్వశాలను నిర్మించినందువల్ల దీనికి 'గుర్రాల గొంది' అనే పేరు స్థిరపడిందని ఊహించడానికి వీలుంది.

హత్నూర

దీన్నే గ్రామీణులు 'అతినగరం' అని పిలుస్తారు. పదాదిలోని 'హ'కారము ఉచ్ఛారణ సౌలభ్యంకోసం జనం వాడుకలో 'అ'గా మారింది. ఏకస్థానీయాలు కాబట్టి ఇది ఇలా మారడం సహజం. ఈ గ్రామానికి దగ్గర్లోనే ఉన్న 'బ్రాహ్మణగూడెం' అనే గ్రామం బ్రాహ్మణులకివ్వబడ్డ ఒక అగ్రహారం. కాబట్టి పై రెండు అంశాల ఆధారంగా పరిశీలించగా; ఈ గ్రామం ఒకనాటి రాజధాని అయిన 'కల్పగూర్'నకు చాలా దగ్గరలో ఉన్నందున ఈ గ్రామానికి 'హాథీనగరం' అనే పేరు కలిగి తరువాత రానురాను 'అతినగరం'గా మారి ఉంటుంది. తురుష్కుల ప్రభావంవల్ల 'హత్నూర్'గా స్థిరపడింది.

ఫైజాబాద్ (అలియాస్) చౌదరిపేట

ఈ గ్రామాన్ని ఒక చౌదరి (బహుశః అల్లమరెడ్డి చౌదరియే కావచ్చు) నిర్మించడంవల్ల 'చౌదరి. పేట' అనే వ్యవహారం ఉండేదట. తరువాత ఫైజాహమద్‌ఖాన్ అనేవాడు దీన్ని అభివృద్ధి పరచినందుకు దీనికి 'ఫైజాబాద్' అనే పేరు కలిగింది. మెతుకురాజుల్లో చౌదరి అనే పేరు ఒక అల్లమరెడ్డికి మాత్రమే ఉండడంవల్ల పై విధంగా ఊహించి నిర్ణయించడానికి ఆస్కారం కల్గింది.

జోగిపేట

ఈ గ్రామం 17^{0}48. ఉత్తర అక్షాంశం; 78^{0}-5. తూర్పు రేఖాంశాల మీద ఉంది. క్రీ.శ.11-12వ. శతాబ్దాల్లో ఇక్కడ జైనమతం విశేషవ్యాప్తిలో ఉన్నట్లు ఇక్కడి జైన వసతి, జైన తీర్థాంకరుల విగ్రహాలు సాక్ష్యాలుగా ఉన్నాయి. జైన జోగులు కల ఈ గ్రామం జోగిపేటగా పిలువబడింది. ఒకనాటి జైనాలయం జోగినాథేశ్వరాలయంగా మార్చబడి విశేష ప్రాచుర్యాన్ని పొందింది. ఇక్కడ పార్వతీ పరమేశ్వరులు పానపట్టంలేని లింగాల రూపంలో ప్రతిష్టించబడడం ఒక విశేషం. క్రీ.శ.1547లో మెదక్ సంస్థానాన్ని పాలించిన అల్లమరెడ్డి చౌదరీ సంతానం కొరకు 'రామజోగి' సలహా ప్రకారం 'వైక్రాంత గిరి' మీద శివలింగ ప్రతిష్ఠచేసి, పుత్రకామేష్టి యజ్ఞాన్ని చేయగా సంతానం కల్గిందని చెప్పుకొంటారు. అందుకు కృతజ్ఞతా సూచకంగా ఈ గ్రామానికి 'రామజోగిపేట' అనే నామకరణం చేశాడు. క్రమంగా అది 'జోగిపేట'గా స్థిరపడింది.

సుప్రసిద్ధ పరిశోధకులు కీ.శే. సురవరం ప్రతాపరెడ్డి గారు తమ 'ఆంధ్రుల సాంఘిక చరిత్రలో ఈ గ్రామం జైనజోగుల వసతిగా ఉండటం వల్ల 'జోగిపేట' అయిందని పేర్కొన్నారు.

అందోల్

క్రీ.శ. 1400-1450 దాకా జీవించిన రామినేడు మెదక్ రాజవంశమునకు మూలపురుషుడు. ఇతడు వ్యవసాయానికి అనువుగా ఉన్న భూముల అన్వేషిస్తూ మంజీరానదీ తీరానికి దగ్గరలోనున్న 'లందలు'గల (హరిజన చర్మకార వృత్తిగాగల) ప్రదేశమునకు వచ్చాడు. అక్కడ చర్మకారులు చర్మాలను కరచేయుట, తోలుతో

అభివృద్ధిపథంలో రాంపూర్ గ్రామ పంచాయతీ

మండలం: కొల్చారం, మెదక్ జిల్లా

రెండు సం॥రాల కాలములోఅభివృద్ధి కార్యక్రమాలు

- 80 కొత్త రేషన్‌కార్డులు ఇప్పించడం జరిగింది.
- రు.4.20 వేలతోటి 35మందికి బలహీనవర్గాలకు ఇండ్లు ఇప్పించడం జరిగింది.
- రు.50వేలతోజె.ఆర్.వై.కింద 15%ఇందిరాకాలనీకి రోడ్‌నిర్మాణం.
- రు.45వేలతో జె.ఆర్.వై.నిధుల కింద మురికికాలువ నిర్మాణం
- జి.పి.ఫండ్స్ కింద రు.5వేలతోటి రోడ్ మరమ్మతు మరియు రు.5వేలతోటి గ్రామ పంచాయతీ బిల్డింగ్ మరమ్మతు.
- రు.10వేలతోటి కట్‌వాల్స్ నిర్మాణం (ఎం.ఎల్.ఎ. ఫండ్ కింద)
- రు.45వేలతోటి 3 హ్యాండ్ పంపులు వేయించినాము (ఎం.ఎల్.ఎ., ఫండ్ కింద)
- 1 ట్రాన్స్‌ఫార్మర్ 100కె.వి. రు.2లక్షల వ్యయంతో
- డాక్రా గ్రూపులు (2)
- గర్భిణీ స్త్రీలకు 75మందికి హార్థిక సహాయం.
- చెక్‌డ్యామ్ నిర్మించాలని ప్రపోజల్ పంపామని దానికి ఎం.ఎల్.ఎ. సహకరించాలని, ఈ అభివృద్ధిపనులకు ఎం.ఎల్.ఎ. సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ రోడ్ వెడల్పు చేసినప్పుడు కొన్ని పక్కా ఇళ్లు తీసివేయడం జరిగింది. దానికి వారికి పునరావాసం కల్పించాలని డి.వాసుదేవరావు ఎం.ఎల్.ఎ. గారిని కోరుచున్నాము.

డి.వాసుదేవరావు
ఎం.ఎల్.ఎ.,



పట్లూరి విఠల్‌రెడ్డి.
సర్పంచ్



తూర్పు సిద్ధాగౌడ్.
ఎం.పి.టి.సి., మండలపార్టీ విప్

డాకమ్మ కిష్టయ్య, ఉపసర్పంచ్

వార్డు సభ్యులు

వి. వెంకయ్య, ఎన్.దుర్గయ్య, పి.శ్రీనివాస్,
జె.శివమ్మ, కె.బాలమ్మ, ఎం.పోచమ్మ

తొండాలు, చెప్పులు, ఇదితర వస్తువుల్ని తయారు చేసేవారట. దాన్ని తటాకానికి అనుకూలమైన ప్రదేశంగా ఎరిగి రామినేడు వారికి కోరినంత ప్రతిఫలమిచ్చి, 'లందలు'గల స్థలాన్ని స్వాధీనపరచుకొని, వాళ్ళ సహాయంతో అక్కడ ఒక గ్రామాన్ని, విశాలమైన తటాకాన్ని నిర్మించాడు. ఆ'లందల' అనే పేరు క్రమంగా 'లంద. కోలు' 'అంద. వోలు' 'అందోలు'గా మారింది.

పటన్‌చెరువు

ఇది చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఒక ప్రాచీన నగరం. కళ్యాణి పట్టణానికి ఇది చివరి ద్వారంగా గుర్తింపబడింది. జైన, శైవ మతాల వ్యాప్తిని గూర్చి ఇక్కడి తవ్వకాల్లో బయల్పడిన నంది, శివ, జైన, నాగ, గజ, మహావీర, మహిషాసురమర్దని, మొదలైన శిల్పాలను బట్టి తెలుసుకోవచ్చు.

'పొట్టళ. గెరె' అనే గ్రామం జనుల వాడుకలో 'పొటన్ చెరువు అయింది. 'పొటన్-అంటే పట్టణము; 'కెరె'-అంటే చెరువు. ఈనాడు 'పటన్ చెరువు'గా మారింది.

అమీన్‌పూర్

గోల్కొండ దుర్గాధ్యక్షుడు, గోల్కొండ రాజ్య ప్రభువైన మల్కిభరాముని తాలూకు దారైన 'అమీన్‌ఖాన్' పాట్ల చెరువును పరిపాలించినట్లు పొన్నిగంటి. తెలగనార్యుడు 'యయాతి చరిత్రము' న చెప్పుకొన్నాడు. ఈ అమీన్‌ఖాన్ తన పేరనే ఈ గ్రామాన్ని నిర్మించి, ఒక పెద్ద చెరువును కూడా తవ్వించాడు.

జగదేవ్‌పురం

జగదేవుడనే సుప్రసిద్ధ వీరుడు దీన్ని నిర్మించినందువల్ల దీనికి 'జగదేవ్‌పురం' అనే పేరు వచ్చింది.

అల్లాదుర్గం

అల్లమ ప్రభువు పేరు మీద ఏర్పడినట్లు తెలుస్తుంది. ఇతడు వీరశైవ మతస్థాపకుడైన బసవేశ్వరునికి సమకాలికుడు. అల్లాదుర్గంలో కళ్యాణి చాళుక్యరాజైన త్రిభువన మల్లదేవర వేయించిన శాసనమొకటి కన్నడభాషలో ఉంది. ఇతడికి 6వ. విక్రమాధిత్యుడనే మరోపేరు ఉంది. ఇతనికి సామంతుడుగా ఉన్న పరమనందిరాజు ఒక జైనాలయాన్ని నడపడానికి కొంత భూమిని దానం చేసినట్లు ఈ శాసనంలో ఉంది. దీన్నిబట్టి అల్లాదుర్గం శైవమత ప్రాబల్యాన్ని పొందిన ప్రాచీన నగరమని తెలుస్తుంది. ఈ శాసనం క్రీ.శ.10-11 శతాబ్దాల కాలం నాటిది.

ఈ గ్రామం 17^0-57' ఉత్తర అక్షాంశం; 77^0-46', తూర్పు రేఖాంశాల మీద ఉంది. ఇక్కడ ఉన్న వీరభద్రాలయం దానిముందున్న పెద్దనంది, మిక్కిలి ప్రసిద్ధి చెందింది. ఇక్కడున్న శిల్ప'కళాసంపదను బట్టి పురాతత్త్వ ప్రాధాన్యం కలిగిన గ్రామమిది. ఇక్కడ బేతాళునికి ఒక గుడి వుంది. ప్రతిఏడు ఏప్రిల్ నెలలో ఒక వారంరోజులు పెద్ద ఉత్సవం జరుగుతుంది.

అభివృద్ధి పథంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

మిట్టపల్లి, మం॥ సిద్దిపేట

ఎస్.శ్రీనివాస్ ముదిరాజ్
అధ్యక్షులు,
పి.ఎ.సి.ఎస్., మిట్టపల్లి
జిల్లా ఎన్.ఎస్.యు.ఐ
ప్రధాన కార్యదర్శి

1957సం॥లో 70 మంది సభ్యులతో సంఘం స్థాపించబడినది. 1987 సం॥లో 909 మంది సభ్యులతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రారంభమైనది. నేను ఈ సంఘానికి 26 జులై 1995లో జరిగిన ఎన్నికలలో 269 ఓట్ల మెజారిటీతో మొదటిసారిగా ఛైర్మన్‌గా ఎన్నికైనాను. ఛైర్మన్‌గా ఎన్నికైన తర్వాత రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సం॥ము 80% రికవరీ చేసి కేవలం రెండు సం॥లలోనే 14 లక్షలతో ఉన్న సంఘమును ప్రస్తుతం25 లక్షల ఔట్‌స్టాండింగ్ వరకు (స్వల్పకాలంలోనే) తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం సభ్యుల సంఖ్య 1760. దీర్ఘకాలిక రుణాల కింద 2 ట్రాక్టర్లు, 3 జనరేటర్లు, గొర్రెల పెంపకానికై, పైపులైన్లు, కరెంటు మోటార్లు, కొత్త బావులకు రుణాలు, వివిధ యూనిట్స్ కొరకు రుణాలు ఇప్పించడం జరిగింది. స్వల్పకాలిక రుణముల కొరకై రుణ సౌకర్యం రైతులకు కల్పించడం జరిగింది. మా సంఘం ద్వారా సరియైన సమయంలో రైతులకు ఎరువులు, సీడ్స్, విత్తనములు, సరఫరా చేయడం జరుగుతుంది. ఈసంఘం అభివృద్ధికై సంఘ సభ్యులు మరియు సంఘం డైరెక్టర్లు సిబ్బంది మరియు మిత్రులు ప్రతి విషయంలో సహాయ సహకారాలు అందించిన వారందరికీ నాయొక్క స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు.

శ్రీ ఎస్.శ్రీనివాస్ ముదిరాజ్	శ్రీ కోరె ఎల్లయ్య యాదవ్
ఛైర్మన్, పి.ఎ.సి.ఎస్., మిట్టపల్లి	ఉపాధ్యక్షులు, పి.ఎ.సి.ఎస్., మిట్టపల్లి

సిబ్బంది : కార్యదర్శులు : ఎ.రాములు, పి.రఘుపతిరెడ్డి, క్లర్క్:జె.ఎల్లయ్య, అటెండర్ : బి.రాజయ్య

డైరెక్టర్లు

వంగ నిరంజన్‌రెడ్డి	వంగ రాజిరెడ్డి	కె.సీతారాంరెడ్డి	పి.శంకరయ్య
ఎ.యాదగిరి	జి.చంద్రయ్య	ఆర్.మల్లయ్య	సంహెచ్. కనకయ్య
ఎం.డి. ఎజాసొద్దీన్	ఎం.రామలక్ష్మి	ఎం.మల్లమ్మ	

ఖాదరాబాదు (కాద్లూరు)

ఒకప్పుడు ఈ గ్రామం గొప్ప నగరంగా ఉండి, శంభుప్రసాదుని ఏలుబడిలో నున్నట్లు తెలుస్తుంది. కోటగోడల శిధిలాలు, నాలుగు ఫిరంగులు, ఒకతోపు ఇక్కడ వున్నాయి. తరువాత ఇతని గుమాస్తా అయిన ఖాదర్‌సాబ్ దీనిపై స్వతంత్రతాధికారం చేసినందువల్ల దీనికి 'ఖదారాబాద్' అనే పేరు కల్గింది.

ఎంకే మోరి

మొగలాయిల కాలంలో 'మొహర్'కి విశిష్టత ఉండేది. ఆనాటి ప్రాముఖ్యతను బట్టి ప్రధాన కేంద్రమైన ఓ గ్రామానికి ఆ నామకరణం చేశారు. 'మొహర్' 'మోరి'గా వాడుకలోకి వచ్చిందని ఊహించవచ్చు.

వరగల్

వీరులను పాతిపెట్టిన సమాధుల మీద వృత్తాకారంలో పెద్దపెద్ద బండరాళ్ళను పేర్చడం ఆనాటి ఆచారం. ఇలాంటి అనేక సమాధులు 30 హెక్టార్ల విస్తీర్ణంలో శంభుదేవుని ఆలయమున్న గుట్టచుట్టూ ఉన్నాయి. వీరుల సమాధులతో ఆవరించబడ్డ ఈ కొండను ఆనుకొని ఉన్న గ్రామం కాబట్టి 'వీర-గల్' అనే పేరొచ్చింది. అదే 'వరగల్' అయింది.

ఇంద్రకరన్

ఇది వ్యక్తి నామం. ఇంద్రకరన్ బహద్దూర్ అనే జాగీర్దార్ పేరుతో రెండు గ్రామాలు వెలిశాయి. 1. ఇంద్ర కరన్, 2. ఇంద్రేశం.

నారాయణ్‌రావు పేట

నారాయణరావు అనే వెలమ దొరపేరుతో ఈ గ్రామం ఏర్పడింది. ఇక్కడ ఏడు ఫిరంగులు ఉన్నాయి. ఒకకోట కూడా ఉంది. కాని అది బాగా శిధిలమైంది.

మన్నెవారి జలాల్ పురం

మన్నెదొరల పేరుతో ఈ గ్రామం నిర్మించబడి ఉంటుంది. తెలంగాణాలోని మన్నెవారిచేత 'విష్ణుపురాణ' కృతిపతియైన రాఘవరెడ్డి పూర్వీకులలో ఒకడు బసవ భూపాలుడు కప్పములు తీసికొన్నట్లు వెన్నెలకంటి. సూరన (15వ.శ.) వర్ణించాడు.

"తెలంగాణ భూములు గల మన్నెవారిచే
బలవంతముననను గప్పములు గొనియె".

ముస్లింల పాలనాకాలంలో మన్నెవారు స్థిరపడిన ఈ ప్రాంతంలోని ఒక గ్రామం "మన్నెవారి జలాల్‌పురం" అయింది.

రాజగోపాల్‌పేట:

పూర్వమిది ఒక వరగణా కేంద్రమై, దేశ్‌ముఖ్ రాజగోపాలరావు చేత పాలించబడింది. ఇతడి పేరుతో 'రాజగోపాల్‌పేట' అనే నామం ఏర్పడింది.

చంద్లాపురం

నాల్గువందల ఏళ్ళ క్రితం ఒక బ్రాహ్మణయువతి 'చందలాంబ' అనే ఆమె ఈ గ్రామాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది. ఈమె మహబూబ్‌నగర్ జిల్లాలోని 'కోయిలారం' గ్రామానికి చెందినది.

2సంవత్సరాల పాలనలో

నాగాపూర్ గ్రామ పంచాయతీ
మెదక్ మండలం, మెదక్ జిల్లా.

అభివృద్ధి కార్యక్రమాలు

- 70 కొత్తరేషన్ కార్డులు ఇప్పించటం జరిగింది.
- బలహీనవర్గాలకు సుమారు 1.32వేలు 11 గృహాలు నిర్మించడం.
- రు.2లక్షలతో ఉపరితల జలబాండం నిర్మించడం జరిగింది.
- రూ.లక్షతో 50% జన్మభూమి కింద నాగాపూర్ గ్రామంలో పైపులైను వేయడం జరిగింది.
- రు.1.25వేలతోటి స్కూల్ బిల్డింగ్ 70%, 30% జన్మభూమి క్రింద.
- రు.50వేలతోటి జె.ఆర్.వై. నిధుల కింద 4 కల్వర్టులు మరియు మురికికాలువలు నిర్మించడం జరిగింది.
- 10మందికి వృద్ధాప్యపింఛన్లు ఇప్పించాము.
- డ్వాక్రా గ్రూపులు (4), 45వేలతోటి 80మందికి
- రు.5లక్షలతో నాగాపూర్ నుండి బి.టి.రోడ్ (3.కి.మీ.) నిర్మించాలని ప్రపోజల్ పంపామని త్వరలో నిర్మిస్తామని చెప్పారు.

నేను ఈ గ్రామములో 12సంవత్సరాలు సర్పంచ్‌గా పనిచేశానని, ఈ గ్రామాన్ని ఇంకా అభివృద్ధి అయ్యేలా చేస్తానని సర్పంచ్ అన్నారు.

కరణం రాంచందర్‌రావు
ఎం.ఎల్.ఎ.,

హజారి సిద్ధయ్య
సర్పంచ్

బట్టి జగపతి, ఛైర్మన్,
మెదక్ నగరపంచాయతీ

బి.బలరామ్‌రెడ్డి
ఉపసర్పంచ్

సభ్యులు:

బి.సంజీవరెడ్డి, పి.పోచయ్య, కె.పోచయ్య, కె.నారాయణ, ఎన్.కిష్టయ్య, ఎన్.వెంకవ్వ, సి.హెచ్. చిలకవ్వ

ఈమె పేరుతో 'చంద్లాపురం' అనే గ్రామం వెలిసింది.

కొండపాక

ఈ గ్రామం ఒకకొండ ప్రక్కన ఉన్నందువల్ల 'కొండప్రక్క' అని పిలువబడింది. అదే రానురాను 'కొండపాక'గా మారింది. ఏడు గ్రామాలు కలిసి ఈ గ్రామం ఏర్పడింది. ఇక్కడ ఉన్న శిల్పాలను, శిలావిగ్రహాలను బట్టి దీని వైభవాన్ని తెలుసుకోవచ్చు. ఇక్కడ ఏడు తోపులు ఉన్నాయి. ఏడు చెరువులు, ఏడు బండ్రాళ్ళు, ఏడు హనుమదాలయాలు. ఏడు పోచమ్మగుళ్ళు, గ్రామంచుట్టూ ఏడు గుట్టలున్నాయి. కాబట్టే ఏడు గ్రామాలు కలసి ఈ గ్రామం ఏర్పడినట్లు ఊహించవచ్చు. పశ్చిమ చాళుక్యులు మరియు కాకతీయులకు చెందిన శాసనాలు ఇక్కడే గుట్టమీది శివాలయంలోని స్తంభాలమీద ఉన్నాయి..

కిష్టాపూర్

రెండువందల ఏళ్ళక్రితం పట్వారీ కుటుంబానికి చెందిన కృష్ణారావు, తిరుమలరావు, లక్ష్మణరావుగార్లతో తమ కిష్టాపూర్, తిరుమలాపూర్, లక్ష్మాపూర్ అనే మూడు గ్రామాల్ని నిర్మించారు.

జక్కాపూర్

గోపాలరావు అనే దేశ్‌ముఖ్ తన భార్య అయిన 'జక్కమ్మ' పేరుతో నిర్మించిన గ్రామానికి 'జక్కాపూర్' అనే పేరు కల్గింది.

అందే

పాండవుల గోగణం ఇక్కడికి చేరిందనే అర్థంలో దీనికి 'అందే' అని పేరు వచ్చిందని ఒక ఇతిహాస్యం చెప్తారు. అయితే ఇది కల్పిత కథ. ఆభరణ విశేషమైన కాలి అందెలు ఇక్కడ తయారయ్యేవని ఊహించడానికి వీలుంది.

అల్వాల్

ఒకప్పుడు పాండవులు ఇక్కడి మిట్టపై తమ గోశాలను ఏర్పాటు చేసికొన్నారట. 'మిట్టపై నున్న దొడ్డి' కాబట్టి మిఋ-దొడ్డి-మిఋదొడ్డి, మిడుదొడ్డి, 'మిట్ట దొడ్డి' 'మిడుదొడ్డి'గా మారిందని స్థానిక వ్యవహర్తలు చెప్తారు. కాని ఇది కూడా విశ్వసనీయంగా లేదు.

కమ్మరపల్లె

కమ్మరివాళ్ళు దీన్ని నిర్మించారట. కాబట్టి ఇది 'కమ్మరపల్లె' గా స్థిరపడి ఉంటుందని ఊహించవచ్చు. ఇది పెద్ద చీకోడు గ్రామానికి మజరా గ్రామం.

అంగడి, కిష్టాపూర్

ఈగ్రామాన్ని మొదలు 'బుధకరన్‌పేట' అని పిలిచేవారట. ఇక్కడి కృష్ణాలయం దగ్గర వీధిలో పెద్ద అంగడి ఉండేదట. అందువల్ల దీనికి 'అంగడి కృష్ణాపురం' అనే పేరు స్థిరపడింది.

తీగుల్

ఈనాటికి అయిదువందల ఏళ్ళ క్రితం బాదర్ పాదుషా, మహమ్మద్‌షా, గవాన్ వంశస్తుల పాలనలో గోపరాజు, అన్నమరాజు అనే ఇద్దరు సోదరులు వేణుగోపాలస్వామి గుడి, వరదరాజస్వామి,

వ్యవసాయ మార్కెట్ కమిటి-సదాశివపేట

మెదక్‌జిల్లా ఫోన్: 52027

శంకరి అనంతరెడ్డి
చైర్మెన్
సదాశివపేట మార్కెట్‌కమిటి

డైరెక్టర్స్

రాచర్ల చంద్రకళ
మన్నె మల్లయ్య
కొత్తగొల్ల క్రిష్ణ
కరుణప్ప
జి. నారాయణరెడ్డి
బి. శ్రీకాంతరెడ్డి
వి.విద్యాసాగర్

దిడిగ అశోక్
వైస్ చైర్మెన్
సదాశివపేట మార్కెట్‌కమిటి

- 96మంది రైతులకు "రైతు బంధు కార్డు" ద్వార ప్రతి రైతునకు రు.50వేల వరకు ఋణసౌకర్యం
- రైతు పండించిన పంటను మార్కెట్ యార్డునకు తెచ్చుటకు క్రొత్తగా ఏడు లింక్ రోడ్ల నిర్మాణం
- రైతుల సౌకర్యార్థం 'అధునాతన సౌకర్యాలతో మార్కెట్ యార్డు ఆధునీకరణ'
- వ్యవసాయంలో రైతులకు మెళకువలను తెలియజేసేందుకు శిక్షణాశిబిరాల నిర్వహణ
- సంగారెడ్డిలో పశువుల సంత ఏర్పాటుకు బొబ్బిలికుంటలో 25ఎకరాల స్థలసేకరణ
- సదాశివపేట మార్కెట్ యార్డులో రు.17లక్షలతో షాపులనిర్మానానికి ఆమోదం
- కంది సబ్-యార్డులో రు.5లక్షలతో నూతన షెడ్ల నిర్మాణానికి ఆమోదం

జి.రఘురాజ్ కార్యదర్శి
మార్కెట్ కమిటి, సదాశవపేట

రెండు సంవత్సరాల పాలనలో

కొర్విపల్లి గ్రామ పంచాయతీ (చిన్న) శంకరంపేట మండలం

డి.వాసుదేవరావు, ఎం.ఎల్.ఎ.


ఎ.కె.గంగాధరరావు, డి.సి.ఎం.ఎస్. ఛైర్మన్

తాళ్ళ పండరీగౌడ్
మండల ప్రెసిడెంట్


ఎం.బాలకిషన్‌రావు, ఎం.పి.టి.సి.


ఎన్.సక్కునాయక్, సర్పంచ్

కె.పుల్లారావు
వార్డు మెంబర్


ఎం.భూదయ్య, వార్డు మెంబర్

- రు.30 వేలతో జన్మభూమిలో మూడు కుంటల నిర్మాణం.
- రు.1.15 వేలతో (జె.ఆర్.వై.నిధి) గ్రామ పంచాయతీ భవన నిర్మాణం.
- ఎస్.టి. కాలనీలో తాగునీటికి రు.16 వేలతో పైపులైన్ల ఏర్పాటు.
- రు.10 వేలతో ఎస్.సి. కాలనీలో మురికి కాలువల నిర్మాణం.
- 50 శాతం శ్రమదానం కింద రు.లక్షతో ఎస్.టి. కాలనీలో రోడ్డు నిర్మాణం.
- 50 శాతం శ్రమదానంతో (పి.డబ్ల్యు.డి.) రోడ్డుపై ఎం.పి.టి.సి. ఎం.బాలకిషన్‌రావు ప్రోత్సాహంతో కల్వర్టు నిర్మాణం.
- 40 కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- రు.25 వేలతో చేతి పంపు ఏర్పాటు.
- రు.3లక్షలతో 40 వేల లీటర్ల కెపాసిటీగల వాటర్ ట్యాంక్ నిర్మాణం.
- 50 శాతం శ్రమదానం కింద కొర్విపల్లి నుండి గవ్వలపల్లి వరకు రోడ్డు.
- రు.14వేలతో 50 శాతం శ్రమదానం కింద ఎస్.సి. కాలనీలో ఎం.పి.టి.సి. బాలకిషన్‌రావు ప్రోత్సాహంతో రోడ్డు నిర్మాణం
- రు.2.40 వేలతో గ్రామంలో 20 గృహాల నిర్మాణం.

ప్రతిపాదనలు

- రు.20 వేలతో ఎస్.సి. కాలనీల్లో డ్రైనేజీల నిర్మాణానికై మంజూరు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికై ప్రతిపాదనలు.

ఎం.పోచయ్య
ఉప సర్పంచ్,

పి.పోచయ్య
వార్డు మెంబర్

ఎస్.కమలమ్మ
వార్డు మెంబర్

ఎం.నర్సయ్య
వార్డు మెంబరు

లంబాడి బిక్ష్యా
వార్డు మెంబరు

లంబాడి జిమ్లి
వార్డు మెంబర్

రంగనాయక స్వామి గుళ్ళను కట్టించారు. కాబట్టి ఈ గ్రామం 'త్రిగుళ్ల'అని పిలువబడి రానురాను 'తీగుల్'గా మారింది. ఈమేరకు ఒక సనద్ కూడా ఉంది.

వరదరాజపురం

ఇప్పటికి నాలుగువందల ఏళ్ళ క్రితం గుండాచార్య పండితుడు కంచినుండి వరదరాజ స్వామి విగ్రహాన్ని తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెప్తారు. దానివల్ల ఈ గ్రామానికి 'వరదరాజపురం' అనే పేరు కలిగింది.

మాసాయిపేట

ఈ గ్రామం 16వ శతాబ్ది చివర నిర్మింపబడినట్లు, గ్రామం వేరుచోటు నుండి ఇక్కడికి మారినట్లు తెలుస్తుంది. ఇక్కడ రెండు బురుజులు ఉన్నాయి

రుద్రారం

ఒక గొప్పవ్యక్తి రుద్రుడనేవాడు సంగమేశ్వరం నుంచి శివలింగాన్ని తెచ్చి ఇక్కడ 'చందంపేట' దాని మజరాగ్రామానికి మధ్యలో ప్రతిష్టించాడట. అందువల్లనే దీనికి 'రుద్రారం'అనే పేరు వచ్చింది.

బోనాల

ప్రతియేటా ఇక్కడి దుర్గమ్మ దేవాలయంలో మాఘశుద్ధ చతుర్దశి, పూర్ణిమలలో 'బోనాల' పండుగ వైభవంగా జరిగేదట. అందువల్ల దీనికి 'బోనాల' అనే పేరు వచ్చింది.

కుల్చారం షరీఫ్ అలియాస్ కోలాచలం

ఈ గ్రామం మొదట 'కొలిచెలమ' అనే పేరుతో ఉండి సంస్కృత భాషా పండితుల ప్రభావం చేత వారి కావ్యాల్లోను, వ్యాఖ్యానాల్లోనూ 'కోలాచలం'గా సంస్కృతీకరించబడింది. ఈ గ్రామానికి చెందినవాడే. కపర్ది, కుమారస్వామి సోమపీథి, పెద్ది భట్టు మొదలైన మహాపండితులకిది జన్మస్థానం. ఇది తరువాత తురుష్కుల ప్రభావం చేత ప్రస్తుత 'కుల్-చరమ్-షరీఫ్' అనే యోధుని పేర వెలిసిన గ్రామంగా పిలువబడుతోంది. ఒక ముస్లిం యోధుడు తన శరీరం చర్మాన్ని ఒలిచి తనకు తానై బలైనాడని కథ. ఇతడి పేరుతో ఇక్కడ ఒక దర్గా కూడా ఉంది. ఆనాటి నుండి దీనికి 'కుల్చారం - షరీఫ్' అనే పేరు వచ్చింది.

చిన్నఘనపురం

సుప్రసిద్ధుడైన ఒక వ్యక్తి 'చెన్నాగౌడు' అనే వాడు అనేక వ్యయప్రయాసలకోర్చి ఈ గ్రామాన్ని నిర్మించాడట. 'చాన్నాగౌడు' ద్వితీయా విభక్తి సంబంధార్థంలో 'చెన్నాగౌనిపురం'గా స్థిరపడింది.

జిన్నారం

ఈ గ్రామాన్ని ఆరువందల ఏళ్ళ క్రితం మన్నెగూడెం వెంకటరావు అనే సుప్రసిద్ధ వ్యక్తి నిర్మించాడు. బహుశ దీని ప్రాచీన నామం 'జైనపురం'కావచ్చు.

గుమ్మడిదల

నిజాం రాష్ట్రంలోని 'గుమ్మడి దర్రు'లో బౌద్ధ

స్వాతంత్ర్య సర్ణోత్సవముల సందర్భముగా

ప్రజలకు, అధికారులకు, అనదికారులకు, చిట్కుల్ గ్రామ పంచాయతి శుభాకాంక్షలు, మ॥ పటాన్‌చెరు.



మాచన్నగారి నరేందర్ రెడ్డి సర్పంచ్

జి.నాగేంద్రం కార్యనిర్వాహణ అదికారి

వార్డు మెంబర్లు

యస్. పోశయ్య	డి. వీరయ్య
కె. అంజనేయులు	వి. నారాయణ రెడ్డి
శ్రీమతి ఉపరి దేవమ్మ	వి. నర్సమ్మ
వి. అనంతరెడ్డి (వి.పి)	యమ్. ఏల్లమ్మ
టి. సత్యనారాయణ గౌడ్	ఆర్. నర్సింహరెడ్డి

గ్రామ పంచాయితి సిబ్బంది

డెవలప్ మెంటల్ యాక్టివిటీస్ : 1995-1996

- 30 వేలతో గ్రామ పంచాయతి మరమత్తు.
- U.P.S (ప్రాథమిక పాఠశాల) ప్రహరి గోడ 40వేలతో. ✧ 15 వేలతో మురికి కాల్వ.

1996-97

- J.R.Y నిదులతో గ్రామపంచాయతి మిగులు పని 10వేలతో.
- 30॥వేల॥ G.P.O నిధుల నుండి మురికి కాల్వనిర్మాణం.
- 62 ॥వే॥ G.P.O నిధులనుండి గ్రామపంచాయితి ఆఫీస్ నుండి పోశమ్మగుడి వరకు తార్ రోడ్డు నిర్మాణంలో వుంది.
- JRY నిధులు 32 వేలతో SC కాలనీలో వాటర్ పైప్‌లైన్ పూర్తి.
- UK నిధుల1లక్షా 15వేలలో స్కూల్ బిల్డింగ్ నిర్మాణం.
- 40వేల॥ M.P.P నిదులతో కమ్యూనిటీ హాలు నిర్మాణం.
- వడ్డెర కాలనీలో మినీవాటర్ సప్లయ్ స్కీమ్ పని 80 వేలతో పూర్తి.
- వడ్డెర కాలనీలో విద్యుత్ సరఫరాకు G.P.O నుండి 10వేలుఖర్చు.
- 27 వేలు G.P.O నిదులు నుండి S.H.P కరెంట్ మోటార్ నాలుగుపైప్‌సెట్స్
- 50% శ్రమదానం క్రింద పార్మెశన్ రోడ్డు శ్మశాన వాటకకు 25వేలతో
- 40వేల॥ M.P.P నిదులతో వడ్డెర కాలనీలో పార్మెశన్ రోడ్డునిర్మాణం.
- M.L.A గారి సహకారంలో ఇరిగేషన్ డిపార్టుమెంటు నుండి 2 లక్షలతో చెరువు చిన్నతూము నుండిపెద్దతూము వరకు కల్వర్టు నిర్మాణము.

స్తూపాలుండినట్లు చారిత్రాకాధారం ఉంది. కాలక్రమంగా ఇదే 'గుమ్మడిదల'గా మారి, నేడు 'గుమ్మడిదల'గా స్థిరపడి యుండవచ్చును. ఇప్పటికి ఎనిమిది వందల సంవత్సరాలకు పూర్వం ఈ గ్రామ నిర్మాణం జరిగినట్లు ఊరిమధ్యలో ఉన్న బురుజుకు దక్షిణం వైపు అడుగుభాగంలోను ఒకరాతిపై పొడి అక్షరాలలో కాలసూచిక ఉంది. గ్రామంలోని వయోవృద్ధులు కూడా వారి పెద్దలు ఈ కాలాన్నే సూచించినట్లు చెప్తున్నారు. అందువల్ల కాకతీయ సామ్రాజ్యపతనానంతరం కాపయ నాయకుడు మొదలైన వీరులు రాజ్యరక్షణకు, ప్రజల అవసరాలకు అడవులు కొట్టించి గ్రామాలను ఏర్పరచిన కాలంగా ఊహించవచ్చు.

పరికిబండ

ఇది మొదట ఒక ఫకీరు పేర వెలసిన గ్రామం. కాబట్టి దగ్గర్లోనున్న కొండబండ మీద ఉన్న దర్గాను బట్టి దీనికి 'ఫరీకుబండ' అనే పేరు కలిగి తరువాత ప్రజల ఉచ్చారణలో వర్ణవ్యత్యయం చెంది 'పరికిబండ'గా స్థిరపడిందని ఊహించవచ్చు.

అలీపూర్

మౌలా-అలీ-హజరత్ ఉర్సు (జాతర) గొప్పగా జరుగుతుంది. దాని ప్రభావం వల్లనే ఈ గ్రామానికి 'అలీపూర్' అనే పేరు కల్గి యుండవచ్చు.

శేర్‌ఖాన్‌పల్లె

దాదాపు మూడు వందల ఏళ్ళ కితం వీరుడైన 'శేర్‌ఖాన్' అనే వ్యక్తి ఈ గ్రామాన్ని తన పేరుతో నిర్మించినందువల్ల దీనికి 'శేర్‌ఖాన్ పల్లె' అనే పేరు వచ్చింది.

ఎల్లమ్మగూడ

ఎల్లమ్మ అనే గ్రామ దేవత పేరున వెలసిన గ్రామం కాబట్టి దీనికి 'ఎల్లమ్మగూడ' అనే పేరు వచ్చింది.

సాదుల్లానగర్:

సాదుల్లాఖాన్ అనే సుప్రసిద్ధ వ్యక్తి నిర్మించినందువల్ల ఈ గ్రామానికి 'సాదుల్లా నగర్' అనే పేరు వచ్చింది.

కాసాల

'కాసలనాడు' ఒక దేశ విభాగం. బ్రాహ్మణుల్లో కాసలనాటి శాఖవారు ఉన్నారు. కాసలనాటిని గూర్చిన ప్రశంస ప్రథమంగా 'క్రీడాభిరామం'లో కనిపిస్తుంది. శ్రీనాథుని చాటువుల్లో 'కాసలనాటి' స్త్రీ వర్ణన ఉంది. పొన్నిగంటి తెలగనార్యుడు తన 'యయాతి చరిత్ర' లో అమీనుఖానుకు అంకితమిస్తూ అతడు ఏలు 'పొట్ల చెరువ' కాసలనాటిలోనిదని వర్ణించాడు.

శ్రీశైల మల్లికార్జున స్వామి దేవాలయంలోని శాసనంలో ఈ కాసలనాటికే కుసలనాడని రాయబడింది. కాసలనాడనగా తెలంగాణాలోని హైదరాబాదు, వరంగల్ జిల్లాలకు ఉత్తర ప్రాంతము, మెదక్, కరీంనగర్ జిల్లాలోని కొంత ప్రాంతము. దీనిని బట్టి కాసాల కానలాబాదు అను గ్రామనామాలు ఏర్పడ్డాయనడంలో

మందపల్లి గ్రామపంచాయతి చిన్నకోడూరు మండలం

జి. కోమల
ఎం.పి.టి.సి.

శ్రీమతి దేవునిరి మల్లేశ్వరి
సర్పంచ్

1. 3 లక్షల రూ॥లలో 25 గృహాలు బలహీన వర్గాలకు నిర్మాణం.
2. 35 మంది వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ల మంజూరి.
3. జె.ఆర్.వై.నిధులనుండి అసంతృప్తిగా మిగిలిన హరిజన కమ్యూనిటి భవనం నిర్మాణం లక్ష 20 వేల రూ॥లో పూర్తిచేయడంజరిగింది.
4. పి.డబ్ల్యు.ఎస్. నిధులనుండి త్రాగునీటి కొరకు 50 వేలు మంజూరు చేయించడం జరిగింది.
5. జన్మభూమి కార్యక్రమంలో పాఠశాలకు 3 అదనపుగదులు 2.50 వేలరూ॥లలో నిర్మాణం.
6. జన్మభూమి కార్యక్రమంలో 500 మీటర్ల పైపులైన్ల నిర్మాణం.
7. ఆర్.అర్.యం.నిధుల నుండి 3లక్షల రూ॥లలో గ్రామంలో బీటి రోడ్డు నిర్మాణం జరుగుతుంది.
8. జె.ఆర్.వై. నిధులలో 1.20 వేల రూ॥ల పాఠశాల భవనం నిర్మాణం.
9. గ్రామంలోని క్రొత్త మత్తడి ఎత్తు పెంచడం జరిగింది. దాని విలువ 1లక్ష రూపాయలు.
10. రెండు లక్షల రూపాయలతో చెరువు కట్టకు మినీ వర్కరేషన్ నిర్మాణం జన్మభూమి కార్యక్రమంలో.

డి.దేవలక్ష్మి
వార్డు మెంబరు



డి.రంగయ్య
వార్డు మెంబరు



ఎం. సాయిలు
వార్డు మెంబరు

ఎ.ఎన్.చారి
వార్డుమెంబరు.

ప్రతిపాదనలు: 1. అదనపు ఓవర్‌ట్యాంకు మంజూరి కావాలి.2. 25 పక్కా గృహాలు మంజూరు కావాలి. 3. మందపల్లి నుండి గోనెపల్లె వరకు బీ.టి.రోడ్డు కావాలి.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుచేయించి మాకు సహకరించిన రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ కల్వకుంట చంద్రశేఖర్ రావుకు మా యొక్క గ్రామ పంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

18

అభివృద్ధి పథంలో

శంకరంపేట (ఆర్) మండలం, అంబాజీపేట గ్రామ పంచాయతీ

వాసుదేవరావు, ఎం.ఎల్.ఎ.

తాళ్ళ పండరీగౌడ్

మండలాధ్యక్షుడు

తాళ్ళపాండరిగౌడ్, మండలాధ్యక్షులు



సానాబాలకిషన్, గ్రామ సర్పంచ్

టి.డి.పి. అధికార మండల అధ్యక్షులు)



సుంకరి కిష్టాగౌడ్, ఉపసర్పంచ్

- ❒ రు.90 వేలతో 50 శాతం శ్రమదానం కింద గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, రు.1 లక్షతో అదనపు గదులు.
- ❒ బలహీనవర్గాలకు రు.3.36 వేలతో 28 గృహాలు.
- ❒ రు.1 లక్షా 40 వేలతో శ్రమ దానంతో భుంగ పూడ్చివేత
- ❒ గ్రామంలో సరైన వీధి దీపాల ఏర్పాటు
- ❒ రు.8.25 వేలతో మంచినీటికి పైపు లైను.
- ❒ ముస్లింవాడకు రు.25 వేలతో చేతిపంపు.
- ❒ కొత్తగా 40 రేషన్ కార్డుల మంజూరు.
- ❒ ప్రాథమిక పాఠశాలకు రు. 15 వేలతో మరమ్మత్తు
- ❒ ఎ.ఎల్.ఎ. ఫండ్స్‌తో బోరు వేసి వాల్స్ నిర్మాణం
- ❒ జె.ఆర్.వై. నిధులతో కుమ్మరి, కుర్మవాడలో రు.13 వేలతో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం.
- ❒ ప్రాథమిక పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చాలని, ఖాళీగా వున్న స్వీపరు పోస్టు భర్తీ చేయాలని ఎం.ఎల్.ఎ. వాసురేవరావుకు విన్నపం.
- ❒ ఆరోగ్య ఉపకేంద్రం ప్రభుత్వమే మంజూరు.

కె.యాదగిరి



వి.బాబయ్య

సి.హెచ్.నర్సింహులు



జి.సత్తయ్య



వడ్ల రాజమ్మ



ఎస్.నారాయణ

దామోదరమ్మ

విప్రతిపత్తలేదు.

బుజరంపేట

ఈ గ్రామాన్ని బోజరాంపేట అని కూడా పిలుస్తారు. 'భుజంగరావు' అనే వ్యక్తి ఈ గ్రామాన్ని నిర్మించినందువల్ల ఇది 'భుజంగరావుపేట'గా ఉండి రానురాను 'బుజరంపేట'గా స్థిరపడింది.

గౌతాపూర్

గౌతముడు అనే ఒక రుషి ఇక్కడ నివసించడం వల్ల ఈ గ్రామానికి గౌతమపురం అని పేరువచ్చినట్లు చెప్తారు. గౌతోజి అనే పేరుకల్గిన మహారాష్ట్ర పేష్వా పేరుతో ఈ గ్రామం వెలిసి ఉండవచ్చు.

ఝురాసంగం

మంజీరానది రెండు పాయలు ఈ ప్రదేశంలో కలుస్తాయి. కాబట్టి దీనికి 'సంగం'అనే పేరు వచ్చింది. ఇక్కడ 'సంగమేశ్వరస్వామి' శివలింగం ఉంది. దీన్నే 'కేతకీసంగమేశ్వరం' అని కూడా పిలుస్తారు. ఈశ్వరునికి మొగిలిపూవును అర్పించడం ఇక్కడ ఒక్కచోటనే ఉంది.

దొంతి

మడికి సింగన 'దొంతి' రాజ్యాన్ని పేర్కొన్న మొదటి తెలుగు కవి. ఇది బస్తరు రాజ్యంలోని జగదలపురానికి 60కి.మీ. దూరంలో ఉన్న ఢాకినీ, శాకినీ నదుల సంగమ స్థానంలో ఉన్న 'దంతెవాడ'నే 'దొంతి' అంటారు. ఇక్కడ 'దంతేశ్వరీ' దేవాలయం ఉంది. ఈ దంతెరాజులు కాకతీయ ప్రతాపరుద్రుని తమ్ముడైన అన్నమరాజు సంతతి వాళ్ళమని శాసనాల్లో చెప్పుకున్నారు. దొంతి మన్నె ధరణీపతులను రెడ్డిరాజులు గెలిచినట్లు 'కాశీఖండం'లో శ్రీనాథుడు చెప్పాడు.

ఆ దొంతి మన్నెదొరలే తమ ఇలవేల్పయిన 'దంతేశ్వరీ' పేరుమీద ఇక్కడ ఒక రాజ్యాన్ని ఏర్పరచుకొని దానికి 'దొంతి' అని పేరుపెట్టారు. ఈదొంతిగ్రామం ఒకనాడు సంస్థానంగా కూడా ఉండేది.

ఈ రకంగా చారిత్రక ఆధారాలు ఉన్నంతవరకు 'మెదక్‌జిల్లా గ్రామనామాల్లోని చరిత్ర'ను వివరించడం జరిగింది. ఆయా గ్రామనామాలు ఎలా వచ్చాయో, ఎలా వచ్చి ఉంటాయో? అని ఊహించడం కూడా కొన్నిచోట్ల జరిగింది. గ్రామనామాల్లో చరిత్రను ఒక క్రమబద్ధంగా వివరించడం జరిగింది. ఈ విషయసేకరణలో కూడా క్షేత్రపర్యటనలే బాగా తోడ్పడ్డాయి.

(డా.పి.మాణిక్ ప్రభుగారి పరిశోధనా వ్యాసం "మెదక్‌జిల్లా గ్రామనామాల" నుండి సేకరించినది)

మాన్యులు, మహనీయులు ప్రశాంత్‌నగర్ గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు



గౌ॥ శ్రీకె.చంద్రశేఖర్ రావు రవాణాశాఖామాత్యులు.

ప్రశాంత్‌నగర్ గ్రామ పంచాయితీ అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు అందించినమంత్రివర్యులు శ్రీ కె.చంద్రశేఖర్ రావుగార్కి, గ్రామ ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

శ్రీ కొమరయ్య మండలాధ్యక్షులు



ఎం.డి. తక్సీద్ మర్షద్ పర్సన్-ఇన్-ఛార్జ్

ప్రగతిపథంలో ప్రశాంత్‌నగర్ గ్రామ పంచాయితీ, మం. సిద్ధిపేట, జి.మెదక్

అభివృద్ధి పనులు

1. జె.ఆర్.వై నిధుల నుండి గ్రామ పంచాయితీ భవనము మరమ్మతు 40,000-00 (2). జె.ఆర్.వై. నిధుల నుండి స్కూల్ బిల్డింగ్ 50,000-00 (3). జె.ఆర్.వై. నిధులనుండి వడ్డెరవాడ కమ్యూనిటీహాలు 50,000-00 (4). జె.ఆర్.వై. నిధులతో ఇందిరానగర్‌లో మురికికాల్వ నిర్మాణం 60,000-00 (5) కాల్లకుంట కాలనీలో మెయిన్‌రోడ్డు కల్వర్టు నిర్మాణం 25,000-00 (6) గ్రామ పంచాయతీ నిధుల నుండి ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన మురికిగుంట పూడ్చుట 40,000-00 (7) శ్మశానవాటికలో బోరు వేయించనైనది. 15,000-00 (8) వివిధ కాలనీలలో త్రాగునీటి వసతి పైపులైన్ల ద్వారా 30,000-00 (9) ఎమ్.ఎల్.ఎ. గారి ఫండు నుండి బ్రాహ్మణ పరిషత్ నిర్మాణం 5,00,000-00 (10) హరితహారంనకు గ్రామ పంచాయితీ నిధుల నుండి రూ.40,000-00 (11) పద్మశాలి కమ్యూనిటీ హాలు 12,00,000-00 (12) ఇందిరానగర్‌లో మంచినీటి ట్యాంకు నిర్మాణం 8,00,000-00 (15). సుభాష్‌నగర్‌లో మంచినీటి ట్యాంకు నిర్మాణం 4,00,000-00 (16). అదనపు పైపులైన్లు ఇందిరానగర్, ఎన్.జి.ఒ. కాలనీలో 4,00,000-00 (17). బీడీ వర్కర్స్ కాలనీ 150 ఇండ్ల మంజూరీ. (18) సి.ఎం.ఇ.వై. కింద 10 గ్రూపుల ఎన్నిక (19). అదనముగా (2)పాఠశాల భవనముల మంజూరీ (20). జె.ఆర్.వై. నిధులనుండి కరీంనగర్ రోడ్ మురికికాల్వ నిర్మాణం 40,000-00 (21). హనుమాన్‌నగర్‌నందు మురికికాల్వ నిర్మాణం 40,000-00 (22). జె.ఆర్.వై. నిధులనుండి ఇందిరానగర్ రైటు సైడ్ మోరి నిర్మాణం 25,000-00 (23). కాల్లకుంట కాలనీకి దారిలో కల్వర్టునిర్మాణం 30,000-00 (24). ఇందిరానగర్ లెఫ్ట్‌సైడ్ మురికికాల్వ నిర్మాణం 20,000-00 (25). ఇందిరానగర్ లెఫ్ట్‌సైడ్ పీసు మురికికాల్వ 15,000-00 (26). జన్మభూమి 70శాతం క్రింద కుంట మరమ్మతు (27). జన్మభూమి 70శాతం క్రింద కాల్లకుంట క్రొత్తరోడ్డు నిర్మాణం 5,00,000-00 (28). జన్మభూమి 70శాతం క్రింద 4,500మీటర్ల పైపులైను వేయనైనది. (29). జన్మభూమి 70శాతం క్రింద పాఠశాల భవన నిర్మాణం ప్రతిపాదన (30). సుభాష్‌నగర్ 70శాతం జన్మభూమి క్రింద రోడ్డు నిర్మాణం 3,00,000-00 (31). ఎమ్.ఎల్.ఎ. గారి ఫండునుంచి శరబేశ్వర ఆలయము నుండి కరీంనగర్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం 2,00,000-00 (32). మెయిన్‌రోడ్డునకు ఎస్.వి.లైట్లు (30) వేయనైననది. (33). క్రొత్త ట్యూబులైట్లు (50)సెట్లు వేయనైనది. (34). నీలకంఠేశ్వర ఆలయం నుండి మెదక్ రోడ్ వరకు రోడ్డు వేయనైనది. (35). పి.డబ్ల్యు.డి. రోడ్డు నుండి వడ్డెర కాలనీ వరకు బి.టి 5,00,000-00 (36). పి.డబ్ల్యు.డి. రోడ్ టు సీతారామాంజనేయ థియేటర్ రోడ్డు నిర్మాణం.

జడ్.పి.టి.సి.: శ్రీమతి బూర విజయ - సిద్దిపేట; ఎం.పి.టి.సి.లు: శ్రీమతి సక్కుబాయి, జి.నరేష్‌గౌడ్, పీరబత్తిని జనార్ధన్

ప్రగతి పథంలో సిద్ధిపేట యం.పి.పి.

శ్రీ కొమరయ్య
అధ్యక్షులు

నంది ఎల్లయ్య
సిద్ధిపేట ఎం.పి.



కె.చంద్రశేఖర రావు
రాష్ట్ర రవాణా శాఖమంత్రి

డి.అనిత
ఉపాధ్యక్షురాలు

డి.అనిత
ఉపాధ్యక్షురాలు

ఎం.పి.టి.సి.సభ్యులు

వంగ ఇంద్రసేనారెడ్డి ఎం.పి.టి.సి., పొన్నాల
వేముల నర్సయ్య ఎం.పి.టి.సి., ఇరుకోడు
ఎ.నాంపల్లి ఎం.పి.టి.సి., తడకపల్లి
నిమ్మ నర్సింహ్మారెడ్డి ఎం.పి.టి.సి., ఎన్సాన్ పల్లి
బట్టు లింగం ఎం.పి.టి.సి., మిట్టపల్లి
జి.దుర్గయ్య ఎం.పి.టి.సి., రాఘవాపూర్
కె. వెంగల్‌రావు ఎం.పి.టి.సి., పుల్లూర్
పండి ఎల్లయ్య ఎం.పి.టి.సి., నారాయణరావు పేట
బి. చంద్రవ్వ ఎం.పి.టి.సి., నారాయణరావుపేట
జి.ఎల్లవ్వ ఎం.పి.టి.సి. బుస్సాపూర్
ఎం.సత్తమ్మ ఎం.పి.టి.సి. తోర్నాల.
బి. అంజమ్మ ఎం.పి.టి.సి ఘనాపూర్
మేకల లక్ష్మి ఎం.పి.టి.సి చింతమడక
బి. శ్రీనివాస్ ఎం.పి.టి.సి లింగారెడ్డిపల్లి I
జి. నరేష్ కుమార్ ఎం.పి.టి.సి లింగారెడ్డిపల్లి II
వి. జనార్ధన్ ఎం.పి.టి.సి లింగారెడ్డిపల్లి III
వి. సక్కుబాయి ఎం.పి.టి.సి లింగారెడ్డిపల్లి IV
తక్సీర్ అహ్మద్ కో-ఆప్షన్ మెంబర్

మండల పరిషత్ అభివృద్ధి కార్యక్రమములు 1995-96.

1. రూ. 8,57,200 లక్షల రుణాలు రూ.3,86,000 సబ్సిడి రూపేణా గిరిజన సంక్షేమ అధికారి నుండి లింగారెడ్డి పల్లి గ్రామముకు మంజూరు అయినవి, (37) గిరిజన లబ్ది దారులకు ఇవ్వనైనది.
2. రూ.15,92, 300% లక్షల రుణాలు మరియు రూ. 7,81,800 సబ్సిడి రూపేణ జిల్లా గ్రామీణాభివద్ది సంస్ద మరియు వివిధ బ్యాంకుల ద్వార 359 లబ్దిదారులకు అప్పు మంజూరు ఇవ్వనైనది.
3. బి.సి.లకు వెనుకబడిన తరగతుల కులము వారికి (12) సామూహిక సేద్యపు బావులు మంజూరు గావించ బడినవి. ఒక్కటికి. రూ. 27,200% పూర్తి సబ్సిడి మంజూరు ఇవ్వనైనది.
4. యస్.సి. హరిజనులకు (12) మంది సామూహిక సేద్యపు బావులు మంజూరు చేయనైనది.ఒక్కటికి. రూ. 27,200 చొ॥న సబ్సిడిపై మంజూరు చేయనైనది.

1996-97.

1. ముఖ్యమంత్రి యువజన పథకము. (7) ఏడు గ్రూపులకు ప్రశాంత్‌నగర్ రాఘవాపూర్ గ్రామములకు జిల్లా యువజన సంక్షేమ అధికారి, సంగారెడ్డి నుండి రూ. 6.70.000 మంజూరు చేయనైనది.
2. రూ. 29, 86, 400 లక్షలు ఋణాలు మరియు రూ. 13,'83' 151 సబ్సిడి రూపేణా జిల్లా సమగ్ర అభివద్ది అధికారి, సంగారెడ్డి సంస్ద నుండి మరియు వివిధ బ్యాంకుల ద్వారా 148 మందికి అప్పు మంజూరి అయినది.
3. వెనుకబడిన తరగతి కులము బి.సి.లకు (13) సామూహిక సేద్యపు బావులు మంజూరి ఇవ్వనైననది. ఒక్కంటికి రు.27,200 చొప్పున సబ్సిడి గలదు.
4. హరిజన కులము యస్.సి. (16) సామూహిక సేద్యపు బావులు మంజూరు గావించబడినవి. వీటికి ఒక్కంటికి రూ.27,200 చొప్పున సబ్సిడి గలదు.
5. రూ.12,64,500/- 1405 మంది వృద్దులకు వృద్దాప్య పించన్లు మంజూరు 1997-98 ఇవ్వనైనది ప్రతి ఒక్కరికి 75/-చొప్పున.

1. రూ. 8,32,908లక్షల రుణాలు మరియు రూ.5,82,700 సబ్సిడిపై జిల్లా సమగ్ర గ్రామీణ అభివృద్ది సంస్థ సంగారెడ్డి ద్వారా 48లాభోక్తులకు 11గ్రామములకు మంజూరు చేయనైనది.
2. రూ.10,56,375, 1565వృద్దులకు వృద్దాప్య పెన్షన్ మంజూరు పంపిణీ చేయనైనది. ప్రతి ఒక్కరికి రు.75/-చొప్పున.

జిల్లాలో దర్శనీయ స్థలాలు

గత చరిత్ర ఎంతోగలిగిన అనేక ప్రదేశాలు మెదక్ జిల్లాలో ఉన్నాయి. శాతవాహనుల చరిత్రను తెలిపే కొండాపూర్ మ్యూజియం నుండి బి.హెచ్.ఇ.ఎల్. వంటి దర్శనీయ స్థలాలు జిల్లాలో ఉన్నాయి. వాటిలో కొన్ని స్థలాల గురించి తెలుసుకొందాం.

జోగిపేట

ఇది అందోలు తాలూకా ప్రధాన కేంద్రంగా ఉండేది. ఇది మెదక్‌కు 32 కి.మీ.ల దూరంలో వుంది. హైదరాబాద్‌కు 86 కి.మీ.ల దూరంలో వుంది. ఈ ఊరులో క్రీ.శ. 11, 12 శతాబ్దాలలో జైనులు అధికంగా వుండేవారు. ఇప్పటికి కూడా ఇక్కడ జైన వసతి వున్నది. ఈ వసతి జైన తీర్థంకరుల విగ్రహాలు వున్నచోట వుంది. ఇక్కడ జైనజోగులు నివసించడంచేత దీనికి జోగిపేట అని పేరు వచ్చింది.

ఆంధ్రజన సంఘం మొదటి మహాసభ 1930లో ఇక్కడే జరిగింది. ఈ సభకు సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. ఇక్కడే ఈ సంఘం పేరును ఆంధ్ర మహాసభగా మార్చారు.

మెదక్

ఇది పురాతనమైన పట్టణం. దీనిని పూర్వం సిద్ధాంతం అని పిలిచేవారు. దీనిని పూర్వం శాతవాహనులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, వేంగి చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, బహమనీలు, బరద్‌షాహీలు, కుతుబ్‌షాహీలు పరిపాలించారు. బహమనీల పరిపాలన క్రిందకి రాకముందు దీనిని సాదాపూర్, మెదక్ అనే పేర్లతో పిలిచేవారు. గోల్కొండ నవాబులు పరిపాలించిన కాలంలో దీనిని గుల్షనాబాద్ అని వ్యవహరించే వారు. తదనంతరం అసఫ్‌జాహీలు దీనికి మెతుకు దుర్గం అని పునఃనామకరణ చేశారు. కాలక్రమేణా ఇది మెతుకుగాను, తరువాత మెదక్‌గాను మారింది. ఇక్కడ ఉన్న కోట, చర్చి చూడదగినవి. మెదక్ కోటను కాకతీయ రాజులు నిర్మించారు. దీనిని కుతుబ్‌షాహీలు పునర్నిర్మించారు. ప్రస్తుతం ఉన్న కోట 90 మీటర్ల ఎత్తు ఉంటుంది. దక్కన్‌లో నిర్మించిన కోటలలో ఇది ఒక ముఖ్యమైన కోట. ఈ కోటలో ఇత్తడితో తయారు చేసిన 10 అడుగుల పొడవున్న తుపాకీ ఒకటి వుంది. ఈ తుపాకీని క్రీ.శ. 1620లో బుడతకీచుల కోసం రోటర్‌డాంలో తయారు చేశారు.

మెదక్ కోటలోని ఒక ద్వారంపై రెండు తలలతో, తన పళ్లు, గోళ్ళ మధ్య రెండు ఏనుగులను పట్టుకున్న గ్రద్ద బొమ్మ చెక్కబడి వుంది.

స్వర్ణోత్సవాల సందర్భంగా

కె.లచ్చయ్య, ఉపాధ్యక్షుడు

దేవర వాసుదేవరావు, ఎం.ఎల్.ఎ.

జె.యాదగౌడ్

ఎం.భూదయ్య

సి.హెచ్.కామయ్య

జె.చంద్రాగౌడ్

చేగుంట మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీ

2 సంవత్సరాల పాలనలో అభివృద్ధిపథంలో గ్రామ పంచాయతీ

ఉత్తమ గ్రామ పంచాయతీగా కార్నల్‌పల్లి

- గ్రామంలో రు.1.80 వేలతో పైపులైను
- రు.8 వేలతో ఎస్.సి.కాలనీకి రోడ్లు
- 50 శాతం శ్రమదానం కింద రు.40 వేలతో రోడ్లు
- 30 శాతం శ్రమదానం కింద రు.2 లక్షలతో మురికికాలువలు
- 30 శాతం శ్రమదానం కింద రు.50 వేలతో బస్ షెల్టర్
- 30 శాతం శ్రమదానం కింద రు.1 లక్షతో మెటల్‌రోడ్డు

జె.పుష్పమ్మ

- గ్రామానికి మెయిన్ రోడ్డు రు.50 వేలతో శ్రమదానం కింద.
- 40 రేషన్ కార్డుల మంజూరు.
- 30శాతం శ్రమదానంతోరు.1 లక్షతో పాఠశాల ప్రహరీగోడకు ప్రతిపాదనలు.

పి.భూపతి

పిరువా బాల్‌రెడ్డి, సర్పంచ్

- బలహీన వర్గాలకు రు.1.30 వేలతో 11 గృహాలు, రు.15 వేలతో మంచినీటికై చేతి పంపు
- రు.1 లక్షతో ఫీడర్ ఛానల్
- రు.1.50 వేలతో పంచాయతీ భవన నిర్మాణం.

సి.హెచ్.నర్సమ్మ

22

రెండు సం॥రాల పరిధిలో

అభివృద్ధి పథంలో

తొగిట గ్రామ పంచాయితి



శ్రీ.కరణం. రాంచందర్ రావు.
ఎమ్.ఎల్.ఎ.

శ్రీ.కె. మాణిక్ రెడ్డి
మెదక్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు

శ్రీమతి. కసిరెడ్డి లక్ష్మి
సర్పంచ్

★ రు.25వేలతోటి తొగిట గ్రామంలో పైపులైన్ నిర్మాణం.

★ రు.10వేలతో హరిజన వాడలో ఎ.ఆర్ డబ్లు, ఎస్ కింద పైపులైను.

★ రు.2లక్షలతో సుల్తాన్ పూర్‌కు మంచినీటి సౌకర్యం మరియు రు.1లక్షతో సుల్తాన్‌పూర్‌లో కమ్యునిటి హాల్. నిర్మాణం.

★ రు.6.75లక్షలతో తోగిట గ్రామంలో ఫ్లొరైడ్ స్కీం.

★ రు.0.75వేలతోటి ఎ.సి.డి.లో సుల్తాన్ పూర్ నుండి తోగిట వరకు పి.డబ్లు.డి. రోడ్ నిర్మాణం.

★ రు.30వేలతోటి 15% జె.ఆర్.వై.తో మంచినీటి బోర్లు సుల్తాన్ పూర్‌లో 3 తోగిటలో 4బోర్లు.

★ రు.2.10లక్షతోటి మురికి కాలువలు, పాఠశాల ప్రహరిగోడ, కొల్తాబాద్ రోడ్, కల్వర్ట్ నిర్మాణం.

★ 175 రేషన్ కార్డుల పంపిణి. (కొత్తవి)

★ ఆర్.పి.హెచ్ కింద, 26 గృహాలు, ఎ.సి.ఉ.పి. క్రింద 13 గృహాలు, ఐ.ఎ.వై. క్రింద 29 గృహలు పి.వి.పి అప్లికేషన్స్ కింద 8 గృహాలున నిర్మించమని తెలిపారు.

★ పి.వి.పి.లో రాయన్ చెరువులో హ్యాండ్‌బోరు రు.0.25 వేలతోటి.

★ ప్రాధమిక పాఠశాలలు, తోగిట, సుల్తాన్‌పూర్ లోరు. 2.50 వేలతోటి అదనపు గదుల నిర్మాణం.

★ రు.1.50వేలు తోగిట నుంచి శాలిపేట రోడ్డు నిర్మాణం.

★ రు.1లక్షతో రాయిన్ చెర్వుకు మెటల్ లింక్ రోడ్డు నిర్మాణం.

ప్రతిపాదనలు

★ సుల్తాన్ పూర్ ఊర చెరువుకు. రు.50వేలు ★ రాయిన్ చెర్వు మరమత్తుకు రు.98వేలు

★ సుల్లాన్ పూర్ పి.డబ్లు.డి. రోడ్డు నుండి వయా తొగిట, శాలిపేట వరకు రోడ్డు నిర్మాణం కొరకు రు. 1.50వేలు.

వార్డు మెంబర్లు

1. శ్రీ. లంబాడి చంద్య (ఉపసర్పంచ్)
2. శ్రీమతి.యమ్. కిషనవ్వ (వార్డు మెం)
3. యు. అంజయ్య
4. బి.బాలకిష్టయ్య
5. శ్రీమతి. యమ్. వెంకవ్వ
6. శ్రీ.కసిరెడ్డి. సిద్ధిరాంరెడ్డి
7. యం. దుర్గయ్య
8. యస్. రామయ్య
9. శ్రీమతి. యల్. లక్ష్మి
10. శ్రీమతి. యస్. చంద్రమ్మ

బాతిక్ చిత్రకారుడు బాలయ్య 'మన మెతుకుసీమ'
కోసం ప్రత్యేకంగా వేసిన 'అన్నపూర్ణ కలశం'



చిత్రంలోని విశేషాలు

మొక్కజొన్న, వరివంగడాలు, మంజీరాద్యాం, పరిశ్రమలు (పటాన్‌చెరువు)
మామిడిపండ్ల పరిశోధన కేంద్రం, ఏడుపాయల దుర్గ,
మెదక్‌కోట ప్రక్కన చర్చి, వరినాట్లు

దక్షిణ భాగతదేశంలో ఉన్న మూడు పెద్ద క్రైస్తవ మందిరాలలో ఒకటి మెదక్‌లోనే వుంది. దీని నిర్మాణం 1914లో ప్రారంభించి .1924లో ముగించారు. ఇందులో ప్రధాన ప్రార్థనా మందిరం పొడవు 91 మీటర్లు, వెడల్పు 45.5 మీటర్లు. ఈ చర్చికి పెద్ద కిటికీలు అమర్చబడి వున్నాయి. ఈ కిటికీలకు రంగుటద్దాలను పొదిగారు. ఈ అద్దాల మీద బైబిలులోని వివిధ సంఘటనలను, క్రీస్తుశిలువ వేయబడిన వైనాన్ని చిత్రించారు. దీని ద్వారం 53 మీటర్లు ఎత్తు వుంటుంది. ఒకేసారికి ఐదువేల మంది ఇందులో కూర్చుని ప్రార్థనలు జరుపవచ్చు.

మెదక్‌కు ఈశాన్యంగా ఏడు పాయలు అనే స్థలం వుంది. ఇక్కడ మంజీరా ఉపనదులు అయిన ఏడు నదులు సంగమం చెందుతాయి. ఈ దృశ్యం చూడడానికి చాలా మనోహరంగా వుంటుంది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రినాడు ఇక్కడ జరిగే ఏడుపాయల జాతరకు రాష్ట్రం నలుమూలల నుండి లక్ష మందికిపైగా వస్తూ వుంటారు.

కొండాపూర్

ఇది హైదరాబాద్‌కు 69 కి.మీ.ల దూరంలో ఉంది. క్రీస్తుపూర్వం రెండు, మూడు దశాబ్దాలకు చెందిన విగ్రహాలు ఇక్కడ దొరికాయి. దొరికిన ఋజువులను బట్టి శాతవాహనులు చుట్టూ ప్రాకారాలు నిర్మించిన ముప్పై పట్టణాల్లో ఇది ఒకటి అని నమ్ముతున్నారు. రాష్ట్ర పురావస్తు శాఖ వారు నిర్వహించిన త్రవ్వకాల్లో బయటపడిన శిథిలావస్థలో ఉన్న చైత్యాలు, స్థూపాల్ని బట్టి పూర్వం కొండాపూర్ పెద్ద బౌద్ధ కేంద్రంగా ఉండేది అని తెలుస్తోంది. క్రీస్తు పూర్వం 37 నుండి క్రీస్తుశకం 14 వరకు రోమ్‌ను పరిపాలించిన ఆగస్టీన్ కాలానికి సంబంధించిన బంగారు నాణాలు, వెండినాణాలు, కవచము, దంతపు వస్తువులు టెర్రాకొట్టాతో చేసిన గాజుల తాలూకు ముక్కలు, వివిధ రకాల పూసలు ఇక్కడ లభ్యమయ్యాయి. దొరికిన రుజువులన్నిటిని బట్టి పూర్వం కొండాపూరు చాలా ముఖ్యమైన నగరమనీ, ఇది క్రీ.శ రెండవ శతాబ్దంలో శిథిలమైపోయిందని ఊహిస్తున్నారు. ఇక్కడ వున్న పురావస్తు శాఖవారి ప్రదర్శనశాలలో వివిధ విగ్రహాలు, వస్తువులు దాదాపు 8100 ఉన్నాయి.

పటాన్‌చెరు

హైదరాబాద్-షోలాపూర్ జాతీయ రహదారిమీద హైదరాబాద్‌కు 32 కి.మీ.ల దూరంలో పటాన్‌చెరువు వుంది. ఇది పూర్వం బీదర్, గుల్షనాబాద్ (మెదక్) రెవెన్యూ డివిజన్‌కు ప్రధాన కేంద్రంగా వుండేది. ఈ గ్రామంలోపల, పరిసర ప్రాంతాల్లోను క్రీ.శ.12 నుండి 15వ శతాబ్దం మధ్య కాలంలో నిర్మించిన అనేక దేవాలయాలు వున్నాయి. ఇక్కడ కనిపిస్తున్న దేవాలయాలను బట్టి మధ్యయుగం నాటి మత, రాజకీయ జీవన పరిస్థితులు ఎలా ఉండేవో కొంత వరకు అర్థమవుతుంది. ఈ గ్రామ సరిహద్దులలో కుతుబ్‌షాహీల ఫక్కీలో నిర్మించిన రెండు గోరీలు వున్నాయి. వీటిలో ఒక గోరీపై అరబిక్‌లో వ్రాసిన రాతలు వున్నాయి. క్రీ.శ.13వ శతాబ్దానికి చెందిన జైన మందిరాలు కూడా ఇక్కడ ఎక్కువగానే కనిపిస్తాయి. దీనిని బట్టి ఇది జైనులకు కూడా ముఖ్యకేంద్రంగా ఉండేదని అర్థమవుతుంది. ఇక్కడ కనుగొనబడిన జ్ఞాపకచిహ్నాలలో ఒక స్తంభంపై కమలం చుట్టూ గ్రహగతులు చిత్రించబడి ఉండడం విశేషం.

దక్షిణ భారతంలో పటాన్‌చెరు పెద్ద పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. మెట్ట పంటల గురించి పరిశోధన జరిపే ఏకైక అంతర్జాతీయ సంస్థ ఇక్రిసాట్ కూడా ఇక్కడే వుంది.

జహీరాబాద్

హైదరాబాద్-షోలాపూర్ జాతీయ రహదారిమీద హైదరాబాద్‌కు 107 కి.మీ.లలో జహీరాబాద్ వుంది. జహీరాబాద్ తాలూకాకు జహీరాబాద్ ప్రధాన కేంద్రంగా వుంది. ఇది రైల్వేస్టేషన్ కూడా. దీనిని పూర్వం ఈఖలి అని పిలిచేవారు. తరువాత జహీర్‌యార్ జంగ్ పేరు మీదుగా దీనిని జహీరాబాద్ అని నామకరణం చేశారు. ఇతడు ఈఖలికి జాగీర్‌దారుగా వుండేవాడు. జహీరాబాద్ సరిహద్దులలో ఉన్న సయ్యద్‌షా అబ్దుల్ అజిద్ ఖాద్రీషా గోరీ వద్దకు ముస్లిములు, హిందువులు కూడా వచ్చి పూజలు జరుపుతారు. ఈయన గౌరవార్థం జరిపే ఉరుసులో అనేక వేల మంది పాల్గొంటారు. ఇక్కడ కుష్ఠురోగ నివారణా చికిత్సాలయం వుంది. ఇక్కడికి పొరుగు రాష్ట్రం నుండి కూడా చికిత్స కోసం వస్తారు.

ఇక్కడ సింగూరు వద్ద మంజీరా మీద నిర్మించిన రిజర్వాయరు జంటనగరాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నది. ఈ రిజర్వాయరును విస్తరించడానికి జరిపిన త్రవ్వకాలలో చాళుక్యుల కాలం నాటి శిల్పకళ ఉట్టిపడే 300 వస్తువులు దొరికాయి. మంజీరా డ్యాం వద్ద నిర్మించనున్న వస్తుప్రదర్శనశాలలో వీటిని ప్రదర్శించడానికి నిశ్చయించారు.

అభివృద్ధి పథంలో పోసాన్‌పేట గ్రామము
అందోల్ మండలం-మెదక్ జిల్లా

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి


ఎం. రాజయ్య
రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి


జి. ఎల్లయ్య
ఎం.పి.టి.సి. మెంబర్

- రు.1.20 వేలతో మినీ వాటర్ ట్యాంకు '40 వేల' కెపాసిటి.
- రు.2 లక్షలతో జోగిపేట నుంచి పోసాన్‌పేట వరకు మెటల్‌రోడ్ నిర్మించినాము.
- రు.1.20 వేలతో అంగన్‌వాడీ బిల్డింగ్ నిర్మించినాము.

ప్రతిపాదనలు

- జడ్.పి. ఫండ్ కింద రు.1.30 వేలతో పైపులైను మరియు సర్ఫేస్‌లోడ్ చేయటం.
- ప్రైమరీ స్కూల్ బిల్డింగ్ కోసం రు.1.50 వేలతో నిర్మించాలి.
- వీటనన్నింటిని ఎం.ఎల్.ఎ. గారి సహకారంతో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేయగలము.

మెదక్ జిల్లా రతనాల హారం బి.హెచ్.ఇ.ఎల్.

అది మెతుకుసీమ మెడలోని రతనాల హారం. మెతుకుసీమ చైతన్య ప్రగీప్తి. వెలుగు దివ్వె. మెతుకుసీమ నుండి సాంకేతిక విజ్ఞాన వెలుగుల్ని ప్రసరిస్తూ వెలుగొందుతున్న సంస్థ. జిల్లాకేగాక, రాష్ట్రానికి, యావద్భారతావనికే అది గర్వకారణం. మెతుకుసీమ గుండెచప్పుళ్ళతో భాసిస్తున్న ఆ సంస్థ కేంద్ర ప్రభుత్వ రంగంలో అగ్రగామిఅయిన భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ (బి.హెచ్.ఇ.ఎల్.) మెదక్ జిల్లా రామచంద్రాపురంలో 1965లో స్థాపించబడింది. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన భారీ యంత్ర పరికరాలు తయారు చేయడానికి ఉద్దేశింపబడినది. ఈ సంస్థ స్టీమ్‌టర్బైన్‌లను, గ్యాస్‌టర్బైన్‌లను, టర్బో జనరేటర్లను, బాయిలర్ ఫీడ్ పంపులను, కంప్రెషర్లను, హీట్ ఎక్ఛేంజర్లను, బౌల్ మిల్లులను, స్విచ్‌గేర్ తదితర పరికరాలను తయారు చేయగల సామర్థ్యం కలిగి వుంది.



బి.హెచ్.ఇ.ఎల్. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్

1965లో 50మందికి ఉపాధి కల్పిస్తూ ప్రారంభమైన ఈ పరిశ్రమ ఈనాడు 12,000మందికి ప్రత్యక్షంగాను మరో 10,000మందికి పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్నది. 1965నాటికి జిల్లాలో చెప్పుకోదగిన పరిశ్రమ "నిజాంషుగర్స్" మాత్రమే. బి.హెచ్.ఇ.ఎల్. ఏర్పడిననాటి నుండి జిల్లా పారిశ్రామికాభివృద్ధికి ప్రముఖ పాత్ర వహించింది. అనేక అనుబంధ పరిశ్రమలు ఈ ప్రాంతంలో అభివృద్ధికావడానికి బి.హెచ్.ఇ.ఎల్. కారణమైంది. సహకరించింది. జిల్లా పారిశ్రామికంగా ముందడుగు వేయడానికి ప్రధానకారణం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ ఉనికియే. ఈ ప్రాంత ఆర్థిక సాంస్కృతిక స్వరూప స్వభావాలలో ఎంతో అభివృద్ధికి నాంది పలికింది బి.హెచ్.ఇ.ఎల్. అనడంలో అతిశయోక్తి లేదు.

బి.హెచ్.ఇ.ఎల్. దేశవ్యాపితంగా 14 యంత్ర తయారీకేంద్రాలు కలిగి విద్యుత్, పారిశ్రామిక రవాణా రంగాలకు యంత్రపరికరాలు అందిస్తున్నది. దేశంలోని ఇంజనీరింగ్ పరిశ్రమలలో ఇది అగ్రగామి జాతీయంగాను, అంతర్జాతీయంగాను అత్యున్నత ప్రమాణాలు కలిగి పేరు ప్రఖ్యాతులు పొందింది. ప్రపంచంలో అతిపెద్ద సంస్థలుగా పేరొందిన 500 సంస్థలలో బి.హెచ్.ఇ.ఎల్. ఒకటి ప్రపంచంలో విద్యుత్ యంత్రాల తయారీలో పేరుపొందిన 12 ప్రముఖ సంస్థలలో బి.హెచ్.ఇ.ఎల్. ఒకటిగా ఉన్నది. మొత్తం భారతదేశంలోని విద్యుత్ స్థాపక సామర్థ్యంలో 75 శాతం యంత్రాలు బి.హెచ్.ఇ.ఎల్. సరఫరా చేసినవే.

ఇంజనీరింగ్ రంగంలోని ప్రక్రియలన్నీ చేపట్టి ప్రావీణ్యం సంపాదించి అత్యున్నతమయిన ఇంజనీరింగ్ సంస్థగా పేరొందింది. ఈ సంస్థ ప్రణాళిక ప్రకారం వివిధ దశలుగా అభివృద్ధి చెందుతూ నేటిస్థితికి చేరింది. మొదటి దశ ప్రాజెక్టు అమలు 1959-1965 వరకు రెండవదశ సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం, మూడవ దశ ఉత్పత్తులలో వైవిధ్యాన్ని చేపట్టడం, (వివిధరకాల ఉత్పత్తులను చేపట్టడం) నాల్గవ దశలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరచి అభివృద్ధి చేసుకోవడం. ఐదవదశలో కొనుగోలుదారుల అవసరాలకనుగుణంగా వ్యూహాన్ని అమలులో పెట్టడం. ఆరవ దశలో నూతన విధానాల మూలంగా వచ్చిన పెనుసవాళ్ళను ఎదుర్కొంటూ ప్రపంచ మార్కెట్ శక్తుల పోటీలో నిలబడటం. ఈ విధంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ అత్యుత్తమ సంస్థగా నిలిచి, నేటి వరకు 20 వేల భారీ యంత్రపరికరాలను దేశానికి అందించింది.

నూతన ఆర్థిక విధానాల దుష్ఫలితం

ఈ సందర్భంగా బి.హెచ్.ఇ.ఎల్. ఎదుర్కొంటున్న పెనుసవాలుకు కారణం అయిన నూతన ఆర్థిక విధానాలను ప్రస్తావించికపోతే అసంపూర్తిగా ఉంటుంది. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశ విద్యుత్‌స్థాపక సామర్థ్యం 3500 ఎం.డబ్ల్యు. మాత్రమే. నేడు 85,000 ఎం.డబ్ల్యు. స్థాపక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాం. ప్రభుత్వరంగ సంస్థ అయిన బి.హెచ్.ఇ.ఎల్. ఇందుకు పూర్తిగా దోహదపడింది. పారిశ్రామికాభివృద్ధికి కీలకమైన విద్యుత్ రంగంలో పెట్టుబడులు అధికంగా కావలసి ఉంది. 1947 నుండి 1956 వరకు విద్యుత్ రంగంలో పెట్టుబడుల కోసం వివిధ పెట్టుబడిదారీ దేశాలలోని పాలకవర్గాలను, పెట్టుబడిదారులను భారత ప్రభుత్వం అభ్యర్థించింది. అమెరికా తదితర పెట్టుబడిదారీ దేశాలుతిండిగింజలు లేని మీకు పరిశ్రమలెందుకు తిండిగింజలు పండించుకోండని. మన దేశాన్ని అవహేళన చేశాయి.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం - మిరుదొడ్డి

జి.ఎలక్షన్ రెడ్డి
డి.సి.సి.బి.ఛైర్మన్

నర్మా చంద్రము
పి.ఎ.సి.యస్.ఛైర్మన్
డి.సి.సి.బి.డైరెక్టర్



లింగాల రాజలింగారెడ్డి
పి.ఎ.సి.ఎస్.వైస్‌ఛైర్మెన్

ఎ.శంకర్
పి.ఎ.సి.ఎస్.కార్యదర్శి

- సొసైటి పరిధిలో ధర్మారం, మిరుదొడ్డి, కాసులాబాద్, అందె, కొండాపూర్, లక్ష్మీనగర్ గ్రామాలు కలవు.
- మిరుదొడ్డి పి.ఎ.సి.ఎస్. సంఘ సభ్యులు 1543
- సొసైటి టర్నోవర్ 19,08,266 రూపాయలు.
- పోయినసారి వసూలు శాతం దీర్ఘకాలిక రుణాలు 53%. స్వల్పకాలిక క్రాప్‌లోన్ 62%
- ఎస్.టి.కొత్తరుణాలు 21మందికి 65,000
- ఖరీప్ పంట (S.A.O.) 50మందికి 2,00,000
- పట్టు పురుగులకు డి.ఆర్.డి.ఏ. కింద 8మందికి 1,56,000
- ఎల్.టి. రెండు ట్రాక్టర్లు ఇద్దరికి 4,00,000
- సర్ఫేస్ బోర్లు - గార్ల యూనిట్లకు 8మందికి 1,40,600
- ఎస్.టీస్‌కి పందుల గురించి 14మందికి 2,10,000.
- 1997-98 ఎల్.టి. అలాట్‌మెంట్ 2.50లక్షలు మంజూరు అయినాయి రైతులకు అప్పలు ఇవ్వగలము.
- 1997-98సంవత్సరంనకు 80% వసూలు చేయుటకు లక్ష్యము పెట్టుకున్నాం.

డైరెక్టర్స్

దార మల్లయ్య మిరుదొడ్డి	ఎరుకల మల్లయ్య కొండాపురం	చాట్లపల్లి శంకరయ్య మిరుదొడ్డి	నేరండ్ల యాదయ్య మిరుదొడ్డి
టి.పర్శరాంలు కాసులాబాద్	ఎం.యాదయ్య అందె	ఎల్లగౌని ప్రభాకర్ మిరుదొడ్డి	పుట్ట వజ్రవ్వ కొండాపూర్
సత్యనారాయణగౌడ్ కొండాపూర్	సోమగల్ల లచ్చవ్వ కొండాపూర్		బాల్‌రెడ్డి ధర్మారం

భారత పెట్టుబడిదారులకు ఆనాడు విద్యుత్ రంగంలో పెట్టుబడులు బెట్టగల శక్తిలేదు. ఆనాడు సోషలిస్టు దేశాలైన సోవియట్ రష్యా, జెకోస్లోవేకియా ముందుకు వచ్చాయి. ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపిస్తే విద్యుత్, స్టీలు, తదితర మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తామన్నాయి. ఈ పూర్వరంగంలోనే 1959లో భారత ప్రభుత్వానికి, ఆనాటి సోషలిస్టు జెకోస్లోవేకియా ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒప్పందం ప్రతిరూపమే బి.హెచ్.ఇ.ఎల్. రామచంద్రాపురం సంస్థ. అదే విధంగా ఆనాటి సోవియట్ తదితర సోషలిస్టు దేశాల సహకారంతోను, కోట్లాది భారతీయుల త్యాగాలతోను ఏర్పడినవే నేటి 239 ప్రభుత్వరంగ సంస్థలు. ప్రభుత్వరంగంలోని మౌలిక సదుపాయాలను ఉపయోగించుకొని గత 30 సంవత్సరాలుగా వినిమయ వస్తువుల రంగంలో విపరీతంగా లాభాలు సంపాదించి పెట్టుబడులు పోగు చేసుకున్నారు. భారత పెట్టుబడిదారులు. వేరొక వైపున కోట్లాది భారత ప్రజలు ప్రభుత్వ విధానాల వలన మార్కెట్లో వస్తువులు కొనలేక, రెండు పూటలా తిండికి నోచక పేదరికంలో ఉన్నారు. నేడు పెట్టుబడిదారులు వారి పెట్టుబడులతో ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కొనివేయాలనే పథకంలో భాగమే ఈ నూతన ఆర్థిక విధానాలు. భారత మార్కెట్‌లో ప్రజల పేదరికం వలన అనేక పరిమితులు ఏర్పడ్డాయి. భారత పెట్టుబడిదారులకు విదేశీ మార్కెట్లు అవసరమయ్యాయి. అందుకు బహుళజాతి కంపెనీలలో మిలాఖత్ ఒప్పందాలతో భారత పెట్టుబడిదారులు నూతన ఆర్థిక విధానాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను దెబ్బతీస్తున్నారు. భారత ప్రభుత్వం విద్యుత్‌రంగాన్ని దేశ విదేశీ పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నది. నాణ్యమయిన యంత్రాలను తక్కువ ధరకు ఇస్తానన్నా బి.హెచ్.ఇ.ఎల్.కు ఆర్డర్లు ఇవ్వకుండా విదేశీ కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డర్లు ఇస్తున్నాయి. పశ్చిమబెంగాల్ వామపక్ష ప్రభుత్వం మాత్రం బి.హెచ్.ఇ.ఎల్.కు ఆర్డర్లు ఇస్తున్నది. ప్రైవేటు పెట్టుబడిదారులు బి.హెచ్.ఇ.ఎల్. యంత్రాలను కొనరు. ప్రభుత్వరంగంలో విద్యుత్ ఉండడంవల్లనే నేడు రాష్ట్రంలో ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాలలో విద్యుత్ మోటార్ల ద్వారా తక్కువ ఖర్చుతో సాగునీటి వసతిని ఏర్పాటు చేసుకొని తిండిగింజలు పండిస్తున్నారు. మన మెతుకు సీమలో కూడా విద్యుత్ మోటార్ల ద్వారానే నీటిపారుదల ప్రధానంగా ఉంది. విద్యుత్ ప్రైవేటు పరమయితే యూనిట్‌కి రు.3 పెట్టి పంటలు పండించగలమా. మెదక్‌జిల్లా సాంకేతిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధికి గత 30 ఏళ్ళుగా దోహదపడుతున్న బి.హెచ్.ఇ.ఎల్.కు నష్టం కలిగించేటటువంటి, వ్యవసాయాన్ని దెబ్బతీసే ఈ నూతన ఆర్థిక విధానాలను జిల్లా ప్రజానీకం వ్యతిరేకించవలసిన అవసరం ఎంతయినా ఉంది.



రూపొందుతున్న దశలో టర్బైన్ రోటర్

ఉద్యోగుల సౌకర్యం కోసం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ అనేక సంక్షేమ పథకాలను చేపట్టింది. 5000 నివాస గృహాలతో టౌన్‌షిప్ నిర్మించడం జరిగింది. స్వంత గృహాల పథకంలో భాగంగా 1000 ఎల్.ఐ.జి. ఇళ్ళు, 2,827 ఎం.ఐ.జి., హెచ్.ఐ.జి. ఇళ్ళు నిర్మించడంలో బి.హెచ్.ఇ.ఎల్. సహాయం ఎంతో ఉంది. 168 పడకల ఆస్పత్రి నిర్మించి ఉద్యోగులకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నది. 8 పాఠశాలలు, 2 జూనియర్ కాలేజీలు, ఒక డిగ్రీ కాలేజి, బ్యాంకు, పోస్టాఫీసు, ఆటల కోసం సదుపాయాలు కల్పించింది. మానసిక వికలాంగులయిన పిల్లల కోసం పాఠశాల ఏర్పాటు చేసింది. ఈ విధంగా సంక్షేమ పథకాల ఏర్పాటులో బి.హెచ్.ఇ.ఎల్. ప్రశంసనీయమయిన పాత్ర నిర్వహిస్తున్నది.

1965-66లో రు.26 కోట్ల టర్నోవర్‌తో ప్రారంభమై 1997-98 నాటికి రు.1500 కోట్ల టర్నోవర్ చేసే స్థాయికి ఎదిగి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను దాదాపు 25,000 మందికి ఉపాధి కల్పిస్తూ, దేశంలోనేగాక ప్రపంచంలోనే మెతుకు సీమకీర్తి పతాకం ఎగురవేస్తూ నిలిచిన బి.హెచ్.ఇ.ఎల్. కలకాలం ఇలాగే వర్ధిల్లాలనీ, గతంలో లాగే ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యుత్ యంత్రాల తయారీ పరిశ్రమగా కొనసాగాలనీ, మెతుకుసీమ ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక, వికాస ప్రస్థానంలో బి.హెచ్.ఇ.ఎల్. ప్రముఖ పాత్ర వహిస్తూ ఉండాలని కోరుకుందాం.

ఈ సంస్థ తన ఉద్యోగులను ప్రపంచంలోనే ఉన్నత ప్రమాణాలు గల సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దడంలోని కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్‌లో కూడా ఇలాగే సాంకేతిక నైపుణ్యాన్ని భారత ప్రజానీకానికి మెతుకుసీమ రతనాల హారంగా కాంతులు వెదజల్లుతూ ఉంటుందని ఆశిద్దాం.

ఎస్.జి.కె.

అభివృద్ధి పథంలో మిరుదొడ్డి మండలం, జిల్లా మెదక్

శ్రీమతి మద్దుల ఉమాదేవి
జిల్లా ప్రాదేశిక సభ్యురాలు



వై.శ్రీనివాస్ గౌడ్
ఉపాధ్యక్షులు

బి.యాదయ్య
అధ్యక్షులు ఎం.పి.పి.

శ్రీ నంది ఎల్లయ్య
ఎం.పి.సిద్దిపేట



మా ప్రియతమ నాయకులు, నిరంతర కృషీవలులు, కార్యదీక్షాపరులు గౌ॥ శ్రీ నంది ఎల్లయ్యగారు, సిద్దిపేట మరియు దొమ్మాట శాసనసభ్యులు సి.హెచ్.ముత్యం రెడ్డి సహకారంతో మండల అభివృద్ధి అధికారి మరియు సిబ్బంది సహకారముతో రెండు సంవత్సరములలో ఈ క్రింది అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినది. వీరి సహకారముతో మా మండలానికి క్రింది అభివృద్ధి పనులు మంజూరి చేయించినందుకు వారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.

మేము పదవీ బాధ్యతలు స్వీకరించిన గత 2సంవత్సరములలో వివిధ మద్దుల క్రింద మంజూరైన పనుల వివరములు.

1995-96

1. కనీస అవసరముల పథకము క్రింద 1.5లక్షల అంచనాలతో (3) త్రాగునీరు పైపులైన్ల అభివృద్ధి.
2. వరద నివారణ మద్దు క్రింద రూ.0.80లతో (2) పాఠశాలల భవన మరమ్మత్తులు.
3. ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్.మద్దు క్రింద 24.8లక్షలతో (16) త్రాగునీటి పథకములు.
4. ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్.మద్దు మరియు శాసనసభ్యుల మద్దు క్రింద రూ.8.00 లక్షల అంచనాలతో (4) త్రాగునీటి పథకములు.
5. జిల్లా పరిషత్ సాధారణ నిధి నుండి 4.90 లక్షల అంచనాలతో (4) పాఠశాల భవనముల మరమ్మత్తులు, (2) రోడ్లు, అభివృద్ధి (4) చిన్న నీటివనరుల మరమ్మత్తులు మరియు (1) త్రాగునీటి పథకము.
6. ఆర్.ఆర్.ఎం. మద్దు క్రింద రూ.9.00 లక్షల అంచనాలతో (10)రోడ్ల పనులు.
7. జవహర్ రోజ్‌గార్ యోజన నిధులు రూ.4.00 లక్షల అంచనాలతో (1) రోడ్డు పని.
8. ప్రకృతి వైపరీత్యముల మద్దు క్రింద రూ. 4.00 లక్షల అంచనాలతో(12)బోరు బావులు మరియు (9) త్రాగునీటి పైపులైన్ల అభివృద్ధి.
9. ఉపాధిహామి పథకము క్రింద రూ.7.50 లక్షల అంచనాలతో (12) రోడ్ల పనులు (8) చిన్ననీటి వనరుల పనులు.
10. 15శాతం సాధారణ నిధి నుండి రూ.0.42అంచనాలతో (2) రోడ్ల ప్రత్యేక మరమ్మత్తులు హరిజన వాడలో మురికినీటి కాలువలు మరియు (1) సామూహిక భవనము మిగిలిన పని.
11. 6శాతము సాధారణ నిధి నుండి రూ.0.36లతో (5) రోడ్ల ప్రత్యేక మరమ్మత్తులు మరియు (3) మురికి నీటికాలువల నిర్మాణము.
12. సాధారణ నిధి నుండి 0.74లక్షలతో (12) రోడ్ల ప్రత్యేక మరమ్మత్తులు (2) పాఠశాల భవనముల మరమ్మత్తులు మరియు (2) మురుగునీటి కాలువల నిర్మాణము.
13. రూ.14.6లక్షల అంచనాలతో జ.రో.యో.పథకము క్రింద గ్రామ పంచాయతీలలో వివిధ పనులు.
14. రూ.3.36లక్షలతో వెట్టిచాకిరి నుండి విముక్తి పొందిన (10) మంది షె.కు వారికి 18.21గుం.ల భూమి (13)మందికి వెనుకబడిన తరగతి వారికి 13.24గుం.ల భూమి మరియు (7) వెనుకబడిన తరగతి వారికి ఎడ్ల బండ్ల ఖరీదు.
15. రూ.1.00లక్షలతో దోభిఘాట్ నిర్మాణము.
16. రూ.8.89లక్షలతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు వివిధ బ్యాంకుల ద్వారా 266 మందికి అప్పు మంజూరి.
17. ఎస్.సి.లకు (9) సామూహిక సేద్యపు బావులు మంజూరి గావించబడినది.

1996-97

1. జిల్లా పరిషత్ సాధారణ నిధి శాసన సభ్యుల నిధులు రూ.3.60లక్షలతో (4) మహిళామండలి భవన నిర్మాణము.
2. శాసన సభ్యుల నిధులు మరియు జ.రో.యో. నిధులు రూ.200 లక్షల అంచనాలతో పాఠశాల అదనపు గది.
3. రూ.5.58లోక్‌సభ సభ్యుల నిధులతో (5) కమ్యూనిటి హాళ్ళు (2) బస్సుషెల్టర్లు (9) త్రాగునీటి పైపులను (1) పాఠశాల గది నిర్మాణము.
4. రూ.1.50లక్షలతో కనీస అవసరముల కార్యక్రమము మద్దు క్రింద (3) త్రాగునీటి పథకముల పైపులైన్ల అభివృద్ధి.
5. ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్.మద్దు క్రింద రూ.28.95లక్షలతో (11) త్రాగునీటి పథకములు మరియు (4) త్రాగునీటి పథకముల పైపులైన్ల అభివృద్ధి.
6. రూ.2.63లక్షల అంచనాలతో ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్.(ఎస్.సి.) మద్దు క్రింద (1) త్రాగునీటి పథకము (1) త్రాగునీటి పైపులైను అభివృద్ధి.
7. ఎం.ఎస్.పి.మద్దు క్రింద రూ.9.5లక్షలతో (4) త్రాగునీటి పథకములు (2) పైపులైన్ల అభివృద్ధి పథకములు.
8. ఎం.ఎస్.పి. (ఎస్.సి.) మద్దు క్రింద రూ.2.70లక్షల అంచనాలతో (4) త్రాగునీటి పథకముల పైపులైన్ల అభివృద్ధి.
9. ఆర్.ఆర్.ఎం. నిధుల క్రింద రూ.8.9లక్షలతో (8)రోడ్ల పనులు.
10. ఆర్.ఆర్.ఎం. వరద నివారణ పథకము క్రింద రూ.1.2లక్షల అంచనాలతో (5) రోడ్ల ప్రత్యేక మరమ్మత్తులు.
11. ఎం.ఎస్.సి.మద్దు క్రింద రూ.0.60లతో (1) రోడ్ తారు వేయుట.
12. పారిశుద్ధ్య సౌకర్యముల నిధులు రూ.4.00లక్షలతో (1) రోడ్ తారువేయుట.
13. శాసనసభ్యుల నిధులు రూ.5.125లక్షలతో (7) త్రాగునీటి పథకముల అభివృద్ధి మరియు (3) గదుల పాఠశాల భవనము.
14. నాబార్డు నిధులురూ.30.00లక్షలతో (1) రోడ్డు తారువేయుట.
15. ఆర్.ఆర్.ఎం.నిధులు రూ.15.00 లక్షలతో (1)కాజ్ వే నిర్మాణము.
16. ప్రపంచబ్యాంకు నిధులు రూ.36.00లక్షలతో (1) రోడ్డు తారువేయుట మరియు (1) గది పాఠశాల భవనము.
17. ఉపాధి హామీ పథకము క్రింద రూ.10.90లక్షలతో (5) చిన్ననీటి వనరుల ప్రత్యేక మరమ్మత్తులు, (2) రోడ్లు, (1) రోడ్డు మెటల్లింగు (4) పాఠశాల గదుల నిర్మాణము మరియు (1) పాఠశాల గది మిగిలిన పని.
18. సాధారణ నిధినుండి 0.90లక్షల అంచనాలతో 9రోడ్ల ప్రత్యేక మరమ్మత్తులు.
19. 15శాతము సాధారణ నిధి నుండి 0.30అంచనాలతో (2) మురుగునీటి కాలువల (1) సామూహిక భవనము మిగిలినపని.
20. 6శాతము సాధారణ నిధి నుండి రూ.0.10లక్షల అంచనాలతో (2) రోడ్ల ప్రత్యేక మరమ్మత్తులు.
21. రూ.16.00లక్షలతో జ.రో.యో. పథకము క్రింద గ్రామ పంచాయతీల ద్వారా వివిధ పనులు.
22. ప్రజల వద్దకు పాలన నిధుల క్రింద రూ.8.00 లక్షల అంచనాలతో(33) పనులు.
23. కుటుంబ సంక్షేమ పథకము క్రింద 76మందికి రూ.3.9లక్షల డబ్బు మంజూరి.
24. రూ.7.05లక్షలతో (47)డ్వాక్రా పథకముల మంజూరి.
25. రూ.9.24లక్షలతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు వివిధ బ్యాంకుల ద్వారా 125మందికి అప్పుల మంజూరి.
26. ఎస్.సి.లకు (2) మరియు వెనుకబడినతరగతులవారికి (10) సామూహిక సేద్యపు బావులు మంజూరి.
27. (109) మందికి వృద్ధాప్య పించన్ల మంజూరి.

వై.శ్రీనివాసగౌడ్ ఉపాధ్యక్షులు, మం.ప.మిరుదొడ్డి	శ్రీమతి ఎన్.సులోచన ఎం.పి.టి.సి. మిరుదొడ్డి II	వి.నర్సింహచారి ఎం.పి.టి.సి. అల్వాల	కాచం రాములు ఎం.పి.టి.సి. జంగపల్లి
కె.రాంచంద్రరెడ్డి ఎం.పి.టి.సి. వెంకట్రావ్‌పేట	ఎం.ఇందిర ఎం.పి.టి.సి. అందె	శ్రీమతి భూదవ్వ ఎం.పి.టి.సి.భూంపల్లి	యాదగౌడ్ ఎం.పి.టి.సి. జప్తిలింగారెడ్డిపల్లి
రాజమౌళి ఎం.పి.టి.సి. గుడికందుల	శ్రీమతి జయశ్రీ ఎం.పి.టి.సి. రుద్రారం	కె.రాజయ్య ఎం.పి.టి.సి. చెప్యాల	శ్రీమతి అరుణ ఎం.పి.టి.సి. ఖాజీపూర్

అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

జిల్లాలో లభ్యమవుతున్న ప్రకృతి వనరులు. మానవ వనరులను పూర్తిగా సద్వినియోగపరుచుకోవడం ద్వారానే జిల్లా మరింత అభివృద్ధి చెందగలదని, ఇందుకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధి పనులు విజయవంతం కావాలంటే ప్రజల సహకారంతోపాటు వారి భాగస్వామ్యం అవసరం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌రంజన్ మిశ్రా అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలంటే వారి మౌలిక సమస్యలు పరిష్కారం కావాలని ఆయన 'మెతుకుసీమ' ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. పేదలకు బంజరు, పరంబోకు భూములు కేటాయించినట్లు ఆయన చెప్పారు. ఈ భూములపై వారికి శాశ్వత హక్కు కల్పించడం ద్వారా ఇ.ఎ.ఎస్. లాంటి పథకాలు అమలు చేయడం ద్వారా దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా అర్హులకు చెందేటట్లు గ్రామ కమిటీలు వేసుకొని జాయింట్ ఖాతాలలో నిధులు ఖర్చు చేసుకొనే ఏర్పాటు చేశారని, లబ్ధిదారులకు రుణాల మంజూరుకు మండల స్థాయిలోనే అధికారులు, అనధికారులు కలిసి ప్రతిపాదనలు తయారు చేసిన వెంటనే రుణాలు మంజూరు అవుతున్నాయని చెప్పారు. లబ్ధిదారులతో, మంజూరైన పథకాలను గూర్చి ప్రత్యక్షంగా చర్చించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు.

రాజీవ్‌రంజన్ మిశ్రా
కలెక్టర్

జిల్లాలోని వివిధ పట్టణాలు మరియు గ్రామాల సత్వరాభివృద్ధికై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ప్రజలవద్దకు పాలన, శ్రమదానం, జన్మభూమి కార్యక్రమాలను అత్యంత దీక్షతో చేపట్టి ప్రజలందరి సంపూర్ణ సహకారంతో వాటిని నిర్వహించి 90.55 కోట్లు విలువ గల వసూలు చేపట్టి రాష్ట్ర స్థాయిలో మెదక్ జిల్లా ఉత్తమ స్థానంలో నిలిచిందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకై జిల్లాలో 9963 బోర్లు 1118 రక్షిత మంచినీటి సరఫరా పథకాలు పని చేస్తున్నాయని, పరిశ్రమలతో కలుషితమైన గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీరు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవముల సందర్భముగా

నవాబుపేట గ్రామ పంచాయతి

శుభాకాంక్షలు

మం॥ హత్నూర



అన్వర్ సర్పంచ్

అందచేస్తున్నామని చెప్పారు. సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని 145 ఫ్లోరైడ్ పీడిత ఆవాసాలకు లోయర్ మానేరు డ్యామ్ నుండి తాగునీరు సరఫరా చేయుటకు రు.37.12 కోట్లతో బృహత్తర తాగునీటి పథకం మంజూరు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ విసూత్న పథకం ప్రకారం అన్ని జలాశయాలకు సంఘాలను ఏర్పరిచి, జలాశయాల నిర్వహణ, నీటి పంపిణీ వగైరాలను నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగించుటకై జిల్లా మొత్తంలో 575 నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పరిచి జూన్ 17, 1997 నాడు ఎన్నికలు నిర్వహించారు. జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నీటి వినియోగదారుల సంఘాలకు రు.50,000 చొప్పున మరియు మిగిలిన వినియోగ సంఘాలకు రు.30,000 చొప్పున విడుదల చేశామని కలెక్టర్ అన్నారు. ఎస్.సి. కార్పొరేషన్ కింద భూమి లేని షెడ్యూల్డు కులాల మహిళా వ్యవసాయ కూలీలకు భూమి కొనుగోలుకు 280 మంది లాభోక్తులకు 400 ఎకరముల భూమి 84 లక్షల రుపాయలు వెచ్చించి కొనుగోలు చేసినట్లు తెలిపారు. 300 మంది లాభోక్తులకు చెందిన 375 ఎకరముల భూమిలో 150 సామూహిక బావులను 40.80 లక్షల ఖర్చుతో మంజూరు చేయనైనది. ఇంత వరకు 112 బావులలో 319 మంది లాభోక్తులకు 403 ఎకరముల భూమిలో సామూహిక బావులకై రు.30.464 మంజూరు చేశామని ముఖ్యమంత్రి యువశక్తి పథకం క్రింద చదువుకున్న నిరుద్యోగులకు సి.ఎం.ఇ.వై. పథకం కింద 90 గ్రామాల్లోని 338 యువజన సంఘాలను ఎంపిక చేసి 182 గ్రూపులకు రు.176.87 లక్షలు వివిధ వృత్తుల కింద మంజూరు చేసినట్లు చెప్పారు.

మెదక్ జిల్లాలో 1455 కి.మీ. నిడివిగల రహదారులు మరియు 10.75 గల చదరపు అడుగుల భవనాలున్నాయి. నాబార్డు సహాయంతో రు.5.75 కోట్ల విలువగల పనులు మంజూరు చేశారు. అందులో ఆరు పనులకు టెండరులు ఆమోదించారు. ప్రపంచ బ్యాంకు సహాయంతో రు.14.33 కోట్ల విలువ గల పనులు రాష్ట్ర రహదారుల అభివృద్ధికి మంజూరయ్యాయని శ్రీ మిశ్రా తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఐ.ఆర్.డి.పి. కొరకు రు.127.96 లక్షల సబ్సిడీగాను, ఋణాల క్రింద 204.55 లక్షలు మంజూరు చేయబడినవి. ఇందులో 120 సి.ఎం.ఇ.వై. గ్రూపులు కూడా ఉన్నవి. 65 డ్వాక్రా గ్రూపులకు రు. 8.19 లక్షలు, ట్రైసమ్‌కు రు. 17.34 లక్షలు టూల్‌కిట్స్ కింద రు.2.84 లక్షలు, ఇ.ఎ.ఎస్. కింద రు.15.65 లక్షలు జాతీయ సాంఘిక సహాయ పథకం ద్వారా ఎన్.ఓ.ఎ.పి. కొరకు 79.20 లక్షలు ఖర్చు చేశారు. వాటర్‌షెడ్ కింద 1997-98 సంవత్సరంలో డి.పి.ఎ.పి. కింద 41.80 లక్షలు ఖర్చు చేశారని అన్నారు. పంచాయితీరాజ్ శాఖ ద్వారా గ్రామీణ రోడ్ల అభివృద్ధి కొరకు జిల్లాలో 118.75 లక్షలతోపాటు (నార్మల్) ప్రత్యేకంగా మరో 62.75 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. జె.ఆర్.వై. కింద రు.90.59 లక్షలు ఖర్చు చేశామన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం నుండి లఘు పరిశ్రమల క్రింద 1997-98లో 990 యూనిట్స్ లక్ష్యంగా నిర్ణయించి, 117 యూనిట్స్ స్థాపించి ఆగస్టు 1997 వరకు రు.638.36 లక్షలు ఖర్చు చేసి 987 మందికి జీవనోపాధి కలిగించామని అన్నారు.

మేడిపల్లి గ్రామ పంచాయతి

చిన్నకోడూరు మండలం



శ్రీ కె.చంద్రశేఖర రావు
రవాణా శాఖమంత్రి



యమ్. రాఘవరెడ్డి
సర్పంచ్

యమ్. సత్యనారాయణ రెడ్డి
యం.పి.టి.సి. సభ్యులు

1. జె.ఆర్.వై. నిధులనుండి 45 వేల రూ॥ల రోడ్డు నిర్మాణం.
2. ఇ.ఆర్.డబ్ల్యు. ఎస్ స్కీమ్ ద్వారా 78 వేల రూ॥ల మంచినీటి మిని వాటర్ ట్యాంక్ నిర్మాణం.
3. ఎ.ఆర్.డబ్ల్యు. ఎస్ స్కీమ్ క్రింద 800 మీటర్ల 50 వేల విలువ పైపులైన్ నిర్మాణం.
4. డి.ఆర్.డి.ఎ.లు. ద్వారా 25 మందికి 50 జెర్సి ఆవుల మంజూరి వాటి విలువ 1 లక్ష రూ॥లు.
5. వెనకబడిన తరగతులవారికి 14 పక్కా గృహాల మంజూరి.
6. జన్మభూమి కార్యక్రమంలో 800 మీటర్ల పైపులైన్ నిర్మాణం.
7. 8 మంది వృద్ధులకు వృద్ధాప్య పించన్ల మంజూరి.
8. 2 లక్షల రూ॥ల మంచినీటి సరఫరా పథకం వాటర్ ట్యాంక్ నిర్మాణం.
9. జన్మభూమి కార్యక్రమంలో 30 శాతం శ్రమదానంలో సి.సి రోడ్డు నిర్మాణం 2 లక్షల విలువ.
10. జన్మభూమి కార్యక్రమంలో పాఠశాల ప్రహరిగోడ నిర్మాణం 30 శాతం శ్రమదానంలో 1.50 వేల రూ॥ల విలువ.
11. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 5గురి మహిళలకు 5 వేల రూ॥లు మంజూరి.
12. సిద్దిపేట డివిజన్‌లో వ్యవసాయరంగంలో మెడిపల్లి గ్రామం మొదటి స్థానంలో నిలిచి కలెక్టర్ రోశయ్య నుంచి 25 వేల బహుమతి రావడం జరిగింది.

ఉపసర్పంచ్ - జె.రాజయ్య, యం.బాల్‌రెడ్డి, యు.గోపాల్‌రెడ్డి, బి.సదానందం, యం.శంకరయ్య, డి.కనకయ్య, సి.హెచ్.సరోజ, కె.కనకయ్య

ప్రతి పాదనలు

1. అదనముగా 4పాఠశాల గదుల మంజూరి కావాలి. 2. 10చెక్ డ్యాంలు చిన్నవి మంజూరి కావాలి. 3. బస్సు షెల్టర్ 4. మేడిపల్లినుండి మదిరరామన్నపల్లి వరకు మెటల్ రోడ్డు కావాలి. 5. బి.సి. కమ్యూనిటి భవనం మంజూరి కావాలి.

పోలీసులచే 'త్రీటెంట్' కార్యక్రమం

మెదక్ జిల్లాలో వున్న తీవ్రవాదం, సాంఘిక దురాచారాలను అరికట్టడానికి కృషి చేస్తున్నామని ఎస్.పి. శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ చెప్పారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచిక 'మెతుకుసీమకు' ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్రవాదం, సాంఘిక దురాచారాలు, కాలుష్యం, ట్రాఫిక్ సమస్య పోలీసులకు ఆటంకం కల్గిస్తున్నాయన్నారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. జిల్లాలోని సిద్ధిపేట, తూప్రాన్ ప్రాంతాల్లో తీవ్రవాదం సమస్య తీవ్రంగా వుండగా మెదక్, నారాయణఖేడ్, అందోల్ ప్రాంతాల్లో జోగిని వ్యవస్థ వంటి సాంఘిక దురాచారాలు అధికంగా వున్నాయని, రామచంద్రాపురం, పటాన్ చెరువు ప్రాంతాల్లో కాలుష్యం, మూడు జాతీయ రహదారులపై ట్రాఫిక్ సమస్య అధికంగా వుందన్నారు. 1969-70లో ప్రారంభమైన తీవ్రవాదం నేడు నరహంతక రాజకీయంగా మారిందని, నిరుద్యోగ సమస్యతో అల్లాడుతున్న యువతను ఇది పెడతోవ పట్టిస్తోందని, ఫలితంగా శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంతలు జరిగే ప్రాంతాలు, మారుమూల గ్రామాలలో పోలీసుల ఆధ్వర్యంలో 'త్రీటెంట్' ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రథమ టెంటులో పోలీసులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న వివిధ పథకాలు, వాటి వినియోగం గురించి, శాంతి భద్రతల గురించి అనేక సామాజిక పరిస్థితుల గురించి వివరిస్తారు. ఇవి సామాన్యులకు అర్థమయ్యేరీతిలో ఉంటాయని చెప్పారు. ద్వితీయ టెంట్‌లో డాక్టర్లు, నిపుణులచేత ఉచిత చికిత్స చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జరిగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇక్కడ చికిత్స చేయించుకున్న వారి రికార్డు తయారుచేస్తారు. దీంతో ఈ రోగి మరోసారి అనారోగ్యానికి గురైతే పి.హెచ్.సి.లో సరైన వైద్యం లభిస్తుందని శ్రీ కృష్ణ ప్రసాద్ అన్నారు. మూడో టెంట్‌లో ఎస్.పి., డి.ఎస్.పి., ఇతర శాఖల అధికారులు సామాన్యుల సమస్యలను వినడం, వారి దరఖాస్తులను, ఫిర్యాదులను స్వీకరించి.వాటి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. తీవ్రవాద కార్యకలాపాల గురించి ప్రచారం చేసి ప్రజలకు సులువుగా అర్థమయ్యే రీతిలో పనిచేయడం టి.టి.పి. ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

తెన్నేటి క్రిష్ణప్రసాద్
ఎస్.పి.

ఏరియా పోలీసింగ్ స్కీమ్‌లో ఒక పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బందిని మూడు భాగాలుగా చేస్తారు. బృందాలుగా సిబ్బంది విడిపడి ఒక్కో భాగం తమకు కేటాయించిన పరిధిలో నాలుగైదు రోజులు తిరిగి ప్రజలకు తీవ్రవాదం, సామాజిక దురాచారాంపై ప్రచారం చేస్తారని తెలిపారు. వారి ఫిర్యాదులను పోలీస్ అధికారికి అందజేస్తారు. మిగిలిన రెండు బృందాలు కూడా ఇదే విధంగా పని చేస్తాయి. దీంతో సామాన్య ప్రజానీకంలోకి పోలీసులు చొచ్చుకు పోవచ్చని సామాజిక దురాచారాలు అరికట్టవచ్చని శ్రీ కృష్ణప్రసాద్ అభిప్రాయపడ్డారు.

జోగిని దురాచారాన్ని రూపుమాపడానికి పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులతో చర్చించి తగిన పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఇందుకు పోలీసు వ్యవస్థ ఎంత వరకు కృషి చేయగలదన్న అంశాన్ని చర్చిస్తామన్నారు. జోగినికి సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామన్నారు. వారికోసం ప్రత్యేక హాస్టల్‌ను కట్టిస్తామని, ఇది పూర్తి సాంఘిక సేవా సంస్థగా ఉంటుందన్నారు.

జిల్లాలో ఏడో నెంబర్, తొమ్మిదో నెంబర్ జాతీయ రహదారి, రాజీవ్ రహదారి 214 కి.మీ. పొడవునా వున్నాయని, ఈ రహదారులపై 1996లో 589 రోడ్డు ప్రమాదాలు జరుగగా 270 మంది మరణించారని చెబుతూ రోడ్లు సరిగా లేక ఈ ప్రమాదాలు జరిగాయన్నారు. రోడ్ల సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో, రోడ్లు సరిగా లేని ప్రాంతాల్లో, మలుపుల్లో, కల్వర్టులు లేని ప్రాంతాల మరమ్మతులు చేయవలసిందిగా కోరామని, దీని వల్ల ప్రమాదాలు చాలా వరకూ తగ్గుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని పరిశ్రమల వారు అంబులెన్స్ సౌకర్యాలను కల్పించాలన్నారు. జిల్లాలో దోపిడీలు దొంగతనాలు, హత్యలు చాలావరకు తగ్గాయని తెలిపారు. గత ఏడాది జిల్లాలో 114 హత్యలు జరిగాయని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని ఎస్.పి. కోరారు.

అభివృద్ధిపథంలో పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ

మం: కొల్చారం, మెదక్ జిల్లా

సి. విజయలక్ష్మి యాదయ్య, సర్పంచ్ ఎస్. సత్తయ్య, ఉపసర్పంచ్

శ్రీమతి కె. రాధరామకిష్టయ్య, ఎం.పి.టి.సి.

డి. వాసుదేవరావు,
ఎం.ఎల్.ఎ.

సి. మాదయ్య,
మండల తె.దే. అధ్యక్షుడు

సి. విజయలక్ష్మి యాదయ్య.
సర్పంచ్

వార్డు మెంబర్లు

ఇ. సురేందర్
శ్రీమతి రంగి శౌకమ్మ
శ్రీమతి టి. దాది సుగుణ
డి. రాములు
శ్రీమతి ఆలకుంట నర్సమ్మ
చాకలి దుర్గయ్య
పి. వెంకాగౌడ్
జి. దుర్గయ్య
ఎస్. వెంకటేశం

అభివృద్ధిపథంలో

గోవిందరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ

హత్నూర మండలం, మెదక్ జిల్లా



సామ్నగారి హన్మంత్‌రెడ్డి
సర్పంచ్, గోవిందరాజ్‌పల్లి

పంబాల అర్జున్
నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు, గోవిందరాజ్‌పల్లి

పంబాల మల్లయ్య, ఉపసర్పంచ్

వార్డు సభ్యులు

ముదుగుల సత్తమ్మ, సాలమొల్ల సాయిలు

పంబాల మాణయ్య, బేగరి చంద్రమ్మ

బండమీది చంద్రయ్య,

రామయ్య, ఎరుకల నాగయ్య

ఆదరణకు నోచుకోని పురాతన కట్టడాలు

ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న కాకతీయుల కాలంనాటి కట్టడాలు కొన్ని వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్నా, పురాతత్వ శాఖాధికారుల ఆదరణకు నోచుకోవడం లేదు.

ఆ శిల్ప కళాఖండాలలో కొన్నింటిలో జీవం ఉట్టిపడుతూ ఆకర్షణీయంగా ఉంటే, మరికొన్ని నిర్లక్ష్యపు నీడలో పూర్వ వైభవాన్ని కోల్పోతున్నాయి. క్రీ.శ. 1162లో కాకతీయరాజు రుద్రదేవుడు వరంగల్ జిల్లాలోని హన్మకొండలో వేయి స్తంభాల గుడి నిర్మించినప్పుడు వెల్దుర్తిలో కూడా మరో దేవాలయాన్ని కట్టినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అందుకు నిదర్శనంగా వెల్దుర్తిలోని గ్రామ పొలిమేరల్లో శిథిలావస్థలో దేవాలయాలు, శిలా శాసనాలు, విగ్రహాలు చెల్లా చెదురుగా భూమిలో కూరుకుపోగా, మరికొన్ని దైన్య స్థితిలో దర్శనమిస్తున్నాయి. 12వ శతాబ్దంలో తన తండ్రి ప్రోలరాజును రుద్రదేవుడు హత్యచేసి అధికారంలోకి వచ్చాక పితృహత్య పాతకం పోవడానికి తన రాజ్యమంతటా ఆలయాలను నిర్మించారని వినికిడి. ఆలయ ప్రాంగణంలో ఒకవైపు శివాలయం, మరోవైపు వైష్ణవాలయం వాటి కెదురుగా ఎత్తైన సింహద్వారం, గరుడ స్తంభాలు ఉన్నాయి. సంబంధిత శాఖ నిర్లక్ష్యంవల్ల ఎన్నో శిల్పాలు మట్టిలో కలిసిపోయాయి. అర్ధ చంద్రాకారంగా చెక్కి ఉన్న శ్రీమన్నారాయణస్వామి, కాళీమాత, విఘ్నేశ్వరుడు, నంది విగ్రహాలు ఆలనాపాలనా లేక ఆరుబయటపడి ఉన్నాయి. ఐదడుగుల భైరవ విగ్రహం, ఎనిమిదడుగుల కాళీమాత విగ్రహం భూమిలో కూరుకుపోయి ఉన్నాయి. 25 అడుగుల గరుడ స్తంభంపై గరుత్మంతుడి విగ్రహం ఉంది. ఇక్కడ సింహద్వార స్తంభంపై ద్రావిడ భాషలో రాసి ఉన్న శిలా శాసనం ఉంది. దీని ప్రకారం ఈ మందిరాలను 700 ఏళ్ళ క్రితం నిర్మించినట్లు తెలుస్తోందని వెల్దుర్తికి వచ్చిన పురాతత్వశాఖ అధికారులు తెలిపారు. సింహద్వారంపై అర్ధ చంద్రాకారంలో ఉన్న ఆలయ ప్రభలో కొంత భాగం విరిగిపోయింది.

వెలుతురు నుంచి వెల్దుర్తి

వెల్దుర్తిలోని దేవాలయానికి ఉన్న సింహద్వారానికి ఆరు రంధ్రాలున్నాయి. ఒక్కో రుతువులో ఒక్కొక్క రంధ్రం నుంచి సూర్యకిరణాలు వైష్ణవాలయంలోని శ్రీ మహా విష్ణువు నాభిపై పడి తిరిగి లోకానికి వెలుగునిస్తాయని ఇక్కడి వారి విశ్వాసం. అందుకే ఈ గ్రామానికి వెలుతురు అనే నామకరణం వచ్చిందనీ, కాలక్రమేణా వెలుతురు అనే పదం వెల్దుర్తిగా మారిందని చెబుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ఆలయాల పునరుద్ధరణ కోసం గ్రామ ప్రజలు కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేసి వాటికి మరమ్మతులు చేశారు.

వి.వి.గిరి, వెల్దుర్తి

With Best Complements
from 50 years Independence

SOHAIL ROAD LINES & TRAVELS

D.C.M. & OTHER GOODS VEHICLE TRANSPORT CONTRACTOR.
PHONES OFF : 57622, 57094, RES : 56095



MIRZA GHOUSE BAIG



MIRZA MANNAN BAIG

D.C.M.TOYOTA

ON SHOP NO.2-7-107
MAIN ROAD, SANGAREDDY
PIN :502 001, MEDAK (DIST), A.P.

వెలుగురేఖలు నింపిన సోలార్ ప్లాంట్‌లో అంధకారం

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాల లక్ష్యం నెరవేరక కోట్ల రూపాయలు వృథా అవుతున్నాయి. ఇందుకు జిల్లాలోని సూర్యనగరమే పెద్ద సాక్ష్యం. టేక్మాల్ మండలంలోని సాలోజి పల్లిలో 1980లో రు.10కోట్ల వ్యయంతో సోలార్ ప్లాంటు ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలకు సూర్యకిరణాల ద్వారా విద్యుత్‌ను అందించాలనే ఉద్దేశ్యంతో అధికారులు సోలార్ ఫోటో వోల్టాయిక్ టెక్నాలజీ పద్ధతిన ఈ ఉత్పాదన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం రూపకల్పన బాధ్యతను అమెరికాలోని ఒక ప్రయోగశాల, బి.హెచ్.ఇ.ఎల్. పరిశోధన విభాగం కలిసి చేపట్టి విజయవంతం చేశాయి. ఇందుకు మూడు సంవత్సరాలు పట్టింది. తొలిసారిగా 1984లో ఏడు కిలోవాట్ల సామర్థ్యంగల సౌరశక్తి విద్యుత్ యంత్రాన్ని, ఒక బయోగ్యాస్ ప్లాంటును అమెరికా శాస్త్రజ్ఞులు వినియోగంలోకి తెచ్చారు. సౌరశక్తితో ఉత్పత్తి చేసిన విద్యుత్ ద్వారా అప్పట్లో బి.హెచ్.ఇ.ఎల్. ప్రత్యేకంగా రూపొందించిన వి.హెచ్.పి. బయోగ్యాస్ పంపుసెట్ల ద్వారా తొలిసారి ప్రయోగాత్మకంగా గ్రామానికి అవసరమైనంత మంచినీరు సరఫరా చేశారు. మంచినీటితో పాటు వ్యవసాయ సాగుకు కూడా కొంత నీటిని సరఫరా చేసి పంటలు పండించినట్లు గ్రామస్థులు తెలిపారు. కాగా గ్రామంలో 30 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో సాలోజిపల్లి గ్రామంలో వెలుగులు నిండాయి. టి.వి., రేడియో, వీధి దీపాలు ఏర్పాటై ఒక సంవత్సరంపాటు విజయవంతంగా ఈ పథకం కొనసాగింది.


సూర్యకిరణాలను గ్రహించి శక్తిని పుట్టించగల దర్పణాలు

అభివృద్ధిపథంలో వల్లూర్ గ్రామ పంచాయతీ

చేగుంట మండలం, మెదక్ జిల్లా

డి. వాసుదేవరావు
ఎం.ఎల్.ఎ.

బాల్‌శెట్టి లత
చేగుంట మండల పరిషత్ అధ్యక్షురాలు

దొబ్బల అంబరీష్
సర్పంచ్


బోయిని నర్సింహులు
ఉపసర్పంచ్

- జడ్.పి. నిధుల క్రింద రు.2 లక్షలతో వాటర్ ట్యాంకు నిర్మాణం.
- జన్మభూమి 30 శాతం క్రింద రు.80 వేలతో స్కూల్ భవన నిర్మాణం.
- జన్మభూమి 30 శాతం క్రింద రు.60 వేలతో మెయిన్ రోడ్డు నిర్మాణం.
- రు.3 లక్షలతో బలహీన వర్గాలకు 26 వసతి గృహాలు, అలాగే 20 రేషన్ కార్డులు, ఐదుగురికి వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశామని, మహిళలకు డ్వాక్రా గ్రూపుల క్రింద బర్రెలు ఇచ్చామని చెప్పారు.
- రు.60 వేలతో సబ్సిడీ రుణాలు ఇచ్చామని, గ్రామ పంచాయతీ నిర్మాణంలో ఉందని, ఫీడర్ ఛానల్ కట్టు కాలువ శ్రమదానం 30 శాతం క్రింద నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు.
- వల్లూర్ గ్రామం నుండి ఎన్.హెచ్. వరకు వీధిదీపాలు వేయించామని తెలిపారు.

ప్రతిపాదనలు

- ట్యాంకుకు సరిపోవు పైపులు కావాలి. దానికి సంబంధించి రు.50 వేలతో ప్రతిపాదనలు పంపాము.
- గ్రామంలో మంచినీటి బోర్ కావాలి. కనుక దానికి రు.60 వేల ఖర్చుతవుతుంది వాటి కోసం ప్రతిపాదనలు పంపాము.
- బలహీన వర్గాలకు 25 ఇళ్ళు అవసరమున్నది. వాటికి కూడా ప్రతిపాదనలు పంపాము. అలాగే గ్రామంలో స్కూల్‌లో 5వ తరగతి వరకు ఉన్నది. దానిని 7వ తరగతి వరకు పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు.

వార్డు మెంబర్లు

ఎ. అంజయ్య
డి. రాజయ్య
సాకలి భూమయ్య
పద్మారావు
చాడ్లె తులసమ్మ
గౌరి నర్సమ్మ

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

తూప్రాన్, మెదక్ జిల్లా

రి.నెం.116, మెదక్ జిల్లా-502 334

బీపాషా

పోచమ్మ



భగలాన్‌రెడ్డి



బాలేశ్



తీగలకృష్ణ



కె.యాదగిరి

రాముని గారి ప్రతాప్‌గౌడ్

చైర్మన్



బి. యాదగిరి,
సంఘ కార్యదర్శి

బి. నాగభూషణం



ఎరుకలి బాలయ్య



అస్కర్ అలీ

లంబ దుర్గయ్య

లంబ దుర్గయ్య

పి.ఎ.సి.ఎస్. సేవారంగంలో ముందంజ (ఉచిత వైద్య శిబిరం)

స్వల్పకాలిక రుణాలు - 30 లక్షలు

దీర్ఘకాలిక రుణాలు - 25 లక్షలు

నూను గింజల ఉత్పత్తి పథకం కింద రుణాలు 6,50,000

డ్వాక్రా కింద పాడిగేదెల పంపిణీ

వి. యాదగిరి



సూర్య కిరణాలతో విద్యుత్‌ను ఉత్పత్తి చేసిన సాలోజిపల్లి పేరును తొలగించి 'సూర్యనగరం'గా స్థానికులు నామ కరణం చేశారు. అయితే ఈ ప్లాంటు క్రమక్రమంగా వైఫల్యాలబాటలో పయనించింది. సౌరశక్తితో మోటార్లు నడిపించుకుందామన్న రైతుల ఆశ బలపడకముందే ప్లాంటు పూర్తిగా పనిచేయడం ఆగిపోయింది. దీంతో కొన్ని రోజులపాటు వ్యవసాయ పంపుసెట్లు పని చేయలేదు. ఫలితంగా దాదాపు 30 ఎకరాల మెట్టభూమికి అవసరమయ్యే నీరందక రైతాంగం దిక్కుతోచని పరిస్థితికి చేరుకుంది. పెట్టిన పెట్టుబడులు తిరిగి సంపాదించుకోలేక పోయారు. సూర్యనగరంలో ఏర్పాటు చేసిన సౌరశక్తి ద్వారా దాదాపు 23వేల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని శాస్త్రజ్ఞులు భావించారు. కాని శాస్త్రజ్ఞులు అనుకున్న లక్ష్యం నెరవేరక కోట్ల రూపాయలు వృధా అయ్యాయి. నేడు ఈ కేంద్రానికి రక్షణ కూడా కరువైంది. విలువైన పరికరాలు దొంగలపాలవుతున్నాయని గ్రామ స్థులు తెలిపారు. ప్రస్తుతం సోలార్ ప్లాంటు విఫలం కావడంతో సూర్య నగరంలో నెలకొన్న అంధకారాన్ని తొలగించాలనే ఉద్దేశ్యంతో 'స్కార్' పరిధి నుండి ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. సూర్యశక్తి కిరణాలను గ్రహించుకునే దర్పణాలు చాలా వరకు ప్లాంట్‌లో కనిపించడం లేదు. ఒక్కొక్క అద్దం విలువ వేల రూపాయల్లో ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. రక్షణగా నియమించిన సెక్యూరిటీ గార్డ్లు కూడా సూర్యనగరానికి అడపాదడపా వచ్చి పోతుండడంతో దొంగతనాలు జరుగుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం నిద్రావస్థను వీడి సోలార్ ప్లాంటుకు తగు భద్రత ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది.



నిర్లక్ష్యం కారణంగా పనికిరాకుండా పోయిన సోలార్ ప్లాంటు

మల్లేష్,
టేక్మాల్.

చిన్న శంకరంపేట గ్రామ పంచాయతీ

చిన్నశంకరంపేట మండలం, మెదక్ జిల్లా

డి. వాసుదేవరావు
ఎం.ఎల్.ఏ.

ల్యాగన్నగారి రామకిష్టయ్య
సర్పంచ్

ఎర్రగంటి కిష్టయ్య
ఉప సర్పంచ్

ఎం. లక్ష్మి
(వా.మె)

రెడ్డి హన్మయ్య
(వా.మె)

ముసాయిపేట పోచమ్మ కిష్టయ్య
(వా.మె)

డి. కళావతి
(వా.మె)



రామంతపూర్ అశోక్
(వా.మె)



కె.రమేష్‌గౌడ్
(వా.మె)

ఎ. గీతారాణి
(వా.మె)

కంజర్ల రాజేశ్వర్ (వా.మె)

బి. ఆశయ్య (వా.మె)

చెంచు వెంకప్ప (కార్యనిర్వహణాధికారి)

అభివృద్ధి పథంలో మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ

మెదక్ జిల్లా

శ్రీ నారా చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి

ఎల్లారెడ్డి,
మార్కెటింగ్ శాఖా మంత్రి



కరణం రాంచంద్రరావు
మెదక్ శాసనసభ్యుడు

దేవర వాసుదేవరావు
రామాయంపేట శాసనసభ్యుడు



సి. పోచయ్య,
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్
మెదక్



బి. సిద్దిరాం రెడ్డి

ఎన్. లక్ష్మి

వి. విఠల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు
కాశీనాథ్ దాచ, కార్యదర్శి
ఎల్. లింగారెడ్డి(డైరెక్టర్)
కె.రమేష్ చందర్
ఎ. చంద్రశేఖర్
బి.జానయ్య
టి. రమేష్
ఎం. కృష్ణాగౌడ్
ఎం. రాజు

రైతుకు గిట్టుబాటు ధర లభించేలా తగు చర్యలు

- రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డు 20 ఎకరాల స్థలంలో దాదాపు కోటి రూపాయల విలువ గల గోదాములు
- సరైన సౌకర్యాలతో రోడ్లు, షెడ్లు, యాక్షన్ ప్లాన్.
- రైతులకై ప్రత్యేకమైన తూకపు షెడ్లు, వేలం షెడ్లు, విశ్రాంతి భవనం, శాశ్వత మంచినీటి పథకం
- లింకు రోడ్ నిర్మాణం కింద పుప్పాల వాగు వంతెన నిర్మాణానికై రు.18 లక్షలతో ప్లాన్
- మార్కెట్ యార్డులో వేరుశనగ, సన్‌ఫ్లవర్, ఉల్లిగడ్డ, నువ్వులు విత్తనాల విక్రయ కేంద్రాలు
- "ముఖ్యమంత్రి" ఆదేశాల మేరకు జన్మభూమిలో 3 వేల మొక్కలు నాటింపబడుట.
- ప్రతి మంగళవారం మార్కెట్ యార్డులో పశువుల సంత.
- రైతులకు నిపుణులచే శిక్షణ.
- 97-98లో రు.24 లక్షలతో లింకు రోడ్డు నిర్మాణం నిర్ణయం.
- పేద రైతుల బిడ్డలకు ఉపకార వేతనాలు
- ఉత్తమ రైతులకు ప్రోత్సాహక బహుమతులు
- నోటిఫైడ్ గ్రామాల్లోని రైతులు పంటలు మార్కెట్ యార్డు ద్వారా పంటలను అమ్మాలని కోరటం.

38

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా

లక్ష్మీసాగర్ గ్రామ పంచాయతీ

మం॥ పుల్‌కల్, తా॥ అందోల్

మరియు ఎం.పి.టి.సి. గారి శుభాకాంక్షలు

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ మల్యాల రాజయ్య
రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి

పట్లోళ్ళ మాణిక్‌రెడ్డి
రాష్ట్ర అటవీ శాఖ ఛైర్మన్, ఎక్స్ ఎం.పి.

1. 33/11 సబ్ స్టేషన్ లక్ష్మీసాగర్ గ్రామంలో 1996లో వారి ఆధ్వర్యంలో 7 0 లక్షలతో
2. లక్ష్మిసాగర్ నుండి లాల్‌సింగ్ నాయక్ తాండాకు రోడ్డు శ్రమదానంతో 4 కిలో మీటర్ల రోడ్డు
3. కొండారెడ్డిపల్లి నుండి లక్ష్మీసాగర్ బి.టి.రోడ్ 2 లక్షల రూపాయలతో
4. వీరి ఆధ్వర్యంలో బస్సు జోగిపేట నుండి లక్ష్మీసాగర్‌కు
5. లాల్‌సింగ్‌నాయక్‌తాండాలో రు.1లక్షా 50 వేలతో జె.ఆర్.వై. కింద ఎస్.టి. కమ్యూనిటీ హాలు నిర్మాణం జరిగింది.
6. మినివాటర్ ట్యాంకులు, లక్ష్మీసాగర్‌లో తాండా, 3 లక్షలతో
7. లాల్‌సంగ్ నాయక్ తాండాలో 1 లక్షా 20 వేలతో మినీ వాటర్ ట్యాంక్ సప్లయ్
3. సంగ్యానాయక్ తాండా నుండి సర్పన్‌నాయక్ తాండాకు కొత్తగా జె.ఆర్.వై.లో రోడ్డు నిర్మాణం
9. లాల్‌సింగ్‌నాయక్ తాండాలో ఒక చెక్‌డ్యాంను ఒక లక్షరూపాయలతో నిర్మాణం జరిగింది.
10. వాటర్ షెడ్ వారి ఆధ్వర్యంలో లక్ష్మిసాగర్ గ్రామంలో నూతన విద్యార్థుల గురించి అదనపుగది 70 వేల రూపాయలతో నిర్మాణం జరిగింది.
11. ట్రైజం ట్రైనింగ్ డి.ఆర్.డి.ఎ. క్రింద బిల్డింగ్ లక్ష్మిసాగర్‌లో 1 లక్షా 30 వేలతో మంజూరైంది.
12. అంగన్‌వాడి బిల్డింగ్ లక్ష్మిసాగర్‌లో 1 లక్షా అయిదువేలు శ్రమదానం క్రింద పనులు ప్రారంభించారు.

మంత్రి రాజయ్యగారి ఆధ్వర్యంలో
తెలుగుదేశం పార్టీ అండదండలతో అభివృద్ధి జరిగింది.

ఆర్.ఓంసింగ్
లక్ష్మీ సాగర్ ఎం.పి.టి.సి.



ఎల్.శివరాం
లక్ష్మీసాగర్ సర్పంచ్

జిల్లాలో కష్టజీవులు - కార్మికోద్యమ కర్తవ్యాలు

రాష్ట్ర రాజధానికి సమీపంలో వున్నా ఫ్యూడల్ సాంప్రదాయాలు బలంగా ఉన్న జిల్లా మెదక్. భూస్వాముల ప్రాబల్యంతో జిల్లా మ్రగ్గుతున్నది. పెద్ద పారిశ్రామిక కేంద్రమైన పటాన్‌చెరు మండలంతో సహా అనేక గ్రామాల్లో ఈనాటికీ హరిజనులకు గుడిలో ప్రవేశంలేదు. ఫ్యూడల్ సంబంధాలు బలంగా కొనసాగుతుండగా, మరో వైపు జిల్లాలో పారిశ్రామిక వాడలు వెలిసినవి. భారీ, మధ్యతరహా పరిశ్రమలు రాష్ట్రం మొత్తంలోనే ఎక్కువగా వున్న జిల్లా ఇది. వీటిలో అత్యధికం పటాన్‌చెరు నుండి జహీరాబాద్ వరకు జాతీయ రహదారిపైనే (ఎన్.హెచ్.9) కేంద్రీకృతమై వున్నాయి. జిల్లాలో రైస్‌మిల్స్, హమాలీ, కాంట్రాక్టు లేబర్, బీడీ కార్మికులు కలిపి అసంఘటితరంగ కార్మికులు కూడా గణనీయ సంఖ్యలో వున్నారు.

సి.రాములు
సి.పి.ఐ.(ఎం) కార్యదర్శి, మెదక్ జిల్లా కమిటీ

ఫ్యూడల్ శక్తుల పట్టును ఎదుర్కొంటూ సంఘటిత కార్మికోద్యమాన్ని నిర్మించడం అనే ఒక సంక్లిష్ట కర్తవ్యాన్ని జిల్లా కార్మికవర్గం అమలు జరపాలి. జిల్లాలో ఈనాటికి కనీస ట్రేడ్ యూనియన్ పరిజ్ఞానం లేనివారు, కార్మికుల సమస్యల పట్ల అవగాహన లేని స్థానిక రాజకీయ నాయకులే ట్రేడ్ యూనియన్లకు కూడా నాయకులుగా చలామణి అవుతున్నారు. అనేక చోట్ల వీరు కార్మికుల సంఘటిత శక్తిని నీరుగారుస్తూ యాజమాన్యాల కొమ్ముకాస్తున్నారు. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని రెండు చేతులా సంపాదించుకుంటున్నారు. వీరు నాయకత్వం వహిస్తున్న కార్మిక సంఘాలున్న పరిశ్రమల్లో ఎక్కువ చోట్ల కార్మిక చట్టాలు అమలు జరగవు. శ్రమదోపిడీ యధేచ్ఛగా కొనసాగుతున్నది. బాల కార్మికులు, స్త్రీ కార్మికులు చట్టాల పరిధిని అతిక్రమించి యాజమాన్యాలు దోపిడీకి గురి చేస్తున్న సంఘటనలు జిల్లాలో అనేక చోట్ల నిరాటంకంగా కొనసాగుతున్నవి. ప్రారంభంలో గూండా ట్రేడ్ యూనియన్ రాజకీయాలు పైచేయిగా ఉండి కత్తులు, కటారులు పట్టలేని ట్రేడ్ యూనియన్ నాయకులు ఎందుకు కొరగాని వారుగా పరిగణింపబడే వారు. కొంత మార్పు వచ్చినా ఈ ధోరణులు అనేక పరిశ్రమలలో నేటికీ కొనసాగుతున్నవి. ఈ పరిస్థితులనెదుర్కొనే సమర్థులం తామేనని కొన్ని తీవ్రవాద సంఘాలు ప్రారంభమై మొదట్లో కొంత ప్రాబల్యం

చిన్న శివునూర్ గ్రామ పంచాయతీ

చేగుంట మండలం, మెదక్ జిల్లా.

డి. వాసుదేవరావు
ఎం.ఎల్.ఎ.

జె. రామకృష్ణాగౌడ్
ఉపసర్పంచ్



బోళ్ళ రాములు
సర్పంచ్

వార్డు మెంబర్లు

కె. పోచయ్య
కె. వజ్రమ్మ
ఎస్. బాలయ్య
సి.హెచ్. స్వామి
బి. యాదమ్మ
కె. రవి
ఎ. ముత్యాలు

★ రు.లక్షతో జె.ఆర్.వై. పథకం కింద మురికి కాలువ నిర్మాణం
★ జన్మభూమి 50 శాతం కింద రు.3 లక్షల వ్యయంతో కట్టు కాలువ నిర్మాణంలో ఉంది. అలాగే జన్మభూమి కింద రు.లక్షతో రోడ్డుకు మరమ్మతు
★ గ్రామ ప్రజలకు కొత్తవి 50 రేషన్ కార్డుల పంపిణీ, ఐదుగురికి వృద్ధాప్య పింఛన్ల మంజూరి.
★ రు.1.92 వేలతో బలహీన వర్గాలకు 16 వసతి గృహాలు.
★ మూడు గ్రూపులకు రు.15 వేలతో డాక్రా పథకాల పంపిణీ.
★ రు.50 వేలతో బీడీ కార్మికులకు ఇండ్ల గురించి భూమి కొనుగోలు చేసిపెట్టాము.
★ రు.2 లక్షలతో జన్మభూమి 30 శాతం కింద 7వ తరగతి వరకు స్కూల్ తరగతులు పెంచే యోచనలో ప్రతిపాదనలు పంపాము.
★ రు.2 లక్షలతో జన్మభూమి 30 శాతం కింద గ్రామంలో కంకర రోడ్డు నిర్మించాము.
★ పెద్ద శివునూర్, చిన్న శివునూర్ మధ్య రు.4 లక్షల వ్యయంతో రోడ్లు, బ్రిడ్జిలు నిర్మాణం. అలాగే గ్రామంలో మంచినీటి కొరత ఉందని అది తీర్చటం కొరకు మోటారుకు సౌకర్యం లేదని అందుకై ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపాము. వీటిని త్వరగా మంజూరు చేయాలని ఎం.ఎల్.ఎ.ని కోరారు.

సంపాదించాయి. కాని ఆచరణలో వీరి దివాళాకోరు పద్ధతులు, యాజమాన్యాలతో లాలూచీపడే తీరు కార్మికులు స్పష్టంగా చూడగలిగారు. వీరి కుహనా పోరాట నినాదాలు సంఘాలు క్రమంగా కనుమరుగైనాయి.

ఈ నేపథ్యంలో జిల్లా కార్మికోద్యమ నిర్మాణం కోసం కార్మికులను చైతన్యపరుస్తూ సి.ఐ.టి.యు. కృషి ప్రారంభించింది. కార్మికుల సమస్యల యెడల సమగ్రమైన దృక్పథం కలిగి ఉండటం మాత్రమేగాక, పాలకవర్గాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సి.ఐ.టి.యు. కార్మికులను పోరాటాల్లోకి సమీకరిస్తున్నది. జిల్లాలో ప్రైవేటీకరణ ప్రమాదానికి గురికాబోతున్న రంగాల్లోని కార్మికులను చైతన్యపరుస్తున్నది. కార్మికుల జేబులు కత్తిరించే పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా జిల్లా కార్మికులను పోరాటాల్లోకి సమాయత్తం చేసింది. సంఘటితరంగ కార్మికుల స్థితిగతులపై సర్వేలు నిర్వహించి వీరిని పోరాటాల్లోకి సమీకరించడం ద్వారా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చింది. కల్లుగీత పనివాళ్ళ సంఘం ద్వారా సమ్మె పోరాటాలు నిర్వహించి, వేతనాలు పెంచుకున్నారు. గ్రామసేవకులు రాష్ట్ర వ్యాప్తంగా వారి వేతనాల పెంపుదల కోసం సమ్మె పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భంలో జిల్లాలో సి.ఐ.టి.యు. వారికి సంఘీభావంగా నిలిచింది. పోరాటాల్లోకి సమీకరించింది. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల జి.ఓ.ను అమలు పర్చాలని సి.ఐ.టి.యు. ఆందోళనలు నిర్వహించింది. సంఘటితరంగంలోని కార్మికులకు మంచి వేతన ఒప్పందాలు సాధించడం మొదలు అట్టడుగున ఉన్న అసంఘటిత రంగ కార్మికులను చైతన్యపర్చడం వరకు సి.ఐ.టి.యు. అన్ని తరగతులను వారి హక్కుల సాధన కోసం ఉద్యమాల్లోకి సమీకరించబూనుకుంటున్నది. 'ప్రైవేటీకరణ' లాంటి పాలకవర్గ విధానాలను ఎండగడుతూనే జిల్లాలో హరిజన తదితర బలహీనవర్గాలపై జరిగే దాడులను ఖండిస్తున్నది. ప్రాంతీయ, మత ఉన్మాదాలు కష్టజీవుల ఐక్యతను చీల్చుతాయి. కార్మికోద్యమాన్ని బలహీనపరుస్తాయి. ఈ శక్తుల దుష్టపన్నాగాలను ఎదిరించేందుకు కార్మికుల్లో విజ్ఞానాన్ని, చైతన్యాన్ని పెంచేందుకు సి.ఐ.టి.యు. తగు కృషి చేస్తున్నది. మహారాష్ట్ర భూకంపం, గోదావరి వరదలూ, మహబూబ్ నగర్ కరువు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సి.ఐ.టి.యు. సంఘాలు తమ శక్తి మేరకు కదిలి ఆర్తులను ఆదుకోవడానికి కృషి చేశాయి. మెదక్ జిల్లాలో నేటికీ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ఫ్యూడల్ శక్తుల పట్టు బలంగా వున్నది. ప్రజాస్వామ్య భావాలు పెంపొంది, ప్రజాతంత్ర శక్తులు బలపడితేనే జిల్లాలో వర్గదోపిడీ నుండి కష్టజీవులు, పీడిత ప్రజలు విముక్తి చెంది ఉపశమనం పొందుతారు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కుల పీడన, సామాజిక వెనుకబాటు తనం నుండి బయటపడుతారు.

జిల్లాలో ప్రజాతంత్ర శక్తులు, ఉద్యమాలు బలహీనంగా వున్నవి. ఈ ఉద్యమాలు బలపడాలి. అందుకు కార్మికోద్యమ అభివృద్ధి జరగాలి. ప్రజాతంత్ర ఉద్యమానికి దాని అండదండలు పెరగాలి. సి.ఐ.టి.యు. లాంటి సంఘాలు జిల్లా కార్మికోద్యమాన్ని నిర్మించడంలో కీలకభూమికను నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నాను.

వెండికోల్ గ్రామ పంచాయతీ

పుల్‌కల్ మండలం, తా॥ ఆందోల్ మెదక్ జిల్లా



ఎన్. పాండురంగా
వార్డు మెంబర్



జి. రాములు,
సర్పంచ్

సి. ప్రతాప్‌రెడ్డి,
ఉపసర్పంచ్

బి. నాగయ్య
వార్డు మెంబర్

సి.హెచ్. భిక్షపతి
వార్డు మెంబర్

ఎన్. రామమ్మ
వార్డు మెంబర్

- జన్మభూమి 30 శాతం శ్రమదానం కింద లక్షా 50 వేలతో అంగన్‌వాడీ బిల్డింగ్
- 50 శాతం శ్రమదానం కింద 50 వేలతో రోడ్డు నిర్మాణం.
- 50 శాతం శ్రమదానం కింద 50 వేలతో ఇంటర్నల్ రోడ్లు నిర్మాణము.
- చెరువుకట్ట నిర్మాణము 50 వేలతో 30 శాతం శ్రమదానం కింద.
- 3 లక్షలతో వాటర్ ట్యాంకు నిర్మాణంలో ఉంది

బి. పార్వతమ్మ
వార్డు మెంబర్

ఎస్. క్రిష్ట
వార్డు మెంబర్

సి. సుజాత వార్డు మెంబర్

ప్రచారానికి నోచుకోని అపురూప పురావస్తుశాల

1942-44 మధ్యకాలంలో జరిపిన పరిశోధనల ఫలితంగా క్రీ.పూ. 50 వేల సంవత్సర కాలం ఆదిమానవుల ఉనికిని తెలిపే అవశేషాలు ఇక్కడ బయలుపడినట్లు కొండాపూర్ మ్యూజియం క్యురేటర్ శ్రీ కన్నాబాబు 'ప్రజాశక్తి' విలేకరితో మాట్లాడుతూ తెలిపారు. నిజాం నవాబు పరిపాలనలోని యంత్రాంగం ప్రోత్సాహంతో విదేశీ పురతత్వ శాస్త్రవేత్త ఓగు హెన్రీ కౌజెన్సు మెదక్ జిల్లాలో 170.33 ఉత్తర అక్షాంశములు 78°.1 తూర్పు రేఖాంశంలో ఉన్న కొండాపూర్ ప్రాచీన నివేశన స్థలంపై విస్తరించి యున్న ఒక మట్టి దిబ్బను మొదట తవ్వి అన్వేషణ ప్రారంభించారని తెలిపారు. మట్టిదిబ్బకు సమీపంలో ప్రవహించే వాగులో మధ్యమ శిలాయుగపు పనిముట్లు తయారీ చేసే స్థలాలు, సూక్ష్మ శిలాయుగపు కోణాకృతులు బయల్పడ్డాయని చెప్పారు. 1970-71లో తమ పురావస్తు సంగ్రహాలయానికి దక్షిణ దిశగా ఒక కి.మీ. దూరన కొండవాలుల, వ్యవసాయ క్షేత్రములు యందు నవ శిలాయుగముకు చెందిన రాతిగొడ్డళ్ళు గచ్చుకాయరంగు, నునుపు చేయని ఎరుపు రంగు మట్టిపాత్రలు లభించాయని శ్రీ కన్నా చెప్పారు.



కొండాపూర్ మ్యూజియం

1940-42లో ఖాజా మహ్మద్ అహ్మద్‌ను పూరాతత్వ అధికారిగా నిజాం నవాబు నియమించారు. శ్రీ ఖాజా అధీనంలో జరిపిన త్రవ్వకాల్లో కాల్చిన ఇటుక, సున్నంతో కట్టిన శిథిలమైన కట్టడాలు, బౌద్ధ, స్థూప, విహార, చైత్య మండపములు నేల మాళిగల శిథిలావశేషాలు, క్రీస్తు శకారంభ శతాబ్దములకు చెందిన శిల్పఖండాలు, నాణాలు, పూసలు, మట్టి బొమ్మలు, వివిధాకృతుల మట్టి పాత్రలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. సిముఖ శాతవాహనునిచే స్థాపింపబడి త్రి సముద్రాల మధ్య భాగమైన దక్కను పీఠభూమి, ద్రవిడ దేశము మరియు ఆర్యావర్తంలోని కొంత భాగం వరకు విస్తరించిన విశాల సామ్రాజ్య పరిపాలించిన శాతవాహన చక్రవర్తులచే నిర్మించబడిన, చుట్టూ కోటచే ఆవరింపబడిన మహానగరమే నేటి కొండాపూర్ అని ఆయన తెలిపారు. శాతావాహనులలో ముఖ్యులు సిరిపాతకర్ణి, పులుమావి మరియు గౌతమిపుత్ర శాతకర్ణుల కాలంనాటి అవశేషాలు బయల్పడగా వాటిని మ్యూజియంలో భద్రపరిచినట్లు వివరించారు.

ఈ పురావస్తు ప్రదర్శనశాలలో పెద్దహాలు, రెండు వరండాగదులు ఉన్నాయి. తొలి ఇతిహాస కాలం నాటి రంగు పాత్రలు, లేఖనములు, కరిగించిన ఇనుప టంకముతో అతికించబడిన పెద్దపెద్ద మట్టిపాత్రలు, మట్టిబొమ్మలు, పూసలు, నాణెములు, ముద్రలు శిలాయుగపు పనిముట్లు, శిలాజములు, ఇనుప పనిముట్లు శిల్ప ఖండములు వరండా గదుల్లో ఎంతో కష్టపడి అమర్చినట్లు పేర్కొన్నారు. పురాతన కాలంలో మానవుడు వాడిన వంట సామాగ్రి, ఆభరణాలు, నాణెములు శిల్పములు ఇంకా అనేక వస్తువులు త్రవ్వకాలలో బయల్పడినట్లు ఆయన చెప్పారు. కొండాపూర్ త్రవ్వకాలలో గృహోపకరణ ములగు విభిన్న మట్టిపాత్రలు లభించినవి. వాటిలో రంగు పాత్రలు, దీపపు సెమ్మలు, పళ్లాలు, మూకుడులు ఉన్నట్లు చెప్పారు.

బౌద్ధులు పవిత్రంగా భావించే త్రిరత్నం, తామర పు ష్పము ధర్మచక్రములు త్రవ్వ కాలలో బయట పడ్డాయని చెప్పారు. కోణాకారపు గీతలు, పూల తీగెలతో గల పాత్రలు మ్యూజియంలో ఉన్నట్లు చెప్పారు. కొలిమిలో కాల్చ బడిన రెండు లేక మూడు వరసల చుక్కల గుర్తులు గల నునుపైన పలుచని చుక్కల పళ్ళెము ఈ మ్యూజియంలో భద్రపరిచినట్లు తెలిపారు. క్రీ.శ 1-3 శతాబ్దాలకు చెందిన ఎరుపు పూతగల మట్టి పాత్రలు ఇక్కడ పొందుపరిచారు. ఈ పాత్రలలో నిలువు, అడ్డము, గీతలు, కేవలం నిలువుగీతలు, వరుస గీతలు చిందువుల వరుసలతో అమర్చినట్లు చెప్పారు. ఈ పాత్రలు అరికమేడు, అమరావతి చంద్రవల్లి, బ్రహ్మగిరి, మస్కివంటి పట్టణ, గ్రామ ప్రాంతాలలో త్రవ్వకాలలో లభ్యమయ్యాయని చెప్పారు.

కొండాపూర్‌లో ధాన్యమును నిల్వ చేయుటకు ఉపయోగించే పెద్ద గోళెములు లభ్యం అయ్యాయి. వాటిని గాజు పేటికలలో ప్రదర్శనశాలలో ప్రజల సందర్శనార్థం వుంచారు. గోళెములపై క్రీ.శ. 2వ శతాబ్దికి చెందిన బ్రహ్మీ అక్షరములు లిఖింపబడి వున్నాయి. 'కెయోలిన్' అనే తెల్లమట్టితో తయారు చేసిన బొమ్మలు నాటి మట్టి వస్తువుల తయారీ పరిశ్రమ అభివృద్ధిని ప్రతిబింబిచుచున్నది. శాతావాహనుల కాలమున బార్గాజా రేవు పట్టణము నుండి పింగాణీ వస్తువులు ఎగుమతి అగుచుండెనని క్రీ.శ. ప్రథమ శతాబ్దిలో వ్రాయబడిన "పెరిప్లస్" అను గ్రంథము

42

ప్రగతి పథంలో మాటిండ్లు గ్రామ పంచాయితీ

కె. చంద్రశేఖర రావు
రాష్ట్ర రవాణ శాఖామంత్రి

1. జె.ఆర్.వై. నిధులనుండి 40వేల రూ॥ల విలువగల మురికికాలువల నిర్మాణం. 2. 150 రేషన్ కార్డుల పంపిణీ. 3. పంచాయతిరాజ్ నిధులనుంచి మాటిండ్ల టు నారాయణరావుపేట గ్రామానికి 5లక్షల రూ॥లతో రోడ్డు నిర్మాణం. 4. పి.డబ్ల్యు.ఎస్. నిధులనుంచి 1.40వేల రూ॥లతో బోర్ వేసి 700మీటర్ల పైపులైన్ నిర్మాణం. 5. పదిమంది వృద్ధులకు వృద్ధాప్య పించన్ల మంజూరి. 6. వెనుకబడిన తరగతుల కులాలవారికి 25పక్కా గృహాల మంజూరి. 7. మదిర శేఖర్ రావు పేటలో 1లక్ష రూ॥లతో బోర్‌వేసి పైపులైన్ నిర్మాణం. 8. పి.డబ్ల్యు.ఎస్. నిధులనుంచి 2లక్షల రూ॥ల వాటర్ ట్యాంక్ నిర్మాణం. 9. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు 100కె.వి. మంజూరి చేయించడం జరిగింది.

జన్మభూమి కార్యక్రమంలో చేసిన పనులు

10. జన్మభూమి కార్యక్రమంలో మాటిండ్లు టు బంజారుపల్లి మధ్యలో 2లక్షల రూ॥లతో బ్రిడ్జి నిర్మాణం. 11. బంజారుపల్లి టు కుమ్మరి వాడమధ్యలో 50వేల రూ॥లలో బ్రిడ్జి నిర్మాణం. 12. బంజరుపల్లి టు కుమ్మరి వాడ మధ్యలో 50వేల రూ॥లతో రోడ్డు నిర్మాణం. 13. నర్సింలకుంట మరమ్మత్తు 50వేల రూ॥లతో నిర్మాణం. 14. జన్మభూమి కార్యక్రమంలో 1400 మీటర్ల పైపులైన్ 2లక్షల విలువగలవి. 15. మాటిండ్ల టు శేఖరరావు పేటలో 2లక్షల రూ॥లలో సైడ్ డ్రెన్స్ నిర్మాణం. 16. కుమ్మరివాడ టు శేఖర్ రావు పేట గ్రామాలకు రోడ్డు నిర్మాణం 50వేల విలువగలది.

ప్రతిపాదనలు

1. బస్సు సౌకర్యం కల్పించాలి. 2. మాటిండ్ల గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలి. 3. మూడు పల్లెలో వీధి దీపాలకొరకు స్తంభాలు ఏర్పాటు చేయాలి. 4. మాటిండ్ల టు గోపులాపురం మధ్యలో బ్రిడ్జి నిర్మించాలి. 5 మాటిండ్ల టు బంజారుపల్లి వాడలలో సి.సి. రోడ్డు నిర్మాణం కావాలి. 6. గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలి.

రాష్ట్ర రవాణా శాఖా మంత్రి శ్రీ
కె.చంద్రశేఖరరావు గారికి
కృతజ్ఞతలు -
గ్రామ పంచాయతీ తరపున

శ్రీ పొన్నాల సత్తియ్య సర్పంచ్
మాటిండ్లు గ్రామ పంచాయితీ

కె. చంద్రశేఖర రావు
రవాణాశాఖమంత్రి

రెండు సం॥రాలపాలనలో దినదినాభివృద్ధి చెందుతున్న మాచాపూర్ గ్రామ పంచాయితీ

చిన్న కోడూర్ మండలం - మెదక్ జిల్లా



శ్రీ జేరుపోతుల సత్తియ్య
సర్పంచ్

1. జె.ఆర్.వై. నిధులనుండి 1000మీటర్ల మురుగు కాలువల నిర్మాణం 80వేల రూ॥ల విలువ. 2. 7.20వేల రూ॥లలో 60 పక్కా గృహాల నిర్మాణం 3. 20మంది వృద్ధులకు వృద్ధాప్య పించన్లు మంజూరి. 4. 5 చేతి పంపుల ఏర్పాటుకై 86వేల రూ॥ల ఖర్చు 5. జన్మభూమి కార్యక్రమంలో 800మీటర్ల పైపులైన్ నిర్మాణం. 6. (ఓ.హెచ్.ఆర్) నిధులనుండి 2.80వేల రూ॥లలో కలుషిత మంచినీటి పథకం వాటర్ ట్యాంకు నిర్మాణం. 7. జన్మభూమి కార్యక్రమంలో మాచపూర్ టు సలేంద్రి రోడ్డు నిర్మాణం లక్ష 40వేల రూ॥ల విలువ. 8. 80వేల రూ॥లలో మాచాపూర్ టు గంగాపూర్ రోడ్డు నిర్మాణం. 9. ఒక లక్షా రూ॥ల విలువగల కమ్యూనిటి భవనం నిర్మాణం జరిగింది.

ప్రతిపాదనలు

1. 2లక్షల రూ॥ల విలువచేసే మురికి కాలువల నిర్మాణం మంజూరి చేయాలి.
2. 3లక్షలు రోడ్డు నిర్మాణానికి మంజూరి కావాలి.
3. 1500మీటర్ల పైపులైన్ కావాలి.
4. పాఠశాలకు 3అదనపు గదుల నిర్మాణానికి మంజూరి కావాలి.
5. పాఠశాల ప్రహరిగోడ నిర్మాణానికి 1.50వేలు మంజూరి కావాలి.

గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేసి గ్రామ అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర రవాణాశాఖామంత్రి శ్రీ కల్వకుంట చంద్రశేఖర్‌రావు, జడ్.పి.టి.సి. సభ్యులు శ్రీ పరకాల మల్లేశం గార్కి మా గ్రామ పంచాయతి తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.

ద్వారా తెలియవచ్చిందని, దీనికి మట్టి బొమ్మలే నిదర్శనమని చెప్పారు. అప్పటికే గుర్రం, ఎద్దుల వంటి జంతువులను మచ్చిక చేసుకొన్నట్లు త్రవ్వకాల్లో బయల్పడిన అవశేషాలు ద్వారా తెలిసిందని శ్రీ కన్నాబాబు చెప్పారు. నాటి ప్రజల ధరించిన ఆభరణములు కంకణముల ముక్కలు, చేతిగోరుతో చేయబడిన చిత్రములు గల తాయెత్తులు, గవ్వ, రాగి, గాజుపదార్థములతో చేయబడిన కంకణములు, కంఠమందు ధరించుటకు అనువుగా రూపొందించిన రోమన్ నాణెములకు అనుకరణములుగు కాల్చిన మట్టి పతకములు, కాల్చిన మట్టితో చేసిన పూసలు, స్పటికశిల, పద్మరాగం, మరకతము, వైఢూర్యము, గవ్వ, ఎముక, గాజు వంటి పదార్థాలతో తయారైన పూసలు కంఠహారము కొండాపూర్‌లో జరిపిన త్రవ్వకాలలో వెలుగొందినవని, వాటిని ప్రదర్శనశాల యందు పేటికలో అత్యంత సుందరంగా ప్రదర్శనకు పెట్టారు. కాల్చిన మట్టి పతకాలపై రోమన్ దేశపు 'చక్రవర్తి టైబేరియస్' (క్రీ.శ.14-37 వరకు) రూపం ఉండటం వల్ల రోమన్‌కు, భారత దేశముతో సంబంధమున్నట్లు పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారని శ్రీ కన్నా తెలిపారు.



మ్యూజియంలో ఉన్న నాణెములు, ఇతర సామాగ్రి

చిహ్న ముద్రిత నాణెములు, శాతవాహన కాలము నాటి రాగి సీసపు నాణెములు త్రవ్వకాలలో బయటపడ్డాయి. సీసపు నాణెములు అరిగి వీటిపై లిఖింపబడిన లేఖనము కనుబడుటలేదు. నాణెముల ఎదుట భాగమున ఏనుగు బొమ్మ, వెనుక భాగమున ఉజ్జయిని చిహ్నములు ఉండుటను గమనించవచ్చని, వీటన్నింటిని మ్యూజియంలో పేటికలలో అమర్చామని ఇవన్ని త్రవ్వకాల వలన కనుగొన్నామని చెప్పారు. 1973-74 ప్రాంతమున ప్రాంతీయులు కొందరు వ్యవసాయ పనుల నిమిత్తము త్రవ్వకములు జరుపగా ప్రాచీన కాలం నాటి శిల్ప ఖండములు లభ్యం కాగా, వాటిని ప్రదర్శనశాలలో వుంచారు. ఇంకా ఉష్ణీషఫలము, చైత్యఫలకం, ఛత్రామళి, శిల్పఫలక ఖండములు బయల్పడినవని శ్రీ కన్నాబాబు చెప్పారు. అనేక వస్తువులు ఎముకలతో చేయబడిన పాచీకలు, రంధ్రములు గల పెంకులు, కల్వములు, కల్వపు రాళ్ళు, పదునుపెట్టురాళ్ళు మూసలు మొదలగునవి త్రవ్వకాలలో శాస్త్రవేత్తలు వెలికి తీశారని శ్రీ కన్నాబాబు వివరించారు. ఈ మ్యూజియం 80 ఎకరాల స్థలంలో ఉంది. 10 మంది ఉద్యోగ సిబ్బంది ఉన్నట్లు చెప్పారు. త్రవ్వకాల వలన అనేక పురాతన వస్తువులను శాస్త్రవేత్తలు వెలికితీసినా వాటిని ప్రదర్శనశాలలో పేటికాలలో అమర్చినా ప్రజలు సందర్శించటానికి బస్ సౌకర్యం లేదని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. అప్పుడప్పుడు కొంత మంది విద్యార్థులు మాత్రమే సందర్శనానికి వస్తుంటారని ఎవరు వచ్చినా ఉచితంగా ప్రదర్శనశాలను తిలకించుటకు అవకాశముందని చెప్పారు. మరుగునపడిన భవనమును ఇటీవల పునర్నిర్మించామని చెప్పారు. ప్రస్తుతం వున్న మ్యూజియంకు ఒకటిన్నర కి.మీ. దూరంలో త్రవ్వకాలు జరపబడినవని వాటి వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చేశామని, దాన్ని నిషిద్ధ ప్రాంతంగా గుర్తించామని చెప్పారు. ఎక్కువ మొత్తంలో ప్రజలు సందర్శనార్థంకు వస్తే బాగుటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టి మ్యూజియం వరకు బస్ సౌకర్యం కల్పించి, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా కొండాపూర్ మ్యూజియంను ప్రచారం చేయాలని క్యూరేటర్ శ్రీ కన్నాబాబు విజ్ఞప్తి చేశారు.

తుల్జయ్య, సదాశివపేట

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా

జిల్లా వ్యాప్తంగా 64 శాఖలతో విస్తరిల్లిన

మంజీర గ్రామీణ బ్యాంక్

సంగారెడ్డిలో పొదుపు చేయండి.

మెదక్ జిల్లా అభివృద్ధికి చేయూతనివ్వండి,

శ్రీ ఎల్.హన్మంతరెడ్డి

పానల్ అడ్వకేట్

మంజీర గ్రామీణ బ్యాంక్ సంగారెడ్డి

రెండు సంవత్సరాల అభివృద్ధి కాలంలో

అభివృద్ధిపథంలో

జక్కన్నపేట గ్రామ పంచాయతీ

మెదక్ మండలం, మెదక్ జిల్లా

చామంతుల సత్యనారాయణ
సర్పంచ్

శ్రీ కరణం రామచంద్రరావు
ఎం.ఎల్.ఏ.



మల్లేషం
ఉపసర్పంచ్

జె.ఆర్.వై. పోచమ్మరావ్ కమ్యూనిటీ హాల్ 31,128.00 నిర్మాణం పూర్తి.
జె.ఆర్.వై. మురికి కాలువల నిర్మాణం పూర్తి రు.10,390.
జె.ఆర్.వై. హరిజనవాడ మురికి కాలువల నిర్మాణం 96-97 రు.6,072.
65% జె.ఆర్.వై. హరిజనవాడ మురికి కాలువల నిర్మాణం 96-97 రు.19,124
బయోగ్యాస్ ప్లాంట్స్ 44 ఒక్క యూనిట్ కాస్ట్ రు.4,300.
గృహలక్ష్మి పొయ్యిలు 320 ఒక్కొక్కటి 73 చొప్పున రు.800.
ఆధునిక వ్యవసాయక పనిముట్లు 30 ఒక్క యూనిట్ కాస్ట్ 30 శాతం.
పొగరాని పొయ్యిలు 130110 చొప్పున మొత్తం సబ్సిడి.
పి.వి.పి. ద్వారా, బస్‌షెల్టర్ నిర్మాణం 50% ఎ.పి.ఎస్.ఆర్టీసి, 50% పి.వి.పి.లో 50 వేలలో పూర్తి.
పోచమ్మరావ్‌లో వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తి రు.4 లక్షలతో
జక్కనిపేట్ వాటర్ ట్యాంకు నిర్మాణం రు.7 లక్షలతో
50% జన్మభూమిలో కొత్తరోడ్డు నిర్మాణం. పల్లె చెరువు 40, 50 వేలతో జక్కన్నపేట వరకు.
ఓ.ఎ.పి. వృద్ధాప్య పెన్షన్స్ 15 మందికి కొత్తవి.
గ్రామంలో కొత్తరేషన్‌కార్డ్స్ తెల్లవి, 74 పింక్, 40 మొత్తం 114.
జె.ఆర్.వై. పథకం గృహనిర్మాణ శాఖ నుండి 26 వేల వ్యయంతో చెల్లింపులు.
శ్రమదానం ద్వారా నాలుగు కి.మి. వరకు పోచమ్మరావ్ నుండి జక్కన్నపేట 50 వేల విలువ.
ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కింద నలుగురికి 10 వేలు, 7 వేల చొప్పున ముగ్గురికి
ఆడపిల్లల సంరక్షణా పథకం కింద నలుగురికి ఒక్కొక్కరికి 5 వేల చొప్పున.
ఎం.ఎం. కెనాల్‌కు పోచమ్మరావ్ నుండి జక్కన్నపేట వరకు 9 తూంలకు షెటర్స్
జక్కన్నపేట బ్రమ్మనమ్మ చెరువు అలుగు నిర్మాణానికి ఇ.ఎ.ఎస్. కింద 48 వేలు మంజూరు.
95-96 : ఆర్.పి.హెచ్.ఎస్. 11 ఇళ్ళ నిర్మాణం పూర్తి 12 వేల విలువ.
95-96 : ఐ.ఎ.వై. 4 ఇళ్ళ నిర్మాణం పూర్తి 10.5 వేల విలువ.
96-97 : ఆర్.పి.హెచ్.ఎస్. 8 ఇళ్ళ నిర్మాణం పూర్తి 12 వేల చొప్పున
96-97 : ఐ.ఎ.వై. 4 ఇళ్ళ నిర్మాణం పూర్తి 14 వేల చొప్పున
96-97 : పి.వి.పి. 10 ఇళ్ళ నిర్మాణంపూర్తి 12 వేల చొప్పున
జన్మభూమి 70-30 సర్కిల్ భవనం నిర్మాణం 1, 25వేలు తోటి.
20% జె.ఆర్.వై. జెడ్.పి. నుండి పోచమ్మరావ్ నుండి కరకు న్యూ ఫార్మేషన్ నిర్మాణం 50లతో.

బి. నర్సవ్వ వార్డు నెం.2

బి.కిష్టయ్య
వార్డు నెం.4



బి. రోషయ్య
వార్డు నెం.3

కొంపల్లి కిషన్
వార్డు నెం.5

చామంతుల సుశీల
వార్డు నెం.8



గోవిందు నారాయణ
వార్డు నెం.6



లంబాడి రంజ్యా
వార్డు నెం.9



ఎం.దుర్గయ్య
వార్డు నెం.11

పిట్లం బాగమ్మ
వార్డు నెం.10

బాగమ్మ
వార్డు నెం.7

మెతుకు సీమ యువతబతుకుల్లో వెలుగు నింపే సి.ఎం.ఇ.వై.

ఎస్. చంద్రమోహన్ రెడ్డి
యువజన క్రీడా శాఖామంత్రి

కె. చంద్రశేఖరరావు
రవాణా శఖా మాత్యులు

ఎమ్. రాజయ్య
గృహ నిర్మాణ శాఖమంత్రి

మెదక్ జిల్లా శిక్షణా మరియు ఉపాధి ప్రోత్సాహక సంస్థ

మెటియార్ : పటాన్ చెరు.

మెదక్ జిల్లా శిక్షణా మరియు ఉపాధి ప్రోత్సాక సంస్థ ముఖ్యమంత్రి యువశక్తి పథకము (సి.ఎమ్.ఇ.వై.) నిర్వహించుచున్నది. ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశమ ఎంపిక చేయబడిన యువజన సంఘములకు స్వయం ఉపాధి కల్పించడము. ఈ పథకమునందు ఎంపిక చేయబడిన గ్రూపు నందు 5 నుండి 15వరకు సభ్యులు ఉంటారు. ఈ ఫథకము విలువ 1లక్ష రూపాయలు. ఇందులో వివిధ కార్పోరేషనుల సొమ్ము ఈ క్రింది విధముగా మంజూరు చేయుటకు జరిగినది.

డి.ఆర్.డి.ఎ. సబ్సిడీ (50%)	రూ.50,000/-
యువజన సర్వీసుల శాఖ మ్యాచింగ్ గ్రాంటు (15%)	రూ. 15,000/-
మెటియార్/బి.సి/మైనారటి/యస్.సి/యస్.టి కార్పోరేషన్ మార్జిన్ మనీ అప్పు (20%)	20,000/-
యువజన సంఘముల వాటి సొమ్ము	15,000/-

మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రి యువశక్తి పథకము క్రింద జిల్లాకలెక్టరు గారు చైర్మన్ గాగల జిల్లా సెలక్షన్ కమిటీ (340) యువజన సంఘములకు పరిపాలనా సంబంధమైన అనుమతి మంజూరు చేసినది. రెవెన్యూ డివిజన్‌ల వారిగా ఎంపిక చేయబడిన యువజన సంఘములు ఈ క్రింది విధముగా నున్నవి.

క్రమసంఖ్య	రెవెన్యూడివిజన్	ఎంపిక చేయబడిన యువజన సంఘములు	ప్రాజెక్టుల విలువ. (రూ.లు. లక్షలలో
1.	సంగారెడ్డి	107	119.11
2.	సిద్దిపేట	110	105.17
3.	మెదక్	123	123.77
	మొత్తం	340.	348.05

Total Group of 340	
S.C.	369
S.T.	64
B.C.	1264
Minority	174
O.C.	418
Others	248
Total	2,289

అక్టోబర్ 1997 వరకు (265) ఎంపిక చేయబడిన యువజన సంఘమలకు నిధులు విడుదల చేయడంజరిగినది. రెవెన్యూ డివిజన్‌ల వారిగా విడుదల చేసిన నిధుల వివరములు ఈ క్రింది విధముగా వున్నవి.

రెవెన్యూడివిజన్	నిధులువిడుదల చేయబడిన సంఖ్య	ప్రాజెక్టు విలువ (రూ. లక్షలలో)	విడుదలచేయడిన నిధులు(రూ.లక్షలలో) సబ్సిడీ	మ్యాచింగ్ గ్రాంటు	మార్జిన్ మనీ లోను	మొత్తం
1. సంగారెడ్డి	77	75.08	37.04	10.63	14.26	61.93
2. సిద్దిపేట	84	77.97	38.74	11.32	15.09	65.15
3. మెదక్	104	98.25	48.87	14.11	18.85	81.83
మొత్తం	265	251.30	124.6	36.06	48.20	208.91

రాజీవ్ రంజన్ మిశ్రా
జిల్లాకలెక్టరు, చైర్మెన్ సి.ఎం.ఇ.వై

ముఖ్య కార్యనిర్వాహణాధికారి
మెటియార్, పటాన్‌చెరు

పి.శ్రీనివాస్ గౌడ్
జిల్లా యువత సంక్షేమ అధికారి,
కన్వీనర్ (డివిజన్) మెదక్‌జిల్లా

Greetings on completion of 50 Years of Independence

With Best Complements From

SIVIKA GROUPS

SECUNDERABAD

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా

ఏకగ్రీవంగా ఎన్నికైన

చిన్న శివునూర్ నీటి సంఘం

చేగుంట మండలం, మెదక్ జిల్లా

డి.వాసుదేవరావు
శాసనసభ్యులు

రాజీవ్ రంజన్ మిశ్రా
జిల్లా కలెక్టర్

గొంది భుజంగం
నీటి సంఘం చైర్మన్

ఏకగ్రీవంగా నీటి సంఘానికి చైర్మన్‌గా ఎన్నికైన గొంది భుజంగం నీటి సంఘం పరిధిలోగల చెరువు తూముల మరమ్మత్తు చేయించామని తెలిపారు.

పెద్దచెరువు అచితాచితో రెండు సీజన్‌లలో పంటలు 300 ఎకరాల్లో పండిస్తామని, కట్టుకాల్వ నిర్మాణానికి రు.6 లక్షలతో పనులకు శాసనసభ్యులు (రామాయంపేట) వాసుదేవరావు హామీని ప్రభుత్వం అమలు పర్చాలని కోరారు. ప్రభుత్వం, వ్యవసాయాధికారులు విత్తనాలు ఉచితంగా సరఫరా చేస్తే 100 ఎకరాల్లో అదనంగా చెరువు కింద పంటలు పండిస్తామని, మత్స్య పరిశ్రమ ప్రజలకు చేపల పెంపక వివరాలు చెప్పి చెరువులో చేపల పెంపకం చేపడతామని, దీంతో ప్రజలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్

కె.రాములు
యు.నర్సింహులు
కె.సిద్దిరాములు
కె.పోచయ్య

కాలుష్యపు కోరల్లో చిక్కిన మెతుకుసీమకు విముక్తి లేదా?

మెదక్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితోపాటు మానవజీవనాన్ని సవాల్ చేసే కాలుష్యం పెరుగుతున్నది. పీల్చేగాలి, తాగే నీరు విషపూరితమయ్యాయి. వ్యవసాయ రంగం దెబ్బతింటున్నది. పరిశ్రమల వల్ల జరిగిన ప్రగతినే అధికారులు ప్రచారం చేస్తున్నారు తప్ప వాటివల్ల ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించడం లేదు. నక్కవాగు పరిశ్రమ కాలుష్యం వల్ల వాగునీరు విషమైనందున ఎవరూ తాగవద్దని అధికార యంత్రాంగం ప్రకటించింది. ఈ వాగుతో చుట్టు ప్రక్కల 20 గ్రామాల ప్రజలు ముడిపడి వున్నారు. వాగు జన్మస్థానమైన చోటా వాగు, పాములవాగు కాలుష్యం మొదలవుతుంది. పటాన్‌చెరు ప్రాంతంలో ప్రారంభమైన 300 కంపెనీల్లో 40కిపైగా కంపెనీలు అధిక కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. మరోవైపు బొల్లారం పారిశ్రామికవాడలోని కాలుష్యం నక్కవాగులో చేరుతోంది. దీని బారిన ఇస్మాయిల్‌ఖాన్‌పేట, లకుడారం, పోచారం, బచ్చుగూడెం, ఐనోల్, చిట్కూల్, ఆరుట్ల, గేడిచర్ల తదితర 20 గ్రామాలు పడుతున్నాయి. నక్కవాగును రక్షించాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితందక్కలేదు. భూగర్భ జలాలు సైతం విషపూరితమయ్యాయి. వందలాది బావుల్లో నీరు కాలుష్యంతో నిండింది. 300 బోరింగ్‌లు ఉపయోగం లేకుండా పోయాయి. 150 అడుగుల లోతులో కూడా నీరు కలుషితమై కంపు బయటికి వస్తోంది. నక్కవాగు పరివాహక ప్రాంతాలలోని ఉపరితల, భూగర్భ జలాలపై 'సెంటర్‌ఫర్ ఎన్విరాన్‌మెంట్, ఐ.పి.జి.ఎస్.ఆర్., జె.ఎన్.టి.యు., విద్యాలయాలకు చెందిన నిపుణులు పరిశోధనలు చేసి ఈ విషయాన్ని ధృవీకరించారు. అడవులు ఎప్పుడో అంతరించాయి. పారిశ్రామిక వాడల్లో పచ్చగడ్డి సైతం మొలవడం లేదు. పటాన్‌చెరు, బొల్లారం, బొంతపల్లి, కళేకల్ తదితర ప్రాంతాల్లో నహజవనరుల కలుషితం నిరాటంకంగా కొనసాగుతోంది. దీంతో అన్ని రకాల జలచరాలు మరణిస్తున్నాయి. పక్షులు చూపుల కోల్పోతున్నాయి. మనుషులు వింత వ్యాధులకు గురవుతున్నారు.

'నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్' సర్వే ప్రకారం పటాన్‌చెరు, బొల్లారం ప్రాంతాల్లోని నీటి వనరులన్నీ కలుషితమయ్యాయి. ఆ నీరు పరిశ్రమల్లో కూడా ఉపయోగించడానికి పనికి రాదని శాస్త్రవేత్తలు తేల్చి చెప్పారు. కాల్లుష్యం వల్ల సుమారు 70 వేల మంది వ్యవసాయంపై ఆధారపడ్డ వారు జీవనోపాధి కోల్పోయారు. బొల్లారం ప్రాంతంలోని 15 గ్రామాల్లోని 1700 ఎకరాల భూములు పంటలు పండించలేని స్థితికి చేరాయి. పాక్షికంగా దెబ్బతింటున్న భూములు లెక్కలకు మించి వున్నాయి. పటాన్‌చెరు, బొల్లారం ప్రాంతంలో 150 పంపుసెట్లు కాలుష్యం వల్ల తుప్పు పట్టిపోయాయి. ఒక వంతెన కాలుష్యం వల్ల కూలిపోగా, ఇళ్ళలో వుండే సామగ్రి కూడా తుప్పు పడుతున్నది.. ఏ ప్రాంతంలోనైనా స్థానికంగా లభించే

కె.పి.ప్రింటర్స్
PRINTERS
అంబేద్కర్ విగ్రహం దగ్గర, సి.ఎన్.కాంప్లెక్స్ భవాని నగర్, సంగారెడ్డి ఫోన్: 57440
క్వాలిటీ ప్రింటర్స్ అండ్ బైండింగ్ వర్క్స్ చిట్‌ఫండ్స్ అండ్ ఫైనాన్స్
పెండ్లి పత్రికలు, పాంప్లెట్స్, బిల్‌బుక్స్, విజిటింగ్ కార్డులు, మీరు కోరిన తరహాలో అచ్చు వేయబడును.
స్పెషలిస్ట్: ఇన్‌బ్లాక్ మేకింగ్ అండ్ బుక్ వర్క్స్
ప్రొ॥ ఎం.సంగమేశ్వర్

కె.పి.ట్రేడర్స్
స్టేషనరీ, మరియు పేపర్ మార్చంట్,
షాప్ నెం.2-3-140, వడ్డేవీర హనుమాన్ మందిర్ మాధవనగర్, సంగారెడ్డి ఫోన్: 57440
మా వద్ద అన్ని రకముల పేపర్, కార్డుబోర్డు, పెండ్లి పత్రికలు ప్రింటింగ్ ఇంకులు,
ఎ.ఇ.టి.సి. హోల్‌సేల్ మరియు రిటైల్ ధరలకు లభించును.
ప్రొ॥ ఎం.శ్రీనివాస్

నీరు తాగే పరిస్థితులు లేవు.

కిష్టారెడ్డిపేట చెరువు నిండా రసాయనాలు కన్పిస్తున్నాయి. చెరువు కింద వున్న 300 ఎకరాల భూమి నిరుపయోగమైంది. సుల్తాన్‌పూర్ చెరువు కలుషితం వల్ల 400 ఎకరాల భూమి నాశనం అయింది. శభాష్‌పల్లికుంట నిరుప యోగంగా మారింది. బొంతపల్లి లోని చెరువులో కలుషిత నీరే మిగిలింది. పటాన్‌చెరు ప్రాంతం లోని 1500 వ్యవసాయ కుటుం బాలు ఉపాధిని కోల్పోయాయి. 4 వేల ఎకరాల భూమి పనికిరాకుండా పోయింది. 1500 పశువులు మరణించాయి. పోచారంలో 70 బోర్‌వెల్స్, 200 బావులు పనికి రాకుండా పోయాయి. పటాన్‌చెరు చుట్టున్న 14 గ్రామాల్లో నివసిస్తున్న 50 వేల మంది ప్రజలు అధికంగా కాలుష్య ప్రభావానికి గురవుతున్నారు. ఐదేళ్ళ కింద అంచనా ప్రకారం పటాన్‌చెరు ప్రాంతంలో రు.25 కోట్ల పంటనష్టం జరిగింది.

'ది అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ 1990 నివేదిక ప్రకారం పటాన్‌చెరు ప్రాంతంలోని భూములు వ్యవసాయానికి నిష్ప్రయోజనమయ్యాయి. 1990 జులై 29న కేంద్ర ప్రణాళిక శాఖా మంత్రి ఈ ప్రాంతాన్ని చూశాక ఇక్కడి పరిస్థితుల్లో ఎవరూ జీవించలేరని చెప్పారు. ఇదిలావుండగా జిల్లాలోని బొల్లారం, గుమ్మడిదల, బొంతపల్లి, కళేకళ్ జహీరాబాద్, సదాశివపేట, గడ్డిపోతారం ప్రాంతాలు మరో పటాన్‌చెరుగా మారనున్నాయి.

పటాన్‌చెరులో నెలకొల్పిన పటాన్‌చెరు ఎన్విరోటిక్ లిమిటెడ్ (పి.ఇ.టి.ఎల్.) తీవ్ర స్థాయిలో కాలుష్యాన్ని వెదజల్లుతూ మృత్యుగృహంలా కనిపిస్తుంది. పి.ఇ.టి.ఎల్. అధికారుల కథనం ప్రకారం కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (సి.ఓ.డి.)ను లీటరుకు 1500 మిల్లీ గ్రాముల స్థాయికి తగ్గించగలుగుతున్నారు.

కాగా రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి దీనికి నిర్ణయించిన ప్రమాణం 250 మిల్లీ గ్రాములు. ప్రస్తుతం పి.ఇ.టి.ఎల్.లో 80, బొల్లారం ప్రోగ్రెసివ్ ఎస్లాయ్‌మెంట్ ట్రీట్‌మెంట్‌లో 25 కాలుష్య కంపెనీలు సభ్యత్వం కలిగి వున్నాయి. పి.టి.ఇ.ఎల్.లో కాలుష్యం శుద్ధి కావడంలేదని అధికారులు గతంలో జిల్లా జడ్జి ముందు అంగీకరించారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 1994లో జిల్లా స్థాయి ఎన్విరాన్‌మెంట్ కమిటీ ఏర్పడింది. కమిటీ ఛైర్మన్‌గా జిల్లా కలెక్టర్ సభ్యులుగా ఎం.ఎల్.ఎ.లు, ఎం.పి.లు వున్నారు. ఈకమిటీ కూడా కాలుష్యనివారణలో జయప్రదం కాలేదు.

ఎం.అన్వర్
సంగారెడ్డి.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, మెదక్

జి. ఎలక్షన్‌రెడ్డి
డి.సి.సి.బి. అధ్యక్షులు

అభివృద్ధి కార్యక్రమాలు
☆ రు.12 లక్షలుగా ఉన్న దీర్ఘకాలిక రుణాలను రు.37 లక్షలకు పెంచడం జరిగింది.
☆ రు.1,20,000లతో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు
☆ 60 మంది ఎస్.టి.లకు రు.3 లక్షల రుణాలు
☆ 4 ట్రాక్టర్ల పంపిణీ
☆ రు.30 లక్షల పంట రుణాలు (ఎస్.ఎస్.ఎఫ్)
☆ 10 మందికి ఎడ్లబండ్ల పంపిణీ
☆ 60 మందికి గొర్రెల పంపకం
☆ రు.4 లక్షలతో సొసైటీ భవన నిర్మాణానికి మంజూరు


బట్టి జగపతి
మున్సిపల్ ఛైర్మన్, మెదక్

పాలక మండలి
ఆర్.ఆర్. దివాకర్, వైస్ ఛైర్మన్

డైరెక్టర్స్

బి. భూషణం	బి. దశరథం	టి. పెంటల్‌రెడ్డి
ఎన్. రాజయ్య	బి. పాపమ్మ	రాజు
టి. నాగరాజు	మంగ్యా	కార్యదర్శులు
సి.హెచ్. బాలమణి	ఎం. నర్సింహులు	శ్రీనివాస్, యాదగిరి

చింతల నర్సింహులు
ఛైర్మన్

మెదక్ రైతుల చిరకాలవాంఛ సింగూరునీరు

మెదక్ జిల్లాలో నేడు విస్తారంగా బీడు వారిన భూములు దర్శనమిస్తున్నాయి. ఒకనాడు నీటి సమస్య ఎరుగని గ్రామాలు నేడు దాహంతో అలమటిస్తున్నాయి. జిల్లాలో సుమారు వందకుపైగా గ్రామాలను, విలువైన పంటపొలాలను తన గర్భంలోకి లాక్కొని మంజీరపై సింగూరు ప్రాజెక్టు నిర్మాణమైంది. కాని ఇది జిల్లా ప్రజానీకానికి ఉపయోగపడడంలేదు. గోదావరికి ఉపనదిగా వున్న మంజీరపై 1976 ఫిబ్రవరి 15న సింగూరు ప్రాజెక్ట్ నిర్మాణానికి అప్పటి కర్నాటక ముఖ్యమంత్రి దేవరాజ్ అర్స్ శంకుస్థాపన చేశారు. నాటి నుండి జిల్లా ప్రజల్లో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. సింగూర్ నుండి మెదక్ జిల్లా వ్యవసాయానికి నీరివ్వాలన్న డిమాండ్ రైతులనుండి వచ్చింది. సుదీర్ఘ ఆందోళన వల్ల జిల్లాకు 40 వేల ఎకరాలకు సాగు నీరందించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అందుకు సంబంధించి 31 అక్టోబర్ 1980న జి.ఓ. వెలువడింది. ఆ తర్వాత నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ 1983 మార్చి 18న కెనాల్స్ అంచనాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. 48 కి.మీ. పొడవున నిర్మించే ఎడమ కాలువ వల్ల 37.500 ఎకరాలు, 12 కి.మీ. పొడవుండే కుడి కాలువ వల్ల 2,500 ఎకరాల సాగు కాగలదని అంచనాల్లో పేర్కొన్నారు. ఈ కాల్వల నిర్మాణం కోసం రు.1396.60 లక్షలు ఖర్చు కాగలదని వివరించి, పనులు ప్రారంభించడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. 1986 వరకు ఈ వ్యవహారం నిశ్శబ్దంగానే ఉండి 1986 జూన్ 19న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఏర్పాటు చేసిన నీటిపారుదల సమావేశంలో జిల్లాకు నీరిచ్చే ప్రతిపాదనలకు బ్రేకుపడింది. జిల్లాకు నీరివ్వాలా? లేదా అన్న విషయాన్ని తేల్చేందుకు 1990 జనవరి 25న జి.ఓ.ఎం.ఎస్.-17 ద్వారా నిపుణుల కమిటీ ఏర్పాటైంది. 1991 జూన్ 3న ఈ కమిటీ నిజాం సాగర్, జంటనగరాలు, ఘనపురం ఆనకట్టల ప్రయోజనాలు దెబ్బతినకుండా సింగూర్ నుండి మెదక్ జిల్లా వ్యవసాయానికి నీరందించే ప్రతిపాదనలు ఆమోదించే విషయాన్ని పరిశీలించాలని తన నివేదికలో పేర్కొంది. ప్రాజెక్ట్ నిర్మాణంతో సర్వం కోల్పోయిన ప్రజానీకానికి ఈ ప్రాజెక్ట్ వల్ల కన్నీళ్ళు తప్ప మిగిలింది లేదు.



సింగూరు ప్రాజెక్టు

మంజీర మొత్తం పరివాహక ప్రాంతంలో రాష్ట్రం 35 శాతాన్ని కలిగి వుంది. పరివాహక ప్రాంతం మొత్తం 21,443 చదరపు కిలోమీటర్లు కాగా మహారాష్ట్ర 48శాతం కర్నాటకలో 17 శాతం పరివాహక ప్రాంతం వుంది. మెదక్ జిల్లాలో సుమారు 126 కి.మీ. పొడవున మంజీర పారుతున్నది. ఈ నదీ జలాలు అందితే జిల్లాలోని జహీరాబాద్, సంగారెడ్డి, అందోల్, మెదక్, నారాయణ్‌ఖేడ్, రామాయంపేట నియోజకవర్గంలోని గ్రామాలు కొల్చారం మండలం యావత్తు సశ్యశ్యామలవుతుంది.

జిల్లాకు వరదాయిని కావాల్సిన మంజీర ఎందుకు ఉపయోగపడకుండా పోవడానికి కారణాల్లో ఒకటి మంజీరలో నీరు తగ్గటం. 1975లో అంతర్‌రాష్ట్ర ఒప్పందం ప్రకారం 103 టి.ఎం.సి.ల మంజీర జలాల్లో మహారాష్ట్ర 22, కర్నాటక 16, ఆంధ్రప్రదేశ్ 65

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా
ది బెస్ట్ కాంప్లిమెంట్స్
త్వరలో ప్రారంభం
సంతోష్ 70 ఎం.ఎం. (ఏ.సి)
ప్రజ్ఞాపూర్ రోడ్, గజ్వేల్, మెదక్ జిల్లా
"ప్రజాశక్తి" (మెతుకు సీమ) ప్రత్యేక సంచికకు
మా సంతోష్ 70 ఎం.ఎం. (ఏ.సి) థియేటర్
తరపున హార్థిక శుభాకాంక్షలు
శ్రీ తలకొక్కుల రాజు
ప్రముఖ న్యాయవాది. సినీ నిర్మాత
గజ్వేల్, మెదక్ జిల్లా

50 సంవత్సరాల స్వర్ణోత్సవాల సందర్భంగా



ఎం. బాలనరసయ్య
అధ్యక్షులు



బి.సూర్యప్రకాష్‌రావు
సహాయ సంచాలకులు

జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం

అభివృద్ధి కార్యక్రమాలు

- 1996-97 సంవత్సరానికి 262.80లక్షలతో చేపపిల్లలను ఉత్పత్తిచేసి వాటిని అమ్మడం ద్వారా రు.3,11,920 ప్రభుత్వానికి జమ చేయడం జరిగింది.
- 1997-98 సంవత్సరానికి రు.1కోటితో చేపపిల్లలు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంగా పెట్టడం జరిగింది.
- చేపల ఉత్పత్తి పెంపొందించుటకు మత్స్య కార్మికుల ఆర్థిక అభివృద్ధికి, దళారీలనుండి రక్షించుడానికి వనరులున్న చోట మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు.
- ఈ ఏడాది కొత్తగా 16 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు.
- ఐ.ఆర్.డి.పి. పథకం క్రింద 414 మంది మత్స్య కార్మికులకు ఆర్థిక సహాయం.

సి.హెచ్. సత్యనారాయణ
వైస్ ప్రెసిడెంట్

డైరెక్టర్లు

1. పి.నారాయణ
2. ఎం.దశరథ్
3. పి.కిషన్
4. శ్రీమతి పోచక్క

ఎఫ్.డి.ఓ.లు

1. కె.నర్సింహారెడ్డి
2. ఎం.ఎ. మజీద్



ఎం. యల్లయ్య



సి.హెచ్. యాదయ్య



జి.జనార్ధన్



టి.కైలాసం

వి.నారాయణ

పి.లక్ష్మినారాయణ, ఎం.డి., ఎఫ్.డి.

టి.ఎం.సి.ల చొప్పున వాడుకోవాలి కాని నేడు మంజీరలో లభించే నీరు 65 టి.ఎం.సి.లకు మించదని శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. కొత్తగా పరిస్థితిని సమీక్షించి వాటాలు నిర్ణయించుకోకపోవడం వల్ల దిగువన వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్యాయానికి గురవుతుంది. వాటాలకు మించి మహారాష్ట్ర, కర్నాటకల నీటిని వాడుకోవడంతో మనం తీవ్రంగా నష్టపోతున్నాము. కర్నాటక రాష్ట్రంలో నారంజా వాగుపై 'కరంజా' ప్రాజెక్టును నిర్మించి 13 టి.ఎం.సి.ల నీటిని వాడుకొంటున్నారు. దీంతో కరంజా ప్రాజెక్టు దిగువన వున్న మంజీరలోకి ఒక్కచుక్క నీరు రాకవడం లేదు. కరంజా ప్రాజెక్టుకు దిగువన వున్న భూములన్నీ ఎండిపోయాయి. బాల్కి, బీదర్‌ల మధ్య కురిసిన నీటిని బీదర్ పట్టణానికి తాగు నీటికై రోజూ 14 లక్షల గ్యాలన్‌లు వాడుకుంటున్నారు. చుల్కినాలా ప్రాజెక్టు సుమారు 2 టి.ఎం.సి.లు వాడుతున్నది. మరోవైపు మహారాష్ట్ర వాటా 22 టి.ఎం.సి.లు కాగా, ధనేగాంవ్ వద్ద 17 టి.ఎం.సి.లలో మంజీర ప్రాజెక్ట్ 7 టి.ఎం.సి.లతో థేర్నా ప్రాజెక్టు, 3 టి.ఎం.సి.లతో అప్పర్ థేర్నా ప్రాజెక్టు, లాతూర్ జిల్లా ఔడి వద్ద అతి పెద్ద ఎత్తిపోతల పథకం నిర్మించింది. ఇలా 27 టి.ఎం.సి.లకు మించి మహారాష్ట్ర నీటిని వాడుకోవడంతో దిగువనున్న మన రాష్ట్రం తీవ్రంగా నష్టపోతోంది.

తలాపుకే నీరున్నా తాగునోచుకొని సింగూర్ ప్రజలు

సింగూర్ ప్రాజెక్ట్‌లో ఎప్పుడూ 16 టి.ఎం.సి.ల నీరు ఉంటుంది. ఎవరైనా చూస్తే ఆ ప్రాంత ప్రజలు అదృష్టవంతులను కుంటారు. కాని ప్రాజెక్ట్ కిందనే ఉన్న సింగూర్ గ్రామ ప్రజలు మాత్రం వేసవి కాలం వచ్చిందంటే తీవ్ర నీటి ఎద్దడికి గురవుతున్నారు. సింగూరు ప్రక్కనే వున్నా తాగడానికి నీరు లేక తల్లడిల్లే పరిస్థితులు దాపురించాయి. ఈ ఒక్క గ్రామమేకాదు ఆ ప్రక్కన వున్న పుల్కల్ గొంగ్లూర్, పెద్దారెడ్డిపేట. మంతూరు, విశోజిపేట, కోడూరు గంగోజిపేట గ్రామాలన్ని తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. మా గొంతులు మాడ్చి మరెవరికో నీరు లీసుకుపోతే ప్రభుత్వ ఉత్తర్వులను మేమెందుకు ఖాతరు చేయాలని అయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నిండానీళ్ళున్నా నిండని ఘనపురం ఆనకట్ట

సింగూరు ప్రాజెక్టులో నిండా నీళ్ళునప్పటికి అవి జంటనగరాలకే తప్ప జిల్లాకు చెందివనే విధంగా పరిస్థితి మారింది. ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో జిల్లా ప్రజలను ఊరడించేందుకు 40 వేల ఎకరాలకు నీరిస్తానని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇప్పటివరకు నిలుపుకోలేదు.

మొదటిసారిగా మంజీర నదిపై రాష్ట్రంలో ఘనపురం ఆనకట్ట 1905లో నిజాం నవాబు నిర్మించాడు. ఇది పెద్ద డ్యామ్ కాదు నదికడ్డంగా నిర్మించిన ఒక బ్యారేజ్ మాత్రమే. ఈ ఆనకట్టకు ఇరువైపుల వున్న మహబూబ్‌నహర్, ఫతేనహర్ కాల్వల ద్వారా 30 వేల ఎకరాల పంట భూములు సాగు కావాల్సి వుండగా, సింగూరు నుండి నీరు వదలకపోవడంతో ఈ ఆయకట్టు ప్రాంతం బీడుగా మారింది. దీనికితోడు నిర్మాణం అయినప్పటి నుండి ఇప్పటివరకు కాల్వల మరమ్మతు లేక పూడికతో నిండిపోయి నీరు పారలేని పరిస్థితి నెలకొంది. మంజీరాలో నీరు పారుతున్నప్పుడు కేవలం 0.5 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే ఆపగలిగే విధంగా ఘనపురం ఆనకట్ట నిర్మాణం జరిగినా, ఇసుక మేటలతో నిండి ఆనకట్ట సామర్థ్యం తగ్గింది. 1986లో ఆనకట్ట ఎత్తు మీటరు పెంచినప్పటికీ ప్రస్తుతం కొన్ని చోట్ల పావుమీటర్ కూడా ఎత్తులేదు. కెనాల్‌గేట్ల వద్దకు నీరు రావాలంటే ఆనకట్టలో కూడా కాల్వలు తవ్వాల్సిన దుస్థితి దాపురించింది. 30 వేల ఎకరాల ఆయకట్టు ప్రాంతం పదివేలకు కుంచించుకుపోయింది. జి.ఓ.ఎం.ఎస్. 190 ప్రకారం సింగూరు నుండి 4.06 టి.ఎం.సి. నీరు ఘనపురం ఆనకట్టకు ఇవ్వాల్సి వుంది. సింగూరులో మినిమమ్ 518.025 టి.ఎం.సి. నీరివ్వాలని ఈ జి.ఓ. సూచిస్తున్నప్పటికి, ఎన్నడూ ఆ జి.ఓ. అమలు చేసిన పాపాన పోలేదు. ఘనపురం ఆనకట్టను దాని కింద ఆయకట్టు ప్రాంతాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.

వ్యవసాయానికి నీరందించాలి

సింగూరు నుండి జిల్లా వ్యవసాయానికి ఇవ్వాల్సిన నీటిని విడుదల చేయాలని సాగునీటితో పాటు 1980-81లో నదీ జలాల పంపకంపై ఏర్పాటైన అఖిలపక్ష కమిటీ నిర్ణయించిన ప్రకారం ఆ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల వారికి త్రాగేందుకు, కుటుంబ అవసరాలకు (మనుషులకు, పశువులకు) ముందు ప్రాధాన్యతగా నీరు కేటాయించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. రెండవ విడత శ్రమదానంలో మహబూబ్‌నహర్, ఫతేనగర్ కాల్వలు మరమ్మత్తు చేశారు. కనుక ప్రభుత్వం ప్రకటించిన విధంగా 40 వేల ఎకరాల సాగుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. జిల్లాలో ప్రాజెక్టు ఉండి జిల్లా ప్రయోజనాలను దెబ్బతీస్తూ నీటిని జంటనగరాలకు సరఫరా చేస్తే ఊరుకోమని వారు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. అయితే కృష్ణా జలాలను తరలించేవరకు జంటనగరాలు తమ మంచినీటి అవసరాల కోసం ప్రధానంగా సింగూరుపై ఆధారపడక తప్పదు. కనుక వెంటనే ఆ పని పూర్తి చేసి మెదక్, నిజామాబాద్ జిల్లాల రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

తగ్గిన నిజాం సాగర్ ఆయకట్టు ప్రాంతం

1931లో 29.72 టి.ఎం.సి.ల నీటి నిల్వ సామర్థ్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారు. ఈ ప్రాజెక్టు కింద 2.75 లక్షల ఆయకట్టు సాగు కావాలి. కాని నేడు పరిస్థితి మారిపోయింది. ప్రాజెక్టు నిర్మాణం చేసినప్పుడు 20 మైళ్ళకు నీరు వ్యాపిస్తే నేడవి 14 మైళ్ళకు కుంచించుకుపోవడంతో 29.72 టి.ఎం.సి.ల సామర్థ్యం కాస్త 12 టి.ఎం.సి.లకు పడిపోయింది. ప్రాజెక్టులో ఇసుకమేటలు వేయడంతో నీటి సామర్థ్యంతో పాటు ఆయకట్టు సాగు ప్రాంతం తగ్గింది. సింగూర్ నిర్మాణ సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం 29 టి.ఎం.సి.ల చొప్పున నిజాం సాగర్ ప్రాజెక్టును రెండుసార్లు నింపాల్సి వుంది. కాని ప్రభుత్వం స్వచ్ఛందంగా ఎన్నడూ నీరు వదలలేదు. రైతులు ఆందోళనలు చేస్తే ఏదో మూడు నాలుగు టి.ఎం.సి.ల నీటిని వదలడంతో ప్రతి ఏటా ఆయకట్టు ప్రాంతంలో వేల ఎకరాలు బీడుగా మారుతుంది. ఫలితంగా నిజామాబాద్ జిల్లాలోని బాన్స్‌వాడ, బోధన్, డిచ్‌పల్లి, నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతుంది.

✍ **బి. మల్లేష్,** సంగారెడ్డి.

గ్రామ్స్ : మెడికో బ్యాంకు | టెలిఫోన్ : 56417

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.

మెదక్ ప్రధాన కార్యాలయము, సంగారెడ్డి

శ్రీ జి. ఎలక్షన్‌రెడ్డి
డి.సి.సి.బి. అధ్యక్షులు.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 20 శాఖల పరిధిలో విస్తరించి యున్నవి.182 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ప్రధానంగా వ్యవసాయ రంగానికి మరియు వ్యవసాయేతర రంగాలైన చేనేత, మత్స్య, కార్మిక రంగాలకు సేవలందించుటలో అగ్రగామిగానున్న బ్యాంకు మీ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. మెదక్. మేము ఇతర బ్యాంకుల కంటే 1/2 శాతం వడ్డీ రేటు అధికంగా ఇచ్చుచున్నాము. మా వద్ద ఉన్న డిపాజిట్లకు డిపాజిట్ భీమా మరియు రిజర్వు బ్యాంకు వారి క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్‌చే గ్యారంటీ కలదు.

(1) డిపాజిట్లపై వడ్డీ రేటు	వడ్డీ రేటు
ఫిక్స్‌డ్ డిపాజిట్ల పరిపక్వతపై	
ఎ. 30 రోజుల నుండి 1 సం.లోపు	12.25%
బి. 1 సం. నుండి 2 సం.లోపు	13.25%
సి. 2 సం. నుండి 3 సం.లోపు	14.25%
డి. 3 సం. నుండి మరియు ఆపైన	15.25%
బ్యాంకు ఆర్థిక పరిస్థితి (30.6.1997)	
1. వాటా ధనము	617.65 (లక్షలు)
2. రిజర్వులు	656.51 (లక్షలు)
3. డిపాజిట్లు	2157.91 (లక్షలు)
4. బారోయింగ్స్	3560.68 (లక్షలు)
5. వ్యాపార ధనము	6992.75 (లక్షలు)
సేవింగ్స్ బ్యాంకు	సంవత్సరానికి వడ్డీ శాతము
సేవింగ్స్ బ్యాంకు	6.5 శాతము
కరెంట్ అకౌంట్స్ (వ్యక్తులకు మాత్రమే)	0.5 శాతము

హెడ్ ఆఫీసు మరియు మా ఈ క్రింది బ్రాంచీలలో సేఫ్ డిపాజిట్ మరియు లాకర్ల సౌకర్యము కలదు.

1. మెదక్	2. నర్సాపూరు
3. నారాయణఖేడ్	4. జోగిపేట
5. సంగారెడ్డి	6. పటాన్‌చెరు

బంగారు ఆభరణముల తాకట్టుపై కూడా మా ఈ క్రింది బ్రాంచీల ద్వారా రుణ సదుపాయము కల్పించడమైనది.

1. హెడాఫీసు	2. సంగారెడ్డి	3. నారాయణఖేడ్
4. మెదక్	5. నర్సాపూర్	

కె.వి. నాగిరెడ్డి
జనరల్ మేనేజర్ (ఎఫ్.ఎ.సి)

జి. ఎలక్షన్‌రెడ్డి
అధ్యక్షులు.

శంకుస్థాపన జరిగి 18 ఏళ్ళయినా పూర్తికాని హల్దీ ప్రాజెక్టు

పద్దెనిమిదేళ్ళ క్రితం ప్రారంభించిన హల్దీ ప్రాజెక్టు నిర్మాణం పనులు నేటికీ పూర్తి కాలేదు. అసంబద్ధమైన అంచనాలు, అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా ప్రాజెక్టు పూర్తిగాక రైతాంగం నిరాశకు గురవుతోంది. ప్రకృతి వనరులు ఉపయోగించుకోవడంలో ప్రభుత్వ పథకాలన్నీ విఫలమవుతున్నాయి. పుష్కలంగా నీటి వనరులున్నా తాగు, సాగునీటికోసం పడరాని పాట్లు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సాగు చేసేందుకు నీరు లేక రైతులు కూలీలుగా మారుతున్నారు.



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ.శే. మర్రి చెన్నారెడ్డి మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని హకీంపేట గ్రామ శివార్లలో హల్దీ జలాశయ పథకానికి 1979 అక్టోబర్ 23న శంకుస్థాపన చేశారు. నాటినుండి పద్దెనిమిదేళ్ళు గడిచినా నేటికీ అసంపూర్తిగానే ఉంది. ప్రజల విజ్ఞప్తుల మేరకు 1966లో హల్దీవాగు ప్రాజెక్టు పథకాన్ని పరిశీలించారు. తిరిగి 1968లో సమగ్ర పరిశీలన జరిపి, అంచనాలు వేయాలని నాలుగవ ప్రణాళికలో నిర్ణయించారు. 1969-70లో రు. 60.70 లక్షల మేరకు అంచనాలు తయారయ్యాయి. కాగా 1975లో నిజాంసాగర్ నీటి కేటాయింపు, గోదావరి జలాల ట్రిబ్యునల్ నిర్ణయాలు వచ్చే వరకు ఈ పథకాన్ని నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు అందాయి.

పద్మనాభునిపల్లి	సి.రాజుబాయి
బలవంతాపూర్	కె.రాజయ్య
బొప్పాపూర్	ఆర్.నవగౌడ్
మల్లాయిపల్లి	ఎ.రుక్కవ్వ

మిరుదొడ్డి మండలం

కొండాపూర్	జి.జయప్రద
కాసులాబాద్	టి.రామస్వామి
మోతె	ఎన్.శకుంతల
అంధే	జె.ఆనందం
కాసగల్	సి.హెచ్.మల్లవ్వ
అల్వాల్	జి.నరిసింహులు
మల్లుపల్లి	పి.లచ్చాగౌడ్
చెప్యాల్	----
జంగాపల్లి	డి.అబ్బుల్‌బీ
ఖాజిపూర్	బి.ఏసులు
వీరారెడ్డిపల్లి	డి.చందపపా
రుద్రారం	కె.భూలక్ష్మి
ధర్మారం	కె.నరసయ్య
లింగాపూర్	కె.బాలలక్ష్మి
వెంకటరావుపేట	పి.లక్ష్మణ్‌గౌడ్
చందాపూర్	ఎన్.లింగం
జెడ్.లింగారెడ్డిపల్లి	కె.లక్ష్మి
లింగంపేట	సి.అంజయ్య
గుడికంద్ల	మహ్మద్ గఫూర్ సాబ్
గోవర్ధనగిరి	కె.సత్తయ్య
మిర్‌దొడ్డి	కె.అంజయ్య
లక్ష్మీనగర్	ఎ.కనకారెడ్డి
భూమపల్లి	బి.భాగ్యమ్మ
అక్బర్‌పేట	వి.నర్సాగౌడ్

వర్గల్ మండలం

అంబర్‌పేట	నరసమ్మ
గిర్మాపూర్	పి.సైలు
గౌరారం	కె.బాల్ రెడ్డి
మీనాజీపేట	జి. రామ లలిత
మైలారం	వి.వీరయ్య
నాచారం	బి.రాములు
నంతూర్	ఎం.లక్ష్మా రెడ్డి
మజీద్‌పల్లి	అనంతలక్ష్మి

నరసంపల్లి	జి.కృష్ణమూర్తి
తుంకి కసల	జి.పోచవ్వ
వల్లూరు	పి.సత్యన్నారాయణ గౌడ్
అనంతగిరిపల్లి	కె.మల్లయ్య
పాములపర్తి	కె.రామ గౌడ్
పాతూర్	ఎ.అనసూయ
వర్గల్	టి.మణెమ్మ
చౌదర్‌పల్లి	ఎల్.కిష్టయ్య
గుంటుపల్లి	కె.సత్తయ్య

తూప్రాన్ మండలం

అల్లాపూర్	ఎం.కమలమ్మ
ఇమ్మాపూర్	ఎ.సరోజన
బ్రహ్మనపల్లి	పి.షీల
గన్‌పూర్	జి.విజయ భాస్కర్ రెడ్డి
గుండారెడ్డిపల్లి	డి.సరోజన
ఇస్లాంపూర్	ఎ.శంకరయ్య
జీడిపల్లి	పి.గంగారాం
ముప్పారెడ్డిపల్లి	కె.శైలు
కుచారం	ఎం.సి.రాములు
కాళ్ళకల్	వి.అనంత్‌రెడ్డి
కిష్టాపూర్	సి.కృష్ణ
కోనాయ్‌పల్లి	వై.సుధాకర్‌రెడ్డి
లింగారెడ్డిపేట	కె.రాములు
మనోహరాబాద్	సి.అయిలయ్యయాదవ్
మల్కాపూర్	జి.పోచమ్మ
నాగులపల్లి	కె.మల్లేష్
రావెల్లి	ఎం.వీరయ్య
రారాయపల్లి	ఆర్.కిష్టయ్య
రంగాయపల్లి	వి.విఠల్ రెడ్డి
తూప్రాన్	ఆర్.వీర్‌కుమార్ గౌడ్
వెంకటాయిపల్లి	బి.నర్సమ్మ
యావాపూర్	ఆర్.లక్ష్మి

ములుగు మండలం

అలియాబాద్	కె.సి.బాలయ్య
బైలాపూర్	ఎం.రామయ్య
బస్వాపూర్ (బి)	సి.బాల నర్సయ్య
శ్రీరాంపూర్	డి.రాములు
బండమైలారం	టి.సరళ
ఛీలసాగర్	జి.కలమ్మ
దామర్‌కుంట	ఎన్.రామయ్య
కాసిరెడ్డిపల్లి	డి.కిష్టమ్మ
కోటియాల్	జి.గణేష్
కొత్తూర్	విజయలక్ష్మి
కొక్కొండ	బి.అనూరాధ
కర్కపట్ల	కె.ఎల్లమ్మ
మామిడియాల	ఎ.లక్ష్మి
ములుగు	జి.నర్సయ్య
మర్కూక్	పి.బాలయ్య
నరసాపూర్	షేక్ బైరోదిన్
అచ్చాయిపల్లి	ఎస్.సత్తయ్య
సింగన్నగూడ	ఎం.బాలమణి
తుంకిబొల్లారం	ఎన్.రఘురాములు
లక్ష్మక్కపల్లి	కె.సత్యనారాయణ
సింగాయిపల్లి	బి.రాములు
నాగిరెడ్డిపల్లి	ఎం.చంద్రయ్య

దౌల్తాబాద్ మండలం

ఆనాజిపూర్	డి.జాఫర్ పాష
బేగంపేట	పి.మల్లమ్మ
చిన్నమాచన్‌పల్లి	సి.పెంటమ్మ
ఆరేపల్లి	టి.పోచమ్మ
దొమ్మాట	ఎం.పెంటయ్య
గాజులపల్లి	జె.వెంకట్‌రెడ్డి
దౌల్తాబాద్	ఎం.బ్రహ్మయ్య
గొడుగుపల్లి	ఐ.రమేష్
మొహమదాశాపూర్	డి.మల్లేషమ్
ఇందుప్రియాల్	బి.బిక్షపతి
లింగారెడ్డిపల్లి	ఎం.చంద్రయ్య
ఆరేపల్లి	డి.మల్లాగౌడ్
మాచన్‌పల్లి	ఎం.లింగమ్మ
ముబరాస్‌పూర్	జె.నర్సింహులు
మంతూర్	జులేఖా బేగం
రామారం	సి.రాజయ్య
గొల్లపల్లి	ఐ.శంకరయ్య
రామసాగర్	ఎన్.సులోచన
ఆనిరెడ్డిపల్లి	యు.తులసమ్మ
రాయ్‌పోలు	ఎం.యల్లమ్మ
తిమ్మకన్నపల్లి	ఐ.మల్లేష్
ఎస్.బండారం	జోడులింగం
సుర్మాపల్లి	టి.అనసూయ
లింగరాజుపల్లి	టి.అంజయ్య
తిరుమలాపూర్	బి.రాజయ్య
వడ్డెపల్లి	జి.సి.రామయ్య
యల్‌కాల్	జల పెద్దయల్లం
కొత్తపల్లి	ఎం.శివరాజయ్య

గజ్వేల్ మండలం

అహ్మదిపూర్	ఎ.బాలమ్మ
అక్కారం	షేక్ రాషా
దత్తర్‌పల్లి	సి.హెచ్.సుశీల
బంగ్లా వెంకటాపూర్	పి.అంజిరెడ్డి
మక్తామాసన్‌పల్లి	పి.కిష్టయ్య
బెజగాన్	పి.నర్సయ్య
బూరుగుపల్లి	ఆర్.సరోజ
బయ్యారం	సి.నర్సయ్య
దచ్చారం	జి.లక్ష్మినర్సవ్వ
దిలాల్‌పూర్	వి.దుబ్బయ్య
శేరిపల్లి	ఎస్.నర్సయ్య
ధర్మారెడ్డిపల్లి	సి.దయాకర్‌రెడ్డి
కోమటిబండ	ఎస్.జయమ్మ
గజ్వేల్	పి.కిష్టయ్య
జాలిగాన్	సి.హెచ్.బాలరాజ్
గిరిపల్లి	పి.పెంటయ్య
కోల్‌గూర్	ఎ.మంజుల
కొడకండ్ల	ఎం.మహేందర్‌రెడ్డి
క్యాసారం	వై.యాదమ్మ
ముత్రాజ్‌పల్లి	డి.కిషన్ రెడ్డి
పిడ్‌చేడ్	వై.పోచమ్మ
అనంతరావుపేట	ఎస్.సత్యలక్ష్మి
ప్రజ్ఞాపూర్	పి.రామ్‌రాజేశం
రిమ్మనగూడ	బి.యల్లయ్య
సింగాటం	కె.సత్యగౌడ్
సిరిగిరిపల్లి	ఎం.బాలమల్లు

జగదేవ్‌పూర్ మండలం

అలిరాజ్‌పేట	బి.దస్తగిరి
అంగడికిష్టాపూర్	కె.నారాయణరెడ్డి
బస్వాపూర్	బి.సుశీల
చాట్లపల్లి	జె.రాజిరెడ్డి
చేబర్తి	ఎస్.బాల రాజయ్య
చిన్నకిష్టాపూర్	ఎస్.వసంత
ధర్మారాం	ఎం.శైలు
దౌలాపూర్	కె.భీమయ్య
గొల్లపల్లి	వి.సరళ
ఇటిక్యాల	ఎ.బిక్షపతి
లింగారెడ్డిపల్లి	సి.హెచ్.బాలమణి
జగదేవపూర్	బి.వెంకటయ్య
మునిగడప	జి.బాలయ్య
వెంకటాపూర్ (బి)	ఎల్.వీరమ్మ
పీర్‌లపల్లి	వి.వీరాచారి
రాయవరం	జి.యల్లయ్య
తీగుల్	బి.బిక్షపతి
తీగుల్‌నర్సాపూర్	జి.సత్యమ్మ
తిమ్మాపూర్	కె.శైలు
వరదరాజ్‌పూర్	ఎల్.పెంటయ్య
వెంకటాపూర్ (ఎస్)	కె.కూషమ్మ
వట్టిపల్లి	పి.బిక్షపతి
యర్రవల్లి	మరియమ్మ

కొండపాక మండలం

కొండపాక	ఎ.సత్యనారాయణ
తిమ్మారెడ్డిపల్లి	బి.బాలబ్రహ్మ
సిరసనగండ్ల	డి.నర్సింహారెడ్డి
దుద్దెడ	పి.రామస్వామి
అంకిరెడ్డిపల్లి	తాళ్ళ లింగం
వెల్కట్టె	బి.రాములు
జెడ్.నాచారం	ఎం.బాలమల్లు
కుకునూరుపల్లి	టి.అంజిరెడ్డి
తిప్పారం	జి.నర్సమ్మ
లక్డారం	ఎ.వసంత
మేదినిపూర్	ఎస్.ఎల్లయ్య
వేములఘాట్	సి.హెచ్.పోషవ్వ
పల్లపహాడ్	కె.లక్ష్మి
ఏటిగడ్డకిష్టాపూర్	డి.ప్రతాపరెడ్డి
ఎర్రవల్లి	ఎ.లక్ష్మీనారాయణ
మత్పల్లి	ఎస్.లచ్చవ్వ
కోనాయిపల్లి	పి.ఎల్లయ్య
మంగోల్	ఎస్.పోచయ్య
తొగిట	ఎం.బాలనర్సయ్య
తిక్కాపూర్	జి.లక్ష్మారెడ్డి
ఎల్లారెడ్డిపేట్	ఎన్.అనసూయ
పెద్దమాసాన్‌పల్లి	ఎం.లక్ష్మి
బండారుపల్లి	ఎం.నర్సవ్వ
మర్పడగ	ఎల్.శోభ
ఖమ్మంపల్లి	జి.నర్సయ్య
బండారం	కె.నర్సింహులు

బైరి గంగారాం
పర్సన్-ఇన్‌చార్జ్

హన్మాన్‌నగర్ గ్రామ పంచాయతీ

సిద్ధిపేట మండలం, మెదక్ జిల్లా

1 1/2 సం॥ కాలంలో అభివృద్ధి పనులు

★ 250 రేషన్ కార్డులు పేద ప్రజలకు పంపిణీ. ★ స్థానికంగా చౌకధరల దుకాణం మంజూరి. ★ 21 లక్షలతో నర్సాపూర్ రోడ్డు నాబార్డు నిధులతో మంజూరి. ★ శంకర్‌నగర్ శివాలయం ముందు జె.ఆర్.వై. నిధులతో మురికి కాలువల నిర్మాణం చేపట్టడం జరిగింది. 13,000 వ్యయంతో. ★ హనుమాన్‌నగర్ పంచాయతీ పరిధిలోని శంకర్‌నగర్, వాసవినగర్, హనుమాన్‌నగర్ వివిధ వార్డులలో 70 వేలతో వీధి దీపాలు. ★ పి.వి.పి. నిధుల నుండి 3 చేతి పంపులు, రు.30వేలతో వేయడం జరిగింది. ★ గ్రామ పరిధిలో 25 మందికి వృద్ధాప్య పెన్షన్లు ★ హనుమాన్‌నగర్‌లోని వివిధ వార్డులలో 20వేలతో మొరం పోయడం జరిగింది. ★ నర్సాపూర్ రోడ్డుకు 15వేలతో మొరం పోయడం జరిగింది. ★ జన్మభూమి కార్యక్రమం కింద హనుమాన్‌నగర్, శంకర్‌నగర్‌లోని ప్రధాన రోడ్లపై 5.50 లక్షలతో మురికి కాలువలు. ★ 2.50 లక్షలతో శంకర్‌నగర్ మరియు ముదిరాజ్ రోడ్డుపైన సి.సి. రోడ్డు. శంకర్‌నగర్, హన్‌మాన్‌నగర్ పరిధిలో 3 లక్షలతో పైపులైన్. 3 లక్షలతో పాఠశాల భవనం మంజూరి. గ్రామపంచాయతీ పరిధిలో 75 లక్షలతో విద్యా కమిటీ తరపున నిర్మాణం జరిపి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావుచే ప్రారంభం. విద్యాకమిటీ: కన్యలాల్‌బల్దవా, కూర పందరినాథ్, జె.జె.వెంకటేశం, పి.రాములు, తుమ్మ బాలరాజుగార్ల సహకారంతో భవన నిర్మాణం చేయడం జరిగింది. రవాణా శాఖ మంత్రికి శ్రీ కె.చంద్రశేఖర్‌రావుగారి సహకారంతో పి.డబ్ల్యు. స్కీం కింద ఆరు లక్షలతో మంచినీటి పథకం మంజూరి.

రెండు సంవత్సరాల అభివృద్ధి కాలంలో

బోనాల గ్రామ పంచాయతి

చేగుంట మండలం, మెదక్ జిల్లా

డి. వాసుదేవరావు
ఎం.ఎల్.ఎ.

ఆది విజయ్‌కుమార్
సర్పంచ్

బి.లత
ఎం.పి.పి. చేగుంట

- 44 లక్షలతో సబ్ స్టేషన్ నిర్మాణం
- ఎం.ఎల్.ఎ. సహకారంతో 6 లక్షల 50 వేలతో బోనాల - ఇబ్రహ్యంపూర్, బి.టి.రోడ్ నిర్మాణంలో వుంది.
- 3 లక్షలతో జన్మభూమిలో భాగంగా 70 శాతం అదనపు గదుల నిర్మాణం
- 1.50 వేలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణంలో వుంది. (జె.ఆర్.వై.)
- పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడి నియామకం
- రు.1 లక్ష అదనపు పైపల్ నిర్మాణం (ఎస్.సి.ఫండ్స్, ఎం.ఎల్.ఎ. సహకారంతో)
- జన్మభూమిలో భాగంగా 50 శాతం పిట్లలవాడలో రోడ్డు
- 24 వేల రూపాయలతో దుర్గమ్మ వద్ద బోర్ (ఎం.ఎల్.ఎ. ఫండ్ కింద)
- జన్మభూమిలో భాగంగా 50 శాతం కుర్మవాడిలో బోర్

1. చిన్న ఎల్లం ఉప సర్పంచ్

వార్డు మెంబర్లు

2. కె.బాల నర్సింహులు
3. కె.శివ్వయ్య
4. గుండ్ల నాగయ్య
5. గుండ్ల రాములు
6. కె.సత్తయ్య
7. సి.హెచ్. రామయ్య
8. బి.గంగమ్మ
9. వై.లక్ష్మి
10. కె.లక్ష్మి

- జన్మభూమిలో భాగంగా 85 శాతం ఎస్.సి. కాలనీలో మురికి కాలువల నిర్మాణం
- హరిజనులకు 2.40 వేలతో ఎం.ఎల్.ఎ. సహకారంతో 20 గృహాలు నిర్మాణం
- రు.26 వేలతో గ్రామంలో నూతన మోటార్ మంచినీటి సౌకర్యం.
- 90 రేషన్ కార్డుల పంపిణీ
- సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ గ్రామానికి మంజూరు
- 45 వేల రూపాయలతో 3 గ్రూపులకు డ్వాక్రా నిధులు
- 70 శాతం శ్రమదానంతో బిటీ రోడ్డు వేయాలి. గ్రామంలో (5 లక్షలతో ప్రతిపాదనలు పంపే ప్రయత్నం)
- 2 లక్షలతో అంగన్‌వాడి స్కూల్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపుతాం
- 4.20 వేలతో బీడి కార్మికులకు 30 గృహాలు మంజూరికై ప్రతిపాదనలు

మెతుకుసీమలో వెల్లివిరిసిన సాహితీ సౌరభం

శాతవాహనుల కాలంలో మంజీర దేశంగా ప్రాచుర్యం పొందిన మెతుకుసీమలో సాహితీ చైతన్యం వెల్లివిరిసింది. శాతవాహనుల అనంతరం పశ్చిమ చాళుక్యులు, కాకతీయ రాజుల పరిపాలనా పరంపరలో ఇక్కడి తెలుగు సాహితీ వికాసం గణనీయమైంది. చరిత్ర పరిశోధనా క్రమంలో మొదటి తెలుగుశాసనం టేక్మాల్ గ్రామంలో పరిశోధకులకు లభించింది. మెతుకుసీమ ఆనాటి నుంచే తెలుగుభాషా సాహితీ వ్యాప్తిలో అగ్రగామిగా ఉందన్నదానికి ఈ శాసనం నిదర్శనం. వర్తమానం ఎలా ఉన్నప్పటికీ మెతుకుసీమ గతమెంతో ఘనం.

మగ్దూం

మల్లీనాథ మహాపండితుడు

మరుగునపడిన మహాకవి కాళిదాసుని ప్రపంచానికి పరిచయం చేసిన వారు మల్లినాథసూరి జిల్లాలోని కొల్చారం గ్రామానికి చెందిన వారు. వ్యాఖ్యాత చక్రవర్తిగా వెలుగొందారు. ఈ పండితుడి ఆదర్శాలు నేటి తరాల వారికి కూడా ఆదర్శనీయం. మల్లినాథుడు కాకతీయుల కాలంనాటి వాడని చెప్పుకోవచ్చు.

కుమారస్వామి సోమపీఠి

మల్లినాథుని కొడుకే కుమారస్వామి సోమపీఠి. తండ్రికి తగిన కొడుకు అనిపించుకుని ప్రతాపరుద్రయానికి 'రత్నాపణ' అనే సర్వసుందర సమగ్ర వ్యాఖ్యను అందించాడు. ఈయన 15వ శతాబ్దానికి చెందినవాడు.

బిక్కనవోలు కవులు

మొన్నటివరకు కూడా బిక్కనవోలు (నేటి నిజామాబాద్ జిల్లా దోమకొండ) సంస్థానం భౌగోళికంగా మెదక్ జిల్లాలోనే ఉండేది. అందువలన మూడు, నాలుగు శతాబ్దాల కిందటి సోమనాథకవి, కామినేని మల్లారెడ్డి బిక్కన వోలు సంస్థానాలకు చెందిన వారైనా వారిని ఆనాటి మెదక్ జిల్లా సాహిత్యకారులుగానే గుర్తించారు. సోమనాథకవి 16వ శతాబ్దానికి చెందినవారు. నిమిషానికి వంద పద్యాలు కంఠత చెప్పేవాడని ప్రతీతి. కామినేని మల్లారెడ్డి క్రీ.శ. 1550-1610 ప్రాంతానికి చెందినవారు. సంస్కృతాంధ్ర భాషల్లో వీరు ఎన్నోరచనలు చేశారు.

పొన్నెగంటి తెలగన్న

పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన తెలగన్న 'అచ్చ తెలుగులో యయాతీ చరిత్ర' రచించారు. క్రీ.శ. 1550-1580లకు చెందిన ఇబ్రహీం కులీకుతుబ్‌షా సైన్యాధిపతి అమీర్‌ఖాన్ మంచి సాహితీ పోషకుడు. ఆయనకు తెలగన్న అత్యంత సన్నిహితుడు.

శాస్త్రుల విశ్వనాథశాస్త్రి

వీరు ఏడుపాయల దుర్గభవానిచరిత్ర, మెదక్‌జిల్లా సంస్కృత సాహిత్య చరిత్ర వంటి రచనలు చేశారు. వేదవిద్యను నేర్పేందుకు ఆయన తన స్వస్థలమైన శివ్వంపేటలో ఆర్షవిద్యా గురుకులాన్ని స్థాపించారు. అభినవం విద్యారణ్య అనే బిరుదు కలిగిన శాస్త్రుల విశ్వనాథశాస్త్రి 1985లో మృతిచెందారు.

మూలంపల్లి రాజశేఖరశాస్త్రి

'శ్రీనాథ విజయం' అనే కావ్యాన్ని రచించిన మూలంపల్లి రాజశేఖరశాస్త్రి దుబ్బాక మండలం లచ్చాపేటకు చెందినవారు. శ్రీనాథునికి, పోతనకూ పోలికపెడుతూ శ్రీనాథుని వ్యక్తిత్వాన్ని తేలికగా అంచనావేసే ధోరణిని ఆ గ్రంథంలో ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ 'న్యాయవేదాంత', 'యుర్వేదాబిజ్ఞ', 'నీలకంఠ బాష్య', 'ప్రవచన విశారద', 'ఉపన్యాసకేసరి' వంటి బిరుదులు పొందారు. ఈయన 1985లో మరణించారు.

చంద్రమౌళి శాస్త్రి

గజ్వేల్‌కు చెందిన చంద్రమౌళి శాస్త్రి చూచినాకోటలోనే జీవితాంతం గడిపారు. అవధానాలు కూడా విజయవంతంగా చేశారు. వీరి కవితలు అప్పట్లోనే గోల్కొండ కవుల సంచికల్లో ప్రచురితమయ్యాయి. శాస్త్రి రచనల్లో 'శ్రీలీల', 'మాతృప్రేమ', 'భక్త విజ్ఞప్తి' ప్రముఖమైనవి.

దర్భల విశ్వనాథశర్మ

రామాయంపేటకు చెందిన విశ్వనాథ శర్మ గొప్ప పండితులు. ఆంధ్ర దేశంలోని చాలా కళాశాలల్లో ఉపన్యాసకులుగా, ప్రధానాచార్యులుగా పనిచేశారు. 'శ్రీలాలిత్యం' అనే గ్రంథాన్ని రచించారు.

రుక్మబట్ల విధుమవులిశాస్త్రి

నైజాం పరిపాలనలో హైందవ ధర్మం బంధాలమధ్య ఉన్నప్పుడు ఈ శాస్త్రిగారు శాస్త్ర దేవాలయాల భజన సంఘాలు స్థాపించారు. ఈయన రాసిన తందనాన రామయణంలోని పాటలు ఎంతో ప్రాచూర్యం పొందాయి.

అంగీరసశర్మ

ముదిగొండ అంగీరసశర్మకు జిల్లాలో జరిగిన అనేక సాహితీ ఉద్యమాలతో సన్నిహిత సంబంధం ఉంది. మంచి సమన్వయకర్తగా వ్యవహరించి జిల్లాలోని సాహితీవేత్తలందరినీ ఎన్నోసార్లు ఒకే వేదికమీదకు తెచ్చారు. ఒకనాడు వైభవంగా వెలిగిన మెదక్

మండలసాహిత్య పరిషత్తు శర్మగారి నిర్వహణా సామర్థ్యానికి మచ్చుతునక. వ్యాసభారతి అనే పేరుతో కొన్ని పద్యాల్ని రచించిన శర్మ 1988లో మృతిచెందారు.

యామవరం రామశాస్త్రి

ఈయన కవిత్వం చమత్కారానికి ప్రతీక. జిల్లాలోని కుకునూర్ గ్రామానికి చెందిన రామశాస్త్రికి 'శ్లేషమహల్ చక్రవర్తి' అనే బిరుదు ఉంది.

వెల్దుర్తి మాణిక్యారావు

కలమే ఆయుధంగా ఒక కవిగా, మరో పాత్రికేయుడిగా ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చిన వ్యక్తి వెల్దుర్తి మాణిక్యారావు. మాడపాటి హనుమంతరావు వంటి పెద్దల బోధనలతో ప్రభావితులయ్యారు. ఒకవైపు ఆంధ్రమహాసభ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూనే మరో వైపు పలు పత్రికల్లో పాత్రికేయులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల్లో స్వాతంత్ర్యోద్యమపిపాసను రేకెత్తించారు.1946లో నిజాం నిరంకుశ పాలనలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ అణిచివేతకు గురైన స్థితిపై 'రైతు' అనే పుస్తకం రాశారు. నిజాం ఫర్మానా జారీ చేసి 'రైతు' పుస్తకాన్ని నిషేధించారు.

సురవరం ప్రతాపరెడ్డి ప్రోత్సాహంతో గోలకొండ పత్రిక సహ సంపాదకులుగా, మద్యపాన నిరోధక మాసపత్రికకు తెలుగు, ఉర్దూ భాషల్లో సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. ఆయన జైలు శిక్షలు, రహస్య జీవితం గడిపిన సందర్భాలు అనేకం ఉన్నాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో జనత, భారతి, తెలుగు, తెలుగుభూమి, ఆంధ్రపత్రిక, ఆంధ్రజనత, కృష్ణాపత్రిక, ప్రజామిత్ర, యుగవాణి, మద్యపానవ్యతిరేక పత్రిక, ఉర్దూమాస పత్రికల్లోనూ కవితలు, వ్యాసాలు, లేఖలు రాశారు. ఉర్దూ, ఇంగ్లీషు, మరాఠి, కన్నడ భాషలలో కూడా రచనలు చేశారు. 1935 నుండి 1986 వరకు ఆయన రాసిన కవితలను సంకలనం చేసి 'మాణిక్యవీణ' పేరుతో ప్రచురించారు. జన్మభూమి అయిన వెల్దుర్తి గ్రామాన్ని చిన్నతనంలోనే విడిచి హైదరాబాద్‌లో స్థిరపడినా 'వెల్దుర్తి మాణిక్యారావు'గా ఆయన అందరికీ సుపరిచితులు. మాణిక్యారావు 1994లో తన 81వ ఏట తుదిశ్వాస విడిచారు.

రఘురామశాస్త్రి

రిమ్మనగోడు రఘురామశాస్త్రి గత తరానికి చెందిన పండితులకు తాజా ఉదాహరణగా నిలుస్తారు. హరశ్రీ వేములవాడ రాజఫణిహర రాజరాజేశ్వర్ అనే శతకాన్ని ఆయన రచించారు. ఆయన గజ్వేల్ ప్రాంతానికి చెందినవారు.

మగ్దూం

ప్రముఖ కవి, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మగ్దూం మొహియుద్దీన్ 1908 ఫిబ్రవరి 4న మెదక్ జిల్లాలోని ఒక కుగ్రామంలో జన్మించారు. ఆయన పూర్తి పేరు అబూసయీద్ మహ్మద్ మగ్దూం మొహియుద్దీన్. మగ్దూం పూర్వీకులు 1887లో షాజహానాబాద్ నుండి వచ్చి మెదక్‌లో స్థిరపడ్డారు. సనాతన ముస్లిం కుటుంబంలో పుట్టిన మగ్దూం ఉన్నత చదువుల నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ కాలేజీలో చేరటంతో విస్తృతమైన పరిచయాలు ఏర్పడ్డాయి. విద్యార్థి, కార్మికుల ఉద్యమాలతో ఆయనకు పరిచయం ఏర్పడింది. స్వతహాగా భావకుడయిన మగ్దూం అనేక కవితలు రచించారు. సామ్రాజ్యవాదంపైన, ఫ్యూడలిజం పైన ఆయన తన కవితల్లో నిప్పులు కురిపించారు. 'ఫగ్‌పూర్ ఆత్మ' అన్న కవితలో ఆయన సామ్రాజ్యవాదాన్ని ఎండగట్టారు. మతం మతమౌఢ్యం సమాజాన్ని ఎలా ధ్వంసం చేస్తుందో ఆయన 'హవేలి' అనే కవితలో వివరించారు. ఆయన కవితల్లో 'అంధేరా' ఉత్తమమైనదిగా పేర్కొంటారు. 1934లోనే ఆయన మొదటి భావగీతం 'టూర్' ప్రచురించబడింది.

ఆంధ్ర మహాసభ నాయకుల పరిచయాలతో ఆయన చురుకుగా ఉద్యమాల్లో పాల్గొన్నారు. మగ్దూం 1940లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1948లో పార్టీని నిషేధించడంతో మగ్దూం బొంబాయి వెళ్ళారు. 1951లో అరెస్టు అయి 1952లో విడుదలయ్యారు.

మగ్దూం 1952 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయినా, హుజూర్‌నగర్ నుండి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1953-54లో ఆయన వియన్నాలోని ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయంలో పని చేశారు. 1957 ఎన్నికల్లో మగ్దూం మెదక్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత ఎం.ఎల్.సి.గా ఎన్నికై 1969 వరకు సి.పి.ఐ. నాయకుడిగా శాసనసభలో వ్యవహరించారు. కొంతకాలం సాహిత్య అకాడమి సభ్యులుగా వ్యవహరించారు. 1969 ఆగస్టు 25న మరణించారు.

"మెతుకు సీమ" ప్రత్యేక సంచికను విడుదలచేస్తున్న సందర్భంగా శ్రీ కల్వకుంట చంద్రశేఖర రావు రాష్ట్ర రవాణా శాఖామంత్రి గారికి కృతజ్ఞతలు

కె. చంద్రశేఖర రావు
రవాణా శాఖమంత్రి

శ్రీ గుడుమెల్ల సత్తయ్య
టి.డి.పి.ప్రధాన కార్యదర్శి
చిన్న కోడూరు మండలం.

కె. చంద్రశేఖర రావు
రవాణా శాఖమంత్రి

స్వతంత్ర స్వర్ణోత్సవాల సందర్భంగా

జిల్లా. శ్రీనివాస్
టి.డి.పి.జిల్లా నాయకులు
సిద్దిపేట

" ప్రజాశక్తి దినపత్రిక" వారు విడుదల చేస్తున్న "మెతుకు సీమ" సంచికను ఆవిష్కరిస్తున్న శ్రీ కల్వకుంట చంద్రశేఖర రావు గారికి హార్థిక వందనాలు తెలియజేస్తున్నాను.

రంగులకుంచెతో

మెతుకుసీమకు వన్నె తెచ్చిన రాజయ్య



కాపు రాజయ్య

కళావిభూషణ్ డా॥ కాపురాజయ్య చిత్ర రంగంలో 45 ఏళ్ళుగా ప్రతిభా వంతమైన కృషి చేస్తూ జిల్లాకే పేరు ప్రతిష్టలు తెచ్చారు. శ్రీ కాపు రాజయ్య సిద్ధిపేటలో 1925లో జన్మించారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ప్రవృత్తిరీత్యా చిత్రకళాభ్యాసం

కొమరపల్లి జానపద నృత్యం

చేసి ప్రసిద్ధిగాంచారు.

1953 నుండి నేటి వరకు దేశంలోని అనేక కళాసంస్థల నుండి అవార్డులు పురస్కారాలు పొందారు. 1990లో 'రిస్క్‌లైఫ్' అన్న చిత్రానికి జాతీయ అవార్డు అందుకొన్నారు. భారత ప్రభుత్వ మానవవనరుల శాఖచే 'సీనియర్ ఫెలోషిప్' అవార్డును పొందారు. 1993లో జె.ఎన్.టి.యు. హైదరాబాద్ వారిచే గౌరవ డాక్టరేట్, కళాప్రవీణ బిరుదు పొందారు. అంతేకాకుండా తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు.

1966 సం॥లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సన్మానించింది.

1975లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే సన్మానం, అదే సంవత్సరంలో ఎన్.టి.యు. మెదక్ వారిచే 'చిత్రకళాప్రపూర్ణ' బిరుదు ప్రదానం చేశారు. 1980లో ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీ వారి విశిష్ట సభ్యత్వం లభించింది.

1984లో ఆంధ్రప్రదేశ్ కళావేదిక హైదరాబాద్ వారిచే 'కళాసరస్వతి' బిరుదుతో సన్మానించారు. ఇంకా అనేక సంస్థల చేత ఆయన సన్మానం పొందారు.

కళాశిబిరాలు

కావూరి రాజయ్య దేశ విదేశాలలో అనేక కళా శిబిరాలు ఏర్పాటు చేశారు. 1979లో హైదరాబాద్‌లో లలిత కళా అకాడమీ కర్నాటక వారిచే గుల్బర్గాలో ఏర్పాటు చేశారు. 1984లో అఖిల భారత చిత్రకళా శిబిరం మద్రాసులో సాంప్రదాయ చిత్ర కళాకారుల శిబిరం కోణార్క్‌లోను, అఖిల భారత చిత్రకళా శిబిరం (వాష్ పెయింటింగ్) బెంగుళూరులోను, 1987లో దక్షిణ ప్రాంత సాంస్కృతిక కేంద్రం మద్రాసు రూపకళాకారుల శిబిరం, జానపద నృత్యం శీర్షిక, 1987లో 'అపనా కళా ఉత్సవ్' విజయవాడలోను 1993లో అఖిల భారత ట్రెడిషనల్ ఆర్టిస్ట్ క్యాంపు సౌత్ సెంట్రల్ కల్చరల్ సెంటర్ నాగ్‌పూర్ వారి నిర్వహణలో మైసూరులోను, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ వారి కళాశిబిరం, లలిత కళాసమితి సిద్ధిపేట వారి ఆధ్వర్యంలో, 1995లో ఆం.ప్ర. రాష్ట్ర సాంస్కృతిక

"వడ్డెరాట"

వ్యవహారాల శాఖ వారి కళాశిబిరం హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు.

ప్రదర్శనలు

వారి చిత్రకళా ప్రదర్శనలు దేశ విదేశాలలో అనేక ప్రసంగాలు అందుకున్నారు. ముఖ్యంగా 1956లో జెకోస్లోవేకియా, హంగిరి, బల్గేరియా, రుమేనియాలలో, 1963లో బల్గేరియా సోఫియా, 1964లో పెర్త్ (ఆస్ట్రేలియా)లో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

1972లో పాతిక సం॥ల చిత్రకళా ప్రదర్శన ఢిల్లీలో ఏర్పాటు చేశారు.

వారి చిత్రాలను అనేక సంస్థలు ముద్రించాయి. ఆం.ప్ర. లలిత కళా అకాడమీ వారిచే బూనాగ్రాఫ్, కేంద్ర లలిత కళా అకాడమీ న్యూఢిల్లీ వారిచే 'గోపికృష్ణ', లలిత కళాసమితి సిద్ధిపేట వారిచే 'శాశ్వతప్రేమ', పద్నాల్గు త్రివర్ణ చిత్రాలు ప్రతిరూప సంకలనాలు, భద్రాచలం పేపర్ బోర్డు లిమిటెడ్‌చే నాలుగు త్రివర్ణ చిత్రాలు కూడికతో తెలంగాణా ప్రాంతీయ జానపద చిత్రకళా ఖండాల క్యాలెండర్, ఆం.ప్ర. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్ వారు మల్టీకలర్‌లో నాలుగు జానపద చిత్రాలు 1995 కాలెండర్ ప్రచురణ, లలిత కళాసమితి సిద్ధిపేట వారు 'గుసగుసలు', 'బతుకమ్మ', 'శాశ్వతప్రేమ' ముద్రించారు.

శ్రీ రాజయ్య కేంద్ర లలితా కళా అకాడమీ న్యూఢిల్లీలో గత 15 సంవత్సరాలు సభ్యులుగా వున్నారు.

లలిత కళాసమితి సిద్ధిపేట సంస్థాపకునిగా, అధ్యక్షునిగా, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులుగా జీవిత సభ్యునిగా, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రెండుసార్లు అకాడమిక్ కౌన్సిల్ మెంబరుగా, అఖిల భారత ఫైన్ ఆర్ట్ మరియు క్రాఫ్ట్ సొసైటీ (న్యూఢిల్లీ) సభ్యునిగా వున్నారు.

డి.శ్రీనివాస్,
సిద్ధిపేట

స్వాతంత్ర్య స్వర్ణోత్సవము సందర్భముగా
అందోల్ మండలం తెలుగుదేశం పార్టీ శుభాకాంక్షలు

శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ పి. మాణిక్ రెడ్డి
రాష్ట్ర అటవీశాఖ ఛైర్మన్

శ్రీ మల్యాల రాజయ్య
గృహనిర్మాణ శాఖ మంత్రి



శ్రీ గౌతంరెడ్డి పోతురెడ్డిపల్లి గ్రామం
అందోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

తన శాయశక్తుల్లా పనిచేసి జిల్లాలో తెలుగుదేశం పార్టీని అభివృద్ధిపరుస్తానని శపథం చేస్తున్నాని శ్రీ గౌతం రెడ్డి తెలిపారు.

అభివృద్ధి పనులు

★ రు.15వేలతో రెండు డ్వాక్రా గ్రూపులు ★ రు.25వేలతో శ్రమదానం కింద మహబూబ్‌నగర్ కెనాల్. ★ డ్వాక్రా మహిళలతో గ్రామంలో ఉచితంగా మరుగుదొడ్లు, రోడ్లు నిర్మాణం. ★ 1997 సంవత్సరంలో 15 శాతం ఎస్.సి. కాంప్లమెంట్ కింద 15వేలతో మద్దల్‌వాయి రోడ్ నిర్మాణం (18 Feets) ★ 20 మందికి వృద్ధాప్యపింఛన్లు ★ జె.ఆర.వై.కింద 5 శాతం 30వేలు, మండల్ గ్రాంట్ కింద 60వేలతో మెటల్ రోడ్డు నిర్మాణం. జడ్.పి. రోడ్డు నుండి తోగిట నుండి మద్దుల్‌వాయి వరకు. ★ రు.లక్షతో 70 శాతం శ్రమదానం కింద అంగన్‌వాడీ స్కూల్ భవన నిర్మాణం. ★ రు.80 వేలతో స్కూల్ క్యాంపస్ వాల్ నిర్మాణంలో ఉంది. ★ మెదక్ నుండి మగ్దుంపూర్ వరకు మెటల్ రోడ్ రు.3 లక్షలుతో నిర్మించాలని ప్రపోజల్ పెట్టినామని, పై పనులన్నీ ఎం.ఎల్.ఎ. కరణం రాంచందర్‌రావు గారి కృషితో జరిగిందని గ్రామ ఎం.పి.టి.సి. మెంబర్ శ్రీమతి పి.సునీత లాలయ్య అన్నారు.

మద్దుల్‌వాయి గ్రామ పంచాయతీ

కరణం
రాంచందర్‌రావు
ఎం.ఎల్.ఎ.

శ్రీమతి సునీత
ఎం.పి.టి.సి.

శ్రీ లాలయ్య

బాతిక్ చిత్రకారుడు బాలయ్య

రేఖా చిత్రాలు, తైలవర్ణ, నీటి రంగు చిత్రాలతోపాటు బాతిక్ చిత్రకళ (వస్త్రాలు, గృహాలంకరణలకై వాడే గుడ్డలపై ప్రత్యేక రింగులు ఉపయోగించి బొమ్మలు, డిజైన్లు వేసే కళ) లో ప్రావీణ్యం సాధించిన యాసాల బాలయ్య స్వగ్రామం ఇబ్రాహీంపూర్, తాలూకా సిద్దిపేట, జిల్లా మెదక్. చిన్నప్పుడు మసిబారిన వంటింటి గోడపై కట్టె పుల్లతో వివిధ ఆకృతులు వేసేవారు. తల్లిదండ్రులు ఇవేమి దయ్యం బొమ్మలు అనే వారట. అలా ఆనాటి నుండి ఆయనలో చిత్రకళకు నాంది పడింది.



1957లో ఆయన మొట్టమొదటి చిత్రం "బింబ ప్రతిబింబాలు" ఆంధ్రప్రభలో ప్రచురితమైంది. నాటి నుండి నేటి వరకు ఎన్నో వందల రేఖా చిత్రాలు ఆంధ్రప్రభ, జ్యోతి, విశాలాంధ్ర, కృష్ణ పత్రిక, పత్రికలలో ప్రచురితమయ్యాయి.

ఆయన రేఖా చిత్రాలు ఎక్కువగా గ్రామీణ జీవితానికి సంబంధించినవి. ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ఆర్థిక సహాయంతో శ్రీ విద్యాభూషణ్ వద్ద చిత్రకళలో శిక్షణ పొందారు. బాతిక్ చిత్రకళ మాత్రం శ్రీ కె.లక్ష్మాగౌడ్ వద్ద నేర్చుకున్నారు. ప్రారంభ విద్య శ్రీ కాపు రాజయ్య వద్ద పొందారు.

కళా ప్రదర్శనలు

1971 సం॥లో రాష్ట్ర కళా భవనంలో పెయింటింగ్‌ల ప్రదర్శన జరిగింది. ఆయన మొదటి వర్ణ చిత్రం "పల్లె పడుచు"ను తన కళా ఖండాల సేకరణకై శ్రీ ఎల్.ఎన్. గుప్తా కొన్నారు. 1975లో హైద్రాబాదు ఆర్టు సొసైటీలో జరిగిన పారిశ్రామిక ప్రదర్శనలో ఆయన బాతిక్ చిత్రాలు ప్రదర్శించారు. ఇంచుమించు అన్ని చిత్రాలు అమ్ముడుపోయాయి. 1976లో శరభేశ్వరాలయం (సిద్దిపేట) లో చిత్రాల ప్రదర్శన జరిగింది. 1966 సంవత్సరంలో హైదరాబాదు ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యాన న్యూ ఢిల్లీలో "మేకలు" అన్న తైలవర్ణ చిత్రాన్ని ప్రదర్శించారు. అది స్టేట్ మ్యూజియంలో ఉంది.

న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ప్రదర్శనతో పాటు కళామేళ జరిగింది. ఈ కళామేళ లో స్థానిక లలిత కళా సమితి చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేసింది. వీరి చిత్రాలు కూడా అక్కడ ప్రదర్శించారు. ప్రఖ్యాత భారత చిత్రకారుడు శ్రీ ఎం.ఎఫ్. హుస్సేన్ బాలయ్య చిత్రం "సమాజంలో రక్షణలేని స్త్రీ" ని చూసి "ఏ డ్రాయింగ్ అచ్ఛాహై" అని ప్రశంసించారు.

రాష్ట్ర హస్తకళల అభివృద్ధి శాఖ వీరి బాతిక్ చిత్రాలను హస్త కళల క్యాటలాగులో ప్రచురించారు. వీరి బాతిక్ చిత్రాలు రాష్ట్ర లేపాక్షి ఎంపోరియాల ద్వారా దేశ విదేశస్థులు కొనుగోలు చేశారు.

ఆకాశవాణి, హైద్రాబాద్ సాలార్‌జంగ్ మ్యూజియం, రాష్ట్ర మ్యూజియం, లలిత కళా ఎకాడమీ హైద్రాబాద్, లలిత కళా ఎకాడమీ మద్రాసు వారు ఆయన కళా ఖండాలను సేకరించారు.

ప్రజాశక్తి విలేకరి, సిద్ధిపేట.

అభివృద్ధి పథంలో **ముత్తాయిపల్లి గ్రామ పంచాయతీ** మెదక్ మండలం, మెదక్ జిల్లా

★ 1.20 వేల తోటి గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం. ★ 10వేలతోటి జె.ఆర్.వై. కింద రోడ్డు నిర్మాణం. ★ రు.10వేలతో స్కూల్ బిల్డింగ్ రిపేర్ చేయించినాము. ★ రు.10వేలతో జె.ఆర్.వై. కింద గ్రామంలో మురికికాలువ నిర్మాణం. ★ రు.3.60 వేలతో 30 గృహాలు బలహీనవర్గాలకు. ★ 10 వృద్ధాప్య పెంచన్లు ఇప్పించినాము. ★ 82 కొత్త రేషన్‌కార్డులు మంజూరు. ★ రు.లక్షతో చెక్‌డ్యామ్ నిర్మాణం. ★ రు.6 లక్షలతోటి ఎత్తిపోతల పథకం (ప్రపోజల్). పై పనులన్ని ఎం.ఎల్.ఎ.గారి సహకారంతో జరిగినవని సర్పంచ్ అన్నారు.

వార్డ్ మెంబర్లు: టి.ఊషయ్య, ఎం.వెంకయ్య, టి.రామమ్మ, టి.మల్లమ్మ, జి.నర్సమ్మ, డి.మల్లాగౌడ్, టి.లింగయ్య

కరణం రాంచందర్‌రావు ఎం.ఎల్.ఎ.



తాడూరి వెంకట్ సర్పంచ్



ఎస్.నాగరాజు ఉపసర్పంచ్



శిథిలావస్థలో కిచ్చన్నపల్లి కోనేరు

అందోలు మండలం కిచ్చనపల్లి గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో నిర్మించిన ఈ కోనేరు దయనీయస్థితిలో ఉంది. సంస్థానాల్లో ఒకదానికి అధికారి అయిన 'కిచ్చన్న' ఈ దేవాలయం కట్టించినట్లు చరిత్ర చెబుతోంది. అప్పట్లోనే కాంచిపురం గ్రామం నుండి 12 మంది పూజారులను పూజల నిమిత్తం తీసుకువచ్చారు. అయితే సంస్థానాధీశుల అనుమతి లేకుండా 'కిచ్చన్న' దేవాలయం నిర్వహించడం వలన అతన్ని దోషిగా ప్రకటించారు. దీంతో అజ్ఞాతవాసానికి వెళ్ళిన కిచ్చన్నను కొద్దిరోజుల తరువాత నిర్దోషిగా ప్రకటించడంతో కిచ్చన్న మరలా గ్రామానికి వచ్చాడు. అదిగత చరిత్ర, ఆనాడు ఎంతో అందంగా తీర్చిదిద్దిన ఈ కోనేరు ఇప్పుడు శిథిలావస్థలో ఉంది.

"కుటుంబ నియంత్రణకు పెద్దపీట"

జిల్లా ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు అందించడంతో పాటు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఇమ్మడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎనిమిది తాలూకా ఆసుపత్రులు, నాలుగు సివిల్ డిస్పెన్సరీలు, 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సేవలు అందిస్తున్నామన్నారు. 'ప్రజాశక్తి' ప్రత్యేకసంచికకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలు.



ఇమ్మడి వెంకటేశ్వర్లు
వైద్య ఆరోగ్య శాఖాధికారి

1996-97లో 31,500 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు లక్ష్యంగా పెట్టుకోగా 13,377 ఆపరేషన్‌లు చేసినట్లు చెప్పారు. 1997-98 సంవత్సరానికి 30వేల ఆపరేషన్‌లు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 8400 ఆపరేషన్‌లు చేసినట్లు తెలిపారు. గత సెప్టెంబర్‌లో కేవలం 4354 ఆపరేషన్‌లు మాత్రమే చేయగా ఈ ఏడాది ఆ సంఖ్య రెట్టింపయిందన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకున్న వారికి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక బహుమతులతో పాటు వివిధ స్వచ్ఛందసేవా సంఘాల సహకారంతో బహుమతులందజేస్తున్నామన్నారు.

జిల్లా వ్యాప్తంగా బటన్‌హోల్ టెక్నాలజీ ద్వారా 70 శాతం ఆపరేషన్‌లు నిర్వహించి ఫలితాలు సాధించామని తెలిపారు. యూనివర్సల్ ఇమ్యునలైజేషన్ కార్యక్రమం కింద పోలియో, డి.పి.టి, బి.సి.జి, టి.బి. తట్టు వ్యాధులు రాకుండా టీకాలు వేయించినట్లు చెప్పారు. ప్రతి 5000 మంది జనాభాకు ఆరోగ్య శాఖ నుంచి ఒక మహిళ, ఒక పురుష కార్యకర్త గ్రామాల్లో పర్యటించి వారికి అవసరమయ్యే సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. చింతల్‌చెరువు, జలాసంఘ్, శంకరంపేట-ఎ, జగదేవ్‌పూర్ గ్రామాల్లో సివిల్ డిస్పెన్సరీలు నడుస్తున్నాయనీ, సదాశివ్‌పేట్, కోహిర్, రామాయంపేట మండలాల్లో 20 పడకల ఆస్పత్రులు పని చేస్తున్నాయని చెప్పారు. ఎనిమిది తాలూకా స్థాయి ఆస్పత్రులలో 220 పడకలు ఉన్నాయని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న వలంటరీలు ఇళ్లు, పాఠశాలలు, పారిశ్రామిక ప్రాంతాల్లో తిరిగి చికిత్సలు చేస్తున్నారని అన్నారు. టి.బి. నివారణ కార్యక్రమాల కింద జిల్లాకు ఓ.డి.ఎ. రు. 1.20 కోట్లు మంజూరు చేసిందనీ, సిద్ధిపేట-సంగారెడ్డి కేంద్రాల్లో టి.బి. నియంత్రణ కేంద్రాలు పని చేస్తున్నాయని చెప్పారు. టి.బి. రోగులకు కావాల్సిన మందులను వారి ఇంటికి తీసుకెళ్ళి ఇస్తున్నామన్నారు. వలంటీరులు, టి.బి. వ్యాధికి సంబంధించి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారని, వ్యాధి సోకిన వారిని ఆస్పత్రులకు తరలిస్తున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నామనీ, ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వలంటీరుల ద్వారా ప్రచారం చేయిస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎయిడ్స్ కేసులు నమోదు కాలేదని చెప్పారు.

శాశ్వత మంచినీటి పథకానికి కృషి

సదాశివపేట పట్టణానికి ప్రతి రోజు 10 లక్షల గ్యాలన్ల సింగూరు జలాలను సరఫరా చేసేందుకు పనులు జరుగుతున్నాయని మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చింతా ప్రభాకర్ చెప్పారు. శాశ్వతంగా మంచినీటి సమస్య తీర్చే ఈ పథకం కింద పైపులైన్ల నిర్మాణానికి రు.4.07 కోట్లు మంజూరు చేశామని ఆయన చెప్పారు. 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ మున్సిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నుండి కులమతాలకతీతంగా పని చేస్తున్నట్లు చెప్పారు. రు.2 కోట్ల విలువ చేసే పనులు వివిధ పథకాల కింద మంజూరుకాగా, మరికొన్ని నిధులను ఇతర పథకాలకు వినియోగిస్తామన్నారు. శాశ్వత మంచినీటి పథకానికి మున్సిపల్ వాటా కింద ఎం.ఆర్.ఎఫ్. ఫ్యాక్టరీ యాజమాన్యం రు.10 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వానికి అందజేసిందన్నారు. 1996-97లో రు.5లక్షలతో ప్రతి వార్డులోనూ చేతిపంపులు వేయించామని, ఎమ్మెల్యే శ్రీ కె.సదాశివరెడ్డి కోటా నుండి రు.2.24 లక్షలను పారిశుధ్యానికి ఖర్చు చేశామని చెప్పారు. మున్సిపల్ నిధులతో 1995-96లో రు.3లక్షలు, 96-97లో రు.3లక్షలతో కౌన్సిల్ తీర్మానం ప్రకారం పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మైనారిటీల ప్రార్ధనా స్థలానికి మూడెకరాల స్థలం కేటాయించామనీ, లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి 100 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రు.10.80 లక్షలతో బలహీనవర్గాలకు చెందిన వారికి 348 మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చామన్నారు. ఏ ఆధారంలేని వ్యవసాయ కూలీలకు, వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఇప్పించామనీ, రు.70వేల ఖర్చుతో స్పెషల్ కాంపొనెంటు పథకం కింద శాస్త్రిరోడ్‌లో మంచినీటి సరఫరా పైపులైన్ వేయించామని వివరించారు. మూడుదఫాల జన్మభూమి, శ్రమదానం వంటి కార్యక్రమాల్లో కొన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు, ఇంకా రు.47.53 లక్షల విలువ గల పనులు, రు.8లక్షలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేనందునే పట్టణ, మండల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన వస్తోందన్నారు.



చింతా ప్రభాకర్
సదాశివపేట మున్సిపల్ ఛైర్మన్

50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రు.50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడినవర్గాలకు 800 తెలుపురంగు కార్డులు, రెండువేలకుపైగా గులాబిరంగు రేషన్ కార్డులు ఇప్పించామన్నారు. పట్టణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకు రు.33 లక్షలు మంజూరయ్యాయని, కేంద్రం నుండి మరిన్ని నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ చంద్రశేఖర్ హామీ ఇచ్చారని తెలిపారు.

పేట బస్టాండు మరమ్మతుల నిమిత్తం రు.30 లక్షలు మంజూరైనట్లు, వాటి నుండి కొన్ని నిధులతో మరమ్మతులు చేపట్టారని వివరించారు. 1997-98వ సంవత్సరానికి కరువు నిధులు రు.3లక్షలు మంజూరు చేయించామనీ, వాటిని చెడిపోయిన చేతిపంపులు, వీధిదీపాల ఏర్పాటు, కొత్త బోర్లకు ఉపయోగిస్తామని వెల్లడించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని అందరి సహకారంతో ప్రభుత్వం నుండి నిధుల మంజూరుకు ప్రయత్నిస్తానని శ్రీ చింతా ప్రభాకర్ చెప్పారు.

ప్రజాశక్తి విలేకరి ,సదాశివపేట.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా శ్రీ **ఎం. జైపాల్** జడ్.పి.టి.సి. పటాన్‌చెరుగారి సందేశం

ఎం. జైపాల్
జడ్.పి.టి.సి.

★ జీవితంలో ఉన్నత స్థాయికి చేరడానికి ప్రతి వ్యక్తికి క్రమశిక్షణ అవసరం.
★ రాజకీయ నాయకులకు తప్పక సైనిక శిక్షణ ఉండాలి
★ ప్రభుత్వోద్యోగులు ప్రజాసమస్యలపట్ల అంకితభావంతో పని చేయాలి.
★ ప్రతి వ్యక్తి నిజజీవితంలో నీతినిజాయితీతో బతకాలి

శ్రీ వెంకటేశ్వర పిక్చర్ హౌస్, పటాన్‌చెరు.

టి. ప్రతాప్‌కృష్ణ గౌడ్
మేనేజింగ్ పార్టనర్

మంజీర అక్షర ప్రభ, మెదక్ జిల్లా,

సంగారెడ్డి

అక్షరాస్యత కార్యక్రమము కొరకు కృషి చేసిన అక్షర దాతలందరికి స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

"మంజీర అక్షరప్రభ" కార్యక్రమంలో తాము నేర్చుకున్న చదువును ముఖ్యమంత్రికి వినిపిస్తున్న గిరిజన మహిళలు

నిరక్షరాస్యత మనదేశానికి
తలవంపులు తెస్తున్న కళంకం
దానిని తొలిగించాలి

- మహాత్మాగాంధి

మనూరు మండలము డవ్వూరు తాండాలో, మంజీర అక్షరప్రభ - అక్షరాస్యత కేంద్రాన్ని సందర్శించి అభ్యాసకులతో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రిగారు

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపు కొంటున్న తరుణాన మెదక్ జిల్లాలో చేపట్టిన సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమములో భాగంగా ప్రారంభించిన అక్షర ప్రభ అభ్యాసన కేంద్రాలలో మూడు వాచకములు పూర్తి చేసిన నూతన అక్షరాస్యులు నూతన జీవితాన్ని ప్రారంభించినారు. ప్రస్తుతము మరి కొంత మంది అభ్యాసకులు మొదటి వాచకాన్ని చదువుతున్నారు. వీరు కూడా మూడు వాచకములను పూర్తి చేసి నూతన అక్షరాస్యులుగా మారనున్నారు. వీరు త్వరలో నిరంతర విద్యా కార్యక్రమములో చేరనున్నారు.

అక్షరాస్యత కార్యక్రమానికి అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్లస్టరు కొఆర్డినేటరులు, ప్రేరకీలు, లిటరసి గైడులు మరియు స్వచ్ఛంద వాలంటరీలు స్వచ్ఛందక సేవా సంస్థల విద్యార్థిని, విద్యార్థులు ఇతరులు అందరికి స్వాతంత్ర స్వర్ణోత్సవాలు సందర్భముగా జిల్లా అక్షరాస్యత సమితి అక్షరాభివందనాలు తెలియజేయుచున్నది.

(రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ.ఎ.యస్)

జిల్లా కలెక్టరు మరియు చైర్మెన్,

జిల్లా సాక్షరత సమితి, మెదక్ జిల్లా సంగారెడ్డి

దళిత జనాభ్యుదయ ధ్యేయంతో

మెదక్ జిల్లా షెడ్యూల్డుకులాల కార్పోరేషన్



1995-1997 సం॥లో చేపట్టబడిన అభివృద్ధి కార్యక్రమాలు



క్రమ సంఖ్య	పథకముపేరు	లబ్ధిదారులసంఖ్య	ఆర్ధికసహాయము (రూ॥ లక్షలలో)
1.	భూమికొనుగోలు	933	191.626
2.	చిన్ననీటి పారుదల	7345	724.047
3.	డా॥బి.ఆర్. అంబేద్కర్ పండ్లతోటలు	1054	26.317
4.	పాడిపశువులు	193	16.425
5.	స్వయం ఉపాధికల్పన	924	170.449
6.	చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ	208	8.048
7.	ఇతరములు	1196	58.727
		11,853	1195.639

కలెక్టర్ / ఛైర్మన్

మెదక్ జిల్లా షెడ్యూల్డు కులాల కార్పోరేషన్

సంగారెడ్డి

జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి

జిల్లా అభివృద్ధికి తాను పూర్తి సమయం కేటాయిస్తున్నానని జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ రుద్రారం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆయన ప్రజాశక్తి ప్రత్యేకసంచిక కోసం ఇచ్చిన ఇంటర్వ్యూలో మంచినీటి సరఫరా కింద రు.34.67 కోట్ల అంచనాతో 1,054 రక్షిత మంచినీటి పథకాలు, బోర్ల ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో రు.5.44 కోట్లు ఖర్చు చేసి 322 పనులు పూర్తి చేశామన్నారు. మంచినీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని సమీకృత రక్షిత మంచినీటి పథకంకోసం రు.83 కోట్ల అంచనాలతో అదనపు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించినట్లు చెప్పారు. 10వ ఆర్థిక కమిషన్ గ్రాంట్స్ కింద తీవ్రవాద ప్రాంతాల్లోని 151 గ్రామాలకు మంచినీటి సరఫరాకోసం రు.2.76 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు, ప్రపంచబ్యాంక్ ప్రాజెక్టు క్రింద 22 రోడ్ల నిర్మాణానికి రు.8కోట్లు, నాబార్డు ఆర్థిక సాయంతో 14 రోడ్లకు రు.3.44 కోట్ల ప్రతిపాదనలు పంపామన్నారు. రెండేళ్ళలో రు.47.63 కోట్ల అంచనాతో 1872 పనులు చేపట్టామని, అందులో రు.13 కోట్లు ఖర్చు చేసి 999 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.

రుద్రారం శ్రీనివాస్‌గౌడ్
జడ్.పి.ఛైర్మన్

డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా 1994 నుండి 1997 వరకు సైన్స్ అసిస్టెంట్‌లుగా 37 మంది టీచర్లను ఎంపిక చేయగా, ఆర్ట్స్ అసిస్టెంట్‌లుగా 64 మందిని, మ్యాథ్స్ అసిస్టెంట్లుగా 39 మందిని ఎంపిక చేశామన్నారు. సెకండ్ గ్రేడ్ టీచర్లను ఈ మూడేళ్ళ కాలంలో 1,115 మందిని నియమించామని చెప్పారు. 1994 నుండి 1997 వరకు 39 మంది తెలుగు పండితులు, 77 మంది హిందీ పండితులు, ఐదుగురు ఉర్దూ పండితులను నియమించామని, తెలుగు పండితులు ఏడుగురికి, ఉర్దూ పండితులు ముగ్గురికి, హింది పండితులు 25 మందికి పదోన్నతి కల్పించామని వివరించారు. జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లో 1,85,680 విద్యార్థులు ఉండగా వారిలో 1,03,306 బాలలు, 82,374 బాలికలని చెప్పారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 78,233 మంది విద్యార్థులు ఉండగా వారిలో 46,236 బాలలు,

50 సంవత్సరాల స్వర్ణోత్సవాల సందర్భంగా

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

గ్రా॥ తోగిట, మెదక్ జిల్లా

పి. వెంకట్‌రెడ్డి
అధ్యక్షులు

ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు
మరియు
సిబ్బంది

పెంటయ్యా
కార్యదర్శి

32,002 బాలికలు, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 1,04,090 విద్యార్థులు ఉండగా వారిలో 64,235 మంది బాలలు, 39,855 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ పాఠశాలల్లో 32,592 మంది ఎస్.సి., 16,368 మంది ఎస్.టి. విద్యార్థులున్నారన్నారు.

జిల్లా వ్యాపితంగా 1,352 ప్రాథమిక పాఠశాలలు ఉండగా 218 ప్రాథమికోన్నత పాఠశాలలు, 217 జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయనీ, వీటిలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 3087మంది ఉండగా వారిలో 535 మహిళలు 2552 మంది పురుషులని చెప్పారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1672 మంది ఉపాధ్యాయులలో 428 మహిళలు, 1244 మంది పురుషులు, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 3018 మంది టీచర్లు ఉండగా వారిలో 804 మంది మహిళలు, 2214 మంది పురుషులు ఉన్నారని చెప్పారు. 1352 ప్రాథమిక పాఠశాలలు, 11 బాలుర పాఠశాలలు, 11 బాలికల పాఠశాలలు, 1317 కోఎడ్యుకేషన్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలు 218 ఉండగా 5 బాలుర, 3 బాలికల, 210 కోఎడ్యుకేషన్ పాఠశాలలు ఉన్నాయనీ, జిల్లా పరిషత్ పాఠశాలలు 217 ఉండగా 3 బాలుర, 13 బాలికల, 210 కోఎడ్యుకేషన్ పాఠశాలలున్నాయని చెప్పారు. 1995-96లో 58.76 శాతం మంది విద్యార్థులు పదవతరగతిలో ఉత్తీర్ణులు కాగా 1996-97లో 52.79 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.

జె.ఆర్.వై. నిధుల కింద మెదక్ జిల్లాకు 1996-97లో రు.11.88 కోట్లు విడుదలయ్యాయని, ఈ నిధుల నుండి 65 శాతం గ్రామ పంచాయతీలకు, 15 శాతం మండల పరిషత్‌లకు, 20 శాతం జిల్లా పరిషత్‌లకు మంజూరు చేశామన్నారు. 1997-98లో జె.ఆర్.వై. కింద రు.4.64 కోట్లు మంజూరయ్యాయనీ, ఇవి కేవలం 50 శాతం నిధులు మాత్రమే అని చెప్పారు.

గ్రామీణ రోడ్లు మరియు నిర్వహణ కింద సిద్ధిపేట, మెదక్, సంగారెడ్డి డివిజన్‌లకు 1996-97లో రు.191.39 లక్షలు విడుదల కాగా రు.101.01 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. కనీసావసరాల కార్యక్రమం కింద 1996-97కు రు.16.08 లక్షలు విడుదల కాగా రు.5.431 లక్షలు ఖర్చు చేశామనీ, 1996-97లో 99 పనులు పూర్తి చేశామని వివరించారు. షుగర్‌కేన్ సెస్ కింద సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట డివిజన్‌ల పరిధిలో రు.3.60 లక్షలు ఖర్చు చేసి 16 పనులను పూర్తి చేశామనీ, జిల్లాకు వస్తున్న అన్ని నిధులను సద్వినియోగపరుస్తున్నామనిచెప్పారు. జిల్లాలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి సహకారం, చేయూత ఇవ్వాలని శ్రీ ఆర్.శ్రీనివాస్‌గౌడ్ ప్రజలను కోరారు.

సభ్యులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

వి.వి. చిట్‌ఫండ్స్ లిమిటెడ్

రి.ఆఫీస్ 5-1-127/9, శాంతినగర్, సంగారెడ్డి - 502001

సభ్యులతో ఎనలేని అనుబంధం
జిల్లా ప్రజలకు పెనుబంధం
చిట్‌ఫండ్ వ్యాపారంలో తేజం
అదే వి.వి.గ్రూప్ ఘన విజయం

❁ నమ్మకం మా ఊపిరి, ❁ భద్రత మా ప్రాణం,
❁ అభ్యుదయం మా ఆశయం

GROUPS AVAILABILITY MONTHLY

S. No.	Denomination	Payment Max. Bid	Chit Value	Bid Limit
1.	500 x 40	325/-	20000	40%
2.	1000 x 25	700/-	25000	35%
3.	750 x 40	488/-	30000	40%
4.	2000 x 25	1400/-	50000	40%
5.	1250 x 40	813/-	50000	40%
6.	2500 x 40	1625/-	100000	40%
7.	4000 x 25	2800/-	100000	35%
8.	3750 x 40	2250/-	150000	40%
9.	4000 x 50	2200/-	200000	50%
	Daily Groups : 10 Days Auctions			
10.	500 x 20 (200)	375/-	10000	30%
11.	1000 x 20 (200)	750/-	20000	30%
12.	1000 x 30 (300)	750/-	30000	30%
13.	2000 x 25 (250)	1500/-	50000	30%

ఫోన్: 57699
శాంతినగర్,
సంగారెడ్డి

బ్రాంచీలు

ఫోన్: 52110
సుభాష్‌రోడ్
సదాశివపేట

గమనిక: త్వరలో నర్సాపూర్, మెదక్‌లలో మా శాఖల అంకురార్పణ

V.V.GROUP OF COMPANIES

❒ Chit Funds
❒ Hire purchase
❒ Real Estates
❒ Financial Services
❒ Graphics Printers



మాగులూరి వెంకటేశ్వరరావు
మేనేజింగ్ డైరెక్టర్.

ప్రభుత్వ ఆదరణ కరువైన ఆర్ట్స్ అకాడెమీ

పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రశంసలు పొందుతున్న తమకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైందని వటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో సంగమేశ్వర చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమి కరస్పాండెంట్ శ్రీ సంగమేశ్వర్ చెప్పారు.



ఇటీవల తనను కలిసిన 'ప్రజాశక్తి' విలేకరితో శ్రీ సంగమేశ్వర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ళుగా జిల్లా కేంద్రం లోని చిల్డ్రన్స్ అకాడమి ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తూ, రాష్ట్రస్థాయిలో ఎగ్జిబిషన్లలో పాల్గొంటున్నామని చెప్పారు. వాటివల్ల పలు ప్రశంసలు పొందిన తమ అకాడమి కార్యక్రమాలు రాష్ట్ర మంత్రుల దృష్టిని ఆకర్షించాయి. తమ కార్య క్రమాల విస్తరణకోసం కళాభవన్ నిర్మించాలని, స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశామని ఆయన చెప్పారు. గత ఏడాది నవంబర్ 15వ తేదీన రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ టి.దేవేందర్‌గౌడ్ స్థలం కేటాయింపుపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని ఆర్.డి.ఓ.ను ఆదేశించినా ప్రయోజనం శూన్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌కు చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినా నేటికీ ఫలితంలేదు.

మే 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు వచ్చినప్పుడు కూడా తాము ఒక విజ్ఞావన వత్రం నమర్పించామని కరస్పాండెంట్ చెప్పారు. దానిపై ముఖ్య మంత్రి స్పందిస్తూ ఈ విషయాన్ని పరిశీలించమని జిల్లా కలెక్టర్ శ్రీ రాజీవ రంజన్ మిశ్రాను ఆదేశించారు. కాని ఈనాటికీ సైతం ముఖ్య మంత్రి ఆదేశాలు అమలు కావడంలేదని కరస్పాండెంట్ శ్రీ సంగమేశ్వర్ చెప్పారు. 1989లో స్థాపించిన తమ నంస్థలో చిత్రకళల్లో శిక్షణ నిన్తూ వలు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 26, ఆగస్టు 15, నవంబర్ 14 తేదీల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని చెప్పారు. 'కళాభవన్' నిర్మిస్తే బాలబాలికలు చిత్రకళల్లో మరింత ఎక్కువగా శిక్షణ తీసుకోవడానికి అవకాశముంటుందని, ఇకనైనా సంబంధి తాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కె.రుక్మారెడ్డి, సంగారెడ్డి

సిబ్బంది కృషితో ప్రయాణీకులకు సేవలు

ఆర్టీసి రీజియన్ మేనేజర్

1994 నవంబర్ 10వ తేదీన ప్రారంభమైన ఆర్టీసి మెదక్ రీజియన్‌లో తక్కువ బస్సులతో ప్రయాణీకులకు సేవలందిస్తూ లాభాలు గడించిందని రీజియన్ మేనేజర్ శ్రీ వెంకటేశ్వర్లు చెప్పారు. అందుకు సిబ్బంది తమ పూర్తి సహాయసహకారాలు అందించారని ఆయన 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రస్తుతం రీజియన్‌లో సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, మెదక్, సిద్ధిపేట, గజ్వేల్, ప్రజ్ఞాపూర్‌లలో డిపోలు వున్నాయని, రు.60లక్షల వ్యయంతో దుబ్బాకలో డిపోనిర్మాణం చేపడుతున్నామని, నర్సాపూర్‌లో డిపోనిర్మాణానికి స్థలసేకరణ జరుగుతున్నదని చెప్పారు. రీజియన్ పరిధిలోని 98శాతం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించామని, మిగిలిన గ్రామాలకు రోడ్లు సరిగాలేక బస్సు సౌకర్యం కల్పించలేకపోయామన్నారు. మెదక్ రీజియన్‌లో 1,265 రెవెన్యూ గ్రామాలుండగా, 1,134గ్రామాలకు బస్సులు నడుపుతున్నామన్నారు. 3012 ఉద్యోగులతో ఆరుడిపోల నుండి 432 బస్సులను నడుపు తున్నామని, బస్సులు నిత్యం 1,45లక్షల కి.మీ. నడుస్తున్నాయన్నారు. 1994లో రీజియన్ ప్రారంభంనాడు 381 బస్సులు ఉండగా నేడు వాటి సంఖ్య 432కు చేరిందని, ఇటీవల మరో 25బస్సులు పెంచామని తెలి పారు. సంగారెడ్డి డిపోలో 86బస్సుల్లు, జహీరాబాద్‌లో 81, నారాయణ ఖేడ్‌లో 54, మెదక్‌లో 79, సిద్ధిపేటలో 93, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోలో 38 బస్సులున్నాయని, అవి నిత్యం 15లక్షల మంది ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయన్నారు. రీజియన్‌లోని గ్రామాల మధ్య నడిచే బస్సులతోపాటు అంతర్‌రాష్ట్ర బస్సులు కూడా నడుపుతున్నామని శ్రీ బాలకృష్ణారావు తెలిపారు. షోలాపూర్, ముంబాయి, బీదర్, జెగ్‌లూర్, ఉదయగిరిలకు అంతరాష్ట్రసర్వీసులు నడుపుతున్నామన్నారు. రీజియన్‌లో 19 బస్‌స్టేషన్లు ఉన్నాయని, ఇంకా గజ్వేల్, సదాశివపేట, జోగిపేట, కోహిర్, రాయ్‌కోల్ పట్టణాల్లో బస్‌స్టేషన్లు నిర్మించనున్నామన్నారు. రామాయంపేటలో బస్‌డిపోనిర్మించే ప్రతిపాదనలు వున్నదని చెప్పారు. జహీరాబాద్ నుండి విజయవాడకు కొత్తగా హైటెక్ బస్సు సర్వీసు ప్రవేశపెట్టనున్నామని చెప్పారు. ఇటీవల ప్రవేశపెట్టిన స్పెషల్ డ్రైవ్ విజయవంతమైందన్నారు. రీజియన్‌లోని మరో 114 గ్రామాలకు రోడ్డుసౌకర్యం కల్పిస్తే ఆ గ్రామాలకు కూడా బస్సు సర్వీసులు నడిపించగలమని తెలిపారు. రీజియన్‌కు 1994లో రు.8.42 లక్షల ఆదాయం రాగా, ప్రస్తుతం రు.12.15 లక్షల ఆదాయం వస్తున్నదన్నారు. మెదక్ రీజియన్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

మెతుకు సీమ రాజధానిగా విలసిల్లిన అందోల్

1550 నుండి 1595 వరకు మెతుకు సీమ రాజధానిగా అందోలుగా ఉండేదని, దీనిని అల్లమరెడ్డి పాలించినట్లు చరిత్ర చెబుతోంది. అల్లమరెడ్డి తన రాజ్యాన్ని శత్రువులు, మరాఠీ పీష్వాలు, దోపిడీ దొంగల నుండి కాపాడుకొనేందుకు అందోలు చుట్టూ పటిష్టమైన కోటను నిర్మించాడు. ప్రహరిగోడలను నిర్మించి రాత్రింబవళ్ళు



అందోలు కోటగోడ

సైనికులను కాపలా ఉంచేవాడు. శత్రురాజ్యాలవారు అకస్మాత్తుగా దాడులు చేయకుండా కోటకు మూడు ముఖద్వారాలు, కోటకు చుట్టుపక్కల 36 బురుజులను నిర్మించాడు. దీని చుట్టూ 8000 అడుగుల పొడవు ప్రహరిగోడను నిర్మించారు.

కళాసంపదతో ఒకప్పుడు కళకళలాడిన అందోల్ కోట ఇప్పుడు కళావిహీనంగా ఉంది. ముఖద్వారాలు మాత్రం చెక్కుచెదరకుండా ఉన్నా కొన్ని బురుజులను గ్రామస్థులు కూలగొట్టి ఇళ్ళు నిర్మిస్తున్నారు. గ్రామంలో మధ్యమధ్యలో కొత్త బురుజులను, వాటి పైభాగానా అట్టళ్ళు నిర్మించారు. గ్రామ మధ్య భాగాన మరో కోట ఉంది. ఇందులో సుందరమైన రాజభవనం, పై భాగాన సేనా నాయకుని భవనం ఉంది.

దీనినే 'సిద్ధి మహల్' అని పిలిచేవారు. రెండు భవనాల మధ్య ఒక భూగర్భమార్గం (నేలబొయ్యారం) ఉంది. శత్రువులు ముట్టడిస్తే బయటకు వచ్చేందుకు అనువుగా దీన్ని నిర్మించారు. రాజభవనం పూర్వ దిశకు భట్టవర్గ స్థావరం, అశ్వశాల, గజశాల నిర్మించారు. అందోలు రాజ్యాం కరీంనగర్, వరంగల్ వరకు విస్తరించి ఉండేదని చరిత్ర తెలుపుతోంది. ఇందులో 28 పరగణాలు, 7 ప్రధాన కేంద్రాలున్నాయి. ప్రస్తుతం ఈ కోట ముఖద్వారం అందోలు బస్టాండుగా మారిపోయింది. మెతుకు సీమ కేంద్రమైన అందోలును 13 మంది రాజులు, 8 మంది రాణులు ఏలినట్లు చరిత్ర చెబుతోంది.

కె.నర్సింహ, జోగిపేట.

జిల్లా పరిషత్ ఛైర్మన్లు

పేరు	పదవీకాలం
ఆర్.నర్సింహారెడ్డి	డిసెంబరు1, 1959-జనవరి, 26, 1962
జె.రాంరెడ్డి (ఇన్‌ఛార్జి)	జనవరి, 26-1962-మార్చి,22, 1962
ఎం.బాగారెడ్డి	మార్చి, 23-1962-ఆగస్టు 31, 1964
పి.జగపతిరావు	సెప్టెంబరు 1, 1964-మార్చి 31, 19971
పి.నర్సింగరెడ్డి	ఏప్రిల్ 1, 1971-ఫిబ్రవరి 15, 1976
వి.చాంగ్‌సన్ (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	ఫిబ్రవరి 16, 1976-ఏప్రిల్ 1977
ఇ.వి.ఎస్.శర్మ (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	ఏప్రిల్ 1977-అక్టోబరు 1977
జి.నిరంజన్‌రావు (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	అక్టోబరు 1977-ఏప్రిల్ 1979
జె.ఎస్.ఎన్.స్వామి (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి	ఏప్రిల్ 1979-జూలై 1979
జె.బాపురెడ్డి (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	జూలై 1979-ఏప్రిల్ 1981
సి.ఆర్.గాయత్రి రాంచంద్రన్ (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	ఏప్రిల్ 1981-జూలై 1981
ఆర్.ముత్యంరెడ్డి	జూలై 9, 1981-మే 9, 1985
లక్ష్మీకాంతరావు	మే 18, 1985-జూలై 8, 1986
ఎం.డి.షఫీక్ జమాన్ (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	జూలై 8, 1986-మే 1, 1987
డి.రామకృష్ణ	మే2, 1987- మే 19, 1992
డి.ఆర్.గార్గ్ (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	మే 20, 1992-నవంబరు 2, 1993
ఎ.విద్యాసాగర్	నవంబరు 2, 1993-ఏప్రిల్ 18, 1994
డి.సి.రోశయ్య (జిల్లా కలెక్టర్ అండ్ ప్రత్యేక అధికారి)	ఏప్రిల్ 19, 1994-మార్చి 20, 1995
రుద్రారం శ్రీనివాస్‌గౌడ్	మార్చి 20, 1995 నుండి (కొనసాగుతున్నారు)

కాలగర్భంలో కలుస్తున్న కాలసూచిక

జినాటి వాస్తు కళానైపుణ్యానికి నిదర్శనంగా వున్న జోగిపేట క్లాక్‌టవర్ నేడు అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. నాలుగు వందల సంవత్సరాల చరిత్రను కలిగిన అందోలు పాతతాలూకా (జోగిపేట) సంస్కృతికి సాక్ష్యంగా నిలిచిన క్లాక్ టవర్‌ను అప్పటి ఐదవ నవాబు నిజాం అబ్దులుద్దౌలా నిర్మించారు. పంచకోణ ఆకృతితో గల ఈ క్లాక్‌టవర్ దూరం నుండి కూడా కనిపించే విధంగా వంద అడుగుల ఎత్తుతో కట్టారు. వాటి చివర ప్రజల సౌకర్యార్థం గడియారాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరం వచ్చినపుడు పైకెక్కేందుకు మెట్లు కూడా నిర్మించారు. ఐదవ నవాబు నుంచి ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌ల హయాం వరకు క్లాక్ టవర్‌లోని గడియారాలు సమయం తెలియచేస్తూ ప్రజలకు ఉపయోగపడేవి. ఈ గడియారాల నిర్వహణ పట్ల నిజాం నవాబులు ఎంతో శ్రద్ధ కనబరిచే వారని చరిత్రను బట్టి తెలుస్తోంది. గడియారాల నిర్వహణకు అప్పట్లో నిజాం నవాబులు ప్రత్యేకంగా కొంతమంది పర్యవేక్షకులను నియమించారు. ఆ గడియారాల గంటల మోత పరిసర గ్రామాల్లో కూడా ప్రతిధ్వనించేదని, దీన్నిబట్టి సమయమెంతయిందో తెలుసుకుని ప్రజలు తమ కార్యకలాపాలను కొనసాగించేవారట.



దీంతోపాటు నవాబులు ప్రజలకు సమయాన్ని తెలిపేందుకు మరికొన్ని చర్యలు కూడా తీసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. సమయం సూచించడానికి ఫిరంగులు పేల్చేవారు. రోజుకు మూడుసార్లు ఫిరంగులు పేల్చి ప్రజల దైనందిన జీవితాలలో వారి పనులను గుర్తు చేసేవారు.

తోపు పేల్చే వ్యక్తి ముందుగా ఫిరంగిలో మందు దట్టించి దాని పక్కనే వున్న నీటి కొలనులోకి దిగి నిప్పు సహాయంతో పేలుడు మందులు అంటించి వెంటనే నీటిలో మునిగిపోయేవారు. దాంతో ఫిరంగి ద్వారా వెలువడే ధ్వని నుంచి అతనురక్షింపబడే వాడని చెప్పుకొంటూరు. 'తోపు' ధ్వని గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు వినిపించేదని, తెల్లవారుజామున నాలుగు గంటల తోపుతో ప్రజలు నిద్రలేచి తమ పనులు ప్రారంభించేవారని తెలుస్తోంది.

మధ్యాహ్నం పన్నెండుగంటల తోపు శబ్దం విని భోజనం చేసే వారని, రాత్రి ఎనిమిదిగంటల తోపు శబ్దం విని నిద్రపోయేవారని చరిత్ర చెబుతోంది. చరిత్రలో భాగమైన ఈ క్లాక్‌టవర్‌లోని గడియారాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని జోగిపేట, చుట్టుప్రక్కల ప్రజలు కోరుతున్నారు.

జోగిపేట

స్వాతంత్ర్య స్వర్ణోత్సవము సందర్భముగా

చౌటకూర్ గ్రామ పంచాయతి శుభాకాంక్షలు

మండలం పుల్‌కల్

గ్రామ పంచాయతీ సభ్యులు



కె. చెన్నయ్య
చౌటకూర్ గ్రామ సర్పంచ్

గ్రామాన్ని అభివృద్ధి పథములో నడిపించుటకు సహకరించిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు హార్థిక శుభాకాంక్షలు

జిల్లాలో వాటర్‌షెడ్ పథకాలు

వాతావరణ సమతుల్యం, భూసార పరిరక్షణ, వ్యవసాయ ఉత్పత్తితో పాటు వృక్ష సంపదను, మానవ వనరులను సరియైన రీతిలో ఉపయోగించేందుకు నిర్దేశించిన నీటి పరివాహక పథకం వాటర్‌షెడ్ అమలుతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని భూమికి సాగునీరు అందుతోంది. జిల్లాలోని ఐదు బ్లాక్‌లలో గ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఎ.) ఆధ్వర్యంలో ఈ పథకం పని చేస్తుండగా కల్హేర్ మండలంలో ఒక స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో పథకం పని చేస్తోంది.

భూసారాన్ని పరిరక్షిస్తూ మెట్ట భూముల్లో భూమి కోతను నివారించడంతోపాటు రైతులకు అధికప్రయోజనం కల్పించాలన్నది వాటర్ షెడ్ పథకం ప్రధాన ఉద్దేశ్యం.



వాటర్‌షెడ్ పథకం కింద తోపుగుండలో నిర్మించిన ఊటచెరువు

డి.ఆర్.డి.ఎ. ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకం జిల్లాలో 103 ప్రాంతాల్లో కొనసాగుతోంది. నారాయణ ఖేడ్, జహీరా బాద్, అందోల్, పటాన్ చెరువు, సదాశివపేట ప్రాంతాల్లో పథకం అమలవుతోంది. ఒక్కో ప్రాజెక్ట్‌కు రూ. 20లక్షల ఖర్చుతో జిల్లా వ్యాప్తంగా వాటర్‌షెడ్ అమలుకు రూ.20 కోట్ల 60 లక్షలు ఖర్చు చేసి అమలుపరుస్తున్నారు. ఐదు బ్లాకులలో నడుస్తున్న పథకాన్ని 40 ఇ.ఎ.ఎస్.లుగా, 63 డి.పి.ఐ.పిలుగా విభజించారు. వివిధ గ్రామాల్లో అమలవుతున్న ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలు అధికంగా పాల్గొని దీన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. ఒక్కొక్క వాటర్ షెడ్ పథకం కింద 500 హెక్టార్ల భూమి పంటలు పండించడానికే కాక, గ్రౌండ్ వాటర్ తయారీకి ఉపయోగపడుతుంది. ఆయా ప్రాంతాల్లో వాటర్ షెడ్ అమలుకు డి.ఆర్.డి.ఎ. అధికారులు వాటర్ షెడ్ కమిటీని ఏర్పాటు చేస్తూ కమిటీల్లో ఉండే రైతులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. అమలవుతున్న 103 వాటర్ షెడ్ పథకాల్లో అవసరమైన చోట అధికారులు చెక్ డ్యాంలు, పర్క్యులేషన్ ట్యాంకులను నిర్వహిస్తున్నారు. దీంతో నీరు నిల్వ ఉండడమే కాకుండా, భూమి కోతను అరికట్టవచ్చు. ఈ పథకం భూసారం, వర్షపు నీటి సంరక్షణతో పాటు వివిధ పద్ధతుల ద్వారా పంటల దిగుబడిని పెంచేందుకు దోహద పడుతుంది.

కల్హేర్ మండల పరిధిలో ఆజార్ రూరల్ సోషియో ఎకనామిక్ డవలప్‌మెంట్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ వారు వాటర్ షెడ్ పథకాన్ని అమలు చేస్తున్నారు. 1995-96 ఆర్థిక సంవత్సరానికి ఖాజాపూర్, మాసాన్ పల్లి, నాగధర్, కిష్టాపూర్, కల్హేర్, కడుపల్ గ్రామాలను వాటర్‌షెడ్‌కు అనువైన గ్రామాలుగా ఎంపికచేసి గ్రామ కమిటీల ద్వారా పథకాన్ని అమలు పరుస్తున్నారు. ఈ స్వచ్ఛంద సంస్థ వారు ఖాజాపూర్ - కడుపల్ గ్రామాల్లో 153.17 హెక్టార్లలో రూ. 1.98 లక్షలు ఖర్చుచేసి కాంటూర్ బాండ్స్ నిర్మాణం చేపట్టగా నాగధర్ గ్రామంలో 120.67 హెక్టార్లలో రూ. 1.98 లక్షలతో, కిష్టాపూర్ గ్రామంలో 44.13 హెక్టార్లలో రూ.1.07 లక్షలతో మాసాన్‌పల్లిలో, 82.17 హెక్టార్లలో రూ. 1.28 లక్షలతో కాంటూర్ బాండ్స్ నిర్మాణాలు చేపట్టారు. ఈ కాంటూర్ బాండ్స్ పొలాల్లో విచ్చల విడిగా భూమి కోతకు గురవకుండా నివారించడం, వర్షం నీరు నిల్వ ఉంచి కింది భాగం భూముల్లో తేమను కాపాడటం, సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకు పోకుండా నివారించడానికి ఉపయోగపడతాయి.

ప్రజాశక్తి విలేకరి, సంగారెడ్డి.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవముల సందర్భముగా

మెదక్‌జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నందీశ్వర్ గౌడ్ గార్కి

పుల్‌కల్ మండలం యూత్ కాంగ్రెస్ శుభాకాంక్షలు



పి. బాగారెడ్డి
మెదక్ పార్లమెంటు సభ్యులు

శ్రీ దామోదర్ రాజనర్సింహ
మాజీ శాసనసభ్యులు (అందోల్)

శ్రీ నందీశ్వర్ గౌడ్.
మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

శ్రీ ప్రభాకర్
పులకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

మరియు
కోర్పోల్ గ్రామ పంచాయతి వార్డు మెంబర్లు.

సమస్యల వలయంలో సొసైటీలు

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పూర్తిగా సమస్యల వలయంలో చిక్కుకున్నాయని మెదక్ జిల్లా సహకార సంఘం అధ్యక్షుల కార్యాచరణ ఫోరం అధ్యక్షులు శ్రీ రామునిగారి ప్రతాప్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లక్ష్య సాధనకు కృషి చేస్తున్నప్పటికీ రాజకీయాల జోక్యంతో అభివృద్ధి కుంటుపడుతున్నదని ఆయన విచారంవ్యక్తం చేశారు. పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలోకి దేశాన్నినడిపించాలన్న ఉద్దేశ్యంతో మహాత్మా గాంధీ స్ఫూర్తితోఏర్పడిన సహకారసంఘాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నా యన్నారు.



రామునిగారి ప్రతాప్‌గౌడ్
సహకారసంఘం అధ్యక్షుల
కార్యాచరణ ఫోరం అధ్యక్షులు

ప్రస్తుతం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో 10 శాతం షేర్ క్యాపిటల్‌ను నిలువ ఉంచుకుంటున్నాయి. ఆ డబ్బుకు వడ్డీ చెల్లించేటట్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఆ షేర్ క్యాపిటల్‌నే సెక్యూరిటీగా ఉంచుకొని వ్యాపారం చేసుకోవడానికి సంబంధిత సొసైటీలకు పరపతి సౌకర్యాన్ని కల్పించినట్లయితే స్థానిక సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

మండల పరిషత్ సమావేశాలకు పి.ఎ.సి.ఎస్. ఛైర్మన్‌లను విధిగా పిలవాలి. తద్వారా మండల అధ్యక్షులు, పరిషత్ సభ్యులకు పి.ఎ.సి.ఎస్. ఛైర్మన్‌ల మధ్య సమన్వయం సహకారం పెరుగుతుంది. ఎరువులు, సబ్సిడీ విత్తనాలు ఎంత వస్తున్నవి, ఎక్కడ వస్తున్నవి తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు.

ప్రభుత్వ ఏజన్సీలైన డి.ఆర్.డి.ఎ., ఐ.ఆర్.డి.పి., ఎస్.సి. కార్పొరేషన్, బి.సి.కార్పొరేషన్‌లలో లబ్దిదారుల గుర్తింపులో పి.ఎ.సి.ఎస్. ఛైర్మన్‌లకు భాగస్వామ్యం కల్పించే విధానం రావాల్సిన అవసరముందన్నారు. పి.ఎ.సి.ఎస్. ఛైర్మన్‌లు సూచించిన లబ్దిదారులకు డి.సి.సి.బి. రుణాన్ని విధిగా ఇవ్వాలని ఆయన కోరారు.

పంట రుణాల రెన్యువల్ విధానంలో విస్తృతమైన మార్పులు ప్రవేశపెట్టాలన్నారు. సహకార సంఘం అభివృద్ధి కోసం రుణాలు మంజూరు, వసూలు బాధ్యతలతో పాటు వ్యాపార మార్గాలను అభివృద్ధి చేసి చిత్తశుద్ధితో సామాజిక సేవను అందిస్తూ ఒక "గ్రూపు" లీడర్‌గా పనిచేసే ఛైర్మన్‌కు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు.

సహకార సంఘాలలో "నాన్‌పార్‌సెక్టార్ కింద" రుణాలను ఇస్తే రికవరీ శాతం బాగుంటుందని సూచించారు. రికవరీ శాతాన్ని పరిగణలోనికి తీసుకోకుండా విస్తృత స్థాయిలో రుణాలను అందించి వెనుకబడిన మెదక్‌ను మెరుగుపరచాలని ఆయన కోరారు.

మెదక్ జిల్లాలో సహకార రంగంలో అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయనీ, బాధ్యతారహితమైన రాజకీయాలు జోక్యం చేసుకున్నాయని, వాటిని నివారించే ఉద్దేశ్యంతో జిల్లాలో ఫోరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అవినీతి యంత్రాంగాన్ని నిర్మూలించి, బాధ్యతారహిత ప్రవర్తన మొదలైన సమస్యలను అవగాహన చేసుకొని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఫోరం ద్వారా వత్తిడి తీసుకువస్తామని ఆయన తెలియజేశారు.

'మాభూమి' నిర్మాతది ఈభూమే

మాభూమి చిత్రం ద్వారా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటాన్ని వెండితెరకు ఎక్కించిన వ్యక్తి శ్రీ బి.నర్సింగ్‌రావు, ప్రముఖ ఉర్దూ రచయిత కిషన్ చందర్ రాసిన 'జైత్రయాత్ర' నవలను శ్రీ నర్సింగరావు చిత్రంగా మలిచారు. కిషన్ చందర్ రచనకు సజీవ రూపమిచ్చి దర్శకుడు గౌతంఘోష్ మాభూమిని ఎంతో సమర్థవంతంగా సెల్యూలాయిడ్‌పైకి ఎక్కించారు. దర్శకుడిగా శ్రీ గౌతం ఘోష్‌కు, నిర్మాతగా బి.నర్సింగరావుకు మాభూమి మొదటి ప్రయత్నం. తెలంగాణ యాసతో వీలైనంత వరకు సహజత్వానికి దగ్గరలో నిర్మించిన 'మాభూమి' బ్రహ్మాండంగా జయప్రదం అయింది. హైదరాబాద్‌లో ద్విశతదినోత్సవం పూర్తి చేసుకొంది. తెలంగాణ యాస ఉన్నప్పటికీ కోస్తా జిల్లాలో కూడా 'మాభూమి' విజయవంతమైంది.



బి.నర్సింగ్‌రావు

'మాభూమి' అనంతరం ఆయన మరికొన్ని సామాజికస్పృహగల సినిమాలను తెలుగుప్రేక్షకులకు అందించారు. నిజాం నవాబు కాలంలో తెలంగాణ ప్రాంతంలో దొరలు, పటేల్, పట్వారీలు సాగించిన దౌర్జన్యాలు, అక్రమాలపై ఆయన నిర్మించిన మరో 'చిత్రం' దాసి. 'మాభూమి' చిత్రం ప్రముఖ రచయిత గోపీచంద్ కుమారుడు సాయిచంద్‌కు సినీరంగంలో ప్రవేశం కల్పించగా, 'దాసి'లో దాసిగా నటించిన అర్చన జాతీయ స్థాయిలో మెప్పు పొందారు. తన రెండవ చిత్రం 'రంగులకల'ను నిర్మించి చిత్రకారుడిగా శ్రీ నర్సింగరావు సంతృప్తి పొందినా ఆ చిత్రం అంతగా జనాదరణ పొందలేదు. ఆయన నిర్మించిన డాక్యుమెంటరీ 'సిటీ'కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రజిత నంది అవార్డు లభించింది. 'మా ఊరు' డాక్యుమెంటరీకి జాతీయ అవార్డుతోపాటు హంగిరీ జాతీయ అవార్డు లభించింది.

మెదక్ జిల్లా ప్రజ్ఞాపూర్‌లో శ్రీ నర్సింగరావు పుట్టారు. పుట్టింది భూస్వామ్య కుటుంబంలో అయినప్పటికీ, భూస్వామ్య దుర్మార్గాలను ఎత్తిచూపుతూ ఆయన చిత్రాలు నిర్మించారు. ఆ విధంగా ఆయన వామపక్ష భావాలు గల వారికి ఒక ఆప్తుడు.

ఎస్.సి.ల అభ్యున్నతికి రు.3.85 కోట్లతో కార్యాచరణ పథకం

జిల్లాలో ఆర్థికంగా, సాంఘికంగా, సామాజికంగా వెనుకబడి వున్న షెడ్యూల్ కులాల ప్రజల అభ్యున్నతికి 1997-98 ఆర్థిక సంవత్సరానికిగాను రు.3.85కోట్లతో ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందించినట్లు షెడ్యూలు కులాల సేవా సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జగన్‌మోహన్ తెలిపారు. 'ప్రజాశక్తి మెతుకుసీమ' ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ జిల్లాలోని 2,232 మంది షెడ్యూలు కులాల లబ్ధిదారులకై ఈ పథకం రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 1492 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల క్రింద రు. 263.118 లక్షలు (2.63 కోట్లు) మంజూరు చేసినట్లు శ్రీ జగన్‌మోహన్ తెలిపారు. 677 యూనిట్లకు మంజూరునివ్వగా అక్టోబర్ 15 నాటికి 269 యూనిట్లు పని మొదలయ్యాయన్నారు. రు.12.67 లక్షలతో 104 మంది లబ్ధిదారులకు 24 బోరు బావులు మంజూరు చేయగా అందులో 16 బోరు బావుల పనులు మొదలయ్యాయనీ, కాగా ఈ సంవత్సరం కేటాయంచినవి 10 యూనిట్లేనని ఆయన తెలిపారు. అసైన్డ్, మిగులు భూముల్లో చిన్న నీటి పారుదల పథకాల ద్వారా 50 ఎకరాల సాగుకు (50 మందికి) రు.6 లక్షలు కేటాయించగా, ఇప్పటివరకు 96 మందికి 177.38 ఎకరాల సాగుకు రు.56.84 లక్షలు మంజూరు చేసి 72 మంది లబ్ధిదారులకు చెందిన 19 యూనిట్లు గ్రౌండింగ్ చేసినట్లు శ్రీ జగన్‌మోహన్ తెలిపారు. జె.ఆర్.వై. పథకం క్రింద 375 ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు 300 మంది లబ్ధిదారులకు 150 బావులు త్రవ్వించాల్సి వుండగా, ఇప్పటివరకు రు.2.33 లక్షలతో 56 బావులు గ్రౌండ్ చేసి 160 మందికి లబ్ధి కలిగించినట్లు ఆయన తెలిపారు. 100 మందికి విద్యుత్ మోటార్ల కొనుగోలు క్రింద రు.12 లక్షలు కేటాయించగా, ఇప్పటివరకు రు.3.74 లక్షలతో 60 మందికి 33 యూనిట్లు మంజూరు చేశామన్నారు. ఇందులో 50 శాతం ఐ.ఆర్.డి.పి. సబ్సిడీ, 20 శాతం మార్జిన్‌మని, 30 శాతం బ్యాంకు రుణం ఉంటుందని శ్రీ జగన్ మోహన్ చెప్పారు. ఎస్.సి. మహిళలకు భూమి కొనుగోలు పథకం క్రింద రు.84 లక్షలతో 280 మందికి 400 ఎకరాల భూమి కొనుగోలు చేయాలని నిర్ణయించి ఇప్పటివరకు 55 మందికి రు.17.64 లక్షలు మంజూరు చేసినట్లు, గ్రామీణ ప్రాంతాలలో మహిళల ఆర్థిక అభివృద్ధికిగాను పూలతోటల పెంపకం పథకం క్రింద 25 మంది మహిళలకు రు.1350 లక్షలు పండ్లతోటల పెంపకానికి, 15 మంది పురుషులకు రు.1.80 లక్షలు, కూరగాయల తోటల పెంపకానికి 300 మంది మహిళలకు రు.6 లక్షలు కేటాయించినట్లు ఇ.డి. జగన్‌మోహన్ తెలిపారు.



జగన్‌మోహన్
ఎస్.సి. కార్పొరేషన్ ఇ.డి.

రు.195 లక్షలతో ఉపాధి, పునరావాస పథకాలు

షెడ్యూల్ కులాల అభ్యున్నతికి రు.195 లక్షలతో వివిధ ఉపాధి, పునరావాస పథకాలు చేపడుతున్నట్లు ఇ.డి. శ్రీ జగన్‌మోహన్ తెలిపారు. స్వయం ఉపాధి పథకం (ఎన్.ఎస్.ఎఫ్.డి.సి.) కింద 81 మందికి రు.60.77 లక్షలు, చర్మకారుల అభివృద్ధి పథకం క్రింద 30 మందికి రు.3 లక్షలు, మిని డైరీ పథకం ద్వారా 5 మందికి రు.2.50 లక్షలు 250 మంది నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణకుగాను రు.16.50 లక్షలు, డ్వాక్రా పథకం (హర్బన్) క్రింద రు.4.50 లక్షలు, ఇతర పథకాలకు కింద రు.40 లక్షలు కేటాయించినట్లు జగన్‌మోహన్ తెలిపారు. ఇవేకాక మరెన్నో స్వయం ఉపాధి పథకాలు చేపట్టామని, ఎస్.సి. యువతీ యువకులు వీటిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

జోగిని వ్యవస్థను రూపుమాపి వారికి పునరావాసం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందనీ, ఇప్పటివరకు జిల్లాలో సుమారు 380 మంది జోగినులను గుర్తించామని ఆయన తెలిపారు. ఈ ఏడాది జోగినిల పునరావాస పథకం క్రింద 20 మంది జోగినులకు రు.6 లక్షలు కేటాయించామని తెలిపారు. ముగ్గురు జోగినిలను గురుకుల పాఠశాలలో ఉద్యోగాలు ఇప్పించామనీ, మరో 10 మందికి ఉద్యోగాలు ఇప్పించేందుకు సిద్ధంగా వున్నామని ఆయన తెలిపారు. పారిశుధ్య పని వారి పునరావాసానికిగాను ఈ ఏడాది 10 మందికి రు.5 లక్షలు కేటాయించామనీ, వంద మందివెట్టి కార్మికుల పునరావాసానికి రు.10 లక్షలు కేటాయించామన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం పథకాల కేటాయింపు, మంజూరులో ముందున్నామని ఈ ఆరు నెలల్లో పథకాల మంజూరులో 35 శాతం, గ్రౌండింగ్‌లో 15 శాతం ప్రగతి సాధించినట్లు శ్రీ జగన్‌మోహన్ తెలిపారు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవముల సందర్భముగా

మారెపల్లి గ్రామ పంచాయతి మం॥ అల్లాదుర్గం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుల శుభాకాంక్షలు



శ్రీ నారా చంద్రబాబు నాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి



శ్రీ పి.మాణిక్ రెడ్డి
రాష్ట్ర అటవీశాఖ ఛైర్మన్



శ్రీ మల్యాల రాజయ్య
రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి



శ్రీ టి.సంగమేశ్వర్
జిల్లా లీగల్ సెల్ కన్వీనర్
అల్లాదుర్గం తె.దే.పార్టీ అధ్యక్షులు



శ్రీ పి.చెన్‌బసప్ప
సర్పంచ్ (మారెపల్లి)

వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందిన సిద్ధిపేట

స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్ళ కాలంలో సిద్ధిపేట పట్టణం వ్యాపార కేంద్రంగా గణనీయమైన అభివృద్ధి చెందింది. స్వాతంత్ర్యం రాకముందు స్థానికంగా బీడి, చేనేత, ఇత్తడి పరిశ్రమలతో పాటు జంతు చర్మాలను శుద్ధి చేసే పరిశ్రమలు, బియ్యం మిల్లులుండేవి. సిద్ధిపేటకు చెందిన నసీరుద్దీన్ మొట్టమొదటిసారిగా ఇక్కడ బీడి పరిశ్రమ స్థాపించారు.ఆపరిశ్రమ 30 సం॥లపాటు నడిచింది. అనంత రం మరో ఇద్దరు వ్యక్తులు సింహం మార్కు, సూరజ్ మార్కు పేరిట బీడి పరిశ్రమలను స్థాపించారు. ఇతరరాష్ట్రాలవారు 1960లో సిద్ధిపేటకు మార్చి బీడి పరిశ్రమలను ప్రారంభించారు. హీరాలాల్ ప్రభురాం, ఠాకూర్ సాదేకర్, ఎం.ఎం.పటేల్, దేశాయి బ్రదర్స్, బాదుషా, రాస్‌బిహారి, టాకూర్ శంకర్ తదితర కంపెనీలను మహారాష్ట్ర, రాజస్థాన్‌లకు చెందిన వ్యాపారులు ఇక్కడ నెలకొల్పారు. దీంతో స్థానికంగా వున్న ముగ్గురు బీడి పరిశ్రమల వ్యాపారులు పట్టు కోల్పోయారు. సిద్ధిపేట ప్రాంతం ఒకప్పుడు గొల్లభామ చీరల ఉత్పత్తికి పేరు గాంచింది. ఇక్కడ తయారైన పట్టు, నూలు వస్త్రాలు ఇతర ప్రాంతాలకు అధికంగా ఎగుమతి చేసేవారు. స్వాతంత్ర్యానికి ముందు స్థానికంగా రెండు జంతుచర్మ శుద్ధి చేసే కర్మాగారాలు, నాలుగు బియ్యం మిల్లులు ఉండేవి. ఇప్పుడు 46బియ్యం మిల్లులతో పాటు వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. పట్టణ పరిసర ప్రాంతాల వ్యాపారులతో పాటు ఇతర జిల్లాలోని వ్యాపారులు కూడా ఇక్కడ పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేయడానికి ముందుకొస్తున్నారు. ప్రస్తుతం సిద్ధిపేట పరిధిలో 25 నూనె మిల్లులు, ఆరు పప్పుమిల్లులు, 23 కట్టె కోత మిషన్లు, నాలుగు అటుకుల మిల్లులు, నాలుగు ఫ్రైడ్‌గ్రాం మిల్లులు, 15 ఆటో మొబైల్స్ పరిశ్రమలు వున్నాయి. వాటి సాల్ ఆర్గానిక్స్ వారి క్రిమిసంహారక మందుల తయారీ పరిశ్రమలతో పాటుగా సుధబయోకెమికల్స్ వారి మందుల తయారీ పరిశ్రమ కూడా ఏర్పడింది. 30కిపైగా ఇటుక బట్టీలు, రెండు స్టోన్ పాలిషింగ్ పరిశ్రమలు, రెండు కాటన్‌జిన్నింగ్‌మిల్లులు, మూడు అల్యూమినియం పాత్రల తయారీ పరిశ్రమలు, బిస్కట్ ఫ్యాక్టరీ, రెండు ఐస్ ఫ్యాక్టరీలు ఆరు స్టీల్ ఫర్నిచర్ పరిశ్రమలు, నాలుగు పుట్నాల మిల్లులు, మూడు కుంకుమ మిల్లులు వున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 125 పరిశ్రమలు సిద్ధిపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. ఖాదీబోర్డువారిరుణాలతో మొట మొదట1952లో ఇక్కడదంపుడు బియ్యం, ఇటుకబట్టీలు వచ్చాయి.కాని ఇవిమూణ్ణాళ్ళ ముచ్చటఅన్నట్లుగానే కొంతకాలానికి మూతపడ్డాయి. సిద్ధిపేటలో మొట్టమొదట బీడి కార్మిక సంఘాలు 1969లో ఏర్పడ్డాయి. దీంతో ట్రేడ్‌యూనియన్లు ఇక్కడవిస్తరించాయి. ప్రభుత్వరంగ పరిశ్రమలను ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధికల్పిస్తామని హామీలు ఇచ్చిన నాయకులు వాటిని అమలుచేయడంలో విఫలమయ్యారు. అందుకే స్థానికంగా ప్రభుత్వ పరిశ్రమల కన్నా అధికంగా ప్రైవేట్ పరిశ్రమలున్నాయి.

నాగుల్‌దేవ్‌పల్లి గ్రామ పంచాయతీ

మండలం : హత్నూర, జిల్లా : మెదక్

శ్రీమతి తిరుపతి లలిత
సర్పంచ్, నాగుల్‌దేవ్‌పల్లి

నడిగపు విఠల్
ఉపసర్పంచ్



శ్రీ నంది ఎల్లయ్య
పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట

వార్డు సభ్యులు

నీరుడి గంగమ్మ
ఎం. దుర్గయ్య
బక్కని పోచయ్య
సార బాలయ్య
పడాల బాగమ్మ
కర్రోల్ల బాలయ్య
లంబాడి లక్ష్మి

అభివృద్ధి పథంలో ఎస్.ఎఫ్.ఐ. ఉద్యమం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ.) జిల్లాలోని విద్యార్థుల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాటాలు నిర్వహిస్తూ అనతికాలంలో అన్ని విద్యార్థి సంఘాలకన్నా అగ్రగామి సంఘంగా వెలుగొందింది. పాలక వర్గాలు తెచ్చే విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, అనేక పోరాటాలు నిర్వహిస్తూ, విజయాలు సాధించింది ఎస్.ఎఫ్.ఐ. అతి తక్కువ కాలంలోనే జిల్లా వ్యాప్తంగా విస్తరించడానికి ప్రధాన కారణం హైస్కూల్ స్థాయి నుండి పి.జి. స్థాయి వరకూ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే. 1993లో ఒకరిద్దరితో ఎస్.ఎఫ్.ఐ. కార్యక్రమాలు ప్రారంభంకాగా, ఇంతింతై వటుడింతై అన్నట్లుగా 1997 నాటికి జిల్లాలో అన్ని ప్రధాన పట్టణాలలో ఎస్.ఎఫ్.ఐ. కార్యక్రమాలు జరుగుతున్నాయి.

సమస్యలపై పోరాటాలు - ఎస్.ఎఫ్.ఐ. విజయాలు

పాలక వర్గాల నిర్లక్ష్యంవలన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సం॥రాలు పూర్తైనా అందరికీ విద్య అనేది అందని ద్రాక్షలాగానే మిగిలింది. రాజ్యాంగంలోని 14 సం॥రాల లోపు బాల, బాలికలందరికీ నిర్భంధ విద్యను అందించాలన్న నినాదం కాగితాల వరకే పరిమితమైంది తప్ప ఆచరణలో సాధించింది శూన్యం. అందరికీ గనుక చదువులు నేర్పితే ప్రజలు చైతన్యవంతమై తమ దోపిడీ ఆటలు సాగవనే తలంపుతో అందరికీ విద్యను అందించాలని పాలక వర్గాలు అనుకోవడం లేదు. అందుకే పాలక వర్గాలు చదువులను ప్రోత్సహించాల్సింది పోయి, చదువుకునే ఎస్.సి., ఎస్.టి., బి.సి., వెనుకబడిన వర్గాల వారికి అనేక సమస్యలు సృష్టిస్తూ చదువులకు దూరం చేస్తున్నాయి. 1990 నుండి పాలక వర్గాలు ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకు షరతులను, నూతన ఆర్థిక విధానాలను అవలంబించడం వలన మన దేశ విద్యారంగం మళ్ళీ చీకటి రోజుల్లోకి, సంక్షోభంలోనికి వెళ్తున్నది. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎప్పటి కప్పుడు సమస్యలను గుర్తించి పోరాటాలు నిర్వహిస్తున్నది.

హాస్టల్ విద్యార్థుల చదువులను పరిశీలిస్తే, వీరు నిత్యం అర్ధాకలితో కాలం గడపాల్సి వస్తోంది. వీరి పరిస్థితి చూసినవారి హృదయం చలించక తప్పదు. పేరుకుమాత్రమే సంక్షేమ హాస్టల్స్ కానీ సంక్షేమంకన్నా సమస్యలే ఎక్కువ. సంక్షేమ హాస్టళ్ళను పెట్టింది తరతరాలుగా చదువులకు దూరంగావున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి. వారికి చదువుకునేందుకుక్కాని, ఈ సంక్షేమ హాస్టళ్ళను ఎత్తివేయాలనే ప్రభుత్వ ఆలోచనకు ఎస్.ఎఫ్.ఐ. తీవ్రంగా స్పందించి, ఉద్యమాలు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా

మన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీ శుభాకాంక్షలు

తా॥ అందోల్, మెదక్ జిల్లా

బాగారెడ్డి, ఎం.పి.

సి.ఆర్. దామోదర్‌రాజు నర్సింహ
Ex.M.L.A.

నందీశ్వర్‌గౌడ్
ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్



ఎం. పద్మనాభరెడ్డి
Ex. సర్పంచ్

డి. సుధాకర్
సర్పంచ్

- మంచినీటి మినీవాటర్ ట్యాంకు నిర్మాణం జరిగింది. రు.3,50,000 గ్రామటు
- లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల పథకం) 13 లక్షలతో ఎస్.సి. కార్పొరేషన్ కింద 98 మంది రైతులకు లాభం సుమారు 100 ఎకరాల సాగు అనుకూలంగా.
- ఒక కల్వర్టు నిర్మాణం జరిగింది.
- సైడ్ డ్రైన్స్ మాలు నిర్మాణం జరిగింది.
- 10వ ఫైనాన్స్ కింద ఒక గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము.
- స్కూలు అదనపు బిల్డింగ్ ప్రతిపాదనలు.
- గ్రామంలోనికి బస్ సౌకర్యం కల్పించడం జరిగింది.
- గ్రామంలో ఎం.పి.కోటా క్రింద 1/2 కిలో మీటరు మెటల్ రోడ్డుకు ప్రతిపాదనలు జరిగాయి.
- గ్రామంలో నాలుగు హ్యాండ్ బోరింగ్‌లు వేయించడానికి ప్రతిపాదనలు పంపారు.
- గ్రామంలో ఇంకా రెండు గైడ్ డ్రైన్స్ కట్టుటకు ప్రతిపాదనలు పంపారు.

నిర్వహించడం వల్లనే ప్రభుత్వం ప్రస్తుతం ఎత్తివేసే ఆలోచనను విరమించుకుంది. వీరి స్కాలర్‌షిప్‌లను పోరాట ఫలితంగానే రెండుసార్లు రూ. 230 వరకూ పెంచింది. గత సంవత్సరం జిల్లాలో 5గురు హాస్టల్ విద్యార్థులు సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వలన మరణించడం జరిగింది. ఎస్.ఎఫ్.ఐ. ప్రతి సంక్షేమ హాస్టల్‌ను ప్రభుత్వ దవఖాణాకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తున్నది. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్లనే హాస్టల్స్‌లో విద్యార్థుల సంఖ్యపడిపోతున్నదనీ ఎస్.ఎఫ్.ఐ. నిర్వహించిన సర్వేలో తేలింది. సొంత భవనాలు లేకపోవడం, కాస్మోటిక్ ఛార్జీలు సరిపోక, ఇతర కనీస సౌకర్యాలు లేక హాస్టల్ విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ హైస్కూళ్ళలో విద్యా ప్రమాణాలు పడిపోవడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులే కారణమని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. కానీ అందుకు తమ విధానాలే కారణమని ప్రభుత్వం భావించడం లేదు. సరిపోయినన్ని తరగతి గదులు లేక చెట్ల క్రిందనే చదువులు నేర్చుకుంటున్న దౌర్భాగ్యకరమైన పరిస్థితి మన విద్యారంగానికి దాపురించింది. ఫర్నిచర్, ల్యాబ్, గ్రంథాలయం, మంచినీరు, ఆటవస్తువులు, మూత్రశాలలు లాంటి కనీస సౌకర్యాలు ఏ పాఠశాలలో వెతికినా కనిపించవు. ఉపాధ్యాయపోస్టులు ఖాళీగా ఉండడంతోపాటు, రోజు రోజుకు విద్యారంగానికి నిధులు తగ్గించడం వల్లనే విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా ప్రమాణాల గురించి మాట్లాడటమంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంటుంది. గత సంవత్సరం కోనేరు రామకృష్ణా రావు కమిటీ సిఫార్సును అమలు చేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను ఎస్.ఎఫ్.ఐ. తిప్పికొట్టింది. ఈ సిఫార్సులలో విద్యతో పాటు రేషన్‌కార్డు రద్దులాంటి హాస్యాస్పదమైన అంశాలున్నాయి. అందుకే ఎస్.ఎఫ్.ఐ. వ్యతిరేకించింది. కొన్నేళ్ళ పోరాటాల ఫలితంగా 30వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది ప్రభుత్వం.

"ఏ విద్యా సంస్థను చూసినా ఏమున్నది గర్వకారణం - సమస్యలతో నిత్యం సతమతం" అన్నట్లు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో సమస్యలు అనేకం ఉన్నాయి. వీరి స్కాలర్ షిప్‌లను ప్రభుత్వం ఆరు సంవత్సరాల క్రితం నిర్ణయించింది. ప్రభుత్వం పెరిగే ధరలను దృష్టిలో పెట్టుకోవడం లేదు. ధరలు మాత్రం దాదాపుగా ఆరురెట్లు పెరిగాయి కానీ స్కాలర్‌షిప్‌లు 'ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు' గా ఉన్నాయి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను పెంచడం లేదుగాని, విద్యార్థుల ఫీజులను మాత్రం పెంచుతూ, ఫీజులు పెంచే ప్రభుత్వంగా తయారయింది. రెండు సంవత్సరాల నుండి బి.సి. విద్యార్థులకు సరిగా స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదు. ఎస్.ఎఫ్.ఐ. గత కొంత కాలం నుండి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను పెంచాలని పోరాటం నిర్వహిస్తున్నది. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ఎత్తివేసే జి.ఓ. ఎం.ఎస్. 37 ను ఎస్.ఎఫ్.ఐ. పోరాటం చేసి తిప్పికొట్టింది. ప్రైవేట్ విద్యా

స్వాతంత్ర్య స్వర్ణోత్సవముల సందర్భంగా పుల్‌కల్ మండల పరిషత్, తా॥ అందోల్



శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ ఎం. రాజయ్య
హౌసింగ్ శాఖ మంత్రి

శ్రీ పి. మాణిక్‌రెడ్డి
రాష్ట్ర అటవీశాఖ ఛైర్మన్



శ్రీ జె. నాగేంద్రప్ప
అధ్యక్షుడు

"మెతుకు సీమ"
ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న సందర్భంగా
ఇవే మా హార్థికాభినందనలు

సంస్థలలో చదివేవారికి "నో బస్‌పాస్ - నో స్కాలర్‌షిప్" జి.ఓ.ను తెచ్చింది. ప్రభుత్వ కళాశాలల్లో ఫర్నిచర్, లెక్చరర్స్ పోస్టుల ఖాళీ సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. దాని ఫలితంగానే కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతున్నది. ప్రభుత్వం తమ విధానాల ద్వారా విద్యా ప్రమాణాల పరిరక్షణకు పాటు పడాల్సింది పోయి విద్యా రంగాన్ని అధోగతిపాలు చేస్తున్నది.

విద్యారంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐ.ఎం.ఎఫ్. షరతులు, ప్రపంచ బ్యాంక్‌లకు తలొగ్గి సర్వరోగ నివారణకు నూతన ఆర్థిక విధానాల పేరిట, "ప్రైవేటీకరణ" మందును మన పాలక వర్గాలు చేపడుతున్నాయి. ప్రైవేటీకరణలో భాగంగా అన్ని రంగాలతో పాటు విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరిస్తున్నారు. విద్యను మార్కెట్‌లో సరుకులాగా మారుస్తున్నారు. చదువుకునే రోజులు పోయి 'చదువుకొనే' రోజులు వచ్చాయి. ఇటువంటి విద్యార్థి వ్యతిరేక విధానాలపట్ల విద్యార్థులను చైతన్యపరుస్తూ ప్రైవేటీకరణను వ్యతిరేకించడంలో ఎస్.ఎఫ్.ఐ. తన వంతు పాత్ర పోషిస్తున్నది. ప్రైవేటీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యం.బై.పి.సి. ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించింది. తర్వాత కోనేరు రామకృష్ణారావు కమిటీ సిఫార్సును తెచ్చినా తిప్పికొట్టింది ఎస్.ఎఫ్.ఐ., విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ఎత్తివేయాలన్న ఆలోచనతో ఉంది. ఎస్.సి. ఎస్.టి., బి.సి. విద్యార్థులకు చదువుకోవడానికి అంతో ఇంతో అవకాశంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ళను ఎత్తివేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.

బస్‌పాస్ రేట్లను 50 శాతం, ట్యూషన్ ఫీజులను 100 శాతం పెంచింది. అట్టడుగు వర్గాలైన విద్యార్థులకు చదువుకోవడానికి రకరకాల ప్రోత్సాహాలు ఇవ్వాల్సిందిపోయి ఉన్న సౌకర్యాలను ఎత్తివేయాలనుకోవడం హాస్యాస్పదం. విద్యారంగంలో డ్రాప్ అవుట్స్ పెరగకుండా నిరోధించాల్సింది పోయి హైస్కూల్ స్థాయిలో డిటెన్షన్ విధానాన్ని తెచ్చింది. ప్రైమరీ విద్యాస్థాయిలో సౌకర్యాలు కల్పించకుండా డిటెన్షన్ విధానం పెట్టడం వల్ల డ్రాప్ అవుట్స్ పెరుగుతాయే తప్ప నిరోధించలేము.

అందుకే డిటెన్షన్ విధానాన్ని ఎస్.ఎఫ్.ఐ. వ్యతిరేకిస్తున్నది. ఈ ప్రైవేటీకరణ విధానాల వల్ల విద్యారంగం సంక్షోభంలోకి నెట్టబడుతుంది. విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులముందున్న ప్రథమ కర్తవ్యం. ఎస్.ఎఫ్.ఐ. జిల్లాలో పాలక వర్గాలు తెచ్చే విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూనే సమస్యలపై పోరాటాలు చేస్తున్నది.

దేశ సమైక్యత - సమగ్రతల కోసం ఎస్.ఎఫ్.ఐ. కృషి

దేశ వ్యాప్తంగా వస్తున్న విచ్ఛిన్నకర ఉద్యమాల ప్రభావం జిల్లా విద్యార్థులపైన పడుతుంది. అనతి కాలంలోనే ఎస్.ఎఫ్.ఐ. జిల్లా వ్యాప్త స్వరూపం తీసుకోడం చూసి ఓర్వలేని మతోన్మాద, నక్సలైటు గ్రూపు విద్యార్థి సంఘాలు దాడులకు, బెదిరింపులకు పాల్పడ్డాయి. అయినా ఎస్.ఎఫ్.ఐ. అభివృద్ధిని ఆపడం ఏ శక్తికీ సాధ్యం కావటం లేదు. సిద్దిపేట, సంగారెడ్డి, సదాశివపేట ప్రాంతాలలో ఎస్.ఎఫ్.ఐ. చేస్తున్న పోరాటాల ఫలితంగా విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ.ని ఆహ్వానిస్తుంటే, విచ్ఛిన్నకర శక్తులు అడ్డుపడుతున్నాయి. జిల్లాలో మతోన్మాదానికి విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా విద్యార్థులను దేశ సమైక్యత, సమగ్రతకు కట్టుబడేటట్లుగా ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థులను తీర్చిదిద్దుతున్నది. ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు విద్యార్థులు బలికాకుండా ఎస్.ఎఫ్.ఐ. కృషి చేస్తున్నది.

విద్యార్థుల సమస్యలపై పోరాటాలను నిర్వహిస్తూనే, అధ్యయన ప్రాముఖ్యతను వివరిస్తున్నది, అందుకే ఎస్.ఎఫ్.ఐ. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదం ఇచ్చింది. శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని, విద్యను ప్రాథమిక హక్కుగా చేర్చాలని ఎస్.ఎఫ్.ఐ. డిమాండ్ చేస్తున్నది. ఎస్.ఎఫ్.ఐ. అభివృద్ధి పథంలో పయనించడానికి ప్రధాన కారణం ఎప్పటికప్పుడు వస్తున్న సమస్యలపైన హైస్కూల్ స్థాయి నుండి పి.జి. వరకూ పని చేయడం, దానితో పాటు విద్యార్థులను రాజకీయంగా చైతన్యం చేయడం వల్లనే జిల్లాలో ఈ రోజు అన్ని విద్యార్థి సంఘాలకన్నా ఎస్.ఎఫ్.ఐ. అగ్రగామిగా ఉంది.

కె. రాజయ్య,
ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి.

అభివృద్ధి చెందుతున్న చేప విత్తన ఉత్పత్తి కేంద్రాలు

మెదక్ జిల్లాలోని రెండు చేప విత్తన ఉత్పత్తి కేంద్రాలు దిన దినాభివృద్ధి చెందుతున్నాయి. మెదక్, మంజీరా బ్యారేజ్ (సంగారెడ్డి) వద్ద ఉన్న చేప విత్తనాల ఉత్పత్తి కేంద్రాల్లో అందరి కృషితో 1996-97లో రూ. 262.20 లక్షలు ఖర్చుచేసి చేప పిల్లలను అభివృద్ధి చేశారు. వీటి అమ్మకం ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వానికి రూ. 3.11 లక్షలు జమ చేశారు. 1997-98 సంవత్సరానికి రు.100.00 లక్షల ఖర్చుతో చేప పిల్లలు ఉత్పత్తి చేస్తున్నారు. జిల్లాలో ఉన్న చెరువులో 503 చెరువులను మత్స్య పారిశ్రామిక సహకరా సంఘాలకు కౌలుకు ఇవ్వగా వచ్చిన రూ. 4.34 లక్షలను ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. ఈ ఏడాది కొత్తగా మరో 16 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేశారు. మొత్తం 307 సంఘాల్లో 11,817 మంది సభ్యులున్నారు. ఐ.ఆర్.డి.పి. కింద 1996-97లో వివిధ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులైన 491 మంది కార్మికులకు ఆర్థిక సాయానికై ప్రతిపాదనలు పంపగా 414 మందికి ఆర్థిక సహాయం లభించింది. డి.ఆర్.డి.ఎ. ద్వారా శిక్షణ పొందిన 200 మంది మత్స్య కార్మికులకు ట్రైజం కింద 1995-96లో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి రూ.500 స్టైఫండ్‌తో పాటు పడెకరాల కొనుగోలుకు రు.2,60,000, 1996-97లో 52 మందికి శిక్షణ ఇచ్చి రూ. 500 స్టైఫండ్‌తో పాటు పరికరాల కొనుగోళ్ళకు రూ. 26,000 మంజూరు చేయడం జరిగింది.

ఇంటర్ డయలింగ్ సౌకర్యంతో తొలగిన సమస్యలు

టెలికం మేనేజర్ శ్రీ పి.ఆర్.బి. కుమార్

నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటర్ డయలింగ్, ఎలక్ట్రానిక్ విధానాలతో టెలిఫోన్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని జిల్లా టెలికం మేనేజర్ శ్రీ పి.ఆర్.బి. కుమార్ తెలిపారు. 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలిలా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 81 ఎక్ఛేంజ్‌ల పరిధిలో ఎలక్ట్రానిక్ సిస్టమ్స్‌తో ఇంటర్ డైయిలింగ్ సౌకర్యం కల్పించామనీ, దీని ద్వారా 21,000 మంది వినియోగదారులు సేవలు పొందుతున్నాయని చెప్పారు. గతంలో పక్క మండలానికి ఫోన్ చేయాలంటే ఎస్.టి.డి. కాల్ చేయాల్సి ఉండేదనీ ఇప్పుడా ఆ సమస్య తొలగిందన్నారు. పారిశ్రామికంగా ఎదుగుతున్న జిల్లాలో తమ శాఖ దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. 1968లో కేవలం మూడు ఛానళ్ళతో కోహిర్ మండలంలో ఎక్ఛేంజ్‌ని ప్రారంభించామనీ, ప్రస్తుతం ఈ ఎక్స్ఛేంజ్ పరిధిలో ముప్పై ఛానళ్ళు పనిచేస్తున్నాయని చెప్పారు. 1995-96లో ప్రవేశపెట్టిన ఇంటర్ డైయిలింగ్ సిస్టమ్‌కు మంచిఆదరణ లభిస్తున్నదన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం నుంచి సిద్ధిపేట, జహీరాబాద్,చేగుంట, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్, కోహిర్, దౌల్తాబాద్, జిన్నారం హత్నూర్, శివంపేట, వెల్దుర్తి మండలాలకు నేరుగా ఫోన్ చేసుకోవచ్చని అన్నారు. జహీరాబాద్ మండలం మొగుడంపల్లిలోనూ, కొండాపూర్ మండలం బరురా గ్రామంలోనూ త్వరలో కొత్త టెలిఫోన్ ఎక్ఛేంజ్‌లను ప్రారంభించనున్నట్లు శ్రీ కుమార్ తెలిపారు. జిల్లాలో దాదాపు అన్ని గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు.

కొత్తగా 3000 టెలిఫోన్ కనెక్షన్‌లు ఇవ్వాల్సి ఉందనీ, మార్చి 1998 నాటికి ఇవి పూర్తవుతాయని చెప్పారు. పటాన్‌చెరు ఎక్ఛేంజ్ పరిధిలో 500 ఫోన్‌లు ఇవ్వాల్సి ఉండగా సిద్ధిపేట పరిధిలో 500, సంగారెడ్డి పరిధిలో 500, మెదక్ పరిధిలో 200, నారాయణ్‌ఖేడ్ పరిధిలో 120, నర్సాపూర్ పరిధిలో 130, ఎద్దుమైలారం పరిధిలో 250, జహీరాబాద్ పరిధిలో 250, తుప్రాన్ ఎక్ఛేంజ్ పరిధిలో 200మంది వినియోగదారులు వెయిటింగ్ లిస్టులో ఉన్నారన్నారు. కొత్తగా ఏర్పాటు కానున్న మొగుడంపల్లి, బరురా ఎక్ఛేంజ్‌ల పరిధిలో ముందుగా 30కనెక్షన్‌లు ఇస్తామనీ, తర్వాత వీటి సామర్థ్యాన్ని పెంచుతామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఏటా రు.17కోట్ల టెలిఫోన్ బిల్లులు వసూలవుతున్నాయని శ్రీ కుమార్ తెలిపారు. 1998 చివరి నాటికి జిల్లాలో టెలికం సేవలను ఇంకా అభివృద్ధి పరుస్తామని శ్రీ కుమార్ తెలిపారు.

'ప్రజాశక్తి' విలేకరి, సంగారెడ్డి.

అభివృద్ధి పథంలో అందోలు

మారుతున్న పరిస్థితుల్లో మారు మూల గ్రామాలు సైతం అభివృద్ధిచెందుతున్నాయనడానికి నిదర్శనం అందోలు నియోజక వర్గం. నియోజక వర్గ పరిధిలో 120 గ్రామాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటితో పోలిస్తే నేడు అవి కుడి, ఎడమల మాదిరి అభివృద్ధి అయ్యాయి. నాడు ప్రజలు ఎక్కడికి వెళ్ళాలన్నా ఎడ్లబండ్లే శరణ్యం కాని నేడు ప్రతి గ్రామానికి, రోడ్డు ఉంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమం, శ్రమదానం ద్వారా ప్రజలు ముందుకొచ్చి అనేక గ్రామాల్లో రోడ్లు వేసుకున్నారు.

అందోలు నియోజకవర్గ పరిధిలోకి అందోలు, పుల్కల్, రేగొడ్, మునిపల్లి మండలాలు, అల్లాదుర్గం మండంలోని సగానికిపైగా గ్రామాలు వస్తాయి. నియోజకవర్గానికి జె.ఆర్.వై పథకం కింద ప్రతిఏటా రు.65లక్షల మేర విడుదల అవుతున్నాయి వీటితో ఆయా గ్రామాల్లో మురుగు కాలువలు, రోడ్లు నిర్మిస్తున్నారు.

అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ బిజ్లీపూర్ మీదుగా మర్వెల్లి వరకు రు.36 లక్షల వ్యయంతో, జోగిపేట మండలం తాల్మెల నుండి మర్వెల్లి మీదుగా, వట్‌పల్లి వరకు రు.75లక్షల ఖర్చుతో తారురోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.

ఇటీవల కేరూర్ నుండి బిజ్లీపూర్ మధ్య రు.2.50 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మించారు. రేగోడు మండలంలోని పలు గ్రామాలకు వెళ్ళాలంటే గుట్టలు, పంటపొలాలు, కాలువలు దాటాల్సి ఉండేది. నేడు గ్రామ గ్రామానికి రోడ్లు వేశారు. ప్రతిగ్రామానికి రోడ్డు వేయడంతో ఆర్.టి.సి చాలా గ్రామాలకు బస్సు నడుపుతోంది.

ఇక రేగోడు, అల్లాదుర్గం మండలాల మధ్య రు.26 లక్షల వ్యయంతో ఈ మండలం మీదుగా నారాయణఖేడ్, జోగిపేట మండలాలకు బస్సులు నడుపుతామని ఆర్.టి సి అధికారులు తెలిపారు.

పుల్కల్, మునిపల్లి మండలంలోని కొన్ని గ్రామాలకు ప్రస్తుతం బస్సులు నడపడంలేదని త్వరలో ఆ గ్రామాలకు కూడా నడుపుతామని సంగారెడ్డి డిపో మేనేజర్ చెప్పారు. చిన్న చిల్మెడ, క్యాసారం, పోచారం, గొంగ్లూర్, ఖదిరాబాదు, మన్సాన్‌పల్లి, రాళ్ళపాడ్, ఆర్. ఇటిక్యాల కొండాపూర్, జగిత్యాల తదితర గ్రామాలకు కూడా బస్సులు నడుపుతామని ఆర్టీసి అధికారులు చెప్పారు.

'ప్రజాశక్తి' విలేకరి

అల్లాదుర్గం.

అంచలంచెలుగా ఎదుగుతున్న సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ

తమ సంస్థలో కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి లభించటమే తమ ధ్యేయమని సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ ఎం.డి. డాక్టరు కె.వి.సురేష్ అన్నారు. 1985లో గుంటూరులో స్థాపించబడిన తమ సంస్థ అంచెలంచెలుగా దినదిన ప్రవర్ధమానమై నేడు 8 శాఖలతో వెలుగొందుతున్నదని తెలిపారు. విజయవాడ, ఖమ్మం, సంగారెడ్డి, కోదాడలోనే కాకుండా ఒరిస్సాలోని బెరహంపూర్, బీహార్‌లోని జంషేడ్‌పూర్‌లో కూడా తమ శాఖలు స్థాపించటంలో విజయం సాధించామని చెప్పారు. ప్రస్తుతం చిత్తూరులో మరొక శాఖ స్థాపించబోతున్నట్లు ఆయన తెలిపారు. తమ సంస్థలో విద్యార్థులకు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు, ఎక్స్‌రే టెక్నీషియన్ కోర్సు, ఇ.సి.జి(ఎలక్ట్రోకార్డియోగ్రఫీ) టెక్నీషయన్ కోర్సు, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్, ఆఫ్తీషియన్, ఫిజియోథెరఫీ కోర్సులలో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. కొత్తగా డిప్లొమో ఇన్‌ఫార్మశీ కోర్సు ప్రవేశపెట్టామని చెప్పారు.



డా॥ కె.వి.సురేష్
ఎం.డి.

ప్రతి సంవత్సరం తమ సంస్థనుండి దాదాపు 700 మంది విద్యార్థులు శిక్షణ పొంది బైటకు వెళ్తున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పిస్తున్నామని చెప్పారు.

తమ సంస్థ నుండి వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులు అత్యధికులు అదేఫీల్డులో స్వయం ఉపాధి పొందుతుండగా, మిగతావారు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. తమ సంస్థలో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు తామే వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని అన్ని ప్రముఖ వైద్యాశాలల్లో తమ విద్యార్థులు ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. శిక్షణలో ప్రతి బ్యాచ్‌లోను మొదటి, రెండు, మూడవ స్థానాలను పొందిన విద్యార్థులకు తమ సంస్థలోనే ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. తమ సంస్థలో శిక్షణ పొందిన కృష్ణా జిల్లాలో 35 మంది ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారని డాక్టరు సురేష్ తెలిపారు. శిక్షణ ఇవ్వటమే కేవలం కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని, పలుచోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో తమ సంస్థ పాలు పంచుకుంటున్నదని చెప్పారు. గత డిసెంబర్, జనవరి నెలల్లో నిర్వహించిన 'పల్స్‌పోలియో' కార్యక్రమంలో సైతం తమ విద్యార్థులు పాల్గొని తగు రీతిలోసాయపడ్డారని ఆయన వివరించారు.

పారా మెడికల్ కోర్సుల కౌన్సిల్ ఏర్పరచాలి

తమ విద్యా సంస్థల్లో మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాలైన మణిపూర్, నాగలాండ్, అస్సాం, త్రిపుర, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, నేపాల్, బర్మా, సూడాన్, ఆఫ్రికా దేశాల విద్యార్థులు కూడా శిక్షణ పొందుతున్నారని తెలిపారు. దేశంలోని వివిధ వైద్య కోర్సులు నియంత్రించటానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్, నర్సింగ్ కోర్సుల సంస్థల నియంత్రణకు నర్సింగ్‌కౌన్సిల్ ఉన్నాయని అంటూ, పారామెడికల్ కోర్సుల నియంత్రణకు ఎటువంటి కౌన్సిల్ లేకపోవటం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

వీటి నియంత్రణకు ఒక కౌన్సిల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సరైన బోధనా సామాగ్రి, సిబ్బందిలేని కొన్ని పారామెడికల్ సంస్థలు ఆకర్షణీయమైన అడ్వర్‌టైజ్‌మెంట్లు గుప్పించి పేద విద్యార్థులను మోసగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. కనుక ప్రభుత్వం వీలనైంత త్వరలో పారా మెడికల్ కోర్సుల నియంత్రణకు కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. పారామెడికల్ కోర్సులపై వేసిన జస్టిస్ రామచంద్ర రావు కమిటీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విచారం వ్యక్తం చేసారు.

రూపుదిద్దుకోని మల్లినాధసూరి స్మారకకేంద్రం

దేశవ్యాప్తంగా తెలంగాణా కీర్తిని చాటిన కొలాచల మల్లినాధసూరి జన్మస్థలం అయిన కొల్చారంలో ఆయన జ్ఞాపకార్థంగా సంస్కృత పాఠశాల, లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదనలు చేసి 16 సంవత్సరాలు దాటినా ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదు. 1981 నవంబర్ 1వ తేదీన అప్పటి సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి భాట్టం శ్రీరామమూర్తి సంస్కృత పాఠశాల లైబ్రరీల ఏర్పాటుకు చేసిన వాగ్దానం నేటికి నెరవేరలేదు. దీనికోసం అప్పటి జిల్లా కలెక్టర్ కుమారి గాయత్రి రామచంద్రన్ ఛైర్మన్‌గా ఏర్పాటైన మల్లినాధసూరి ట్రస్టు బోర్డు ఏనాడు సమావేశం కాలేదు. సంస్కృత పాఠశాల ఏర్పాటు కోసం కొల్చారంలో మల్లినాధసూరి రచించిన తాళపత్ర గ్రంథాలు ఆయన కుటుంబీకుల నుండి రు.18వేలకు కొనుగోలు చేసినారు. కాని ఎలాంటి కార్యక్రమాల్ను చేపట్టలేదు. మల్లినాధసూరి సంస్కృత పాఠశాల ఏర్పాటుకు కంచికామ కోట పీఠాధిపతి శంకరాచార్యులు రు.50 వేల విరాళం ఇచ్చారు. కొల్చారంలో జన్మించిన మల్లినాధసూరి మెదక్ జిల్లాకే గర్వకారణం. దేశవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన పంచ కావ్యాలకు తెలుగు వ్యాకరణ రాసి "వ్యాఖ్యాన చక్రవర్తి" బిరుదు పొందిన మల్లినాధసూరి ఓ సామాన్య బ్రహ్మణ కుటుంబంలో జన్మించాడు. ముందుగా పశువుల కాపరిగా పనిచేసే సాధవు సహాయంతో కవిత్వం రాయడం ప్రారంభించాడనే కథ ప్రాచుర్యంలో ఉంది. విజయనగర సామ్రాజ్యంలో అస్థాన పండితునిగా పనిచేసిననాడని, అలాగే నల్గొండ జిల్లాలోని రాచకొండ సర్వజ్ఞ భూపాలుడి ఆస్థానంలో పనిచేసినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ప్రముఖ వ్యాసకరణ పండితుడుగా పేరు గాంచిన ఎన్నో మహకావ్యాలను రచించి మహా మహోపాధ్యాయ బిరుదును పొందినాడు. పంచ కావ్యాలైన రఘువంశం, మేఘసందేశం, హర్షధనైషధం, మాఘకావ్యం, కుమార సంభవం అనే సంస్కృత గ్రంథాలకు తెలుగుఅనువాదంరాసి వ్యాఖ్యాన చక్రవర్తి బిరుదు అందు కున్నారు. ఎంతో చరిత్రకల మల్లినాధసూరి సాంస్కృతిక వ్యవహారాల శాఖ నిర్లక్ష్యం వహించడంతో మహనీయుని పేరు కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదమేర్పడింది. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ తీసుకుని మల్లినాధసూరి జన్మస్థలంఅయిన కొల్చారంలో ఆయన జ్ఞాపక చిహ్నంగా సంస్కృత పాఠశాల, లైబ్రరీల ఏర్పాటుకు పూనుకోవాలని కోరుతున్నారు.

"ప్రజాశక్తి" విలేకరి, కొల్చారం

మూగజీవుల రక్షణ నిలయం

పోచారం వన్యప్రాణి సంరక్షణ కేంద్రం

చెంగు.... చెంగుమని గంతులు వేస్తూ ఆకట్టుకునే జింకలను, దుప్పులను చూడాలనిఎవరికుండదు. లేత గోధుమ రంగులో వుండే జింకలు, దుప్పులు నానాటికి తగ్గిపోతుండడంతో ఈ అపురూప సంపదను రక్షించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక ప్రాంతాల్లో వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే మెదక్ మండలంలోని పోచారం అడవులలో 1983లో జింకల ప్రత్యుత్పత్తి రక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని 75 ఎకరాల్లో నెలకొల్పి అన్ని రకాల వన్యప్రాణుల తాలూకు ఆనవాళ్ళను సేకరించి భద్రపరిచారు. దట్టమైన అడవీ ప్రాంతమైన పోచారం అడవులు వన్య ప్రాణులకు పూర్తిగా రక్షణ ఇస్తున్నాయి. ఈ అటవీ ప్రాంతం కింద మెదక్, రామాయంపేట, నిజామాబాద్ జిల్లాలోని బిక్కనూర్,తాడ్వాయి, లింగంపేట మండలాలు వున్నాయి. 1978లో ప్రవేశపెట్టిన వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం అడవి జంతవువులు పక్షులను చంపడం నేరం. ఈ చట్టం ప్రకారం అంతరించిపోతున్న పులి, చిరుతపుల్లి, ఉడుములు, మొసళ్ళు, కృష్ణజింకలను షెడ్యూల్ (వన్) జంతువులుగా ప్రకటించి వీటిని కాపాడాలన్న లక్ష్యంతో వన్యప్రాణి అధ్యయన కేంద్రాన్ని నెలకొల్పారు. పోచారం అభయారణ్యాన్ని 'నింజాషికార్‌ఘర్' అని పిలుస్తారు. నిజాం రాజు ఇక్కడి అడవులను తన వేట విడిదిగా మలుచుకున్నాడన్న చరిత్ర వుంది. ఈ ప్రాంతం వన్యప్రాణులకు రక్షిత ప్రదేశమే కాకుండా ఏడాది పొడవునా నీరు, పచ్చిగడ్డి అందుబాటులో వుండడం కోసం పోచారం శాంక్చరి ఏరియాలో తొమ్మిది ఎకరాల్లో పోచారం ప్రాజెక్టును నెలకొల్పారు. నీరు, గడ్డి అందుబాటులో వుండడం వల్ల కృత్రిమ దాణా అవసరం లేకుండా జింకల ప్రత్యుత్పత్తి కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. 1986-87లో హైదరాబాద్‌లో వున్న నెహ్రూ జులాజికల్ పార్క్ నుంచి తెచ్చిన ఆరు జింకలను ఇక్కడ పోషిస్తున్నరు. అనంతరం వీటి సంఖ్య వందకు చేరింది. ఇక్కడ ఏడుకొండ గొర్రెలు, ఒక సాంబార్ (దుప్పిలోఒకరకం) నాలుగు మనుపోతులు (నీల్‌గాయ్‌లు) వున్నాయి. కుందేళ్ళు, నెమళ్ళు, ముళ్ళ పందులు, అడవి పందులు వందల సంఖ్యలోనే ఉంటాయి. వన్యప్రాణి అధ్యయన కేంద్రాన్ని ఆనుకొని 1990-91లో 15 హెక్టార్ల విస్తీర్ణంలో చిన్న డీర్ పార్కును నెలకొల్పారు. పార్క్‌లో ప్రస్తుతం ఐదు కృష్ణ జింకలు, మూడు కొండ గొర్రెలు, 12 దుప్పులు వున్నాయి. డీర్ పార్కును ఆనుకొని 75 ఎకరాల్లో మరో జింకల ప్రత్యుత్పత్తి కేంద్రాన్ని ఇటీవల ఏర్పాటు చేశారు. ఈ పార్కు ఏర్పాటుకు రు.3.5 లక్షలు ఖర్చయ్యాయి. వన్యప్రాణి సంరక్షణ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ అమర్చారు. సిబ్బంది రక్షణ చర్యల వల్ల పోచారం, పోచంరాల్, గాజిరెడ్డిపల్లి, బూర్గుపల్లి, సర్ధన్, చాగడభూపతిపూర్, జక్కనపేట, శాలిపేట గ్రామాల వరకు అడవులు నరికివేతకు గురికాకుండా వున్నాయి. పోచారం అభయారణ్యంలో క్రూర మృగాల సంచారం అధికమైంది. అంతరించిపోతున్న జంతువులను వృద్ధి చేసుకునే లక్ష్యంతో ఒకటి, రెండుగా వదిలిన చిరుతపులుల సంఖ్య నేడు పదకొండుకు చేరింది. 40 ఎలుగుబంట్లు, వందల సంఖ్యలో దుప్పలు కొండగొర్రెలు, తోడేళ్ళు, నక్కలు పెద్దసంఖ్యలో కుందేళ్ళు, అడవి పందులు, నెమళ్ళు వున్నాయి.



కుష్టు చికిత్సా కేంద్రం

ఈ జిల్లాలో కుష్ఠురోగం ఎక్కువ. జహీరాబాద్ వద్ద 1936లో కుష్ఠురోగ పరిశోధన, నివారణా కేంద్రాన్ని ఏర్పరచారు. తరువాత దీనిని 120 పడకలు గల ఆసుపత్రిగా మార్చారు. కుష్ఠురోగుల సౌకర్యార్థం ఇక్కడ కొన్ని పశువులను కూడా పెంచుతున్నారు. ఈ హాస్పిటల్‌కి సంబంధించి జహీరాబాద్, చిదెరపల్లిలలో నాలుగు అవుట్ పేషెంట్ క్లినిక్‌లు వున్నాయి. సిద్ధిపేటలో కుష్ఠు సబ్సిడీ సెంటర్‌ను 1959లో ఏర్పరచి ఇక్కడ ఒక డాక్టరును నియమించారు. ఈ సెంటర్‌కు అనుబంధంగా సిద్ధిపేట, దూదాడ, పుల్లూరు, గజ్వేల్‌లలో నాలుగు సబ్-యూనిట్లు ఏర్పరచారు. పుల్‌కల్, శివంపేట, ఆత్మకూరు, మీర్జాపూర్‌లలో ఈ కుష్ఠురోగాన్ని అరికట్టడానికి ఉపకరించే సర్వేలు, చికిత్సలు చేయడానికి కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేశారు.

1951-91 సంవత్సరాల మధ్య అక్షరాస్యత శాతం వివరాలు.

సంవత్సరం	పురుషులు	స్త్రీలు	మొత్తం
1951	12.44	1.32	6.91
1961	29.31	4.74	12.04
1971	25.20	6.88	16.10
1981	31.86	10.86	21.38
1991	45.15	19.25	32.41

1991 లెక్కల ప్రకారం అత్యధిక అక్షరాస్యతా (28.81) శాతంతో మెదక్ తాలూకా ప్రథమ స్థానాన్ని ఆక్రమించగా, మిక్కిలి తక్కువ అక్షరాస్యతా (16.91) శాతంతో నారాయణఖేడ్ తాలూకా ఆఖరి స్థానంలో వుంది.

అభివృద్ధిపథంలో ఉన్ని సంఘం

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్దగా వున్న జోగిపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి దిశలో పయనిస్తున్నది. ఈ సంఘం దేశస్థాయిలో గుర్తింపు పొందింది. జోగిపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం ఒకప్పుడు దీనావస్థలో వున్నప్పటికీ స్థానిక నాయకులు, సహకార సంఘం సభ్యుల కృషి వల్ల ప్రస్తుతం లాభాలు ఆర్జిస్తోంది. జోగిపేట పట్టణంలో కాడిల బాలప్ప, బురిగోయిన లక్ష్మణ్‌ప్రసాద్‌లు కలిసి తోటి వృత్తిదారులను ఆదుకోవడానికి 1955 ఫిబ్రవరి 22న ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని స్థాపించారు. పది సంవత్సరాల తర్వాత ఈ సంఘం గుర్తింపు పొందింది. అప్పటి రాష్ట్ర మంత్రి విరూపాక్షప్ప సంఘంలోని ఉన్ని ఉత్పత్తులకు ప్రారంభోత్సవం చేశారు. 1955లో ఏర్పడిన ఈ సంఘంలో కేవలం 25మందే



సభ్యులుండగా నేడు 841 మంది సభ్యులున్నారు.

తొలిసారిగా స్వంత మగ్గాలతో ప్రారంభించిన సంఘం ఈ రంగంలోని పెద్ద కృషి సలిపి ప్రభుత్వ సహకారంతో ఉన్నిని శుభ్రపరుచుటకు ఒక కార్డింగ్ మిషన్ నెలకొల్పింది. ఈ మిషన్ వల్ల మగ్గాలపై పని త్వరగా పూర్తికావడానికి అవకాశం ఏర్పడింది. తరువాత రాను రాను స్థానికుల సహకారంతో గుంతమగ్గాల స్థానంలో పెడస్టల్ మగ్గాలు స్థాపించి వివిధరకాలైన రంగురంగుల డిజైనులతో కూడిన ఉన్ని బ్లాంకెట్లు, మఫ్లర్లు, పోలీసు బ్లాంకెట్లు, మిలిటరీ బ్లాంకెట్లు, హాస్పిటల్ బ్లాంకెట్లు వంటి ఉత్పత్తులను ప్రారంభించారు. ఉన్నితో తయారుచేసిన ఈ బ్లాంకెట్లకు ఫినిషింగ్ ఇస్తే మరింత వన్నె వస్తుందని భావించి ఉన్ని

50 సం॥ స్వాతంత్ర్య స్వర్ణోత్సవము సందర్భముగా

అక్కాన్‌పల్లి గ్రామ పంచాయతి

శుభాకాంక్షలు

మండలం అందోల్

పాలక వర్గ సభ్యులు

శేరి రాంరెడ్డి
సర్పంచ్
(అక్కాన్ పల్లి)

"తమ గ్రామం రెండు సంవత్సరాల పాలనలో దిన దినాభివృద్ధి చెందుతుందని ఈ అవకాశం నాకే దక్కిందని శ్రీ శేరి రాంరెడ్డి తెలిపారు."

సహకార సంఘం పాలకవర్గం అప్పుడు అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు, ఆర్థికశాఖా మంత్రి శ్రీ మల్యాల రాజయ్యను ఫినిషింగ్ ప్లాంటు కోసం ఆర్థిక సాయం కోరింది. 1986 సంవత్సరంలో శ్రీ రాజయ్య కృషి వల్ల రాష్ట్ర ప్రభుత్వం జోగిపేట ఉన్ని ఫినిషింగ్ ప్లాంటుకు రు.12లక్షల మంజూరు చేసింది.

దక్షిణ భారతదేశంలోనే ఈ ఫినిషింగ్ ప్లాంటు కేవలం జోగిపేటలోనే వుండటం గర్వించదగ్గ విషయం. ఈ ప్లాంటు నిర్మాణానికి 1987 నవంబర్ 29న అప్పటి పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రీ కరణం రాంచంద్రారావు శంకుస్థాపన చేశారు. పూర్తయిన ప్లాంటుకు 1991 డిసెంబర్ 29న సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యుడు శ్రీ బండారు దత్తాత్రేయ ప్రారంభోత్సవం చేశారు. జోగిపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘంలోని 841మంది సభ్యులకుగాను 246మంది సభ్యులు సంఘంలో పని చేసేవారు. ఫినిషింగ్ ప్లాంటు ఏర్పాటు వల్ల మరో ఇరవైమంది కార్మికులకు ఉపాధి దొరికినట్లయింది. ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం పరిధిలో కౌడిపల్లి, అందోలు, రేగోడ్, పుల్కల్, కొల్చారం, మండలాలకు చెందిన 58 గ్రామాలున్నాయి. ఉత్పత్తులకు అవసరమైన ముడిసరుకులను ఈ గ్రామాల్లోగల సొసైటీ సభ్యుల ద్వారా సేకరిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆప్కో ద్వారా సరఫరా అవుతున్న ముడిసరుకును బ్లాంకెట్లుగా తయారు చేస్తున్నారు. జోగిపేట సహకార సంఘంలో ఫినిషింగ్ ప్లాంటు ఉండడం వల్ల రాష్ట్రంలోని మిగిలిన ఉన్ని సంఘాలలో చేసిన బ్లాంకెట్లను ఆప్కో సేకరించి జోగిపేటకు పంపించి ప్లాంటులో ఫినిషింగ్ చేసుకొంటుంది.

ప్రస్తుతం ఆప్కో నుంచి సరఫరా అవుతున్న ఉన్ని ద్వారా సొసైటీసభ్యులు ఒక్కొక్కరు నాలుగు బ్లాంకెట్లను తయారు చేస్తారు. అలా 25మందిసభ్యులు రోజుకు దాదాపు వంద బ్లాంకెట్లను చేస్తున్నారు. వర్షాకాలంలోనూ ఫినిషింగ్ ప్లాంటులో ఉత్పత్తులు జరిగేందుకు వీలుగా 1989లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆర్థిక సహాయంతో లక్షా యాభైవేల రూపాయలు వెచ్చించి ఒక షెడ్ నిర్మించారు. ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం తన పరిధిలోని గ్రామాలకు ఉన్ని సరఫరా చేస్తుంది. ఈ ఉన్ని సహకార సంఘానికి చేనేత జౌళిశాఖ నుండి నిధులు వస్తాయి. ఆప్కో సంస్థ నుండి సరిపోను సరుకురావడం లేదు. ప్రభుత్వం ఉన్ని ఫినిషింగ్ ప్లాంటుకు సరిపోను సరుకులు సరఫరాచేస్తే రోజుకు 500 పీస్‌లు ఫినిషింగ్ అవుతాయి. ఈ సంవత్సరం ఉన్ని ఫినిషింగ్ ప్లాంటులో 20,334 బ్లాంకెట్లు ప్రాసెసింగ్ చేసి పంపారు. గ్రామాలలో ఉన్నసభ్యులు ఉన్నినుంచి దారంతీసి ఉపాధి పొందుతున్నారు. అధునాత పద్ధతులు నేడు మార్కెట్‌లోకి వచ్చిన దృష్ట్యా ఉన్ని బ్లాంకెట్లలో డిజైన్ చేసేందుకు కొన్ని మార్పులు చేశారు. ఈ కొత్త పద్ధతుల ద్వారా ఉన్ని దారం తీయడానికి గత సంవత్సరం 15మంది స్త్రీలకు శిక్షణ ఇచ్చారు. ఉలెన్, మెడ్గారీ చర్కాలపై శిక్షణ పొందిన స్త్రీలు ప్రస్తుతం ఖాళీగా వున్నారు. ప్రభుత్వమే వీరికి చర్కాలు కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం కల్పిస్తే వారికి ఉపాధి జరగడమే కాకుండా కొత్తకొత్త మోడల్స్‌ను తేగలరు.

ప్రజాశక్తి విలేకరి, జోగిపేట.

శ్రీ నాచగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం

గ్రా॥ నాచారం, వర్గల్ మండలం - 502 334 మెదక్ జిల్లా



నరసింహ స్వామి దేవస్థానం ముఖద్వారం

"ప్రజాశక్తి" 'మెతుకు సీమ'

ప్రత్యేక సంచికకు

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ

నూతన పాలకవర్గము

హార్థిక శుభాకాంక్షలు

దేవస్థానం ధర్మకర్తలు

1. మన్యం రామలింగం - ధర్మకర్త
2. కొక్కొండ యాదిరెడ్డి - ధర్మకర్త
3. జె. రాజిరెడ్డి - ధర్మకర్త
4. యం. వెంకటాచారి - ధర్మకర్త
5. కె. బుచ్చిరెడ్డి - ధర్మకర్త
6. రాపర్తి ఈశ్వరమ్మ - ధర్మకర్త
7. జి. ఆంజనేయశర్మ - ధర్మకర్త

శ్రీ నారా చంద్రబాబునాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి



శ్రీ డా॥ విజయరామారావు
ఎమ్.ఎల్.ఎ, గజ్వేల్

శ్రీ కొత్తపేట నర్సింహారెడ్డి
ఛైర్మెన్

టి.రాంరెడ్డి
వ్యవసాయ మార్కెట్‌కమిటి
ఛైర్మెన్ - గజ్వేల్

శ్రీ పురుషోత్తం
కార్యనిర్వహణకార్యదర్శి
నాచారం దేవస్థానం

జోగిపేటలో వెలుగులు నింపిన 'స్కోర్'

మెదక్‌జిల్లా జోగిపేటలో 17 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన "సంజయ్ గ్రామీణ విద్యుదీకరణ సహకార సంఘం' వినియోగదారులకు సేవలందిస్తూ గ్రామాల్లో వెలుగు నందిస్తోంది. 1981వ సంవత్సరంలో జోగిపేటలో సంజయ్‌గాంధీ పేరుమీద ఈ సహకార సంఘాన్ని స్థాపించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని గ్రామీణ విద్యుత్ సంస్థ ద్వారా విద్యుత్ బోర్డు కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో దీనిని ప్రారంభించారు. జోగిపేట స్కోర్ పరిధిలో జోగిపేట, అల్లాదుర్గం, పుల్కల్, అందోలు, టెక్మాల్, పెద్దశంకరంపేట, పాపన్నపేట, రేగోడ్, మండలల్లోని 173 గ్రామాల్లోని 29వేల మంది ఈ సంస్థలో సభ్యులుగా వున్నారు. ఈసంస్థకు న్యూఢిల్లీలోని రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ (ఆర్.ఇ.సి.) నుండి నిధులు మంజూరు అవుతాయి. జోగిపేట స్కోర్‌కు కావలసిన రుణాలను ఆర్.ఇ.సి.తోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి, ప్రజావాటా రూపంలో సర్వీసు కనెక్షన్‌ల డిపాజిట్ల ద్వారా సమకూర్చుకుంటుంది. చట్టప్రకారం పాలకవర్గం సమావేశంలో తీర్మానించిన అనంతరం నిధులను ఖర్చు చేయవలసి వుంటుంది. గత పన్నెండు సంవత్సరాలుగా పాలకవర్గం తీర్మానం మేరకే అభివృద్ధి పనులను చేపడుతున్నారు. వినియోగదారుల కొరకు పాలకవర్గం ఎనిమిది మండలాల నుండి ఏడుగురు డైరెక్టర్లను ఎన్నుకుంటుండగా జోగిపేట పట్టణాన్ని ప్రత్యేకంగా విభజించి ఒక డైరెక్టర్‌ను కేటాయించారు. ఈ ఎనిమిది మంది డైరెక్టర్లకు తోడు ఎ.పి.ఎస్.ఇ.బి. డిప్యూటీ ఇంజనీర్, జిల్లా సహకార శాఖాధికారి, మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.ఇ.సి. తరపున ఒక అధికారి కూడా ఇందులో సభ్యులుగా ఉన్నారు. మొత్తం 12మంది సభ్యులతో స్కోరు పాలకవర్గం పనిచేస్తోంది.

స్కోరు డైరెక్టర్లందరూ యాజమాన్య బాధ్యతలు నిర్వహించే పద్ధతి 1990 ఆగస్టు నుంచి అమలులోకి వచ్చింది. అంతకుముందు కేవలం ఛైర్మన్ ఒక్కరే పరిపాలన సాగించేవారు. 1990 నుండి 1993వరకు సహకార చట్టం ప్రకారం మూడు సంవత్సరాల వరకు పాలకవర్గం పనిచేసింది. జోగిపేట స్కోర్ పరిధిలోని గ్రామాలలోని హరిజనుల కోసం ప్రభుత్వ నియమనిబంధనల కనుగుణంగా విద్యుత్ సౌకర్యాలు కల్పించారు. 250బావులకు కొత్తకనెక్షన్‌ల కొరకు ప్రతిపాదనలు చేశారు. అక్రమ కనెక్షన్‌లను క్రమబద్ధం చేశారు. ఇవి అందోలు మండలంలో 100, పుల్‌కల్‌లో 180, పెద్ద శంకరంపేటలో 40, అల్లాదుర్గంలో 70, రేగోడ్‌లో 60, పాపన్నపేటలో 170, టెక్మాల్‌లో 90వరకు వున్నాయి. 1981లో ప్రారంభమైన స్కోర్‌కు మొదట్లో 7500 విద్యుత్ కనెక్షన్‌లు వుండగా, ప్రస్తుత స్కోర్ పరిధిలో 35వేల వరకు విద్యుత్ కనెక్షన్‌లు వున్నాయి. స్కోర్ పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుదీకరణ జరిగింది. కానీ టెక్మాల్ మండలంలోని సాలోజీపల్లిలో మాత్రం విద్యుత్ సరఫరా కాలేదు.

ప్రజాశక్తి విలేకరి, జోగిపేట.

డి.ఆర్.డి.ఎ. ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు

1978-79 సంవత్సరంలో ఏర్పాటు చేసిన మెదక్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ దారిద్ర్య నిర్మూలనకు అనేక పథకాలు అమలు చేస్తున్నదని డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ రామానుజం చెప్పారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచిక మెతుకుసీమకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ట్రైజం, డ్వాక్రా, వృత్తి కళాకారుల సహాయం, వాటర్‌షెడ్, ఉపాధి హామి, బాల కార్మిక ప్రాజెక్టు, జాతీయ సాంఘీక సహాయ పథకాల ద్వారా గ్రామీణుల అభివృద్ధికి పాటువడుతున్నామన్నారు.

రామానుజం
డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్

ఐ.ఆర్.డి.పి. పథకం కింద 1997 సెప్టెంబర్ వరకు 44 మండలాల్లో 1154 మంది లబ్ధిదారులకు రు.174.67 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రపంచ బ్యాంకు సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని 60 శాతం లబ్ధిదారులకు రుణాలు అందించామని చెప్పారు.

వచ్చే మార్చి నుంచి రుణాల రికవరీ కార్యక్రమం చేపట్టనున్నామని, ట్రైజం పథకం ద్వారా గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణను 1979 ఆగస్టు 15న ప్రారంభించామని చెప్పారు.

1996-97లో జిల్లాలోని ఐదు బ్లాకుల్లో వాటర్‌షెడ్ పథకం అమలవుతోంద, ఒక్కొక్క వాటర్‌షెడ్‌కు రు.20 లక్షలు ఖర్చు చేస్తూ 103 వాటర్ షెడ్ పథకాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ డ్వాక్రా గ్రూపు మహిళలకు 4000 గ్రూపులను ఏర్పాటు చేసి వారితో పొదుపు చేయిస్తున్నామని, ఈ ఏడాది 130 గ్రూపులకు రుణాలు ఇచ్చామని అన్నారు.

జాతీయ సాంఘీక సహాయ పథకాన్ని 1995 ఆగస్టు 8న ప్రారంభించామని ఈ పథకం కింద వృద్ధాప్య పింఛన్లు, కుటుంబంలో సంపాదించే వ్యక్తులు చనిపోయినప్పుడు ఆర్థిక సహాయం అందిస్తున్నామని శ్రీ రామానుజం చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తక్కువగా ఉండే రోజుల్లో తగు ఉపాధి కల్పించడం తమ ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఏడాదిలో 100 రోజులు పని కల్పిస్తున్నామని, జిల్లాలో ఐ.ఆర్.డి.పి. కింద 1997లో 1879 యూనిట్లకు రు.375.10 లక్షలు

పారిశ్రామిక ప్రాంతాల్లో పలుమార్పులు

మెదక్ జిల్లాలో ప్రకృతి వనరులు, మానవ వనరులు పుష్కలంగా ఉన్నందున పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయి. రెండు దశాబ్దాలలో సుమారు రు.4 కోట్ల పెట్టుబడులతో పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. లక్షకు పైగా నిరుద్యోగులకు ఉపాధి లభించింది. వేల కుటుంబాలు లాభపడ్డాయి. జిల్లాలోని ప్రధాన పట్టణాలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు సమీపంలో ఉండడం వల్ల పారిశ్రామిక అభివృద్ధికి అధిక అవకాశాలేర్పడ్డాయి. జిల్లాలో జరిగిన పారిశ్రామీకరణలో భాగంగా రు.3169.29 కోట్ల అంచనాతో 305 భారీ పరిశ్రమలు ప్రారంభమయ్యాయి. ఈ పరిశ్రమల వల్ల 52,214 మందికి ఉపాధి లభించింది. రు.317 కోట్ల వ్యయంతో 49.377 మందికి ఉపాధి కల్పించే చిన్నతరహా పరిశ్రమలు సైతం జిల్లాకు తరలివచ్చాయి. దీంతో పటాన్‌చెరు, రామచంద్రాపురం, బి.హెచ్.ఇ.ఎల్., బొల్లారం, ఖాజీపల్లి, కానుకుంట, గుమ్మడిదల, కాళ్ళకల్, బొంతపల్లిల్లో పారిశ్రామిక వాడలు ఉన్నాయి. జిల్లాలో కెమికల్స్, ఇనుము, డ్రాక్స్, ప్లాస్టిక్, ఆయిల్, పంచదార, బ్రూవరీస్, పింగాణి పాత్రల తయారీ, పేపర్‌మిల్లులు, గ్రైనేట్స్, పెయింట్స్, ప్లైవుడ్, స్పిన్నింగ్ మిల్లులు, ఎలక్ట్రానిక్ వస్తువులు తయారీ, చాక్లెట్ల తయారీ, ఫెస్టిసైడ్స్ తయారీ పరిశ్రమలు ఉన్నాయి. బి.హెచ్.ఇ.ఎల్., ఆల్విన్, బి.డి.ఎల్., ఓ.డి.ఎఫ్., నిజాం షుగర్స్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు ప్రైవేట్ పరిశ్రమలు అనేకం ఉన్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన పారిశ్రామిక అభివృద్ధితో కొన్ని గ్రామాల స్వరూపాలే మారిపోయాయి.. చాలా మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమలను స్థాపించడానికి ముందుకు వస్తున్నారు. 1984కు ముందు జిల్లాలోని ఆయా పారిశ్రామిక వాడల ప్రాంతాలను చూసిన వారు ప్రస్తుతం ఈ ప్రాంతాలను చూస్తే పోల్చుకోలేరు. బొల్లారం గ్రామంలో గతంలో 70 ఇళ్ళు 500 మంది జనాభా వుండగా, ప్రస్తుతం సుమారు 30 వేల జనాభా 200 పరిశ్రమలు బొల్లారం పారిశ్రామికవాడలో ఉన్నాయి. పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్న దృష్ట్యా స్థానికులతోపాటు, ఒరిస్సా, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కాశ్మీర్, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారికి కూడా జిల్లా ఉపాధి కేంద్రంగా మారింది. పరిశ్రమల ప్రభావంతో భూముల విలువలు అనూహ్యంగా పెరిగిపోయాయి. గతంలో రు.10 నుంచి రు.20 వేలకు ఎకరం చొప్పున విక్రయించిన భూమి ప్రస్తుతం రు.8 లక్షలకు పలుకుతోంది. పరిశ్రమలు అభివృద్ధి కావడంతో చిన్నాచితక వ్యాపారాలు పెరిగిపోయాయి. హైదరాబాద్ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో వున్న కాళ్ళకల్ గ్రామానికి 30 పరిశ్రమలు రావడంతో సీడ్స్ కంపెనీలు వెలిశాయి, వాటిల్లో దాదాపు 20 వేల మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. బొంతపల్లిలోగల సుమారు వంద పరిశ్రమలలో 3500 మంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారు. 1986 వరకు పచ్చని చెట్లు, కొండలతో కనిపించిన ఖాజీపల్లిలో 1987లో పరిశ్రమలు స్థాపించడం ప్రారంభమైంది.

జిల్లాలో వున్న అనేక రసాయనిక పరిశ్రమలు, మందుల తయారీ పరిశ్రమలు, పెయింట్స్ కంపెనీలు, స్పిన్నింగ్ మిల్లులు, సీడ్స్, కంపెనీలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయి. జిల్లాలోని ప్రభుత్వరంగ సంస్థ అయిన బి.హెచ్.ఇ.ఎల్.కు అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. పారిశ్రామిక అభివృద్ధి జిల్లాలో కొంత ప్రాంతానికే పరిమితమై ఉంది. ఇది విస్తరించాలి. పారిశ్రామిక అభివృద్ధితోపాటు అవాంఛనీయ వాతావరణ కాలుష్యం ఏర్పడుతోంది. కాలుష్య నివారణకు గట్టి చర్యలు అవసరం.

దినదినాభివృద్ధి చెందుతున్న వ్యవసాయ మార్కెట్

1964లో ఏర్పడిన మెదక్ వ్యవసాయ మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతోంది. ఈ మార్కెట్ పరిధిలో మెదక్, వెల్దుర్తి, పాపన్నపేట, కొల్చారం మండలాలున్నాయి. మాచారం, పోతంశెట్టిపల్లి, పిల్లికోటాల్ చెక్‌పోస్టులు వున్నాయి. మెదక్ మార్కెట్ గతంలో రామాయంపేట తాలూకాలో ఉండేది. 1985లో రామాయం పేట నుండి విడిపోయి స్వతంత్రంగా ఏర్పడింది. వ్యవసాయ పంటలపైనే కమిటీ ఆధారపడింది. 30 రైస్‌మిల్లులు, 20ఎకరాల 8గుంటల పరిధిలో కమిటీ ఉంది. ఈ మార్కెట్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం పశువుల సంత జరుగుతుంది. కమిటీలో ప్రత్యేకశ్రేణి కార్యదర్శి, ముగ్గురు సూపర్‌వైజర్లు, ఒక టైపిస్టు, ఐదుగురు జూనియర్ సూపర్‌వైజర్లు, ఇద్దరు అటెండర్లు, ఇద్దరు వాచ్‌మెన్‌లు, ఒక హమాలీ, ఇద్దరు స్వీపర్లు పనిచేస్తున్నారు. మార్కెట్‌కమిటీకి 1995-96లో రు. 31లక్షల ఆదాయం వచ్చింది. దీనిలో ఫుడ్ కార్పొరేషన్ వారు రు. 20లక్షలు చెల్లించారు. 1996-97లో రు. 36లక్షల ఆదాయం వచ్చే అవకాశాలున్నాయి.

1997వరకు వచ్చిన ఆదాయం

రైస్‌మిల్లుల ద్వారా	రూ.2,82,300-00
చెక్‌పోస్టుల ,,	రూ.3,64,287-00
ఫుడ్ కార్పొరేషన్ ,,	రూ.23,11,016-00
పశువులసంత	రూ.46,375-00

ప్రస్తుతం కమిటీలో 8మంది సభ్యులు, ఇద్దరు వ్యాపార ప్రతినిధులు, పోచయ్య (మెదక్) అధ్యక్షులుగా, వెంకటరెడ్డి గారి విఠల్‌రెడ్డి ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు.

ప్రజాశక్తి' విలేకరి, మెదక్.

ఒకే ఆవరణలో మందిర్ - మసీదు

ఆలనాపాలనా లేక పురాతన కట్టడాలు కాలగర్భంలో కలుస్తున్నాయి. పూర్వీకుల జీవితాన్ని చరిత్రగా మలిచి పాఠ్యాంశాలుగానూ, అలనాటి కట్టడాలనూ నిర్మాణాలను పరిరక్షించి పర్యాటక స్థలాలుగా మార్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నా కొన్ని కట్టడాలు మాత్రం ఈ ప్రక్రియకు నోచుకోవడం లేదు. ఇందుకు చిన్నకోడూరులో గోల్కొండ నవాబుకాలంలో నిర్మించిన మసీదు, కోనేరు చక్కని ఉదాహరణ. వీటి గురించి పట్టించుకునే నాథుడులేకపోవటంతో అవి రానురాను శిథిలమవుతున్నాయి. చిన్నకోడూరుకు 3కిలోమీటర్ల దూరంలో గల మధిర గ్రామమైన సలేంద్రిలో గోల్కొండ నవాబుకాలంలో నిర్మించిన మసీదు, కోనేరును ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఇక్కడి మసీదును గోల్కొండ నవాబు ఎన్నోమార్లు సందర్శించి నమాజుచేశారనీ, ఎలగందుల ఖిల్లాకు పన్నుల వసూలు నిమిత్తం గోల్కొండ నవాబు వెళ్ళేటప్పుడూ, వచ్చేటప్పుడూ ఇక్కడే విశ్రాంతి తీసుకునేవాడనీ స్థానికులు చెబుతుంటారు. ఈ మసీదుకు వందగజాల దూరంలో ఓ కోనేరు కూడా నిర్మించారు. దీనికి మూడువైపులా మెట్లు వున్నాయి. బాటసారులు బసచేసేందుకు మూడుగదులు కూడా నిర్మించారు. ప్రస్తుతం ఈ గదులు శిథిలమయ్యాయి. కోనేరుకు ఒకవైపు నీరు ప్రవహించటానికి కాలువ కూడా వుంది.

ఒకదానిప్రక్కన మరొకటిగా శివాలయం-మసీదు

బాటసారులకు చలివేంద్రంగా నిర్మించిన ఈ ప్రాంతం కాలక్రమేణా సలేంద్రిగా మారింది. ఇక్కడి కోనేరులో నీరు ఎల్లవేళలా పుష్కలంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం ప్రజలు ఈ కోనేరు వద్దకు వనభోజనాలకు వస్తూంటారు. విశ్వబ్రాహ్మణులు తమ పనిముట్లకు పూజాదికార్యక్రమాలు నిర్వహించి తీసుకువెళతారు. కోనేరు నీటిని మూడు ఆయిల్ ఇంజన్లు ఉపయోగించి తోడినా ఖాళీకాలేదని స్థానికులు చెబుతుంటారు. గోల్కొండ నవాబు కొలువులో అక్కన్న మంత్రిగా, మాదన్న సైన్యాధ్యక్షునిగా ఉన్న సమయంలో వారు ఈ మసీదును, కోనేరునూ నిర్మించారని అంటారు. కోనేరు నిర్మించిన కొన్నిరోజులకు ఇక్కడ శివలింగాలూ, లక్ష్మీ విగ్రహాలు ప్రతిష్ఠించారని చెబుతున్నారు. ఆకాలంలో ఈ కట్టడాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా ప్రసిద్ధి చెందాయని తెలుస్తోంది. అక్కన్న, మాదన్న పన్నుల వసూళ్ళ నిమిత్తం ఎలగందుల ఖిల్లాకు వచ్చేవారని అంటారు. అప్పుడు మెతుకుసీమలోని చాలా భాగం ప్రజలు భూమిశిస్తును ఈ ఖిల్లాకే చెల్లించేవారని చెబుతారు. ప్రస్తుతం కోనేరుకూ మసీదుకూ ఆదరణలేక పాడుపడిపోతున్నాయి. పుష్కలమైన నీటితో ఉండాల్సిన కోనేరు నేడు పూడికతో నిండివుంది. పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. మసీదు బీటలువారింది.

కోనేరులో గల శివలింగాలకు స్థానిక ప్రజలు ప్రతి సంవత్సరం పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తూ జాతరలు జరుపుతారు. సుమారు నాలుగువందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ చారిత్రాత్మక కట్టడాలకు ప్రభుత్వం మరమ్మతులు చేపట్టి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ప్రజాశక్తి విలేకరి,
చిన్నకోడూరు.

బలహీనవర్గాలకు గూడునిస్తున్న గృహ నిర్మాణ సంస్థ

గృహ నిర్మాణ సంస్థ ప్రారంభమైన నాటి నుండి మెదక్ జిల్లాలో 91,915 గృహాలు మంజూరు కాగా 82,873 గృహాల నిర్మాణం పూర్తయిందని ఆ సంస్థ జిల్లా మేనేజర్ శ్రీ జి. నారాయణ తెలిపారు. 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచిక మెతుకుసీమకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాక్‌లాగ్ గృహాలను నిర్మిస్తున్నామని ఇప్పటి వరకు సాధారణ గృహ నిర్మాణ పథకం కింద 6,403 గృహాల నిర్మాణం పూర్తికాగా, అసెంబ్లీ నియోజకవర్గాల పథకంకింద 8,177, ఇందిరా అవాస్ యోజన పథకం కింద 10,716, చేనేత కార్మికుల గృహ నిర్మాణ పథకం కింద 370, బీడీ కార్మికుల గృహనిర్మాణ పథకం కింద 2120, మత్స్య కార్మికుల గృహ నిర్మాణ పథకం కింద 87 ఇళ్ళ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. 8005 గృహ నిర్మాణం పనులు జరుగుతున్నాయని, 1037 గృహాలను రద్దు చేశామని తెలిపారు. 1996-97లో రు.నాలుగు కోట్లతో గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టామని, గత ఏడాది చివరి మూడు నెలల కాలంలో రు.13 కోట్ల విలువగల పక్కా గృహాలను జిల్లాలోని బలహీన వర్గాల వారికి నిర్మించి ఇచ్చామని చెప్పారు. ఈ ఏడాది కేటాయించిన గృహాలు త్వరలో మంజూరవుతాయని అన్నారు. జిల్లాలో 1983 నుండి 82,873 పక్కా గృహాలు నిర్మించి ఇవ్వగా అవి పొందిన లబ్దిదారులు రు.38.48 కోట్లు సంస్థకు వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిలు సరిగా చెల్లించనందున సంస్థ ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర స్థాయి అధికారులు ఆందోళన చెందుతున్నారని, ఈ నేపథ్యంలో వారు ఈ ఏడాది జిల్లాకు కేటాయించే గృహాలు తగ్గించే ప్రమాదం ఉందని చెప్పారు. బలహీనవర్గాల గృహ నిర్మాణంలో మెదక్ జిల్లా గతంలో మొదటి స్థానంలో ఉండగా బకాయిలు వసూలు కాకపోవడంతో గృహాల కేటాయింపు తగ్గి నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. 1997-98లో ఐ.ఎ.వై. పథకం కింద రు.16,500 లక్షలలో 2267 ఇళ్ళు నిర్మించామని, మంజూరై ప్రారంభంకాని ఇళ్ళు 1107 ఉన్నాయని అన్నారు. 1995-96లో 6600 ఇళ్ళు నిర్మించగా 1996-97లో 15,700 ఇళ్ళు నిర్మించామని అన్నారు. జిల్లాలో సంస్థ బకాయిల వసూలుకు తమ బృందాలు పర్యటిస్తున్నా, వచ్చే మార్చినాటికి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క వర్క్ ఇన్‌స్పెక్టర్ లబ్దిదారుల నుండి రు.5 లక్షలు వసూలు చేయాలని ఆదేశించామని అన్నారు. పక్కా గృహాలు మంజూరైన లబ్దిదారులు ఇళ్ళను స్వయంగా నిర్మించుకోకపోవడంతో వాటి నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పజెబుతున్నామని దీంతో నాణ్యతలేక త్వరగా కూలిపోతున్నాయని అన్నారు. కొంత మంది గృహాలు మంజూరు చేయించుకొని నిర్మాణాలు పూర్తయ్యాక వాటిలో నివసించడం లేదని చెప్పారు. జిల్లా బలహీన వర్గాల గృహ నిర్మాణ సంస్థలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, సంస్థ ప్రారంభ సిబ్బందే ప్రస్తుతం కూడా ఉన్నందున పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థలో 78 మంది పక్కా ఇన్‌స్పెక్టర్లు, 14 మంది ఇ.ఎస్.లు, ముగ్గురు డి.ఇ.లు మొత్తం 116 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారని దీంతో తాము లక్ష్య సాధనలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని శ్రీ నారాయణ అన్నారు.

జి.నారాయణ
జిల్లా మేనేజర్

ప్రజాశక్తి విలేకరి, సంగారెడ్డి

విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్

మెదక్ జిల్లాలో విద్యుత్ సరఫరా డిమాండ్‌తోపాటు సరఫరా సౌకర్యాలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా ఎలక్ట్రిసిటీ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. ఐదేళ్లలో జిల్లాలో విద్యుత్ పరిస్థితి చాలా మెరుగుపడిందని చెప్పారు.

1992 మార్చిలో జిల్లా వ్యాప్తంగా 1,42,449 గృహాలకు విద్యుత్ సౌకర్యం వుండగా ప్రస్తుతం 1,78,534 కనెక్షన్లున్నాయని తెలిపారు. దుకాణాలకు 12,275 కనెక్షన్లుండగా ఇప్పుడు 15,192 కనెక్షన్లు ఉన్నాయని, చిన్నతరహా పరిశ్రమలకు 4,985 నుండి 6,253 కనెక్షన్లకు పెరిగిందని, 171 కుటీర పరిశ్రమలకు విద్యుత్ సౌకర్యం వుండగా 329కి ఆసంఖ్య పెరిగిందన్నారు. 87,799 వ్యవసాయబావుల నుండి 1,20,391కి పెరిగిందనీ, భారీ పరిశ్రమలకు 431 కనెక్షన్లుండగా ప్రస్తుతం 559 వున్నాయని, ఇతరకనెక్షన్లు 1,244 వుండగా 1,336కి పెరిగిందని ఆయనతెలిపారు. సబ్‌స్టేషన్ల సంఖ్య కూడా పెరిగిందన్నారు.

1995లో 33/11కె.వి. సబ్ స్టేషన్లు 44 వుండగా ప్రస్తుతం 87 వున్నాయన్నారు. 132 కె.వి. సబ్‌స్టేషన్లు 8 వుండగా ప్రస్తుతం 13 వున్నాయని 220 కె.వి.సబ్‌స్టేషన్ ఒకటి ఉందన్నారు. సిద్దిపేటలో కొత్తసబ్ స్టేషన్ పనులు పూర్తికానున్నాయని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. అనధికార వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్లు క్రమబద్ధీకరించి 10,885 అక్రమ కనెక్షన్లను గుర్తించామన్నారు.

వారి నుండి రు. రెండుకోట్ల 82లక్షల 25వేల 700లు వసూలు చేశామని చెప్పారు. 1997 జూన్‌లో 15,517 కనెక్షన్లు తనిఖీలు చేసి 3,062 అక్రమ వినియోగదారులను పట్టుకున్నామని, వారి నుండిరూ.10లక్షల 75వేల 845 వసూలు చేశామన్నారు. జులై, సెప్టెంబర్ నెలల్లో 36,434 కనెక్షన్‌లను తనిఖీ చేసి 1,636 దొంగ కనెక్షన్లను పట్టుకొని కేసులు నమోదు చేశామని, వారికి రూ.26లక్షల 38వేల 780 జరిమానాలను విధించినట్టు చెప్పారు. అక్రమ వినియోగదారుల సంఖ్య తగ్గితే విద్యుత్ సరఫరాలో అంతరాయం వుండదన్నారు. మెదక్‌జిల్లాలో విద్యుత్‌శాఖ అభివృద్ధికి రైతులు, ప్రజలు, పారిశ్రామిక వేత్తలు సకాలంలో బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు.

ఒకనాడు రాచవీడు నేడు మెదక్

నగర పంచాయితీగా ఉన్న మెదక్ పట్టణం ఒకనాడు రాచవీడుగా, గుల్షానాబాద్‌గా పేరు పొందింది. ఈ పట్టణం ప్రస్తుతం రెవెన్యూ డివిజన్ కేంద్రంగా కూడా ఉంది. 1952లో మెదక్ పట్టణం పురపాలక సంఘంగా ఏర్పడింది. ఈ పట్టణాన్ని 23 వార్డులుగా విభజించారు. జనాభా తక్కువగా ఉండటం వల్ల ప్రస్తుతం మెదక్ పట్టణం నగర పంచాయితీగా మారింది. ఈ పంచాయితీకి తొలి ఛైర్మన్ సోమలింగం గౌడ్ కాగా ప్రస్తుతం శ్రీ బట్టి జగపతి ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ పట్టణంలో చూడచక్కని కోట ఉంది. మెదక్ పట్టణానికి ఈ కోట గోడ రక్షణ కవచం ఉంది. ఈ పట్టణానికి ఉత్తరాన ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిపొందిన మెదక్ చర్చి ఉంది. ఒకవైపు పుష్పల వాగు, మరోవైపు హల్ది వాగు, పడమర దిశన మంజీరా నది ఉన్నాయి. వీటికి తోడు గోసముద్రం చెరువు, పిట్లం చెరువు, మల్లెం చెరువు, నాయినిచెరువు ండగా పట్టణం పక్కనుండి మహబూబ్‌నహార్ కాలువ ప్రవహిస్తుంది. కాగా మెదక్‌లో ఎలాంటి పరిశ్రమలు లేవు. బీడీలు చేసేవారు మినహాయిస్తే కుటీర పరిశ్రమలు కూడా కానరావు. ప్రజలు ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్నారు.

మెదక్ జనాభా సుమారు 55 వేలు దాటింది. పెంకుటిండ్లు, గుడిసెలు, టైల్స్, ఆర్.సి.సి. అన్ని కలిపి ఆరు వేల ఇళ్ల వరకు ఉంటాయి. పట్టణం నడి బొడ్డున గల చర్చి కాంపౌండ్ వాల్ సుమారు 500 ఎకరాలు ఉండటంతో ఇండ్ల కొరత, స్థల భావం తీవ్రంగానే ఉంది. పట్టణంలో నూటికి 70 శాతం ప్రజలు పేదరికంతో జీవిస్తున్నారు. పట్టణంలో బీడీ పరిశ్రమ ఇటీవల నిలదొక్కుకొని ఉంది. ఈ పరిశ్రమ సుమారు నాలుగు వేల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తోంది.నగర పంచాయితీ అంచనా ప్రకారం ఆదాయం 1997-98కి గాను రూ. 69.02 లక్షలు, ఆస్థి పన్ను ద్వారా రూ. 28 లక్షలు, వినోదపు పన్ను ద్వారా రూ. 6.50 లక్షలు, ఆస్థి మార్పిడిపై విధించే పన్ను ఇతర క్రయ విక్రయాల ద్వారా రూ. 42.59 లక్షలు లభిస్తుంది. మెదక్ పట్టణంలో కొలిగడ్డ, పిట్లం బెస్, గోల్కొండ వీధి, నవాబుపేట, ఫతే నగర్, గాంధీ నగర్, ఇందిరా కాలని, హౌజింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయి. పట్టణంలోని కొన్ని వీధుల్లో కనీస సౌకర్యాలు కూడాలేవు. పట్టణంలో ఒక ప్రైవేట్ డిగ్రీ కాలేజీ, రెండు ప్రైవేట్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. హైస్కూల్ ప్రాథమిక పాఠశాలలు40 వరకూ ఉంటాయి. పట్టణంలో సుమారు 45 కి.మీ. వరకు రొడ్లు ఉన్నాయి. వీటిలో 15 కి.మీ. తారురోడ్డు, 15 కి.మీ. సిమెంట్ రోడ్డు, 12కి.మీ. మట్టి రోడ్డు, 12 కి.మీ. పాడవున డబ్ల్యు.బి.ఎం. ఉన్నాయి. 57 ప్రభుత్వ కార్యాలయ భవనాలు, ఆరు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, 11 నర్సింగ్ హోంలు, ఆరు గోడౌన్లు, నాలుగు సినిమా థియేటర్లు, 20 కూడళ్ళు, నాలుగు లాడ్జీలు ఉన్నాయి.

గ్రామ పంచాయతీ - పోచారం

మం॥ పటాన్‌చెరు. జిల్లా : మెదక్

టి. రాజారాం సింగ్
పోచారం సర్పంచ్

ఉపసర్పంచ్ : బౌరయ్య, గణపతిగూడ
టి. భిక్షపతి (పోచారం)
శ్రీశైలం గౌడ్ (పోచారం)
కె. భిక్షపతి (పోచారం)
శ్రీమతి ఎన్.సత్తెమ్మ (పోచారం)
సి.హెచ్. యాదయ్య (పోచారం)
ఎం. రామస్వామి (గణపతిగూడ)
ఎల్. భుజంగరెడ్డి (బచ్చుగూడెం)
శ్రీమతి ఎం.శ్యామల (బచ్చుగూడెం)
జె. నర్సమ్మ (బచ్చుగూడెం)

చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు

★ నేషనల్ హైవే నుండి గణపతి గూడెం వరకు బి.టి. రోడ్ గురించి ఎం.ఎల్.ఎ., జెడ్.పి.టి.సి., ఎం.పి.పి. గారి హామీ పొందడం జరిగినది. ★ బచ్చుగూడెంకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగినది.
★ బచ్చుగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణము.
★ ఆర్.జె.వై. నిధుల నుండి పోచారం గ్రామంలో పాటశాల గదులు నిర్మించబడినవి.
★ ఎం.ఎల్.ఎ. గారి సహకారంతో చిట్కుల్-బచ్చుగూడెం గ్రామానికి లింక్ రోడ్డు నిర్మాణం.
★ జె.ఆర్.వై. నిధుల నుండి మురికి కాల్వల నిర్మాణం.
★ పోచారం నుండి బచ్చుగూడెం వరకు వీధి దీపాలు ఏర్పాటు
★ కత్వ కాల్వ నిర్మాణము గురించి, ఇరిగేషన్ శాఖ వారికి ప్రతిపాదించబడినది.
★ మంచినీటి పైపులైను నిర్మించడం జరిగినది.
★ జె.ఆర్.వై. నిధుల నుండి పోచారం గ్రామంలో పాఠశాల గదులు నిర్మించబడినది.
★ ఎం.ఎల్.ఏ.గారి సహకారంతో చిట్కూల్ బచ్చుగూడెం గ్రామానికి లింక్ రోడ్డు నిర్మాణం.

కారోబార్ : ఆర్. శంకరయ్య
మరియు సిబ్బంది.

అంతరించని అంధ విశ్వాసాలు: పెత్తందార్ల దురాగతాలు

మెదక్ జిల్లాలో సాంఘికదురాచారాలు, మూర్తీభవించిన మూఢ విశ్వాసాలు ఇంకా విలయతాండవం చేస్తున్నాయి. బాణామతి భయం, దానిపేరుతో అకృత్యాలు, జోగినీవ్యవస్థ కొనసాగుతున్నాయి. జిల్లాలో ఒక ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినా దురాచారాలు, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా వున్నాయి. జహీరాబాద్ మండల పరిధిలో వున్న జాడి మల్కాపూర్ గ్రామంలో ఏడాదికోసారి పశుమేధంజరుగుతుంది. ఈ దురాచారాన్ని కొనసాగించడం ఆగ్రామస్థులు గర్వంగాభావిస్తారు. ఏ మాత్రం సిగ్గు పడదు. 40-50 దున్నపోతులను మేళతాళాలు, డప్పులతో అక్కడి గుట్ట మీద వున్న దుర్గమ్మ గుడిముందు బలి ఇస్తారు. దుర్గమ్మ గుట్ట మొత్తం రక్తసికం అవుతుంది. ఈ దృశ్యాన్ని చూసి గ్రామస్థులు సంతోషిస్తారు.

జిల్లాలో బాణామతి పేరిట ఎన్నో హత్యలు జరిగాయి. గ్రామంలో ఎవరికైనా రోగం వస్తే, మరణిస్తే బాణామతి వల్లే సంఘటన జరిగిందని ప్రజలు నమ్ముతున్నారు. నిమ్మకాయలు, కుంకుమలు, తాయత్తులు దర్శనమిస్తే ఎవరో పడిరాని వాళ్ళు, బాణామతి చేయించారంటూ మోసగాళ్ళైన మంత్రగాళ్ళను ఆశ్రయిస్తున్నారు. ప్రజల్లో నాటుకు పోయిన ఈ బాణామతి పేరును చాలామంది పెద్ద మనుషులు స్వార్థానికి ఉపయోగించుకుంటున్నారు. గ్రామాల్లో ఏ ఇంట్లోనైనా తగాదాలు పెట్టాలన్నా, విభేదాలు సృష్టించాలన్నా, హత్యలు చేయించాలన్న బడా వ్యక్తులు బాణామతిని ఆసరా చేసుకుంటున్నారు. తమను ఆశ్రయిస్తున్న గ్రామీణుల అమాయకత్వాన్ని మంత్రగాళ్ళు, స్వాములు ఆసరా చేసుకొని పబ్బం గడుపుకుంటున్నారు. గ్రామ పెత్తందార్లు వీరికి సహకరిస్తున్నారు.

జోగినుల పేరిట జరుగుతున్న అన్యాయం ఘోరంగా వుంది. జిల్లాలో 305 మంది జోగినీలు వున్నారు. కొంతమంది పెద్ద మనుషులు నవాబుల కాలంలో తమ విలాసం కోసం సృష్టించిన జోగినీ వ్యవస్థ నేటికి కొనసాగుతోంది. జోగినీ అనబడే స్త్రీ పటేళ్ళు, పట్వారీలు, భూస్వాములు, సర్పంచ్‌లు, పెద్ద మనుషుల విలాస వస్తువుగా బతకాలి. శుభకార్యాలకు జోగినీలను తెచ్చి నృత్యాలు చేయిస్తారు. ఏడాదికోసారి ఈ జోగినీలను గ్రామం నడిబొడ్డున ముస్తాబు చేసి రంగం ఎక్కిస్తారు. ఈ సందర్భంగా సభ్య సమాజం తలదించుకునే చర్యలకు పెత్తందార్లు పాల్పడతారు. ఇటీవల జోగిపేట మండలంలోని సంగం గ్రామంలో ఒక జోగినిపై గ్రామ పెద్దలు బహిరంగంగా అత్యాచారం జరిపి పశువులు కంటే హీనంగా ప్రవర్తించారు. జోగినుల విముక్తికి ప్రభుత్వ ప్రయత్నిస్తున్నా పూర్తిగా జయప్రదం కావడం లేదు. కుల కట్టుబాటు పద్ధ జోగినులలో ఉండే భయం పెత్తందార్ల నిర్బంధంలో వీరు జోగిని వ్యవస్థ నుండి బయటపడలేకపోతున్నారు.

'ప్రజాశక్తి' విలేకరి, సంగారెడ్డి

నిర్లక్ష్యానికి సాక్ష్యం మెదక్ స్టేడియం

పాలకుల నిర్లక్ష్యానికి సాక్షిగా మెదక్ స్టేడియం నిలిచింది. తొమ్మిదేళ్ళనాడు నిర్మాణం చేపట్టినా పూర్తి కాలేదు. ఔత్సాహిక క్రీడాకారులను నిరాశపరుస్తున్నది. క్రీడలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రోజుకో ప్రకటనలు ఇస్తారే తప్ప అర్థంతరంగా నిలిచిపోయిన స్టేడియం నిర్మాణం గురించి పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహించాలనే తలంపుతో 1988లో స్థానిక ఎమ్మెల్యే పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీకరణం రాంచంద్రరావు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు చెప్పి మెదక్‌లో స్టేడియం మంజూరు చేయించారు.

ఆనాడు రు.70 లక్షల అంచనాలతో మెదక్ రామాయంపేట రోడ్డులో 20 ఎకరాల స్థలంలో స్టేడియం నిర్మాణానానికి శ్రీకారం చుట్టారు. 1989 అసెంబ్లీ ఎన్నికలలోపు ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ జగదీష్ చంద్ర మహంతికి ఈ బాధ్యతలు అప్పచెప్పారు. 1989 అసెంబ్లీ ఎన్నికలలోపు పూర్తి చేయాలని ఆదరాబాదరాగా స్టేడియం నిర్మాణంపై రు.55 లక్షల ఖర్చు చేయగానే ఎన్నికలొచ్చాయి. 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. మెదక్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌కు చెందిన శ్రీ పట్లోల నారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ తరుణంలోనే స్టేడియం నిర్మాణం పనుల్లో నాణ్యత లోపించిందని అసెంబ్లీలో గలాభా సృష్టించారు. ఇక అప్పటి నుండి అంటే 1990 నుండి ఇప్పటి వరకు ఎలాంటి పనికి స్టేడియం నోచుకోలేదు. నిర్మాణంపై ప్రత్యేక నిపుణులతో విచారణ కమిటీ వేశారు. ఇక దాని కథ ముగిసింది. అప్పట్లో ఇదే జిల్లాకు చెందిన డాక్టర్ గీతారెడ్డి క్రీడల శాఖను చేపట్టినా ఒరగబెట్టిందేమీ లేదు. తిరిగి 1994లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయింది. టి.డి.పి. అధికారంలోకి వచ్చింది. మెదక్ ఎమ్మెల్యేగా శ్రీ కరణం రాంచందర్‌రావు గెలిచి పంచాయతీరాజ్ శాఖ మంత్రి అయ్యారు.

తిరిగి స్టేడియంను సందర్శించి దాని నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కాని ఈ మూడేళ్ళుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతగా ఉంది.

ఇప్పుడు ఆ స్టేడియం ఎలా దర్శనమిస్తుందంటే ప్లాన్‌లు లేని కట్టడం, మెలికలు తిరిగిన స్లాబ్, వంకర పోయిన భీంలు, గ్యాలరీలో సిమెంటు లేకుండా పిచ్చి మొక్కలు మొలవడం, స్లాబ్ పై భాగంలో సిమెంటు కొట్టుకుపోయి, కంకర తేలిన దృశ్యాలతో శిథిలావస్థకు చేరినట్లు దర్శనమిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి అసంపూర్తిగా ఉన్న స్టేడియంను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి విలేకరి
మెదక్

కాగితాలకే పరిమితం - అక్కన్నపేట రైలుమార్గం

మెరిశ్రామికంగా కొంత ప్రాంతం అభివృద్ధి చెందిన 'మెతుకు సీమ' లో రైల్వేలైన్ల అభివృద్ధి ఒక కలగానే మిగిలిపోయింది. పటాన్‌చెరు నుండి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, మెదక్‌మీదుగా రామాయంపేట మండలం లోని అక్కన్నపేటవరకు రైలుమార్గంవేయాలన్న ప్రతిపాదన కాగి తాలకే పరిమితమయింది. జిల్లాఎం.పి.లు శ్రీఎం.బాగారెడ్డి (మెదక్), శ్రీ నంది ఎల్లయ్య (సిద్ధిపేట) ఇప్పటి వరకు ఈ విషయంలో సాధించింది శూన్యం.

1980లో మెదక్ నుంచి పార్లమెంట్‌కు ఎన్నికైన అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇచ్చిన హామీ కూడా అమలుకు నోచుకోలేదు. దేశంలోని అతి పెద్ద పారిశ్రామికవాడల్లో పటాన్‌చెరు ఒకటి. ఇక్కడి నుంచి రైల్వేలైను అక్కన్నపేట వరకు వేయాలనే విషయమై 1994లో కొంత చర్చ జరిగింది. ఆ తరువాత 1994 జులై 19వ తేదీన ఈ రైల్వే లైనుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక సమావేశం జరిగింది. జిల్లాకు చెందిన ఇద్దరు ఎం.పి.లతో పాటు రామాయంపేట, మెదక్, అందోల్, సంగారెడ్డి ఎం.ఎల్.ఏ.లు, రైల్వేశాఖ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి మీదుగా జోగిపేట నుంచి అక్కన్నపేట వరకు రైల్వేలైన్ వేయాలన్న ప్రతిపాదనను సభ్యులు తిరస్కరించారు. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి, సదాశివపేటల ద్వారా జోగిపేట మీదుగా రైలుమార్గం నిర్మించాలని సమావేశం అభిప్రాయపడింది.

ముందుగా భావించిన దాని ప్రకారం పటాన్‌చెరు నుంచి అక్కన్నపేట వరకు రైల్వేలైను పొడవు 102 కిలోమీటర్లుంటుందని అంచనా. తరువాత సదాశివపేట మీదుగా మార్చాలని కోరడంతో 30 కి.మీ. పొడవు పెరిగింది. ఆలులేదు చూలులేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు అసలు లైను గురించి ప్రభుత్వ ఆలోచన ఏమిటో బయట పెట్టకుండానే అధికారులు రైలు స్టేజీలు, టిక్కెట్ల రేట్లపై నివేదిక కూడా తయారు చేశారు.

ఆ సమావేశం జరిగి మూడేళ్ళు గడిచినా ఇప్పటివరకూ రైల్వేలైను ఊసెత్తేవారు కరువయ్యారు. సంబంధిత ఫైలు కేంద్ర ప్రభుత్వం వద్ద ఏ దశలో ఉందో కూడా పట్టించుకున్న నాథుడే లేడు. పటాన్‌చెరు నుండి అక్కన్నపేట వరకు రైల్వే లైను వేస్తే రామచంద్రాపురం, పటాన్‌చెరు, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, పుల్కల్, అందోల్, కొల్చారం, మెదక్, రామాయంపేట మండలాల్లోని ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. పారిశ్రామికవేత్తలకు, వాణిజ్య వ్యాపార వర్గాలకు ఈ రైలుమార్గం ఉపయోగకరంగా ఉండగలదని ఆశపడ్డారు. జిల్లా రైతాంగం తమ ఉత్పత్తులను రైలుద్వారా తక్కువ ఖర్చుతో రాజధానికి జిల్లాలోని ఇతర ప్రాంతాలకుగాని తరలించి అమ్ముకునేందుకు వీలవుతుంది.

ప్రజాశక్తి విలేకరి, రామాయంపేట

స్వాతంత్ర్య స్వర్ణోత్సవముల సందర్భముగా శుభాకాంక్షలు

సికింద్లాపూర్ గ్రామ పంచాయతీ

హత్నూర మండలం, మెదక్ జిల్లా



సిహెచ్.విఠల్‌రెడ్డి, ఎమ్.ఎల్.ఏ
నర్సాపూర్



లంబాడి మిట్టు, సర్పంచ్
సికింద్లాపూర్



కె. వెంకటయ్య, ఉపసర్పంచ్,
సికింద్లాపూర్

కె.విడియా
ఎం.పి.టి.సి.

గ్రామ పంచాయతీ సభ్యులు
జె.నర్సింలు
కె.లక్ష్మి
పి.పోచమ్మ
కె.మల్లాగౌడ్
టి.రాజయ్య
ఎన్.మల్లయ్య
లంబాడి కిషన్
లంబాడి బన్ని
మానిక్ రెడ్డి
మరియు
గ్రామ పంచాయతి సిబ్బంది

చేపట్టిన అభివృద్ధి పనులు:

గ్రామ పంచాయితి సికింద్లాపూర్ 3లక్షలతో మంచినీటి సరఫరా పథకం 1లక్షతో మురికి కాలువలు.

1లక్షతో సుర్యాతాండలో కమ్యూనిటి హాల్

1లక్షతో సూర్యాతాండ నుండి సికింద్లాపూర్ వరకు రోడ్డు ఒకటిన్నర కిలోమీటర్ దూరం.

గ్రామ అభివృద్ధితో పయనించ డానికి అహర్నిశలు కృషిచేస్తున్న ఎమ్.ఎల్.ఏ సి.హెచ్.విఠల్ రెడ్డిగారికి. సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామ ప్రజలకు, అధికారులకు గ్రామ పంచాయతి తరపున స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

ఉత్తమ విద్యనందిస్తున్న హత్నూర్ విద్యాసంస్థలు

ఆర్థికంగా వెనకబడిన గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతికి మండల కేంద్రమైన హత్నూరులో నెలకొల్పిన సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈ పాఠశాల వల్ల జిల్లాలోనే హత్నూర్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఇక్కడ ఏర్పాటు చేసిన విద్యాసంస్థలకు సుమారు రు.ఐదున్నర కోట్లు ఖర్చయ్యాయి. 1986-87 విద్యాసంవత్సరంలో 30ఎకరాల విశాల స్థలంలో రు.రెండు కోట్ల వ్యయంతో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ప్రారంభించారు. తొలుత ఐదవ తరగతి వరకే ప్రారంభించి 1990-91లో పదవతరగతికి పెంచారు. ప్రస్తుతం పాఠ శాలలో 442 మంది విద్యా ర్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇప్పటి వరకు ఏడు బ్యాచ్‌లు ఎస్.ఎస్.సి. పరీక్షలు వ్రాయ గా ఐదుసార్లు వందశాతం ఉత్తీర్ణ త సాధించారు. బోధన, బోధనే తర సిబ్బందికి 39 క్వార్టర్లు నిర్మించారు. వీటితో పాటు పాఠశాల భవనం, వసతిగృ హం, ప్రాథమిక చికిత్సా కేంద్ర భవనాలు కూడా ఉన్నాయి.

1996-97లో నిజామాబాద్ జిల్లా భిక్కనూర్‌లో జరిగిన జోనల్‌స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో ఈ పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానంతో ట్రోఫీ గెలుచుకున్నారు. జన్మభూమి కార్యాక్రమంలో కూడా పాఠశాల విద్యార్థులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. జన్మభూమిలో భాగంగా జనవరిలో రు.19వేల విలువగల స్టేజీని పాఠశాలలో నిర్మించుకున్నారు. ఆగస్టులో పాఠశాల ఆవరణలోనే ఎనిమిది ఎకరాల్లో 800 మామిడి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌రంజన్ మిశ్రా, స్థానిక ఎమ్మెల్యే సి.హెచ్. విఠల్‌రెడ్డి, గురుకుల విద్యాలయాల రాష్ట్ర కార్యదర్శి డి.ఆర్.గార్గ్ పాల్గొన్నారు. 1991 సెప్టెంబరులో గురుకుల జూనియర్ కళాశాల మంజూరయింది. కళాశాల భవనానికి రు.1.67కోట్లు ఖర్చయ్యాయి. ఇరవై ఎకరాల స్థలంలో రు.65లక్షలతో కాలేజీభవనం, రు.54లక్షలతో వసతి గృహం, రు.14లక్షలతో డైనింగ్‌హాల్, రు.19లక్షలతో సిబ్బంది క్వార్టర్లు, రు.2.85లక్షలలో ప్రిన్సిపల్ క్వార్టర్, రు.8లక్షలతో నాలుగోతరగతి సిబ్బంది క్వార్టర్లు, రు. ఆరులక్షలతో కాంపౌండ్ వాల్, రు.రెండులక్షలతో రోడ్లు, రు.2.10లక్షలతో మంచినీటి సౌకర్యం కల్పించారు. వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు.



హత్నూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవనం

జనవరిలో జరిగిన జన్మ భూమిలో కళాశాలకు చెం దిన 200మంది విద్యార్థులు వివిధ గ్రామాలలో శ్రమదానం పనులు చేపట్టారు. విద్యార్థులకు సాంకేతిక విద్యనందించేందుకు 1990లోనే గురుకుల పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఆర్.ఐ.టి.ఐ.) ను మంజూరు చేశారు. ప్రారంభంలో సొంత భవనం లేనందున హత్నూర్ ఆర్.ఐ.టి.ఐ.ని సంగారెడ్డిలో నిర్వహించారు. అనంతరం రు.1.68కోట్ల వ్యయంతో వసతిగృహం, పరిపాలనా విభాగం, షెడ్స్, ప్రథమ చికిత్సా విభాగం, సిబ్బంది క్వార్టర్లు, రోడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలో ఇలాంటి గురుకుల పారిశ్రామిక శిక్షణా సంస్థలు నాలుగే ఉన్నాయి. ఈ విధంగా అన్ని హంగులతో ఏర్పడ్డ గురుకులపాఠశాల, కళాశాల, పారిశ్రామిక శిక్షణా సంస్థలు విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో విద్యనందిస్తున్నాయి.

ప్రజాశక్తి విలేకరి, హత్నూర్

చదవండి!

చదివించండి!!

ప్రజాశక్తి

విద్యార్థుల కరదీపిక

దీపిక

విధుల నిర్వహణలో గ్రామీణ మహిళల చైతన్యం

ఇంటపనీ, ఇంటిపనులకేపరిమితమై ఉండే గ్రామీణ మహిళలు నేడు రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. వార్డు మెంబర్ల స్థాయి నుంచి మండలాధ్యక్షుల వరకు ఎన్నికవుతూ పరిపాలనా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అక్షరజ్ఞానానికి దూరంగా వున్న మారుమూల గ్రామాల స్త్రీలు సైతం స్వతంత్రనిర్ణయాలు తీసుకొంటున్నారు.

1990-91 జనాభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 22,69,800 వుండగా అందులో 11,17,721 మంది స్త్రీలు ఉన్నారు. 1986లో జిల్లా పరిషత్, మండల పరిషత్‌లలో మహిళలకు 9శాతం రిజర్వేషన్ కల్పించడంతో కొంతమంది మహిళలు మండలపరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నూతన పంచాయతీరాజ్ 1994 చట్టం ప్రకారం అన్ని స్థాయిల్లోనూ మహిళలకు 1/3శాతం స్థానాలు రిజర్వు చేశారు. 17వ రాజ్యాంగ సవరణ ఫలితంగా నూతన పంచాయతీరాజ్ చట్టం 1994 అమలులోకి వచ్చింది.

దీంతో జిల్లాలోని 1060 గ్రామ పంచాయతీల్లో 3,610మంది మహిళలు వార్డు సభ్యులుగా గెలుపొందారు. 1156మంది మహిళలు సర్పంచ్‌లుగా, 16మంది జడ్.పి.టి.సి. సభ్యులుగా, 18మంది మహిళలు ఎం.పి.పి.అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

మహిళా ప్రజాప్రతినిధులలో 75శాతం మంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలరని చెప్పవచ్చు. కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్‌కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన స్త్రీలు, ధనికవర్గాల స్త్రీలను అక్షరాస్యులను సైతం ఓడించగలిగారు. మున్సిపాల్టీలు, నాగరికత పట్టణ ప్రాంతాల్లో, మేజర్ గ్రామపంచాయతీల్లో సైతం మహిళలు రాణిస్తున్నారు. సదాశివపేట మున్సిపాల్టీలో ఏడుగురు మహిళా కౌన్సిలర్లు వున్నారు. జహీరాబాద్‌లో నలుగురు, సంగారెడ్డిలో ఆరుగురు, సిద్ధిపేట, మెదక్‌లో ఆరుగురు చొప్పున మహిళా కౌన్సిలర్లు వున్నారు. అయితే కొన్ని వెనుకబడిన ప్రాంతాల్లో మాత్రం భార్యల పేరుతో భర్తలు పెత్తనం చేస్తున్నారు. మహిళా ప్రతినిధులను అడ్డంపెట్టుకొని అవినీతి కార్యకలాపాలను నడిపిస్తున్నారు. మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు మహిళాసంఘాలు, మేధావులు, రాజకీయపార్టీలు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

ప్రజాశక్తి విలేకరి, సంగారెడ్డి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవముల సందర్భముగా
మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ శుభాకాంక్షలు




యం.స్వామిచరణ్
డి.సి.సి. అధ్యక్షులు


డి.వి.నరసింహ్మారావు
డి.సి.సి. కమిటీ సభ్యులు


కసిని విజయ్‌కుమార్
డి.సి.ఎస్.సి.ఎస్.టి. సెల్ ఛైర్మన్


పి.ప్రభుగౌడ్
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు
జిల్లా బి.సి. సంక్షేమ మండలి ఛైర్మన్


నర్సింగ్‌రాజ్ చౌహాన్
పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

అభివృద్ధి పథంలో అందోలు మండలము

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ ఎం.రాజయ్య
గృహనిర్మాణ శాఖామంత్రి

శ్రీ పి.మాణిక్ రెడ్డి
జిల్లా టి.డి.పి. అధ్యక్షులు

శ్రీ పి.నారాయణ
జడ్.పి.(విప్)



శ్రీ జి. అర్జునయ్య
మండలాధ్యక్షులు అందోలు

ముఖ్యమంత్రి "శ్రీ నారా చంద్రబాబునాయుడు" గారికి శుభాకాంక్షలు

అందోలు మండల పరిషత్తు అధ్యక్షుని పదవీ బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా మండల అభివృద్ధికి సహాయ సహకారాలందించిన గౌ॥శ్రీ మల్యాల రాజయ్య మంత్రివర్యులు గారికి, జడ్.పి. విప్ **పి.నారాయణ** గారికి, మండల అధికారులకు, ఎం.పి.టి.సి. సభ్యులకు, సర్పంచులకు, మండల ప్రజలకు నా కృతజ్ఞతలు తెల్పుతూ ఇక ముందు కూడా మీరందరూ సహాయ సహకారాలందించి మండల అభివృద్ధికి సహాయపడాలని మనవి.

చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు:

★ మండల పరిషత్తు నిధులతో మండలంలోని 5పాఠశాల భవనములు 1) కేం.ప్రా.పా. అందోలు 2) సివిపిఎస్ పోసానిపేట 3) కేం.ప్రా.పా.జోగిపేట 4) ప్రా.పా.నేరడిగండి 5)విపిఎస్తాలెల్మా మరమ్మత్తు చేయబడినవి మరియు అక్సాన్‌పల్లి నుంచి తాడ్మనూర్, పి.డబ్లూ.డి రోడ్ల నుంచి కిచ్చన్నపల్లి. పి.డబ్ల్యూ.డి. నుంచి అన్నాసాగర్. ఆర్.అండ్ బి. రోడ్డు నుంచి రాళ్ళపాడు వరకు. పి.డబ్ల్యూ.డి. రోడ్ నుంచి అల్మాయిపేట వరకు రోడ్డు వేయడం జరిగింది.

★ మండల పరిషత్తులోని 6శాతం గిరిజన డబ్బుతో కోండారెడ్డిపల్లి నుంచి లంబాడితండా వరకు రోడ్డు పని పూర్తిచేయడమైనది.

★ డిఆర్‌డిఎ ద్వారా 1995-96 సం॥గా 11గ్రామాలలో 289మంది లాభోక్తులను ఎంపిక చేసి రూ.17,35,000 సబ్సిడీ ఇప్పించడమైనది. 1996-97సం॥గాను 7గ్రామాలను క్లస్టర్ గ్రామాలలో 89మందిని ఎంపికచేసి రూ7,76,000. సబ్సిడీని విడుదల చేయించడమైనది. వృత్తి పని వారలకు టూల్‌కిట్స్ 1994-95లో 16మందికి, 1995-96లో 21మందికి 1996-97లో 17మందికి మంజూరి చేయించడమైనది. ఇంకా 30ప్రతిపాదనలు పంపడం జరిగింది.

★ డిఆర్‌డిఎ డ్వాక్రా పథకం ద్వారా మండలంలో 1994-95సం॥ 18గ్రూపులకు 1,97,600మంజూరి చేయించడమైనది -- 1995-96 27గ్రూపులకు రం.10,200మంజూరి చేయించడమైనది. 1996-97సం॥ 4గ్రూపులకు రూ.50,400మంజూరి చేయించడమైనది.

★ ఎస్.సి కార్పొరేషన్ ద్వారా 6 సామూహిక వ్యవసాయ బావులు మరియు 10 మందికి విద్యుత్ మోటార్లు పంపిణీ చేయడంజరిగింది. రూ.15,000 ఇద్దరు జోగినిలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం ఇప్పించడం జరిగింది.

★ ఎస్‌టి కార్పొరేషన్ ద్వారా రూ. 2,16,00 లతో 8 సామూహిక బావుల మంజూరి చేయించడమైనది. 8 సామూహిక బావులకు మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగింది.

★ ప్రజల వద్దకు పాలనలో రూ. 1,15,000 లతో 6చోట్ల రోడ్డు పనులు చేయడంజరిగింద. 50 శాతం శ్రమదానం కార్యక్రమంలో రూ.13,44,000లతో 11 గ్రామలకు నిధులు విడుదల చేయడం జరిగింది.

★ సిఎమ్ఇవై కార్యక్రమంలో నిరుద్యోగ, యువతీయువకులకు 7గ్రూపులు మంజూరి చేయించడమైనది. గృహనిర్మాణ పథకం కింద 15గ్రామాలలో 184 గృహాలు మంజూరి చేయించడం జరిగింది. 130 గృహముల నిర్మాణంపూర్తి చేయడం జరిగింది.

★ ఇఎఎస్ పథకం ద్వారా మండలంలోని వివిధ గ్రామాలలో 17చెక్ డ్యాంలు, 14చెర్వులు, 12భవనములు, 8రోడ్ల పనులు పూర్తిచేయడం జరిగినది.

★ శ్రీ ఎం.రాజయ్య, మంత్రివర్యులు గారి నిధుల నుంచి రూ. 2లక్షలలో డాకూర్ నుంచి తాలెల్మారోడ్డు పని, రూ.1,50,000ఫైర్ స్టేషన్ భవన నిర్మాణం రూ.50,000 జడ్.పి.స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం. రూ.1లక్షతో పి.డబ్ల్యూ.డి రోడ్డు నుంచి కన్‌సాన్‌పల్లి గ్రామానికి మెటల్ రోడ్డు పని పూర్తిచేయడం జరిగింది.

ఉపాధ్యక్షులు: ఎల్. లింగాగౌడ్

ఎం.పి.టి.సి.సభ్యులు: శ్రీమతి సంగెపు సుశీల, శ్రీమతి గొల్ల పోచమ్మ, శ్రీమతి గొల్ల నర్సమ్మ, జి.ఎల్లయ్య శ్రీమతి ఉడిగె కంసమ్మ, మిద్దెల రాజిరెడ్డి, రాయిని క్రిష్టయ్య, కె.ఆర్.మల్లయ్య, అంబలిగె రవిశంకర్, షేక్ మౌలానా, రంగ వేణుగోపాల్, పులుగం రాంరెడ్డి, శ్రీమతి తోట్ల నిర్మల, మహ్మద్ జలీల్, కో-మెంబర్

అంతరించిపోతున్న జానపద కళారూపాలు

గ్రామీణుల జీవితంలో జానపద కళారూపాలు ప్రముఖస్థానం వహిస్తాయి. కర్షకుడు నిద్రపోయే వరకు పొలిపాటలు, వలిపాటలు, కపిల పాటలతో కాలాన్ని వెళ్ళబుచ్చుతూ సంసారం సాగిస్తున్నాడు. గ్రామీణుల ప్రాణం జానపదం. వారు పాడితే పదం, ఆడితే నాట్యం. వారి అడుగుల చప్పట్లు గుండెలపై నర్తిస్తాయి, తరతరాల సాంస్కృతిక జీవనానికి అవి సాక్ష్యం పలుకుతాయి.

జానపద కళారూపాలలో స్త్రీల పాత్ర గణనీయంగా ఉందని చెప్పవచున్న. బతకమ్మ, గొబ్బి ఆట, కోలాటం, జాగాట వంటి కళారూపాలు నానాటికీ అంతరించి పోతున్నాయి. ఒకప్పుడు గ్రామాల్లో ఉండే విసుర్రాయి పాటలు, 'వేడుక' పాటలు, జోలపాటలు, కపిల (మోట కొడుతూ పాడే) పాటలు, అత్తాకోడళ్ల మధ్య ఉండే అనురాగం, వైముఖ్యం వీటన్నింటిని మించి కోడళ్ళు ధాన్యాన్ని విసుర్రాయిలో వేసి విసిరేటప్పుడు పాడే పాటలు గ్రామీణ జీవితానికి అద్దంపట్టేవి. కాని నేడవి కరువయ్యాయి. నాడు పసిపిల్లవాడు ఏడుస్తుంటే పాడే జోలపాటలు, ఉదయాన్నే నీళ్ళ బావికాడ ఆలపించే పల్లెపదాలు ఇప్పుడు వినవడటం లేదు. కోడి కూయగానే కర్షకుడు ఎద్దులను తోలుకొని ఊరిబయట కపిల (మోట)ను తోలుతూ ఉంటే అతడు ఆలపించే పదాలకు ఆ కపిలబిల్ల (మోటగిలక) ధ్వని కిల... కిల... ఎద్దుల కాళ్ళ చప్పుడు పాటకు "లయ" కలుపుతుంటే వినవచ్చే ఆ జానపద సంగీతం నేడు తెలంగాణాలో ప్రముఖంగా విరజిల్లిన బతకమ్మ, గొబ్బిఆట, జట్టి జాము, కోలాటం కళారూపాల గురించి మరిన్ని వివరాలు.

బాలయ్య వేసిన బాతిక్ చిత్రం

బతకమ్మ

బతకమ్మ ఆట తెలంగాణా స్త్రీల ప్రత్యేకమైన పండుగ. పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ రకరకాల పువ్వులను పేర్చి గౌరీదేవిగా పూజిస్తారు. ఆశ్వయుజశుద్ధ పాఢ్యమి నుండి మహర్నవమి వరకు తొమ్మిదిరోజులు ఈ పండుగ జరుగుతుంది. ఈ బతకమ్మ ఆట ఆంధ్రాలోని గొబ్బి ఆట, తమిళ ప్రాంతంలోని 'కుమ్మిని', మళయాళ దేశంలోని 'కైకొలికళిని' గుజరాత్‌లోని 'గర్బానూ', ఆదిలాబాద్ జిల్లాలోని ఆటవికుల 'గోండ్ల', నృత్యాన్ని, రాజస్థాన్‌లోని 'శంగోర్' నాట్యాన్ని పోలి ఉంటుంది. పాఢ్యమి మొదలుకొని నవమి వరకు తెలంగాణా ప్రాంతంలోని స్త్రీలు 'దసరా' సందర్భంగా ఈ పండుగ చేస్తారు.

వెదురు పుల్లలతో, ఇత్తడి, రాగి పళ్ళాలలో గుమ్మడి ఆకులు, పువ్వులను పరిచి వాటి మీద గోపురం ఆకారంలో తంగేడు, బంతి, గానుగు, గన్నేరు, చేమంతి, నువ్వు వంటి పలురకాల పువ్వులు వరుసగా పేరుస్తారు. పలురకాల పువ్వులతో పేర్చిన మండలాకారపు పుష్పాలంకరణ శిఖపై చిన్న పసుపు ముద్దను పెట్టి, కుంకుమ పసుపులతో పూజిస్తారు. దీనినే బతకమ్మ అని పిలుస్తారు.

ఈ విధంగా తొమ్మిది రోజులు పూజించి పదవరోజున గౌరమ్మతో సహా నీటిలో జారవిడుస్తారు. గౌరమ్మ రూపంలో ఉన్న పసుపుముద్దను స్త్రీలు పవిత్రంగా భావించి పంచుకుంటారు.

మొదటిరోజు వులగ బియ్యం, రెండవరోజు తులసిదళాలు, రేగిపండ్లు, మూడవ రోజు మునగపండ్లు, నాల్గవ రోజు నాదబాలు, ఐదవరోజున అరటిపండ్లు, ఆరవరోజు అల్లం, బెల్లం, ఏడవరోజు వప్పు, పేలాలు, ఎనిమిదవరోజున గారెలు, బూరెలు, తొమ్మిదవరోజున చద్దులు (పెరుగు అన్నం కలిపినది) తయారుచేస్తారు. చివరి రోజున ఈ విధంగా పాటలు పాడతారు.

"మూడువేల ముదగా పండ్లు నీకని తెస్తే గౌరమ్మా, యాడికి పోతివే గౌరమ్మ" అంటూ అలాగే "ఏమేమి పువ్వుప్పినే గౌరమ్మ ఏమేమి కాయ ఇప్పనే గౌరమ్మ" అని పాడతారు.

జై జన్మభూమి జైజై చంద్రబాబు

గజ్వేల్ మండల ప్రజలకు 50వ స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు
ఆం.ప్ర. ముఖ్యమంత్రి



శ్రీ కె.చంద్రశేఖర్‌రావు
రవాణా శాఖామాత్యులు

శ్రీ డా॥ జి.విజయరామారావు
శాసనసభ్యులు, గజ్వేల్

శ్రీ మల్లం రాజు
మండల పరిషత్ అధ్యక్షులు, గజ్వేల్



శ్రీ టి.రాంరెడ్డి
మార్కెట్ కమిటీ చైర్మన్, గజ్వేల్

శ్రీ డా॥ జి.విజయరామారావు - శాసనసభ్యులు గజ్వేల్ వారి సహకారముతో మండలములో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమములు

1. 7 క్లస్టర్ గ్రామాలకు చెందిన 95 గురు లబ్ధిదారులకు డి.ఆర్.డి.ఎ. క్రింద రు.5,75,950.00 మంజూరి చేయబడినది.
2. మండలములో 850 వృద్ధులకు పెన్షనులు నెలకు రు.75 చొప్పున మంజూరు ఇవ్వనైనది.
3. కుటుంబ సంక్షేమ పథకం క్రింద కుటుంబ యజమాని చనిపోయినందున రు.5000 ఆర్థిక సహాయము 50 మంది లబ్ధిదారులకు ఇవ్వనైనది
4. 50% శ్రమదానము క్రింద మండలములో 8 లక్షల విలువగల పనులు రోడ్లు, పాఠశాల భవనములు నిర్మించబడుచున్నవి.
5. జన్మభూమి కార్యక్రమము క్రింద 22 లక్షల విలువగల రోడ్లు, కుంటల మరమ్మతు, భవనములు, మురికి కాలువలకు మొ॥నవి చేపట్టననైది
6. డ్వాక్రా పథకము క్రింద 250 గ్రూపులకు, ఆర్థిక సహాయము చేయనైనది.
7. 100 కుట్టు మిషనులు డి.ఆర్.డి.ఎ. నుండి డి.డబ్ల్యు.సి.ఆర్.ఎ. గ్రూపుల వారికి ఇవ్వనైనది.
8. 200 టి.వి.లు డ్వాక్రా గ్రూపులకు సబ్సిడీ 50% రేటుపై ఇవ్వనైనది
9. 4 గ్రామాల డ్వాక్రా గ్రూపుల వారికి పాడి పశువులు మంజూరి గావించనైనది.
10. 96-97 విద్యా సం॥లో 2 పాఠశాలలకు 7వ తరగతి ప్రారంభించనైనది (1) దాచారం (2) కొల్లూర్.
11. ఓ.బి.బి. పథకం క్రింద 7 బి.ఇడి. పోస్టులు, 15 ఎస్.జి.బి.టి. పోస్టులు మంజూరి కాబడినవి - 13 ఎస్.జి.బి.టి. పోస్టులు, 3 బి.ఇడి. పోస్టులు నియమించబడినవి.
12. 7వ తరగతి ఉత్తీర్ణత 88% కలదు
13. గ్రామ పంచాయతీలకు జె.ఆర్.వై. నిదులలో 96-97 సం॥నకు మొత్తము 17,46,818 రూ॥లు విడుదల చేయనైనది. ఇట్టి నిధులతో మురికి కాల్వల నిర్మాణం, జి.పి. భవనముల నిర్మాణము పాఠశాల నిర్మాణం చేపట్టనైనది
14. 97-98 విద్యా సం॥నకు డిగ్రీ కళాశాల ప్రారంభం

మండల అభివృద్ధి అధికారి
కుమారి సి.డి.సుచిత్ర గజ్వేల్ మండలం, మెదక్‌జిల్లా

మండల పరిషత్ గజ్వేల్, మెదక్ జిల్లా

జిల్లా కోర్టులో జడ్జీలుగా పని చేసిన వారి వివరాలు

పేరు	పదవికాలం
శ్రీ ముర్తుజాఖాన్	1956 నవంబరు నుండి 1958 సెప్టెంబరు 11వరకు
శ్రీ హమిద్‌బిన్ షబీర్	1958 సెప్టెంబరు 12 నుండి 1959 నవంబర్ 19వరకు
శ్రీ నజుముద్దీన్	1959 జూలై 20నుండి 1961 జూన్ 6వరకు
శ్రీ జె.ఎన్.వాఘరే	1961 జూన్ 7నుండి 1965 జూన్ 14వరకు
శ్రీ హమిద్ బిన్ షబీర్	1965 జూన్ 15నుండి 1966 అక్టోబరు 9వరకు
శ్రీ బి.ఆర్.చలపతిరావు	1966 అక్టోబరు 10నుండి 1966 అక్టోబరు 14వరకు
శ్రీ కె.హెచ్.భూషణరావు	1966 అక్టోబరు 15 నుండి 1969 జూన్ 9వరకు
శ్రీ పి.సత్యానంద్ సాగర్	1969 జూన్ 10నుండి 1969 అక్టోబరు 3వరకు
శ్రీ జి.రామానుజులునాయుడు	1969 అక్టోబరు 4నుండి 1971 ఆగస్టు 26వరకు
శ్రీ మిర్జాకసీమ్ బేగ్	1971 ఆగస్టు 27నుండి 1972 మార్చి 23వరకు
శ్రీ వై.వాసుదేవరావు	1972 మార్చి 24నుండి 1972 నవంబర్ 10వరకు
శ్రీ డి.మధుసూదన్‌రావు నాయుడు	1972 నవంబర్ 11నుండి 1975 జనవరి 28వరకు
శ్రీ మీర్ షంషొద్దీన్ అలీఖాన్	1975 జనవరి 29 నుండి 1975 సెప్టెంబరు 30వరకు
శ్రీ మహబూబ్ ఇలహీఖాన్	1975 డిసెంబర్ 1నుండి 1976 డిసెంబర్ 14వరకు
శ్రీ బి.వి.నర్సింహం	1976 సెప్టెంబరు 24నుండి 1978 ఫిబ్రవరి 7వరకు
శ్రీ పి.వి.రాజేశ్వరరావు	1977 సెప్టెంబరు 24నుండి 1978 ఫిబ్రవరి 7వరకు
శ్రీ పి.రంగయ్య	1978 ఫిబ్రవరి 8నుండి 1979 మే 2వరకు
శ్రీ మోహనరామిరెడ్డి	1979 మే 3నుండి 1980 మే 3వరకు
శ్రీ జె.కోటమ్మరెడ్డి	1980 జూన్ 11నుండి 1981 ఏప్రిల్ 6వరకు
శ్రీ జె.వేణుగోపాలరావు	1981 ఏప్రిల్ 7నుండి 1982 ఏప్రిల్ 3వరకు
శ్రీ టి.వి.విద్యాసాగర్	1987 మే 1నుండి 1984 మే 6వరకు
శ్రీ రూపేందర్ పర్‌నద్‌సహగల్	1984 మే 7 నుండి 1987 మే 15వరకు
శ్రీ ఎం.శ్రీనివాస్‌రావు	1987 మే 16నుండి 1988 మే 3వరకు
శ్రీ కె.తారనందు	1988 జూన్ 9నుండి 1990 మార్చి 3వరకు
శ్రీ వై.వెంకటేశ్వరరావు	1990 ఏప్రిల్ 4నుండి 1992 జూలై 29వరకు
శ్రీ డి.ఎస్.ఆర్.ఆంజనేయులు	1992 జూలై 30నుండి 1995 జూన్ 30వరకు
శ్రీ లక్ష్మణరెడ్డి	1995 జూలై 4నుండి 1996 మార్చి 10వరకు

స్వర్ణోత్సవ అభినందనలతో

గ్రామ పంచాయతీ ఎల్లమ్మగూడ,

మండలం హత్నూర, జిల్లా మెదక్


పడగని బాలయ్య సర్పంచ్
ఎల్లమ్మగూడ

నందిఎల్లయ్య ఎం.పి.
సిద్దిపేట

శివనగర్ హన్మంత్ రావు
ఉపసర్పంచ్
ఎల్లమ్మగూడ

డి.వాసుదేవరావు
డి.సి.సి.బి. మాజీ ఛైర్మన్

గ్రామ పంచాయతీ సభ్యులు

వై.సాయిలు,	యం.యాదయ్య	ఎం. పుణ్యమ్మ
హెచ్. భూమాగౌడ్	డి.నర్సింలు	ఆర్.లక్ష్మమ్మ
యం.నర్సింలు	కె. పెంటయ్య	కె.యాదమ్మ

చేపట్టిన అభివృద్ధిపనులు

1. ఎం.పి.నిధులతో బస్సు షెల్టర్ 1లక్షరూపాయల వ్యయం 2. శ్రమదానం పనులతో చెరువు మత్తడి నిర్మాణం 3. వెటర్నరి ఆసుపత్రి భవన నిర్మాణం 4. 70వేలతో మురికి కాలువలు 5. గ్రామ పంచాయతీ నిధులతో ఎల్లమ్మగూడెం వడ్డెపల్లి గ్రామాలరోడ్డు మరమ్మత్తుకు 20వేల వ్యయం.

గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తున్న జడ్.పి.టి.సి. సభ్యులు పల్లె వెంకటేశం, మండల అధ్యక్షురాలు పి.భూదమ్మ అధికారులు, గ్రామ ప్రజలకు అభినందనలు.

సర్పంచ్ ఎల్లమ్మగూడ

వంద బహుమతులు పొందిన ఉత్తమ రైతు

పుష్కర కాలం నుంచి పండ్లతోటల పెంపకంలో విశేషానుభవం గడించిన కలివేముల కిష్టారెడ్డి జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో వంద వరకు బహుమతులు పొందారు. సంగారెడ్డికి చెందిన ఈ ఉత్తమ ఆదర్శ రైతు తన ప్రతిభతో జిల్లాకే వన్నె తెచ్చారు. కలివేముల గ్రామంలో తన పన్నెండు ఎకరాల భూమిలో మామిడి, జామ, సీతాఫలం, వీటిమధ్య అంతర్‌పంటలువేసి అధికదిగుబడితోపాటు, అత్యధికలాభాలు ఆర్జిస్తున్నారు. జహీరాబాద్‌లో కూడా మరో 12 ఎకరాల్లో పండ్లతోటను ఏడాదికాలంగా అభివృద్ధిచేస్తున్నారు. రసాయనికఎరువులు, పురుగు మందుల జోలికి వెళ్లకుండా కేవలం వేపపిండి, వేపనూనెలతోపాటు వర్మి కల్చర్ (వానపాములు) ద్వారా తయారైన ఎరువును మాత్రమే ఈయన వాడతారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధిస్తున్న శ్రీ కిష్టారెడ్డి గత ఏడాది ఇజ్రాయిల్‌కు వెళ్లివచ్చారు. అక్కడ అమలులో ఉన్న మైక్రోజెట్ ఇరిగేషన్ పద్ధతిని ఇక్కడ ప్రవేశపెట్టారు. మామిడి కాయలను విదేశాలకు ఎగుమతిచేసే కిష్టారెడ్డి తోటల్లో 33రకాల మామిడి చెట్లు ఉన్నాయి. ప్రధానంగా మల్లిక కేసరి, హైబ్రిడ్-13, ఆమ్రపాలి అనే ఎగుమతి రకాలపై ఈయన శ్రద్ధ చూపిస్తున్నారు. ఎకరాకు 35క్వింటాళ్ల వరకు మామిడి దిగుబడి వస్తుందనీ, ఖర్చులు రు.పదివేల వరకు పోయినా రూ.25వేలు మిగులుతాయని కిష్టారెడ్డి తెలిపారు.

అంతర పంటగా గ్లాడియోలస్

పండ్లతోటల్లో అంతర్‌పంటగా మామిడి, నిమ్మ, చెట్ల మధ్య గ్లాడియోలస్ పూలమొక్కలను కూడా పెంచుతున్నారు. గ్లాడియోలస్ పూలను హైదరాబాద్ మార్కెటుకు తరలించే ఏర్పాటు చేసుకున్నారు. ఈ గ్లాడియోలస్‌కు మంచి డిమాండ్ ఉందని కిష్టారెడ్డి తెలిపారు. దీనిని రెండేళ్ల క్రితం ప్రవేశపెట్టాననీ, వీటి నుంచి తయారుచేసిన దుంపలతోనే గ్లాడియోలస్ విస్తరింప చేస్తున్నట్లు తెలిపారు. గ్లాడియోలస్ పూవుకు రూ.3 ధర ఉందనీ, పువ్వును మరికాస్త పెద్దగా పండించామంటే ధర ఎక్కువ పలుకుతుందని చెప్పారు. వివిధ కార్యాలయాల్లో అందంగా ఉండటానికి గ్లాడియోలస్ పువ్వులను ఉపయోగించవచ్చనీ, దాదాపు ఏడెనిమిది రోజుల వరకు ఈ పూలు వాడిపోకుండా ఉంటాయని తెలిపారు. చెట్టు నుండి తీసిన దుంపలను మూడునెలలపాటు కోల్డ్ స్టోరేజి ప్లాంటులో ఉంచి తర్వాత నాటితే మొక్కలు మొలకెత్తుతున్నాయన్నారు. మామిడి రకాల ప్రదర్శనల్లో, గ్లాడియోలస్ ప్రదర్శనల్లో జాతీయ, రాష్ట్ర జిల్లాస్థాయిలో వంద బహుమతులు వరకు సాధించిన కిష్టారెడ్డి తన ఫాంలో గల అన్ని చెట్లకు రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వాడటం లేదు. వేపపిండి, వేప నూనె ఉపయోగిస్తున్నారు. తన ఫాంలో ఏర్పడే చెత్తా చెదారాలను ఒక చోట కుప్పగా పోసి, వాటిలో వానపాములను వదిలితే 45రోజుల్లో ఆ చెత్త కంపోస్టు ఎరువుగా తయారవుతుందనీ, దీనివల్ల పెట్టుబడి తగ్గి లాభాలు అధికంగా వస్తాయని శ్రీ కిష్టారెడ్డి చెప్పారు.

ప్రగతి పథంలో కోర్పోలు గ్రామ పంచాయితీ
పుల్‌కల్ మండలం - మెదక్ జిల్లా

శ్రీమతి జిల్ల. దుర్గాబాయి
సర్పంచ్

వార్డు మెంబర్లు పేర్లు

1. పి. ప్రతాప్‌రెడ్డి
2. పి. బ్రహ్మానందం
3. సి.యచ్. బొక్కయ్య
4. కె.నర్సింలు
5. శ్రీమతి పి. సుజాత
6. పి.జంగయ్య
7. సి.హెచ్. ప్రభాకర్
8. శ్రీమతి యం. లక్ష్మి
9. శ్రీమతి కె. సుగుణమ్మ

పి.విఠల్‌రెడ్డి
ఉపసర్పంచ్

పోచమ్మ ఎం.పి.టి.సి
పుల్‌కల్ మండలం

అభివృద్ధి కార్యక్రమాలు

1. రు. 55వేలతో గ్రామంలో పైపులైన్‌ల నిర్మాణం.
2. రు. 20 వేలతో వాటర్ ట్యాంక్ మరమత్తు చేసినాము.
3. రు.40 వేలతో గ్రామంలో పక్కరోడ్డు నిర్మించినాము.
4. గ్రామంలో 14 చేతి పంపులు చేయించడం జరిగింది.
5. రు. 2లక్షలతో గ్రామంలో మెటల్ రోడ్డు నిర్మించినాము.
6. రు. 6లక్షలతో చెక్‌డ్యామ్ నిర్మాణము జరిగింది.
7. రు. 2.50 లక్షలతో జన్మభూమిలో స్కూల్ బిల్డింగ్ నిర్మాణం జరుగుతుంది.
8. రు. 25 వెలతో ఇంటర్నల్ రోడ్ పూర్తి చేసినాము.
9. మా గ్రామానికి మిని వాటర్ ట్యాంక్ అవసరముంది.దానికి సంబంధించి ప్రపోజల్ పంపాము.
10. వీటన్నింటికి, ఎం.ఎల్.ఎ. ఎం.పి.టి.సి, సిబ్బంది, గ్రామ ప్రజలు ఎంతో సహకరించారు అందుకు కుతజ్ఞతలు తెలుపుతూ గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేయగలము.

పెరుగుతున్న బోర్లు- భారమవుతున్న సేద్యం

జిల్లాలో సాంప్రదాయక వనరుల కింద సేద్యమయ్యే భూమి విస్తీర్ణం రోజురోజుకూ తగ్గిపోతుంది. చెరువులు, కుంటలు పూడికతో నిండిపోతున్నాయి. సింగూరు ప్రాజెక్టు వల్ల మెదక్ రైతులకు ఇంకా ఉపయోగం కలగలేదు. మరోవైపు వ్యవసాయ రంగంలో బోర్ల ఉపయోగం పెరుగుతోంది. బోర్ల సంఖ్య పెరిగి భూగర్భ నీటిమట్టం పడిపోతుంది. దీనికి తోడు వర్షాభావం వల్ల జిల్లాలోని అనేక ప్రాంతాలు తరచూ కరువుకు గురవుతున్నాయి.



వర్షాలు కురవక భూగర్భనీటి మట్టం పడిపోయి బీడులైన పొలాలు

జిల్లాలో ఎక్కువగా ఎర్రనేలలు వున్నాయి. వీటిని బంకమన్ను ఎక్కువగానున్న ఇసుకనేలలు, ఇసుక ఎక్కువగా వున్న బంకమన్ను నేలలు, రేగడిమన్ను, బంకమన్ను, ఇసుక కలిసివున్న నేలలుగా విడదీయవచ్చు. జహీరాబాద్‌లో ఎర్రకంకర నేలలు అధికం. రీగర్ లేదా నల్లభూములు దిగువ ప్రాంతాలైన సంగారెడ్డి, అందోల్, నారాయణఖేడ్, నర్సాపూర్ తాలూకాలలో ఎక్కువగానే కనిపిస్తాయి. ఎర్రనేలల్లో లవణ, క్షారములు తక్కువ. ఈ భూములకు నీటి అవసరం చాలా ఎక్కువ. నల్లభూములకు అంతనీరు అవసరం లేదు. దీనికి కారణం వీటిలో క్షారములు త్వరగా కరిగిపోయే లవణ శాతం ఎక్కువగా వుండడమే.

ఎర్రనేలల్లో వరి పండించవచ్చు. కాని దీనికి ఎప్పుడూ నీటి కొరత వుండకూడదు. వర్షాధార పంటలను కూడా ఇందులో పండించవచ్చు. కంకరతో నిండిన ఎర్రనేలలు బంగాళాదుంపలు పండించడానికి చాలా అనువుగా ఉంటాయి. నల్ల భూములలో ఖరీఫ్, రబీ కాలాల్లో వరి

శుభాకాంక్షలతో......

ఫోన్: 32425, 32517

తిరుమల ఎర్త్ మూవర్స్

బస్‌స్టాండ్ ఎదురుగా, గజ్వేల్, మెదక్ జిల్లా.

శ్రీ డా॥ విజయరామారావు,
గజ్వేల్ ఎం.ఎల్.ఏ.

శ్రీ సిహెచ్.ముత్యంరెడ్డి
దొమ్మాట ఎం.ఎల్.ఏ.

లాభం కాదు అభివృద్ధి యే మా లక్ష్యం!!
అతి తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో కూడిన
ఆధునిక పరిజ్ఞానం JCB తో మీ పనులకై
సంప్రదించండి

సిహెచ్. మురళీమోహన్
ఎస్.బి.హెచ్. (ఎ.డి.ఎం.)
హైదరాబాద్



మీ...

బుక్క వెంకటేశ్

బుక్క రమేశ్

ఇంకా ఇతర పంటలు పండించవచ్చు. ఇదిచెరకు పంటకు కూడా చాలా అనువుగా వుంటుంది.

సాగవుతున్న భూమిలో 89.73 శాతం విస్తీర్ణంలో ఆహార పంటలు పండుతున్నాయి. ఆహార పంటల మొత్తం దిగుబడిలో 39.29 శాతం వరి, జొన్నలు 20.48 మరియు మొక్కజొన్న 34.52శాతం ఆక్రమిస్తున్నాయి.

ఈ జిల్లాలో అల్లం పంట ఒక ప్రత్యేకత. ఇది జహీరాబాద్ ప్రాంతంలో ఎక్కువగా పండుతుంది.

ప్రాజెక్టులు

ఘణపూర్ ఆనకట్ట, రాయనపల్లి ప్రాజెక్టు, గంగకత్వ ప్రాజెక్టు, బోగ్గంపల్లి ప్రాజెక్టు, పెద్దవాగు ప్రాజెక్టు జిల్లాలో పేర్కొనదగినవి.

మెదక్‌కి 16.కి.మీ.ల దూరంలో మంజీరానది మీద ఘణపూర్ ఆనకట్ట నిర్మించబడినది.

నీటిపారుదల

సరాసరిన జిల్లాలో సాగవుతున్న భూమిలో 26 శాతానికి సాగునీరు అందుతున్నది. ఇందులో చెరువులు 27.28 శాతం, బావులు 66.37 శాతం, కాలువలు 5.45 శాతం భూమిని సాగు చేస్తున్నాయి. మిగిలినది ఇతర పద్ధతుల్లో సాగుచేయబడుతున్నది.

రాయనపల్లి ప్రాజెక్టు

దీనిని పసుపు ఏరుపై నిర్మించారు. ఇది మంజీరాకు ఉపనది. ఈ ప్రాజెక్టు మెదక్‌కు 13 కి.మీ.ల దూరంలో వుంది. దీని వలన 506 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

గంగకత్వ ప్రాజెక్టు

గంగవాగు ప్రాజెక్టుపై దీనిని నిర్మించారు. గంగవాగు మంజీరా ఉపనది. ఇది ఏడు గ్రామాల్లో 527 హెక్టార్లకు సాగునీరు అందిస్తుంది.

బోగ్గంపల్లి ప్రాజెక్టు

జహీరాబాద్‌లో ఉన్న పురాతనమైన చెరువును మళ్ళీ త్రవ్వి ఈ ప్రాజెక్టును ఏర్పరచారు. దీని వలన 729 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

పెద్దవాగు ప్రాజెక్టు

గొడ్డర్‌పల్లి అనే జహీరాబాద్ తాలూకాలోని గ్రామానికి సమీపంలో ఈ పెద్దవాగు ప్రాజెక్టు నిర్మించారు. దీని ఆయకట్టు ప్రాంతం క్రింద 446 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

నరంజా బ్యారేజ్

ఇది నరంజానది మీద నిర్మించారు. ఇది జహీరాబాద్‌కు 6 కి.మీ. దూరంలో వుంది. దీని ద్వారా 1220 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

మెలిగిరిపేట వాగు ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టు ద్వారా 981 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

సింగూరు ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టును 30 టి.ఎం.సి.ల నిల్వ సామర్థ్యంతో జిల్లాలోని, సింగూరు గ్రామం సమీపంలో మంజీరానదిపై నిర్మించడమైంది. ప్రస్తుతమున్న సాగునీటి దిగువ డ్యాములకు సహాయ పడటంతోపాటు, 4 టి.ఎం.సి.ల మంచినీటిని హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు సరఫరా చేయాలని సంకల్పించడమైంది. అయితే ఈ నీటిని ప్రస్తుతం జంటనగరాల మంచినీటి ప్రధానంగా ఉపయోగిస్తున్నారు.

జిల్లాలో ఎక్కువగా ఎర్రనేలలు వున్నాయి. వీటిని బంకమన్ను ఎక్కువగానున్న ఇసుకనేలలు, ఇసుక ఎక్కువగా వున్న బంకమన్ను నేలలు, రేగడిమన్ను, బంకమన్ను, ఇసుక కలిసివున్న నేలలుగా విడదీయవచ్చు. జహీరాబాద్‌లో ఎర్రకంకర నేలలు అధికం. రేగర్ లేదా నల్లభూములు దిగువ ప్రాంతాలైన సంగారెడ్డి, అందోల్, నారాయణఖేడ్, నర్సాపూర్ తాలూకాలలో ఎక్కువగానే కనిపిస్తాయి. ఎర్రనేలల్లో లవణ, క్షారములు తక్కువ. ఈ భూములకు నీటి అవసరం చాలా ఎక్కువ. నల్లభూములకు అంతనీరు అవసరం లేదు. దీనికి కారణం వీటిలో క్షారములు త్వరగా కరిగిపోయే లవణ శాతం ఎక్కువగా వుండడమే.

ఎర్రనేలల్లో వరి పండించవచ్చు. కాని దీనికి ఎప్పుడూ నీటి కొరత వుండకూడదు. వర్షాధార పంటలను కూడా ఇందులో పండించవచ్చు. కంకరతో నిండిన ఎర్రనేలలు బంగాళాదుంపలు పండించడానికి చాలా అనువుగా ఉంటాయి. నల్ల భూములలో ఖరీఫ్, రబీ కాలాల్లో వరి ఇంకా ఇతర పంటలు పండించవచ్చు. ఇదిచెరకు పంటకు కూడా చాలా అనువుగా వుంటుంది.

సాగవుతున్న భూమిలో 89.73 శాతం విస్తీర్ణంలో ఆహార పంటలు పండుతున్నాయి. ఆహార పంటల మొత్తం దిగుబడిలో 39.29 శాతం వరి, జొన్నలు 20.48 మరియు మొక్కజొన్న 34.52శాతం ఆక్రమిస్తున్నాయి.

ఈ జిల్లాలో అల్లం పంట ఒక ప్రత్యేకత. ఇది జహీ ప్రాంతంలో ఎక్కువగా పండుతుంది.

ప్రాజెక్టులు

ఘణపూర్ ఆనకట్ట, రాయనపల్లి ప్రాజెక్టు, గంగకత్వ ప్రాజెక్టు, బోగ్గంపల్లి ప్రాజెక్టు, పెద్దవాగు ప్రాజెక్టు జిల్లాలో పేర్కొనదగినవి.

మెదక్‌కి 16.కి.మీ.ల దూరంలో మంజీర నది మీద ఘణపూర్ ఆనకట్ట నిర్మించబడినది.

నీటిపారుదల

సరాసరిన జిల్లాలో సాగవుతున్న భూమిలో 26 శాతానికి సాగునీరు అందుతున్నది. ఇందులో చెరువులు 27.28 శాతం, బావులు 66.37 శాతం, కాలువలు 5.45 శాతం భూమిని సాగు చేస్తున్నాయి. మిగిలినది ఇతర పద్ధతుల్లో సాగుచయబడుతున్నది.

రాయనపల్లి ప్రాజెక్టు

దీనిని పసుపు ఏరుపై నిర్మించారు. ఇది మంజీరాకు ఉపనది. ఈ ప్రాజెక్టు మెదక్‌కు 13 కి.మీ.ల దూరంలో వుంది. దీని వలన 506 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

గంగకత్వ ప్రాజెక్టు

గంగవాగు ప్రాజెక్టుపై దీనిని నిర్మించారు. గంగవాగు మంజీరా ఉపనది. ఇది ఏడు గ్రామాల్లో 527 హెక్టార్లకు సాగునీరు అందిస్తుంది.

బోగ్గంపల్లి ప్రాజెక్టు

జహీరాబాద్‌లో ఉన్న పురాతనమైన చెరువును మళ్ళీ త్రవ్వి ఈ ప్రాజెక్టును ఏర్పరచారు. దీని వలన 729 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

పెద్దవాగు ప్రాజెక్టు

గోద్గర్‌పల్లి అనే జహీరాబాద్ తాలూకాలోని గ్రామానికి సమీపంలో ఈ పెద్దవాగు ప్రాజెక్టు నిర్మించారు. దీని ఆయకట్టు ప్రాంతం క్రింద 446 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

నరంజా బ్యారేజ్

ఇది నరంజానది మీద నిర్మించారు. ఇది జహీరాబాద్‌కు 6 కి.మీ. దూరంలో వుంది. దీని ద్వారా 1220 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

మెలిగిరిపేట వాగు ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టు ద్వారా 981 హెక్టార్ల భూమి సాగవుతున్నది.

సింగూరు ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టును 30 టి.ఎం.సి.ల నిల్వ సామర్థ్యంతో జిల్లాలోని, సింగూరు గ్రామం సమీపంలో మంజీరానదిపై నిర్మించడమైంది. ప్రస్తుతమున్న సాగునీటి దిగువ డ్యాములకు సహాయ పడటంతోపాటు, 4 టి.ఎం.సి.ల మంచినీటిని హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు సరఫరా చేయాలని సంకల్పించడమైంది. అయితే ఈ నీటిని ప్రస్తుతం జంటనగరాల మంచినీటి ప్రధానంగా ఉపయోగిస్తున్నారు.

ఒకనాడు విరివిగా పంటలు పండించి పదిమందికి అన్నం పెట్టిన "మెతుకు సీమ రైతు" నేడు తాను తిన "మెతుకు" లేక ఆకలితో అలమటిస్తున్నాడు. గత నాలుగైదు సంవత్సరాలుగా జిల్లాను కరువు పట్టిపీడిస్తుంది. వర్షాభావ పరిస్థితుల వల్ల వేలాది ఎకరాల పంట ...లు బీడువారుతున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ...కం అన్ని రకాల పంటల విస్తీర్ణం తగ్గిందని ప్రభుత్వ లెక్కలు ...న్నాయి. జిల్లాలోని 45 మండలాలలోని 41 మండలాలలో ఈ ...వత్సరం సాధారణ వర్షపాతం కూడానమోదు కాలేదు. 41 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. మిగతా 4 మండలాల పరిస్థితి అదే విధంగా వుంది. వర్షాభావ పరిస్థితులకుతోడు జిల్లాలో కరెంట్ సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఒక వైపు నీరులేక పంటల విస్తీర్ణం తగ్గుతుంటూ మరోవైపు కరెంట్‌లేక, లోఓల్టేజి సమస్యలతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. కరెంట్ లేక వేసిన పంటలు కళ్ళ ముందే ఎండిపోతుంటే, తెచ్చిన అప్పు తీర్చలేక మెదక్ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలోనేకాక యావత్ రాష్ట్రాన్ని కలచివేసింది. జిల్లాలో 80 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా వరి, జొన్న, మొక్కజొన్న, చెరుకు పంటలు పండుతాయి. జిల్లాలోని మొత్తం భూమిలో 41.68 శాతం భూమి వ్యవసాయోగ్యమైనదిగా గుర్తించారు. గతంలో ఎక్కువ భాగం చెరువులు, బావులు కుంటలు మీదే ఆధారపడి వ్యవసాయం చేసే వారు కాని నేడు సగానికిపైగా చెరువులు, కుంటలు, బావులు పూడికతో నిండి చుక్క నీరు లేక పడి వున్నాయి. సాగవుతున్న భూమిలో కేవలం 30 శాతం భూమికి మాత్రమే నీటి సౌకర్యం ఉంది. రసాయనిక ఎరువులు అంతగా వాడకంలేని రోజుల్లో చెరువులు, కుంటల అడుగున ఉన్న బంక మట్టిని త్రవ్వి తీసుకెళ్ళి పొలాలకు ఎరువుగా వాడుకునే వారు. తద్వారా పొలాలకు ఎరువుతోపాటు చెరువులోతు పెరిగి ఎక్కువ నీరు నిల్వ ఉండేందుకు ఉపకరించేది రసాయనిక ఎరువుల వాడకం పెరిగాక చెరువులలో పూడికతీసే వారు కరువయ్యారు. దీంతోపాటు కుమ్మరివారు కుండల తయారీకి కూడా చెరువులు అడుగుభాగంలో ఉన్న బంకమట్టిని వాడుతారు. స్టీల్ పాత్రల వినియోగం పెరిగాక కుండల తయారీ తక్కువై చెరువుల్లో మట్టి పేరుకుపోయింది. దీనిద్వారా దాదాపు అన్ని చెరువుల నీటి నిల్వ సామర్థ్యం సగానికిపైగా తగ్గింది. జిల్లాలో అత్యధిక భాగం రైతులు బోర్లు, మోటార్లపైనే ఆధారపడుతున్నారు. ఏటేటా బోర్ల సంఖ్య పెరుగుతోంది. మోటర్ పంపులు కలిగిఉండటంతో జిల్లా రాష్ట్రంలోని రెండవ స్థానంలో నిలిచిదంటే అతిశయోక్తి కాదు. జిల్లాలో భూగర్భజలాలు నానాటికి అడుగంటిపోవడం మూలాన బోర్లు, బావులపైన ఆధారపడ్డ రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్, సిద్దిపేట, సదాశివపేట, మెదక్, రామాయంపేట వంటి ప్రాంతాలలో సాగునీటితోపాటు త్రాగునీటికి కూడా ఇబ్బందిగా ఉంది.

నానాటికి పెరుగుతున్న బోర్లు, చెరువుల్లో ఎన్నో ఏళ్ళుగా పేరుకుపోయిన పూడిక మరమ్మతుకు నోచని చెరువు కుంటల వల్ల భూగర్భ జలాలు అడిగంటిపోతున్నాయి. చెరువులు, కుంటల మరమ్మతుకు ప్రభుత్వం ఏటా లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెపుతున్న ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. భూగర్భ జలాలను పరిరక్షించుకోవడాన్ని నదిపరివాహక ప్రాంత అభివృద్ధికై చేపట్టే వాటర్‌షెడ్ పథకాలలో సైతం అవినీతితో నీరుగాస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రకటనలకే పరిమితం కాకుండా భూగర్భ జలాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుంది. భూగర్భ నీటిమట్టం అడుగంటి పోవడం వల్ల 200 నుండి 300 ఫీట్ల వరకు బోరు త్వవ్వించినా నీరు రావడం లేదు. బోర్లపై రైతులు ఖర్చు చేస్తున్న వేలాది రూపాయలు మట్టిలో కలుస్తున్నాయి. లోఓల్టేజితో మోటార్లు కాలిపోయి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ ఉన్నప్పటికి దాని ద్వారా సాగుకావాల్సిన 40వేల ఎకరాల భూమికి ఒక్క చుక్కనీరు రాకపోవడంతో సింగూరుపై రైతులు ఆశలు వదులుకోవాల్సి వస్తుంది. తాము ఏటా క్రమం తప్పకుండా శిస్తులు, పన్నులు చెల్లిస్తున్నప్పటికీ నీటి పతకాల మరమ్మతులో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఫలితంగా తాము చాలా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివిధ నీటివనరుల క్రింద సాగవుతున్న భూమి ఎకరాల్లో

నీటి వనరులు	1989-90	1990-91	1991-92	1992-93	1993-94
కాలువలు	14,787	14.479	1,01,793	14,164	11,835
చెరువులు	1,84,832	1,53,497	11,074	93,005	70,979
బావులు	1,96,839	2,22,162	2,28,598	1,79,764	1,18,488
గొట్టపుబావులు	15,816	21,712	42,911	71,743	1,30,184
ఎత్తిపోతల పథకాలు	7,724	9,180	7,011	5,926	3,177
ఇతరవనరులు	175	55	241	592	0

ప్రజాశక్తి విలేకరి, సంగారెడ్డి.

వెల్దుర్తి మండలంలో

అమలుకు నోచుకోని పారిశ్రామికవాడ ప్రతిపాదన

మెదక్‌జిల్లా రామాయంపేట నియోజకవర్గం పరిధిలోని వెల్దుర్తి మండలంలో పారిశ్రామికవాడ ఏర్పాటు ప్రతిపాదన బుట్టదాఖలైంది. గతంలో ఏ.విఠల్‌రెడ్డి ఎమ్మెల్యేగా వుండగా ఖరారయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు ఎవరూ ఆసక్తి చూపక సంబంధిత ఫైళ్లు శాశ్వతంగా అటకెక్కినట్లు భావించాల్సి వస్తోంది.

మెదక్ డివిజన్ పరిధిలో ఎలాంటి పారిశ్రామిక వాడలు లేవు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో చెప్పుకోదగిన సంఖ్యలో ఇక్కడి యువకులకు ఉపాధి లభించలేదు. శ్రీమతి ఇందిరాగాంధీ మెదక్ నుండి ఎం.పి.గా ప్రాతినిధ్యం వహిస్తూ భారత ప్రధానిగా కొనసాగిన సమయంలో కూడా రామాయంపేట నియోజకవర్గంలోని కొల్చారం మండలంలో కూడా 200 ఎకరాల స్థలంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఖరారై, స్థలం అప్పగించడం కూడా జరిగింది. కాని అమలుకు నోచుకోలేదు. ఆ పరిశ్రమల ఏర్పాటుకు ప్రాథమిక వనరులన్నీ ఉన్నప్పటికీ చిత్తశుద్ధితో కృషి చేసేవారు కరువయ్యారు. తాత్కాలిక అభివృద్ధి కార్యక్రమాలే కానీ శాశ్వత ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలు చేపట్టలేదు.

వెల్దుర్తి మండలం హకీంపేట, అచ్చంపేట గ్రామాల శివారులో పారిశ్రామికవాడ ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే శ్రీ ఏ.విఠల్‌రెడ్డి 1991లో నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డికి సమర్పించారు. ఈపారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన 300 ఎకరాల ప్రభుత్వ భూమికి హల్దీవాగు ప్రాజెక్టు అందుబాటులో ఉందని ఆ నివేదికలో పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు సమీపంలోనే గాక ఏడవ నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న ఈ ప్రాంతం పరిశ్రమల అభివృద్ధికి, ఎగుమతి, దిగుమతులకు, రవాణాకు అనువైనదిగా ఉన్నది.

చుట్టుప్రక్కల మెదక్, రామాయంపేట, దొమ్మాట, సిద్ధిపేట, కామారెడ్డి ప్రాంతాలలో ఎలాంటి పరిశ్రమలు లేనందువల్ల వెల్దుర్తి మండలంలో పారిశ్రామికవాడ నెలకొల్పితే కొంతమేరకు నిరుద్యోగ సమస్య తీరుతుందని భావించారు.

ఈ పారిశ్రామికవాడ ప్రతిపాదనలను 18వ జులై 1991వ సంవత్సరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంగారెడ్డిలో జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశమై చర్చించింది. జిల్లా కలెక్టర్ పారిశ్రామికవాడ ఏర్పాటుకు సభ్యుల నుండి సలహాలు కోరారు. ఈ సమావేశంలో ఎ.పి.ఐ.ఐ.సి. హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వి.శివప్రసాదరావు పాల్గొన్నారు. అడ్వయిజరీ కమిటీ సలహాతో పరిశ్రమల శాఖ రంగంలోకి దిగింది. పూర్తిస్థాయి పరిశీలన జరిపి తమ నివేదికను ప్రభుత్వానికి, పటాన్‌చెర్వులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ అధికారులకు అందించారు. ఏడవ నెంబర్ జాతీయ రహదారి వెంట హకీంపేట, అచ్చంపేట హైదరాబాద్‌కు శివారుప్రాంతమని, వీటి మధ్య దూరం 65 కిలోమీటర్లేనని, పటాన్‌చెరు పరిశ్రమల అభివృద్ధి ప్రాంతానికి కేవలం 40కిలోమీటర్లని, తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్‌లో ఏర్పాటు చేయతలపెట్టిన పారిశ్రామిక వాడకు కేవలం తొమ్మిది కిలోమీటర్ల దూరాన ఉందని పేర్కొన్నారు. హల్దీ ప్రాజెక్టు ప్రాంతంలో పారిశ్రామికవాడ ఏర్పాటు చేస్తే సమీపానగల పారిశ్రామికవాడలకు అనుసంధానమైన పరిశ్రమల పురోభివృద్ధికి సాధ్యమవుతుందని వెల్లడించారు.

జాతీయ రహదారి వెంటగల మాసాయిపేట గ్రామం నుంచి హకీంపేట, అచ్చంపేట గ్రామాలకు అప్రోచ్ రోడ్డు కూడా వుందని రీజినల్ మేనేజర్ సర్వే నివేదికలో పేర్కొన్నారు. హల్దీవాగు ప్రాజెక్టు పరిశ్రమల నీటి అవసరాలను కూడా తీర్చుతుందని భావించారు. అప్రోచ్‌రోడ్ల విస్తరణకు రు.16.50లక్షల అంచనావ్యయాన్ని కూడా ప్రతిపాదించారు. వీటికనుగుణంగా హల్దీవాగుపై బ్రిడ్జీ నిర్మాణానికి రు.13.70లక్షలు కూడా అంచనావ్యయంగా ఆమోదించడం జరిగింది. ఈప్రాంతంలో గల 540ఎకరాల భూమిని ప్రభుత్వ మిగులు భూమిగా పేర్కొన్నారు. అదేకాకుండా అసైన్‌మెంట్ భూములు కూడా అందుబాటులో ఉన్నాయని సర్వేలో తేలింది. వీటితోపాటు మాసాయిపేట గ్రామంలో రైల్వేస్టేషన్, విద్యుత్‌లైన్లు ఇతరత్రా సౌకర్యాలనేకం ఉన్నట్లు నివేదించారు. దీని ఆధారంగా పరిశ్రమల స్థాపన, పారిశ్రామిక వాడల ఏర్పాటుకోసం స్థల స్వాధీనానికి ఎ.పి.ఐ.ఐ.సి. అనుమతించింది. పారిశ్రామికవాడ నెలకొల్పడానికి ప్రాథమిక సర్వే పనులు ముగిశాయి. నిధుల మంజూరు, ఇతర పనులు కొనసాగించటానికి నాయకులు పట్టించుకోకపోగా కనీసం దీని గురించి ఆలోచించే వారే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పారిశ్రామికవాడల ఏర్పాటుకు కృషిచేసి ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగసమస్య కొంతవరకైనా తీర్చాలని ఈ ప్రాంతాలవాసులు కోరుతున్నారు.

వి.వి.గిరి, వెల్దుర్తి

గ్రామీణ యువకులకు తోడ్పాటు మా ప్రధాన బాధ్యత

గ్రామ స్థాయిలో యువతకు సామాజిక అవగాహన, జాతీయ భావాన్ని కలిగించి, వారిలో ఉపాధి అవకాశాలను పెంచి ఉన్నత విలువలు కలిగిన సమాజాన్ని తయారు చేయాలన్నదే యువజన సర్వీసుల శాఖ లక్ష్యమని యువజన సంక్షేమ శాఖ అధికారి శ్రీ పి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 'ప్రజాశక్తి' 'మెతుకుసీమ' ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. యువతీ, యువకులలో క్రీడా, సాంస్కృతిక, సమాజసేవ ప్రోత్సహించడంతో పాటు సి.ఎం.ఇ.వై. పథకాన్ని కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం 1996-97 ప్రవేశపెట్టిన సి.ఎం.ఇ.వై. పథకం ద్వారా యువకులు ఒక గ్రూపుగా ఏర్పడి వారి ఆశయాలకు, అవసరాలకు అనుగుణంగా పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం, చిన్న తరహా ఉత్పత్తి పరిశ్రమలను స్థాపించి ఆర్థికంగా ఎదగడానికి ఉపకరిస్తామని శ్రీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ పథకంలో ఒక్కో గ్రామం నుండి 5 నుండి 10 వరకు నిరుద్యోగ యువతీ యువకులు ఒక గ్రూపుగా ఏర్పడి ఏదైనా వ్యాపార యూనిట్ స్థాపనకోసం మండల అభివృద్ధి అధికారికి దరఖాస్తు చేసుకొంటారనీ, వాటిని ఎం.డి.ఓ, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారులు పరిశీలించి అర్హులైన గ్రూపులను జిల్లా యువజన అధికారికి సిఫార్సు చేస్తారన్నారు. ఇలా సిఫార్సు చేసిన దరఖాస్తులను జిల్లా యువజన సర్వీసులు, సి.ఎం.ఇ.వై. కార్యాలయం ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీకి పంపుతారని కలెక్టర్ అధ్యక్షతన ఆ కమిటీ సమావేశమై వారు పెట్టుకున్న పథకం యొక్క ప్రాధాన్యత, మార్కెటింగ్ అవకాశాన్ని బట్టి జిల్లా యువజన సర్వీసు శాఖ గుర్తింపు ఆధారంగా యువజన సంఘాలను సి.ఎం.ఇ.వై. పథకానికి ఎంపిక చేస్తారని శ్రీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఎంపికైన గ్రూపులోని ఇద్దరికి ఎ.పి.పి.సి. వారిచే శిక్షణ ఇస్తారన్నారు. ఎంపికైన సంఘాల తరపున ఇద్దరు గ్రూప్ లీడర్స్‌ని ఎన్నుకొని సేవింగ్ బ్యాంక్ ఎకౌంట్ ప్రారంభించి, గ్రూపు తరపున 15 శాతం జమ చేయగా, సి.ఎం.ఇ.వై. జిల్లా కన్వీనర్ ద్వారా లక్ష రూపాయల స్కీం అయినచో వ్యాపార బ్యాంకులతో నిమిత్తం లేకుండా డి.ఆర్.డి.ఎ, ఇతర కార్పొరేషన్ల ద్వారా రు. 85 వేలు మార్జిన్ మనీ సబ్సిడీ రూపంలో విడుదల చేస్తారని శ్రీ గౌడ్ తెలిపారు. జిల్లాలో సి.ఎం.ఇ.వై. పథకం కింద 96-97 సంవత్సరంలో 340 యువజన సంఘాలను ఎంపిక చేయగా 2,289 మంది లబ్ధిపొందారని ఆయన తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 265 గ్రూపులకు రు. 2.09 కోట్లు విడుదల చేశామని, నిధులు పొందిన యువజన సంఘాలు పాడిపరిశ్రమ, కోళ్ళు, గొర్రెల పెంపకం, ఆటో, ట్రాక్టర్, జిరాక్స్ సెంటర్ వంటి యూనిట్లను నడుపుకుంటున్నారని ఆయన తెలిపారు. డిసెంబర్ చివరి నాటికి అన్ని యూనిట్లకు నిధులు విడుదల చేసి లక్ష్యాన్ని పూర్తి చేస్తామని శ్రీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.



శ్రీనివాస్‌గౌడ్
యువజన సంక్షేమశాఖ అధికారి

'ప్రజాశక్తి' విలేకరి, సంగారెడ్డి.

'జన్మభూమి'ని జయప్రదం చేశాం

సర్పంచ్‌గా రాజకీయాల్లో ప్రవేశించి మండల అధ్యక్షుడిగా ఎన్నికయిన తూప్రాన్ మండలాధ్యక్షుడు శ్రీ గంగుమల్ల ప్రతాప్‌రెడ్డి తాను మండలాధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుండి చేపట్టిన పనులు ఈ విలేకరికి వివరించారు. తూప్రాన్ మండలంలో రెండవ విడత జన్మభూమి కార్యక్రమంలో చేపట్టిన 76 పనులకు రు.1.24 కోట్లు మంజూరయినట్లు తెలిపారు. ఇందులో రరు. 37.50 లక్షలు ప్రజల వాటా కాగా రు.87.45 లక్షలు ప్రభుత్వ వాటా అని చెప్పారు. ఏడవ జాతీయ రహదారి నుండి ముప్పిరెడ్డిపల్లి మీదుగా కొండాపూర్ వరకు మెటల్‌రోడ్డు కూచారం గ్రామం నుంచి హైవే వరకు బి.టి. రోడ్డు, జీడిపల్లి నుంచి హైవే రోడ్డు వరకు బి.టి.రోడ్డు వేయడానికి రు.24 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. బ్యాంక్ భవనం నిర్మాణానికి రు.4లక్షలు ఇన్‌స్పెక్టర్ కార్యాలయం భవనానికి రు.4లక్షలు, సబ్ డివిజనల్ కార్యాలయం భవననిర్మాణానికి రు.3లక్షలచొప్పున నిధులు కేటాయించినట్లుతెలిపారు. రు.40లక్షల వ్యయంతో కిష్టాపూర్, తూప్రాన్‌ల మధ్య చెక్‌డ్యాం తమ హయాంలోనే పూర్తయినట్లు చెప్పారు. వి.ఆర్.డబ్ల్యు.ఎస్.స్కీం క్రింద మండలంలోని మారుమూల గ్రామాలలో 30 రక్షితమంచినీటి పథకా లను రు.49.25లక్షల ఖర్చుతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మండలంలోని మారుమూల గ్రామాలలో పక్కారోడ్లు, బి.టి.రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. మండలంలో 45మంది టీచర్లను నియమించినట్లు చెప్పారు. తూప్రాన్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి తనవంతు పాత్ర నిర్వహించానని, 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రు.15లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. తనకు సహ కరిస్తున్న ఎం.పి.టి.సి.లకు, స్థానిక శాసన సభ్యుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు మార్గదర్శకత్వంలో అనేక పనులు చేస్తున్నామన్నారు.



గంగుమల్ల ప్రతాప్‌రెడ్డి
మండలాధ్యక్షుడు

ప్రజాశక్తి విలేకరి , తూప్రాన్

భూస్వామ్య విధానం కుల దురహంకారాల మధ్య

వ్యవసాయకార్మికుల దుర్భరజీవితాలు

భూస్వామ్య విధానం, దాన్ని అనుసరించి కొనసాగే పెత్తందారీ ధోరణి, కులదురహంకారంతో జిల్లాలోని సుమారు 3,86,229 మంది వ్యవసాయ కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారు. దీనికి తోడు ప్రభుత్వం ధనిక రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలపై సబ్సిడీలు ఇచ్చి నూతన యంత్రాలను ప్రోత్సహిస్తోంది. జిల్లాలో నెలకొన్న వర్షాభావం వల్ల పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయి. జిల్లా వ్యవసాయ కార్మిక కుటుంబాలు 1965 నాటికి 60శాతం అప్పులో ఉండగా వారి సంఖ్య 1997నాటికి 71 నుండి 81శాతానికి పెరిగింది. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 125రోజుల్లో కూడా పనిదొరకడం లేదు. కనీస కూలీల జి.ఓ.లను అధికారులు అమలు చేయటం లేదు. జోన్లవారీగా వివిధరకాల పనులకు, పనులవారీగా స్త్రీ-పురుషులకు సమానకూలీలు పొందాల్సి ఉండగా స్త్రీలు దినసరి కూలీ రూ.15 నుండి 20, పురుషులు రూ.20 నుండి 30 పొందుతున్నారు. ఇప్పటికీ దళితులకు హోటళ్లలో వేరే గ్లాసుల్లో టీ ఇస్తారు. గ్రామాల్లో అంటరానితనం అలాగే కొనసాగుతున్నది. దళితులు సాంఘిక బహిష్కరణకు గురవుతున్నారు. మునిపల్లి మండలం కవ్వంపల్లి గ్రామంలోని 'టీ' హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంచలనం సృష్టించగా పుల్కల్ మండలం కోర్పోల్ గ్రామంలో కులం పేరుతో ఆలయం ముందున్న రావిచెట్టును ఎక్కనివ్వకపోవటంతో రాష్ట్రంలోనే సంచలనం సృష్టించింది. జిల్లాలోని బడానాయకులు సైతం అంటరానితనాన్ని పోషించి వ్యవసాయ కూలీలను తీవ్ర వివక్షతకు గురిచేస్తున్నారు.

గత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో ప్రతి ఏటా 40వేల హెక్టార్లలో వరిసాగు చేయాల్సి ఉండగా వర్షాభావ పరిస్థితులతో 20వేలకు తగ్గిపోయింది. వివిధరకాల పంటలు మొత్తం 3,11,521 హెక్టార్లలో సాగుచేయాల్సి ఉండగా 2,97,294 హెక్టార్లలో సాగైంది. జిల్లాలోని 45మండలాల్లో, 41మండలాల్లో కరువు పరిస్థితులుండగా వ్యవసాయ కార్మికులకోసం ఎటువంటి ప్రత్యేక ఉపాధి పథకాలు చేపట్టకపోగా ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో శ్రమదానానికి పిలుపునిచ్చింది.

పంటలవారీగా ఖరీఫ్‌సాగు

పంటపేరు	సాగుచేయాల్సిన భూమి హెక్టార్లలో	ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగైనది
వరి	66,256	53,671
జొన్న	53,431	44,289
మొక్కజొన్న	60,828	56,256
పెసర	33,834	37,603
మినుము	22,411	28,834
కంది	11,142	10,965
పత్తి	16,902	19,790
పొద్దుతిరుగుడు	5,588	3,388
మిర్చి	5,651	4,737
చెరుకు	18,630	20,303

ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలను మూడుజోన్లగా విభజించి కూలీరేట్లు నిర్ణయించటంతో మనజిల్లాలో రెండవ, మూడవ జోన్‌కింద 18మండలాలు, మూడవ జోన్ కింద 27 మండలాలున్నాయి.

రెండవజోన్

మెదక్, రామాయంపేట, చేగుంట, శంకరంపేట-2, రంగంపేట, పాపన్నపేట,సంగారెడ్డి, పటాన్‌చెరు, న్యాల్‌కల్, రామచంద్రాపురం, సదాశివపేట, పుల్కల్, కొండాపూర్, మునిపల్లి, జహీరాబాద్, రాయికోడ్, ఝరాసంఘం, కోహీర్,

మూడవ జోన్

టెక్మాల్, జిన్నారం, నారాయణఖేడ్, కంగ్టి, కల్హేర్, మనూర్, రెగోడ్, శంకరంపేట-1,అల్లాదుర్గం, నర్సాపూర్,కౌడిపల్లి,హత్నూర్, శివ్వంపేట, వెల్దుర్తి, జోగిపేట, గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేవ్‌పూర్, తుప్రాన్, దౌల్తాబాద్, సిద్ధిపేట, చిన్నకోడూర్, మరుదొడ్డి, దుబ్బాక, మగునూర్, కొల్చారం

జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 3, 12/2/96 ప్రకారం

పొందాల్సిన కూలీరేట్ల వివరాలు

పనిపేరు	రెండవజోన్‌లో పొందాల్సిన కూలీలు రూ.లలో	మూడవజోన్‌లో పొందాల్సిన కూలీలు రూ.లలో
పాలేరు (సంవత్సరానికి)	7,971	6,377.50
ట్రాక్టర్ డ్రైవర్ (నెలకు)	1,793	1,490.00
ప్రధాన మాలి (దినసరి)	42	30.00
మాలి	36	30.00
వాచ్‌మెన్	42	36.00
దుక్కిదున్నుట	40	32.00
విత్తనాలు చల్లుట	39	34.50
నాటుట	39	34.50
కలుపుతీయుట	39	34.50

కోత	39	34.50
వరి కోత, నూర్పిడి	42	34.00
తవ్వుట, పారకొట్టుట	36	30.00
కుప్ప లేదా వామి వేయుట	36	30.00
నరుకుట	36	30.00
పురుగుమందు చల్లుట	58	47.00
ఇతరపనులు	32	30.00
పొగాకుకోత	60	54.00
పొగాకు క్యూరింగ్	48	48.00
పత్తికాయలేరుట	60	54.00
చెరుకుతోట పనులు	60	54.00
ఇతరపనులు	60	54.00
ఎగుమతి, దిగుమతులు	42	36.00

జిల్లాలో రెండులక్షల వరకూ మహిళా వ్యవసాయ కూలీలు ఉండగా, వారికి భద్రతలేక, చేతినిండా పనిదొరకని వ్యవసాయ కార్మిక కుటుంబాలు ధనికరైతు, భూస్వాముల, వడ్డీవ్యాపారుల కుటుంబాలకు వెట్టిచాకిరి చేస్తున్నాయి. నిరక్షరాస్యులైన వ్యవసాయకార్మికులు మూఢనమ్మకాలతో కూడా శ్రమదోపిడి గురవుతున్నారు.

జిల్లాలో హరిజన, గిరిజన, బలహీనవర్గాల ప్రజలు 80శాతం-90శాతం వరకు వ్యవసాయకార్మికులుగా జీవనం కొనసాగిస్తుండగా 10శాతం ప్రజలు మాత్రం భూమి కోల్పోయి వృత్తులు కోల్పోయి వచ్చిన వారు వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారు. ప్రధాన వ్యవసాయం సాగుభూమి 75శాతానికి పైగా ధనిక, భూస్వామ్య పెట్టుబడిదారుల చేతుల్లో ఉండగా, 35శాతం మాత్రం ఇతర వర్గాల చేతుల్లో సాగవుతున్నది. 1948లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కనీస వేతనాల చట్టం, ప్రాంతాలవారీగా రెండు సంవత్సరాల కొకమారు ధరలకనుగుణంగా సవరించాల్సి ఉండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1993లో సవరించి 1995లో సవరించాల్సి ఉండగా 96లో సవరించినప్పటికి జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అలక్ష్యం మూలాన కనీసకూలీలు అమలుకావటం లేదు.

సి.ఐ.టి.యు. సహాయంతో కనీసకూలీకై వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన

వ్యవసాయ కార్మిక సంఘం సి.ఐ.టి.యు. ఆర్థిక, హార్థిక సహకారంతో జిల్లా వ్యాప్తంగా 110 గ్రామాల్లో దాదాపు 5వేల మంది వ్యవసాయ కార్మికుల సమస్యలను సర్వే చేసి కనీస కూలీల అమలుకై జిల్లా కేంద్రంలో జూన్‌నెలలో పెద్దఎత్తున వ్యవసాయ కార్మికులతో ధర్నా నిర్వహించింది. జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కనీస కూలీలు అమలు చేయాలని, అంటరానితనం, కులదోపిడి, పీడనం వ్యవసాయ మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని, పనిలేనిదినాల్లో ప్రత్యేక ఉపాధి కల్పించాలని వ్యవసాయ కార్మికసంఘం డిమాండ్ చేసింది.

కోడూరి రుక్మారెడ్డి
సంగారెడ్డి

ప్రగతిపథంలో పోతంశెట్టి గ్రామ పంచాయతి

తమ గ్రామంలో మండల నిధుల క్రింద రు.90వేలతో కొత్త రోడ్లు వేయించామని, 10మందికి వృద్యాప్య పింఛన్లు మంజూరు చేశామని పోతంశెట్టి గ్రామ సర్పంచు శ్రీమతి విజయలక్ష్మి యాదయ్య తెలిపారు. 50శాతం జన్మభూమి కింద జక్కం చెరువుకు రు.50వేలతో మరమ్మతు చేయించామని, గ్రామంలోని అప్పచెరువుకు రూ.60వేలతో మరమ్మతు చేయించామని తెలిపారు.

గ్రామంలో రు.60వేలతో మురికికాలువలు నిర్మాణం, ఎం.ఎల్.ఎ. నిధులతో వెంకటాపూర్‌లో 'కాన్‌సాన్ మత్తడి' నిర్మాణం జరిగిందని అన్నారు. 150మంది గర్భిణీస్త్రీలకు ఆర్థిక సహాయం ఇప్పించామని తెలిపారు. మరియు గ్రామంలోని వడ్డెర, వడ్రంగి పనిచేసే 26మందికి రు.52వేలతో డి.ఆర్.డి.ఎ. కింద పనిముట్లు ఇప్పించామన్నారు.

వెంకటాపూర్ గ్రామంలో రు.2.50లక్షలతో మంచినీటి సౌకర్యం, రు.2లక్షలతోటి అప్పాజిపల్లిలో మంచినీటి ట్యాంక్ మంజూరు అయిందని వాటిని నిర్మిస్తున్నామని చెప్పారు.

జన్మభూమి కార్యక్రమంలో రు.2లక్షలతో మహబూబ్‌నగర్ కెనాల్‌లో మట్టి తోడించామని, బలహీనవర్గాలకు 24గృహాలు మంజూరు చేశామని ఎ.పి.హెచ్.ఎస్. కింద పోతంశెట్టిపల్లి, అప్పాజీపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో 30గృహాలు ఇప్పించామని, సుమారు రు.2లక్షలతో 10చేతిపంపులు వేయించామని గ్రామంలో పి.డబ్ల్యూ.ఎస్. కింద రు.80వేలతో పైప్‌లైన్ వేశామని రు.25వేలతో అదనపు మోటారు వేశామని తెలిపారు.

గ్రామంలో 150 కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశామన్నారు. 63కె.వి. ట్రాన్స్‌ఫార్మర్ స్థాయిని 100కె.వి.కి పెంచామని, సి.ఎం.ఇ.వై. కింద 63కె.వి. ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశామని తెలిపారు. అలాగే పోతంశెట్టిపల్లి చౌరస్తాలో రు.60వేలతో బి.సి. కమ్యూనిటీ హాల్ నిర్మించినట్లు జె.ఆర్.వై. కింద 6 వ్యవసాయ బోర్లు వేయించినట్లు చెప్పారు. వీటన్నింటికి ఎం.ఎల్.ఎ. శ్రీ దేవర వాసుదేవరావు ఎంతో సహకరించారని అంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

శాస్త్రీయ పరిజ్ఞానం లేక రైతులు నష్టపోతున్నారు

వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులు అమలు చేసే రైతులు అభివృద్ధి సాధిస్తున్నారనీ, ఇందుకు వ్యవసాయ అధికారులు ప్రధానంగా కృషి చేస్తున్నారని మెదక్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ జానకిరామయ్య అన్నారు. మారుమూల గ్రామాల్లోని రైతులు శాస్త్రీయపరిజ్ఞానంలేక పంటలు నష్టపోతున్నారని, మండల, గ్రామీణ స్థాయిలోని వ్యవసాయశాఖాధికారులు రైతులకు శాస్త్రీయపరిజ్ఞానాన్ని అందచేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. కరువు పరిస్థితుల్లోరైతులకు సలహాలు ఇచ్చి అనువైన పంటలు వేయించడానికి కృషి చేయాల్సిన అవసరం వుందన్నారు.

జానకిరామయ్య
వ్యవసాయశాఖాధికారి

జిల్లా వ్యాప్తంగా వరి, చెరకు, మిరప, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు, కంది, మినుములు, పెసర, రాగులు, సజ్జ, మొక్కజొన్న, జొన్న, తదితర పంటలు 3,05,618 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా కరువు పరిస్థితుల దృష్ట్యా 2,57,175 హెక్టార్లలో మాత్రమే ఈ ఏడాది సాగు చేశారని తెలిపారు. నారాయణఖేడ్‌లోని నల్లవాగు ప్రాజెక్టు కింద 17,200 హెక్టార్లు సాగవుతోందని మెదక్‌లోని ఘన్‌పూర్ ప్రాజెక్టుకింద 7.800 హెక్టార్లలో సాగు సామర్థ్యం ఉందన్నారు. రేగోడ్ వద్ద కొత్యాల్‌పల్లి వాటర్ షెడ్ వుండగా జహీరాబాద్ వద్ద న్యాల్‌కల్, నారాయణఖేడ్‌వద్ద కారా ముంగి, కొండాపూర్ వద్ద గోపులా రం, సిద్ధిపేటవద్ద ఓబ్లాపూర్ వాటర్ షెడ్ పథకాలున్నాయని తెలిపారు.

వ్యవసాయరంగం అభి వృద్ధి కోసం రైతులకు శిక్షణ ఇస్తున్నా మని చెప్పారు. పెద్దరైతులకే పరిమితమయ్యే వ్యవసాయ పరిజ్ఞానం శిక్షణా తరగతుల వల్ల పేదరైతులకు కూడా మేలుకలిగిందన్నారు. వ్యవసాయశాఖలో సిబ్బంది కొరత అధికంగా వుందనీ, మన్నూర్, మునిపల్లి, వర్గల్, ఆర్.సి.పురం మండలాల్లో మండల వ్యవసాయ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ; టెక్నికల్ అసిస్టెంట్ పోస్టు, మూడు సబ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా వున్నాయన్నారు. రైతులకు మేలురకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఎనిమిది విత్తన కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్నామని శ్రీ జానకిరామయ్య తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న కరువును తట్టుకొనేందుకు రైతులకు 50శాతం సబ్సిడీపై విత్తనాలను సరఫరా చేస్తున్నామన్నారు.

ప్రజాశక్తి విలేకరి, సంగారెడ్డి

సైనికవ్యూహంతో నిర్మించిన గుడి

200 ఏళ్ళ క్రితం సైనికవ్యూహంతో నిర్మించిన అందోలు శ్రీ రంగనాథాలయం నేడు దేవాదాయ, ధర్మాదాయ శాఖాధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకాగా శిథిలావస్థలో ఉంది. ఈ దేవాలయాన్ని రాణి శంకరమ్మ హయాంలో 1760-74 మధ్య కాలంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. సుమారు అయిదారు ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయం వుంది. ఈ ఆలయం సైనిక వ్యూహానికి అనుగుణంగా నిర్మించినట్లు దేవాలయ కుడ్యాలను చూస్తే అర్థమవుతుంది. ఆలయగోడల నుండి వెలుపలికి తుపాకులు పెట్టేందుకు రంధ్రాలున్నాయి. 1950 ప్రాంతంలో పాలించిన రామినీడు వంశం వారికి రంగనాథుడిపై భక్తి ఎక్కువని చరిత్ర ఆధారంగా తెలుస్తోంది. అందువల్లే జిల్లాలో శ్రీ-రంగనాథ దేవాలయాలు అనేకం వున్నాయి. ఈ రంగనాథాలయం విమానగోపురం లేక చక్రగోపురానికి ప్రత్యేకత ఉంది. ఇందలి పెద్ద చక్రం సుప్రసిద్ధ దేవాలయాలలో వేటిలోనూ కానరాదు. ఆలయంలో మూడు పుష్కరిణిలున్నాయి. వైకుంఠ ద్వారంపై గల గాలిగోపురం మహోన్నతమైనది. ఇంత ఎత్తయిన గోపురం తెలంగాణాలో ఎక్కడాలేదని చెప్పవచ్చు. ఈ గోపురం పైనుండి చూస్తే 40 కి.మీ. దూరాన గల మెదక్ జిల్లా, ఎనభై కి.మీ. దూరాన ఆగ్నేయ దిశగా గల గోల్కొండ ఖిలా కనిపిస్తుంది.

21లక్షలతో అభివృద్ధి పనులు

చిన్నకోడూరు జడ్.పి.టి.సి.

చిన్నకోడూరు మండలాభివృద్ధికి రు.21లక్షలతో వివిధ పనులు చేపట్టినట్లు చిన్నకోడూరు మండల జడ్.పి.టి.సి. సభ్యుడు శ్రీ పరకాల మల్లేశం తెలిపారు. తాను పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటినుండి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రజాశక్తి'కి వివరించారు. జడ్పీ నిధుల నుండి చిన్నకోడూరులోని బి.సి.కాలనీకి పైప్‌లైన్ వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి రు.4లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. మాటిండ్ల గ్రామంలో వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి రు.2లక్షలు, గోనెపల్లి, కస్తూరిపల్లి గ్రామాల్లో వాటర్‌ట్యాంక్‌లకై రు.3.50లక్షల చొప్పున మంజూరు చేయించినట్లు తెలిపారు. గ్రామాలలో మంచినీటి సౌకర్యానికై బోరుమోటార్లు, పైపులైన్ నిర్మాణం చేశామన్నారు. ఇబ్రహీంనగర్‌లో రు.లక్షతో పైప్‌లైన్, పెద్దకోడూర్‌లో పైపులైన్ విస్తరణకు రు.లక్ష, మేడిపల్లి గ్రామంలో రు.2లక్షలతో బోరుమోటార్ మంజూరు చేసినట్లు శ్రీ మల్లేశం చెప్పారు. ఇవేగాక రామంచలో రు.లక్షతో బోరుమోటార్, చంద్లాపూర్‌లో రు.లక్షతో బోరుమోటార్, జక్కాపూర్‌లో రు.లక్షతో పైప్‌లైన్ నిర్మాణం, చిలుకలపల్లిలో రు.లక్షతో బోరుమోటారు ఇప్పించానని ఆయన తెలిపారు. మండలాభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర రవాణా శాఖామంత్రి శ్రీ చంద్రశేఖర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రజాశక్తి విలేకరి, చిన్నకోడూరు.

పంచాయతీ సభ్యుల హక్కులు, విధులు

కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో మంత్రులను సభ్యులు ప్రశ్నలు అడుగునట్లు, ప్రైవేట్ బిల్లులు ప్రవేశపెట్టినట్లు, పంచాయతీ సభ్యులు కూడా సర్పంచ్‌ను ప్రశ్నలు అడగవచ్చు. తీర్మానాలు కూడా ప్రతిపాదించవచ్చు. దీనికి సంబంధించిన నిబంధనలు కొత్త చట్టంలోని 28 వ విభాగంలోనూ, పాత చట్టంలోని 28 వ విభాగం క్రింద జారీ చేయబడిన నియమావళిలోనూ వున్నాయి.

సభ్యులు పంపే ప్రశ్నలను సర్పంచ్ ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ప్రశ్న ఆమోదించబడాలంటే, అందులో అనవసరమైన పేర్లు, స్టేట్‌మెంట్లు వుండరాదు. అదీ మరీ పెద్దదిగా వుండరాదు. వారి వారి అధికార హోదాల్లో తప్ప ప్రశ్నల్లో ఏ వ్యక్తి నడవడికను, ప్రవర్తనను గురించి అడగరాదు. ప్రశ్న అడగదలుచుకున్న సభ్యుడు ప్రశ్న నకలుతో పాటు సర్పంచ్‌కు కనీసం పది రోజులకు ముందు ఒక నోటీస్ పంపాలి. సర్పంచ్ ఆమోదించిన ప్రశ్నలను ఎజెండాలో చేర్చాలి. అలా చేర్చిన ప్రతి ప్రశ్నకు సమావేశాల్లో సర్పంచ్ జవాబు చెప్పాలి. సభ్యులు అవసరమైనప్పుడు అనుబంధ ప్రశ్నలు కూడా వేయవచ్చు. ప్రశ్నలకు ఇచ్చిన జవాబులపై ఎలాంటి చర్చనూ అనుమతించ రాదు. అడిగిన ప్రశ్నను, దానికి ఇచ్చిన జవాబును గ్రామ పంచాయతీ ప్రొసీడింగ్‌లలో (మినిట్స్ బుక్‌లో) నమోదు చేయాలి.

సభ్యులు ప్రతిపాదించదలుచు కున్న తీర్మానంలో ఏదైనా స్పష్టమైన సమస్యను లేవనెత్తాలి. తీర్మానంలో వాద ప్రతివాదనలు, పరికల్పిత విషయాలు వుండరాదు. సభ్యులు పంపే తీర్మానాలను సర్పంచ్ నియమావళి ప్రకారం అనుమతించనూవచ్చు, తిరస్కరించనూవచ్చు. సర్పంచ్ అనుమతించిన తీర్మానం ఎజెండాలో చేర్చబడాలి. సమావేశంలో తీర్మానం ప్రతిపాదించిన సభ్యుని పేరు పిలువగానే ఆయన దాన్ని ఉపసంహరించుకోనూవచ్చు లేదా ప్రతిపాదించనూవచ్చు. ప్రతిపాదించబడిన తీర్మానాన్ని మరొక సభ్యుడు ఉపపాదించాలి. లేకపోతే దానిపై ఎలాంటి చర్చ జరగరాదు. ఆ తీర్మానంపై సర్పంచ్ అనుమతి లేకుండా ఏ సభ్యుడూ 15 నిమిషాలకు మించి మాట్లాడ రాదు. అయితే తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యుడు దానిపై 30 నిమిషాల వరకూ మాట్లాడవచ్చు. తీర్మానంపై చర్చ జరుగుతున్నప్పుడు ఏ సభ్యుడైనా నియమాలకు లోబడి దానికి సవరణలు తీసుకుని రావచ్చు. తీసుకుని రాబడిన ప్రతి సవరణను మరొక సభ్యుడు ఉపపాదించాలి. లేకపోతే ఆ సవరణపై చర్చ జరగరాదు. సవరణల సారాంశాన్ని అసలు తీర్మానాన్ని సర్పంచ్ సభ్యులకు చదివి వినిపించాలి లేదా వివరించాలి. అసలు తీర్మానాన్ని గానీ లేక సవరణలను గానీ ముందుగా ఓటింగ్‌కు పెట్టే అధికారం సర్పంచ్‌కు వుంది. మెజార్టీ సభ్యులు ఆమోదించిన తీర్మానాన్ని లేదా సవరించబడిన తీర్మానాన్ని మినిట్స్‌బుక్‌లో నమోదు చేయాలని స్పష్టంగా నియమావళిలో పేర్కొనలేదు. అయినప్పటికీ దాన్ని మినిట్స్ బుక్‌లో నమోదు చేసి నియమాలకు అనుగుణంగా వుంటే దాన్ని అమలు జరుపవలసిందే.

అర్హతలు, అనర్హతలు, రాజీనామాలు

పంచాయతీ సభ్యుడిగా ఎన్నుకోబడాలంటే ఆ వ్యక్తి పేరు ఓటర్ల జాబితాలో వుండాలి. ఆయనకు 21 సంవత్సరాలు వయస్సు వుండాలి. సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థికి కూడా అర్హతలు వుండాలి.

గ్రామోద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు పంచాయతీ సభ్యులుగా ఎన్నుకొనబడుటకు అనర్హులు. ఎన్నికల నేరాలకు శిక్షించబడిన వ్యక్తులు కూడా అనర్హులే. పౌర హక్కుల చట్టం క్రింద శిక్షించబడిన వ్యక్తులు, ఇతర నేరాలకు రెండు సంవత్సరాలకు తగ్గని శిక్ష విధించబడిన వ్యక్తులు, న్యాయ స్థానంచే అస్వస్థ మనస్కులని ప్రకటించబడిన వ్యక్తులు, చెవిటి, మూగవారు, కుష్టు వ్యాధి పీడితులు, దివాళాకోరులు, దివాళా తీసినట్లు నిర్ధారించమని న్యాయ స్థానానికి దరఖాస్తు పెట్టుకున్న వ్యక్తులు, పంచాయతీ కాంట్రాక్టర్లు, పంచాయతీకి బకాయిలు వున్నవాళ్ళు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయుటకు అనర్హులు. ఒకవేళ ఎవరైనా ఇట్టి అనర్హత గల వ్యక్తులు సభ్యులుగా ఎన్నుకొనబడినప్పటికీ సభ్యులుగా కొనసాగుటకు కూడా వారు అనర్హులే.

సభ్యులుగా ఎన్నుకొనబడిన వారు పంచాయతీకి చెల్లించవలసిన బకాయిలను నోటీస్ అందిన 90 రోజులలోగా చెల్లించనప్పుడు, వరుసగా మూడు పంచాయతీ సాధారణ సమావేశాలకు హాజరు కానప్పుడు, ఇద్దరికన్నా ఎక్కువ మంది సంతానం కలిగి వున్నప్పుడు తమ సభ్యత్వాన్ని కోల్పోతారు. సభ్యుల అనర్హతలకు సంబంధించి అనేక పంచాయతీల్లో వివాదాలు తలెత్తుతున్నాయి. అందువల్ల గ్రామాభివృద్ధి కుంటుపడిపోయి, సర్పంచ్‌లు, సభ్యులు తమ అమూల్యమైన కాలాన్ని అనవసరమైన అల్ప విషయాల కోసం వ్యర్థం చేస్తున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు కొత్త చట్టంలో ప్రవేశపెట్టిన 21, 22 వ విభాగాలననుసరించి ఎవరైనా సభ్యునికి తన పదవి పోయిందని సమాచారం అందించే అధికారం కార్య నిర్వాహక అధికార వర్గాల నుండి తొలగించబడింది.

పై విభాగాల ప్రకారం పంచాయతీకి చెల్లించవలసిన పన్నులు, సబ్‌ఛార్జి మొత్తాలు, ఇతర బకాయిలు సభ్యులు చెల్లించినప్పుడుగానీ, చట్టంలోని ఇతర విభాగాల్లోని నిబంధనల ననుసరించి ఇతర కారణాల వల్ల గానీ సభ్యులకు అనర్హత ప్రాప్తించినప్పుడు అట్టి అనర్హతకు సంబంధించి వర్తమానాన్ని కార్య

నిర్వాహక అధికార వర్గం జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ఆ సభ్యునికి అందజేయాలి. అయితే బకాయిల విషయంలో మాత్రం వాటిని చెల్లించవలసిందిగా కోరుతూ ముందుగా సభ్యునికి నోటీస్ కూడా ఇవ్వాలి. ఆ నోటీస్ అందిన 90 రోజులలోగా బకాయిలు చెల్లించనప్పుడు సభ్యుడు తన పదవి కోల్పోతాడు. కార్య నిర్వహణ అధికారి వున్నచోట ఈ నోటీస్ ఆయనే జారీ చేస్తాడు. లేనిచోట సర్పంచ్ కార్య నిర్వహణ అధికారిగా వ్యవహరిస్తాడు. తానే బకాయిలు పడినప్పుడు సర్పంచ్ తనకు తాను ఈ నోటీస్ జారీ చేసుకుంటాడని అనుకోవడం హాస్యాస్పదం. అందుచేత సర్పంచ్‌లు బకాయిలు పడిన సందర్భాల్లో వాటిని చెల్లించవలసిందిగా కోరుతూ తనిఖీ అధికారులుకానీ, జిల్లా కలెక్టర్‌కానీ సర్పంచ్‌కి నోటీస్ జారీ చేసే పద్ధతి పాత చట్టంలో వుంది. దీనికి సంబంధించిన నియమాలు కొత్త చట్టం క్రింద ఇంకా జారీ కావాల్సి వుంది.

90 రోజుల వ్యవధిలో వరుసగా జరిగిన మూడు సమావేశాలకు హాజరు కానప్పుడు కూడా సభ్యుడు తన పదవి కోల్పోతాడు. ఒకవేళ ఈ వ్యవధిలో మూడు సమావేశాలు జరగకపోతే ఆ సభ్యుడు గత పర్యాయం హాజరైన సమావేశం నుండి వరుసగా జరిగిన మూడు సమావేశాలకు హాజరు కానప్పుడు ఈ అనర్హత ప్రాప్తిస్తుంది. ఈ 90 రోజుల గడువును సభ్యుని పదవీ కాలం ప్రారంభమైన తేదీ నుండి గానీ, ఒకసారి పదవి కోల్పోయిన సభ్యుడు ఆ పదవికి పునరుద్ధరించబడిన తేదీ నుండి గానీ లెక్కించాలి. సమావేశాలకు హాజరు కానందున అనర్హత పొందిన సభ్యుని గురించి కార్య నిర్వాహక అధికార వర్గం సంబంధిత జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక పంపాలి. ఆ నివేదికను పరిశీలించిన తర్వాత ఆ సభ్యునికి నిజంగానే అనర్హత ప్రాప్తించిందని సంతృప్తి పడినప్పుడు జిల్లా పంచాయతీ అధికారి ఆ సభ్యునికి నిజంగానే అనర్హతకు సంబంధించిన వర్తమానాన్ని అందజేయాలి. సమావేశాలకు హాజరు కావడానికి గర్భిణీ స్త్రీల విషయంలో కొంత సడలింపు ఇవ్వబడింది. అయితే గర్భిణీ స్త్రీలు తాము గర్భవతులైనందున సమావేశాలకు హాజరు కాలేకపోతున్నట్లు ఏ తేదీ నుండి తాము హాజరు కాలేకపోతున్నారో అనే విషయాలను పొందుపరుస్తూ కార్య నిర్వాహక అధికార వర్గానికి రాత పూర్వకంగా తెలియపరచాలి. అలాంటప్పుడు పై 90 రోజులు గడువును లెక్కించేటప్పుడు ఆ సభ్యురాలి విషయంలో నాలుగు నెలల కాలాన్ని తీసివేయాలి. సమావేశం తాలూకూ నోటీస్ నిర్ణీత వ్యవధిలో అందనప్పుడు ఆ సమావేశానికి ఎవరైనా సభ్యుడు హాజరు కాకపోయినప్పటికీ ఆయనను అనర్హుడుగా ప్రకటించేందుకు ఆ సమావేశాన్ని లెక్కలోకి తీసుకొనరాదు. ఇందుకోసం కేవలం సాధారణ సమావేశాల్లోనే లెక్కలోకి తీసుకోవాలి. అంటే మూడు రోజుల స్పష్టమైన వ్యవధితో నోటీస్‌లు జారీ చేసిన సమావేశాలను మాత్రమే లెక్కించాలి.

సభ్యుడు సమావేశాలకు హాజరు కాకపోవడం బుద్ధిపూర్వకంగా జరిగినా లేదా తన అదుపులో లేని కారణాల వల్ల జరిగినా అనర్హత ప్రాప్తించడం ఖాయం. ఉదాహరణకు ఎవరైనా సభ్యుని జైలులో నిర్బంధించినప్పుడు ఆయన సమావేశాలకు హాజరు కాలేడు. అలా హాజరుకాకపోవడం ఆయన బుద్ధిపూర్వకంగా చేసిన పని కాదు. తన అదుపులో లేని కారణాల వల్లనే ఆయన సమావేశాలకు హాజరు కాలేకపోతున్నాడు. అయినప్పటికీ ఆయన అనర్హత ప్రాప్తించకుండా తప్పించుకొనజాలడు. కొన్ని సందర్భాల్లో కోరం లేనప్పుడు సమావేశాలు వాయిదా పడతాయి. అలా వాయిదా పడిన సమావేశాలను సభ్యులను అనర్హులుగా ప్రకటించుటకు లెక్కలోకి తీసుకొనరాదు. ఈ నిబంధనల క్రింద సభ్యులకు ప్రాప్తించే అనర్హతలు వాటంతటవే అమలులోకి వస్తాయి. కొన్నిసార్లు అనర్హత పొందిన సభ్యుడు ఆ తర్వాత జరిగే సమావేశాల్లో పాల్గొనడం కద్దు. సకాలంలో ఆయన అనర్హత పొందాడని కార్య నిర్వాహక అధికార వర్గం గమనించకపోవడం వల్ల ఇలా జరుగు తుంటుంది. అలాంటి సభ్యుడు తర్వాత జరిగిన సమావేశాల్లో పాల్గొన్నంత మాత్రాన అనర్హత నుండి తప్పించుకొనజాలడు. ఎవరైనా సభ్యుడు చట్టరీత్యా తన పదవిలో కొనసాగుటకు అనర్హుడయ్యాడని తెలుపుతూ రిజిస్టర్డ్ పోస్ట్‌లో పంపిన నోటీస్ తీసుకొన నిరాకరించినప్పుడు ఆ సభ్యుడికి మరో నోటీస్ ఇవ్వనవసరం లేదు. కావాలనుకుంటే ఆ సభ్యుడే కార్య నిర్వాహక అధికార వర్గం నుండి ఆ నోటీస్ నకలు తీసుకొనవచ్చు. సమావేశాలకు హాజరు కానందున అనర్హత ప్రాప్తించిన సభ్యులకు ఆ విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారి తెలియజేయాలి.

అనర్హత పొందిన సభ్యుడు అప్పీలు చేసుకోవడానికి సంబంధించిన పద్ధతి 21 వ విభాగంలో పొందుపరచబడింది. సమావేశాలకు హాజరు కానప్పుడు ప్రాప్తించిన అనర్హత విషయంలో ఆ సభ్యుడు నోటీస్ అందిన 30 రోజుల్లోగా తన సభ్యత్వాన్ని పునరుద్ధరించమని పంచాయతీకి దరఖాస్తు పెట్టుకోవచ్చు. అట్టి దరఖాస్తు పెట్టుకోగానే ఆయన సభ్యత్వం పునరుద్ధరించబడినట్లే. ఈ పునరుద్ధరణకు సంబంధించిన సమాచారాన్ని కార్య నిర్వాహక అధికార వర్గం మరుసటి సమావేశానికి తెలియపరచాలి. ఇలాంటి సభ్యుడు మరొక పర్యాయం సమావేశాలకు హాజరు కానందున అనర్హత పొందినప్పుడు నోటీస్ అందిన 30 రోజులలోగా తన సభ్యత్వాన్ని పునరుద్ధరించమని పంచాయతీకి దరఖాస్తు పెట్టుకోవాలి. ఆ దరఖాస్తు మీద పంచాయతీ దాని ఇష్టమైన నిర్ణయం చేయవచ్చు. అంటే కావాలనుకుంటే ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరించవచ్చు లేదనుకుంటే తిరస్కరించవచ్చు.

చట్టంలోని ఏ విభాగం క్రిందనైనా అనర్హత పొందినట్లు సమాచారం అందిన ఏ సభ్యుడైనా అట్టి సమాచారం అందిన రెండు నెలల్లోగా జిల్లా మునసబుకు అప్పీలు చేసుకోవచ్చు. అటువంటి అప్పీలును ఆ సభ్యుడే కాక మరే ఇతర సభ్యుడైనా అతని బదులు చేయవచ్చు. సభ్యుడు ఎవరూ అప్పీలు చేయనప్పుడు పంచాయతీ గానీ, కమిషనర్‌గానీ అటువంటి అప్పీలు దాఖలు చేయమని కార్య నిర్వాహక అధికార వర్గాన్ని ఆదేశించవచ్చు. అటువంటి ఆదేశాలు అందినప్పుడు కార్య నిర్వాహక అధికార వర్గం విధిగా అప్పీలు దాఖలు చేయాలి. సభ్యులుగానీ, కార్య నిర్వాహక అధికార వర్గంగానీ చేసిన అప్పీలుపై నిర్ణయం జరుగునంతవరకూ అనర్హత పొందిన సభ్యుడు పదవిలో కొనసాగుతూనే వుంటాడు. 14 (6) వ విభాగం రీత్యా సభ్యుల అనర్హతలకు సంబంధించిన అన్ని నిబంధన లు సర్పంచ్‌లకు కూడా వర్తిస్తాయి.

సహకార సంఘముల ఏర్పాటు: నిర్వహణ

సెక్షన్ 19. సభ్యత్వమునకు అర్హత:

(1) ఉప విధులకు లోబడి సహకార సంఘ సేవలను వినియోగించ దలచుకొను ఏ వ్యక్తియైనను, సభ్యత్వ బాధ్యతలను అంగీకరించుటకు మరియు ఈ సహకార సంఘ ఉప విధులలో నిర్దిష్టపర చినట్టి ఇతర షరతులను నెరవేర్చుటకు తన అంగీకారమును తెలుపవచ్చును. అటు పిమ్మట సంఘము తన సేవలను దరఖాస్తు దారుకు అందించగల స్థితిలోనున్నదను షరతుకు మరియు అవే సేవలు లేదా అవే మోస్తరు సేవలను సమకూర్చుచూ, ఈ చట్టము 1964 క్రింద రిజిస్టరయిన సహకార సంఘములో దరఖాస్తుదారు ఇదివరకే సభ్యుడిగా వుండరాదను షరతుకు లోబడి అతనిని సభ్యునిగా చేర్చుకోవచ్చును.

(2) ఉప విధులలో నిర్దిష్టపరిచిన ప్రక్రియననుసరించి సభ్యులను చేర్చుకొనుటకు, సభ్యత్వమును తొలగించుటకు ఎన్నికయిన బోర్డు తత్సమయమున ఎన్నికైన బోర్డు లేదా అది లేని యెడల సర్వసభ్య మండలిమాత్రమే చేయవలెను.

(3) సభ్యుడిగా చేర్చుకోబడిన వ్యక్తి, ఉప విధులలో నిబంధించునట్టి నిబంధనలను పాటించిన మీదట మాత్రమే, ఓటు హక్కుతోబాటు, సభ్యత్వ హక్కులను వినియోగించవచ్చును. అయితే ఒక వ్యక్తి, ఓటు హక్కు కలిగి వుండుటకు కనీసము ఒక సంవత్సరంపాటు సభ్యుడిగా వుండవలెను.

సెక్షన్ 20. సర్వసభ్య మండలి:

(1) ఈ చట్టము నిబంధనలకు , ఉప విధులకు లోబడి, సహకారసంఘము యొక్క అంతిమ ప్రాధికారము సర్వసభ్య మండలి యందు నిహితమై వుండును.

అయితే సహకార సంఘము విస్తృతమైనప్పుడు లేదా దాని సభ్యులు చాలామంది సమర్థవంతమైన నిర్ణయములు తీసికొనుటకు ప్రాతినిధ్య సర్వసభ్య మండలి ఏర్పాటు అవసరమని భావించిన యెడల, ఉప విధులలో నిర్దిష్టపరిచినట్టి రీతిలో మరియు అట్టి కృత్యములతో ప్రాతినిధ్య సర్వసభ్యమండలిని ఏర్పాటు చేయవచ్చును.

(2) ఉప విధులలో నిర్దిష్టపరిచిన ఇతర విషయములతోపాటు, ఈ క్రింది విషయములతో సంఘము యొక్క సర్వసభ్య మండలి వ్యవహరించవలెను. అవేమనగా:-

(ఎ) ఉప విధులకు సవరణలు:

(బి) డైరెక్టర్ల ఎన్నిక మరియు తొలగింపు

(సి)(1) దీర్ఘకాలిక సమ్యక్‌దృష్టి ప్రణాళిక మరియు బడ్జెట్

(2) వార్షిక నిర్వహణ ప్రణాళిక మరియు బడ్జెట్

(3) రిజిస్ట్రారువద్ద ఫైలు చేయుటకు కార్యకలాపముల యొక్క వార్షిక నివేదికను

(4) రిజిస్ట్రారు వద్ద ఫైలు చేయుటకు ఆడిటర్ల నివేదికను, లెక్కల వార్షిక ఆడిటు వివరణను

(5) ప్రత్యేక ఆడిటు నివేదిక లేదా పరిశీలన నివేదిక ఏమైనా వున్నచో, వాటిని

(6)ఆడిటు, ప్రత్యేక ఆడిటు మరియు /లేదా పరిశీలన ఏవేని వున్నచో వాటికి సంబంధించిన అనువర్తనా నివేదికలను పర్యాలోచించుట.

(డి) ఆడిటర్లనియామకము మరియు తొలగింపునుఆమోదించుట

(ఇ) మిగులు మొత్తపు వ్యయము

(ఎఫ్) లోటునిర్వహణ

(జి) నిర్దిష్ట రిజర్వు నిధుల మరియు ఇతర నిధుల ఏర్పాటు

(హెచ్) రిజర్వునిధుల మరియు ఇతర నిధుల వాస్తవవినియోగము సమీక్షించుట

(ఐ) డైరెక్టర్ల సమావేశంలో హాజరుపై ముఖ్యకార్యనిర్వాహకుని నివేదికను సమీక్షించుట, మరియు డైరెక్టర్లు సహకార సంఘముతో జరిపిన వ్యాపారమును గూర్చి సమీక్షించుట.

(జె) ప్రాతినిధ్య సర్వసభ్య మండలి నియామకము, తిరిగి ఏర్పాటు ఎత్తివేయుట

(కె) ఎవరేని డైరెక్టర్ లేక ఏదేని కమిటీ యొక్క సభ్యుడు లేక ఇంటర్నల్ ఆడిటర్ ఆ హోదాలో అతని కర్తవ్యములకు లేక సంబంధిత సమావేశములలో అతని హాజరికి సంబంధించి చెల్లించవలసిన ప్రతిమూల్యము.

(ఎల్) సమాఖ్యలో సహకార సంఘము యొక్క సభ్యత్వము

(ఎం) ఇతర వ్యవస్థాపనలతో సహకారము మరియు దానిని సమీక్షించుట

(ఎన్) అనుబంధ వ్యవస్థాపనలను ప్రారంభించుట మరియు సమీక్షించుట

(ఓ) సంఘము యొక్క విఘటన; మరియు

(పి) ఈ చట్టపు ఇతర నిబంధనల క్రింద సర్వసభ్య మండలి నుండి ఆశించిన అన్ని ఇతర కృత్యములు

సెక్షన్ 21. డెరెక్టర్ల బోర్డు:

ఈ చట్టము మరియు ఉప విధుల యొక్క నిబంధనలనుసరించి ప్రతి సహకార సంఘమునకు డైరెక్టర్ల బోర్డు ఏర్పాటు చేయబడవలను. మరియు సంఘ వ్యవహారాల నిర్వహణకై ఆదేశములిచ్చు వానిని దానికి అప్పగించవలెను.

(2) బోర్డు యొక్క డైరెక్టర్ల సంఖ్య వారి పదవీ కాలావధుల గుణిజముగా వుండవలెను.

(3) డైరెక్టర్ల పదవీ కాలావధి ఏ సమయములోనైనను అంతమగుట వలన ఏర్పడునట్టి ఖాళీలు బోర్డుయొక్క మొత్తము సంఖ్యలో సగముకంటే తక్కువగా వుండునట్లు విభిన్న పదవీకాలావధులను డైరెక్టర్ల బోర్డు కలిగి వుండవలెను. అయితే డైరెక్టర్ల పదవీ కాలము ఐదు సంవత్సర ములకు మించరాదు.

అంతేకాక మొదటి ఎన్నికలో డైరెక్టర్లందరినీ ఒకేసారి ఎన్నుకొనవలెను. మరియు వేరువేరు పదవీ కాలావధులను నిర్దిష్టపరుచు చూ లాట్లు తీయుటవలన వారి పదవీకాలావ ధులు విభిన్నమైనవిగా వుండును.

(4) ఉపవిధులలో నిర్దిష్టపరచు బడునట్టి ప్రయాణమునకు అదనముగా ఒక వ్యక్తి...

(ఎ) ఉప విధులలో నిర్దిష్టపరచి నట్టు సభ్యుడుగా ఓటు చేయుటకు లేదా కొనసాగుటకు గల హక్కును ఎప్పుడైనను కోల్పోయినచో

(బి) ఉప విధులలో నిర్దిష్టపరిచిన ఏదేని ఇతర నిరర్హతకు లోనైనచో... డైరెక్టరుగా ఎంపికగుటకు అనర్హుడగును.

(5) ఉప విధులలో నిర్దిష్టపరచ బడునట్టి ప్రమాణమునకు అదనముగా ఉపపరిచ్ఛేదము (4) లో నిర్దిష్టపరచిన ఏవేని నిరర్హతలకు ఒక వ్యక్తి లోనైనచో, లేక..

(ఎ) గైరుహాజరగుటకు అనుమతి తీసుకొన కుండా వరుసగా మూడు బోర్డు సమావేశ ములక స్వయముగా హాజరుకానిచో

(బి) గైర్హాజరగుటకు అనుమతి తీసుకొన కుండా ఏదేని సర్వసభ్య సమావేశము నకు స్వయముగా హాజరుకానిచో

(సి) ఈ చట్టము క్రింది శాస్తి విధించబడినచో, డైరెక్టరుగా వుండుట విరమించవలెను

(6) ఉపవిధులలో నిర్దిష్టపరచ బడునట్టి ప్రమాణమునకు అదనముగా, బోర్డు డైరెక్టర్లు సహకార సంఘము యొక్క డెరెక్టర్లుగా వున్న కాలములో..

(ఎ) వారు ఉపవిధులలో నిర్దిష్టపరచిన గడువులోపల మరియు పదవీ కాలావధులు ముగియుటకు ముందు ఎన్నికలు నిర్వహించినచో

(బి) వారు వార్షిక సర్వసభ్యమండలి సమావేశమును, సహకార లెక్కల సంవత్సరము ముగిసిన ఆరు మాసముల లోపు లేక సర్వసభ్య మండలి అభ్యర్థిత సమావేశమును నిర్దిష్ట గడువులోపు నిర్వహించనిచో;

(సి) వారు ఆడిటర్ల నివేదికతో సహా గత ఆర్థిక సంవత్సరపు ఆడిట్ అయిన లెక్కలను సర్వసభ్య మండలి ముందు వుంచనిచో, బోర్డు డైరెక్టర్లుగా ఎంపిక అగుటకు మూడు సంవత్సరముల కాలావధిపాటు నిరర్హతకు లోనగుదురు. మరియు వారు ఏదేని సహకార సంఘము యొక్క డైరెక్టర్లుగా కొనసాగుటకు అనర్హులగుదురు

(7) రెండు సంవత్సరములకు మించి అస్తిత్వములో వున్న ఒక సంఘము యొక్క బోర్డు డైరెక్టరుగా ఎంపిక చేయుటకు అర్హత కలిగి వుండు నిమిత్తము ఒక సభ్యుడు....

(ఎ) ఎన్నిక సంవత్సరమునకు అవ్యవహిత పూర్వము కనీసం రెండు సంవత్సరములు సహకార సంఘములో ఓటు వేయు సభ్యునిగా ఉండవలెను.

(బి) ఎన్నికలకు అవ్యవహిత పూర్వము జరిగిన సహకార సంఘ సర్వసభ్య మండలి సమావేశములు రెండింటికి హాజరై వుండవలెను.

(8) సహకార సంఘము ప్రతి డైరెక్టరు మరియు ఉద్యోగి తన అధికార ములను వినియోగించునప్పుడు మరియు కర్తవ్యములను నిర్వర్తించు నప్పుడు:-

(ఎ) నిజాయితీతోనూ, సద్భావము తోనూ మరియు ఆ సహకార సంఘం సర్వోత్కృష్ట హితముల దృష్ట్యా పని చేయ వలెను.

(బి) యుక్తముగా ప్రాజ్ఞుడైన వ్యక్తి అటువంటి పరిస్థితులలో వ్యవహరించు నట్లుగా తగిన శ్రద్ధ, జాగురూకత మరియు నైపుణ్యములతో తన అధికారములను వినియోగించవలెను.

(9) సహకార సంఘము యొక్క డైరెక్టర్ లేదా ఉద్యోగి దుర్వినియోగము, నమ్మకద్రోహము లేదా ఏదేని ఇతర చర్య చేయకపోవుట లేక చేయుట వలన దానికి నష్టము వాటిల్లినప్పుడు, శాసనము క్రింద అతడు లోనగు నట్టి క్రిమినలు చర్యకు భంగము లేకుండా ఆ నష్టము భర్తీ చేయుటకు అతడు స్వయముగా బాధ్యుడై వుండును.

సెక్షన్ 22. డైరెక్టర్ల బోర్డు యొక్క అధికారములు మరియు కృత్యములు:

(1) బోర్డు ఉపవిధులననుసరించి....

(ఎ) సభ్యత్వమును చేర్చుకొనుటకు మరియు రద్దు చేయుటకు;

(బి) ఛైర్ పర్సన్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనుటకు;

(సి) ఛైర్ పర్సన్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను పదవి నుండి తొలగించుటకు;

(డి) ముఖ్య కార్యనిర్వాహకుని నియమించుటలకు మరియు తొలగించుటకు;

(ఇ) సిబ్బంది సంఖ్యను నియతము చేయుటకు;

(ఎఫ్) ఈ క్రింది వాటికి సంబంధించిన యధానములను రూపొందించుటలకు; సభ్యులకు సేవలను ఏర్పాటు చేయుట, వ్యవస్థీకరించుట మరియు వాటిని సమకూర్చుట;

(ఎ)సహకార సంఘ సిబ్బంది భర్తీ మరియు వారి సేవా షరతులు;

(బి)నిధుల అభిరక్ష మరియు పెట్టుబడి పెట్టు విధానము;

(సి)లెక్కలను నిర్వహించు రీతి;

(డి)వివిధ నిధుల సమీకరణ, వినియోగము మరియు పెట్టుడి;

(ఇ) ఫైలు చేయవలసిన శాసనాత్మక-రిటర్నులతో సమాచార పద్ధతి మానిటరింగు మరియు మేనేజిమెంటు;

(ఎఫ్) సహకార సంఘము ప్రయోజనకరమైన రీతిలో విధులను నిర్వహించుటకు అవసరమైన ఏవేని ఇతర అంశములు మరియు విషయములు;

(జి) సర్వసభ్య మండలి ఆమోదమునకై వార్షిక నివేదిక, వార్షిక ఆర్థిక వివరణ, ప్రణాళిక మరియు బడ్జెట్ సమర్పించుటకు;

(హెచ్) ఆడిట్ మరియు అనువర్తన నివేదికను పర్యాలోచించుట మరియు వాటిని సర్వసభ్య మండలి సమక్షమున వుంచుటకు;

(ఐ) ఇతర సహకార సంస్థల సభ్యత్వమును సమీక్షించుటకు;

(జె) సర్వ సభ్య మండలి ప్రత్యాయోజనము చేయు ఏవేని ఇతర కృత్యములను నిర్వహించుటకు ప్రాధికారము కలిగి యుండును.

(2) ఎన్నికైన సభ్యుల నుండి బోర్డు ఛైర్ పర్సన్‌ను ఎన్నుకొనవలెను. మరియు అతడు ఉపవిధులననుసరించి....

(ఎ) బోర్డు మరియు సర్వసభ్య మండలి సమావేశములకు అధ్యక్షత వహించవలెను;

(బి) బోర్డు నిర్ణయము తీసుకొని ఏదేని విషయంలో ఓట్లు సమానముగా వచ్చినచో నిర్ణాయక ఓటును కలిగి యుండును;

(సి) బోర్డు ప్రత్యాయోజనము చేయునట్టి మరియు బోర్డు రూపొందించిన విధానములు మరియు ఆమోదించిన తీర్మానములలో నిర్దిష్ట పరిచినట్టి ఏవేని ఇతర అధికారములను వినియోగించవలెను.

సెక్షన్ 23. ఎన్నికలు

(1) సంఘము యొక్క డైరెక్టర్ల ఎన్నికలను నిర్వహించవలసిన బాధ్యత పదవియందున్న సహకార సంఘము యొక్క బోర్డుదై యుండును.

(2) నిష్క్రమించు డైరెక్టర్ల పదవీ కాలావధి ముగియక ముందే సంఘము ఉప విధుల ప్రకారం ఎన్నికలు జరపవలసి ఉంటుంది.

(3) పదవి నుంచి నిష్క్రమించు డైరెక్టర్ల పదవీ కాలావధి ముగియ డైరెక్టర్లు ఎవరూ లేని యెడల రిజిస్ట్రారు, ఇరువది అయిదు మంది కంటే తక్కువ కాని సభ్యులు లేక సంఘము యొక్క మొత్తము సభ్యులలో అయిదు శాతం సభ్యులు ఇందులో ఏ సంఖ్య తక్కువో అంత మంది చేసిన విన్నపముపై గాని లేక తనంత తానుగాగాని ఎన్నికలను నిర్వహించు నిర్దిష్ట ప్రయోజనము నిమిత్తము 30 రోజులలో తాత్కాలిక బోర్డు నియమించుట కొరకు సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయవలెను.

(4) ఉప పరిచ్ఛేదము (3) క్రింద నియమించబడిన తాత్కాలిక బోర్డు కాలావధి, ఎన్నికలను నిర్వహించుటకు ఉపవిధుల క్రింద అవసరమైన కనీస కాలావధికి అదన ముగా ఒక మాసమునకు మించి ఉండరాదు. ఉప విధులననుసరించి క్రమబద్ధమైన బోర్డు ఎన్నుకోనబడిన వెంటనే తాత్కాలిక బోర్డు పని చేయుట విరమించవలెను.

(5) డైరెక్టర్లు ఏ కాలావధికి ఎన్నుకొనబడినారో అంత వరకే పదవి యందు ఉందురు. ఈ కాలావధి ముగిసినప్పుడు క్రొత్తగా ఎన్నుకొన బడిన డైరెక్టర్లు పదవిని స్వీకరించవలెను.

(6) ఉప విధులలో అట్లు నిబంధించ బడినచో, డైరెక్టర్లు తిరిగి ఎన్నుకొనబడుటకు అర్హులై యుందురు.

సెక్షన్ 24.సమావేశములు

(1) బోర్డు మరియు సర్వ సభ్య మండలి సమావేశములు ఎంత తరచుగా మరియు ఏ రీతిలో జరుపవలెనో సహకార సంఘము యొక్క ఉప విధులలో నిర్దిష్టపరచవలెను. ఏమైనప్పటికినీ, బోర్డు కనీసము మూడు మాసములకొక పర్యాయము సమావేశము కావలెను మరియు సర్వసభ్య మండలి కనీసము సంవత్సరమునకొక పర్యాయము సమావేశము కావలెను.

(2) సమావేశము ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ సహకార సంఘము యొక్క సభ్యులలో కనీసము పదవ వంతు మంది లేక ఉప విధులలో నిబంధించినంత మంది సభ్యులు సంతకము చేసిన అభ్యర్థన అందిన మీదట ముప్పది దినముల లోపల బోర్డు సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయ వలెను. మరియు ఏదేని అట్టిఅభ్యర్థన ప్రతిపా దించబడిన ఎజెండాను సమావేశము జరుప వలసివచ్చిన కారణములను కలిగియుండవలెను.

(3) గడువులోపల వార్షిక సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయుటలో బోర్డు విఫలమైన యెడల, రిజిస్ట్రార్ అభ్యర్థిత సమావేశమును లేదా సందర్భానుసారం వార్షిక సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయుటకు సమర్థత కలిగియుండును.

(4) ప్రతి సహకార సంఘము మినిట్సు పుస్తమలో సర్వసభ్య మండలి యొక్క ప్రతి సమావేశములోనూ బోర్డు డైరెక్టర్ల ప్రతి సమావేశములోనూ జరిగిన ప్రొసీడింగ్‌ల న్నింటి మినిట్సును రికార్డు చేయవలెను.

(5) ఆ సమావేశము ముగిసినప్పటి నుండి ముప్పది దినముల లోపల, దానికి ఆహ్వానింపబడిన సభ్యులందరికీ, అట్టి మినిట్సును తెలియపరచవలెను.

(6) అట్లు రికార్డు చేయబడిన మినిట్సుపై, సదరు సమావేశమునకు అధ్యక్షత వహించిన వ్యక్తి సంతకము చేయవలెను.

- 1995 సహకార చట్టం నుండి.

సర్పంచ్‌ల పదవీచ్యుతి విధానం

తమ విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన సర్పంచ్‌లనుగాని, ఉప సర్పంచ్‌లనుగాని, సభ్యునిగాని కలెక్టర్ పదవి నుండి తొలగించవచ్చు. అట్లు తొలగించుటకు ముందు వారికి సంజాయిషీ చెప్పుకునే అవకాశం ఇవ్వబడుతుంది. వారిచ్చిన సంజాయిషీని పరిశీలించిన మీదట వారిని పదవి నుండి తొలగిస్తూ ప్రకటన జారీ చేయవచ్చు లేదా మందలింపుతో వదిలివేయ వచ్చు. ఆ విధంగా పదవి నుండి తొలగింపబడిన వారు రెండు సంవత్సరాల కాలంలోపు తిరిగి ఆ పదవులకు ఎన్నుకొనబడుటకు అనర్హులు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా సర్పంచ్‌నుగాని, ఉప సర్పంచ్‌నుగాని, సభ్యునిగాని మూడు నెలల కాలం వరకు కలెక్టర్ సస్పెండ్ చేయవచ్చు. సస్పెండ్ చేయుటకు ముందు సర్పంచ్‌కుగాని, ఉపసర్పంచ్‌కుగాని, సభ్యునికి గాని సంజాయిషీ చెప్పుకొనుటకు చట్టరీత్యా అవకాశం ఇవ్వవలసి ఉంది. సస్పెన్షన్ కాలాన్ని మరొక మూడు నెలల వరకు పొడిగించే అధికారం ప్రభుత్వానికిఉంది. సస్పెన్షన్‌లో ఉన్న వ్యక్తి తన హోదాకు సంబంధించిన ఏ అధికారాన్నీ వినియోగించరాదు. కాని విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చించుటకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాత్రం పాల్గొనవచ్చు.

సర్పంచ్‌నుగాని, ఉపసర్పంచ్‌ను గాని, సభ్యునిగాని పదవి నుండి తొలగిస్తూ కలెక్టర్ జారీ చేసే ప్రకటనలో తొలగింపు తేదీకి మధ్య 30 రోజులకు (ప్రభుత్వం జారీ చేసిన కార్యనిర్వాహక సూచనల ననుసరించి) తగ్గని గడువు ఇవ్వబడుతుంది. ఉదాహరణకు ఒకరిని పదవి నుండి తొలగిస్తూ 1వ తేదీన కలెక్టర్ ప్రకటన జారీ చేస్తు ఆ ప్రకటన ఆ నెల 30వ తేదీ వరకు పదవినుండి తొలగించబడిన వ్యక్తి పదవిలో కొనసాగుతూనే ఉంటాడు. 31వ తేదీన మాత్రమే పదవి నుండి వైదొలుగుతాడు.

ఈ మధ్యకాలంలో పదవి నుండి తొలగించబడిన వ్యక్తి కలెక్టర్ ఉత్తర్వులపై ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవచ్చు. అట్టి తొలగింపు ఉత్తర్వులు అమలులోకి రాకుండా ప్రభుత్వం వాయిదా వేయవచ్చు. పదవి నుండి తొలగించబడిన వ్యక్తి ప్రభుత్వానికి అప్పీలు చేసుకొనుటకు దానిపై ప్రభుత్వం నిలుపుదల ఉత్తర్వులు జారీ చేయడానికి వీలు కల్పించడమే ఈ 30 రోజుల గడువుకు వెనుకగల ప్రధానోద్దేశ్యం.

అదేవిధంగా విధి నిర్వహణలో వైఫల్యం చెందిన పంచాయతీలను రద్దు చేసేందుకు ప్రభుత్వానికి అధికారాలున్నాయి. ఒక పంచాయతీని రద్దు చేసినప్పుడు దానిని ఎప్పుడు పునరుద్ధరించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. అయితే రద్దు చేసిన గ్రామ పంచాయతీనివిధిగా ఆరునెలల్లోగా పునరుద్ధరించాలి. ఆ తేదీన ఆ పంచాయతీ లోని సర్పంచ్, సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయి. ఇవి యాధృచ్ఛిక ఎన్నికలు మాత్రమే. అంటే ఈ ఎన్నికలలో ఎన్నికైన సర్పంచ్, సభ్యులు పూర్తిగా అయిదు సంవత్స రాల కాలం పదవిలో ఉండరు. మరుసటి సాధారణ ఎన్నికల వరకు మాత్రమే పదవిలో ఉంటారు.

ఇటీవల వరకు సభ్యుల సహకారం లేనందున సర్పంచ్ ప్రవేశపెట్టిన తీర్మానాలు వీగిపోయినప్పుడు పరిపాలనలో ప్రతిష్టంభన ఏర్పడిన కారణంగా పంచాయతీలను రద్దు చేయుట పరిపాటిగా ఉండేది. కానీ 1981లో జరిగిన మూడవ సాధారణ ఎన్నికలలో సర్పంచ్‌ని గ్రామంలో గల ఓటర్లందరూ నేరుగా ఎన్నుకొనే పద్ధతిని ప్రవేశపెట్టారు. దాని వల్ల కొన్ని పంచాయతీలలో సర్పంచ్‌కీ, సభ్యులకీ మధ్య సయోధ్య లేకుండా పోయింది. అందువల్ల అటువంటి పంచాయతీలలో సర్పంచ్‌లు ప్రవేశపెట్టిన తీర్మానాలన్నీ వీగిపోవడం, తద్వారా పరిపాలనలో ప్రతిష్టంభన ఏర్పడటం జరుగుతోంది. అలాంటి పంచాయతీలను రద్దు చేసినప్పుడు సర్పంచ్ మాత్రమే గాక సభ్యులు కూడా పదవులను కోల్పోతారు. ఇక్కడ సర్పంచ్ తప్పు ఎంత మాత్రం లేదు. కేవలం సభ్యులదే తప్పు. ఎందుకంటే సర్పంచ్ ప్రవేశపెట్టిన తీర్మానాలు పూర్తిగా వ్యతిరేకించే బదులు సభ్యులు వాటికి సవరణలు ప్రతిపాదించవచ్చు. లేదా సభ్యులే కొన్ని ప్రతిపాదనలు తయారు చేసి మరుసటి సమావేశం తాలూకు ఎజెండాలో వాటిని చేర్చవలసిందిగా కోరవచ్చు. ఆ సమావేశాలు గ్రామీణాభివృద్ధికి తోడ్పడే విధంగా సరైన తీర్మానాలను రూపొందించాలి. మెజారిటీ సభ్యులు ఆ విధంగా ప్రవర్తించినప్పుడు వారి నిర్ణయాలను ఇష్టమున్నా, లేకపోయినా సర్పంచ్ అమలు జరుపవలసిందే. అలా అమలు జరపనప్పుడు సర్పంచ్‌పై చర్య తీసుకొనబడుతుంది. దీని గురించి 1వ అధ్యాయంలో "సమావేశాలు' ' అనే శీర్షిక కింద ఇంకా విపులంగా వివరించబడింది.

విశ్వాసరాహిత్య తీర్మానం

పంచాయతీ సర్పంచ్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికల విధానం ప్రవేశపెట్టబడి నందున సర్పంచ్‌పై సభ్యులు విశ్వాస రాహిత్య తీర్మానాలను ప్రతిపాదించు నిబంధన తొల గించబడినది. ఇప్పుడు ఉప సర్పంచ్‌పై మాత్రమే సభ్యులు విశ్వాస రాహిత్య తీర్మా నము ప్రతిపాదించవచ్చును. దీనికి సంబంధించిన నిబంధింపులు 245వ విభాగంలో వున్నాయి.

ఉప సర్పంచ్ పట్ల తమకు విశ్వాసం లేదని ప్రకటించదలచుకున్న సభ్యులు పాత చట్టంలోని 51వ విభాగం కింద జారీ చేసిన నియమావళికి అనుబంధిం చబడిన తీర్మానపు నకలును కూడా జతపరచాలి. ఈ నోటీసుపై పంచాయతీ మొత్తం సభ్యుల సంఖ్యలో సగానికి తగ్గని సభ్యులు సంతకం చేయాలి. నోటీసు అందిన తరువాత సంబంధింత అధికారి సదరు ప్రతిపాదనను చర్చించి తగు నిర్ణయం చేయుట కొరకు తనకు నోటీసు అందిన 30రోజుల లోగా పంచాయతీ సమావేశం ఏర్పాటుచేసి, 15 స్పష్టమైన రోజుల గడువుతో సభ్యులందరికీ పంపిస్తాడు. ఏదైనా న్యాయస్థానం ఉపసంహరించుకొన్న తరువాత సదరు అధికారి పై విధంగానే సభ్యులందరికి మరొక నోటీసు పంపిస్తాడు. ఆ సమావేశానికి పంచాయతీలో అప్పట్లో పదవులలో వున్న మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట రెండువంతుల సభ్యులు హాజరై తీర్మానాన్ని సమర్థించాలి. ఈ సమావేశంలో సస్పెన్షన్‌లో వున్న సభ్యులు కూడా పాల్గొనవచ్చు. ఈ సమావేశానికి పై అధికారి అధ్యక్షత వహిస్తాడు. సమావేశం ప్రారంభం కాగానే ప్రతిపాదిత తీర్మానాన్ని ఓటింగ్‌కు పెడతారు. పంచాయతీ సభ్యుల సంఖ్యలో మూడింట రెండువంతులకు తగ్గని సభ్యులు తీర్మానాన్ని బలపరిచినప్పుడు ఆ అధికారి ఆతీర్మానం నెగ్గినట్లు ప్రకటిస్తాడు. ఈ విషయం ఆ అధికారి నుండి నివేదిక అందగానే ఉప సర్పంచ్‌ను పదవి నుండి తొలగిస్తూ కలెక్టర్ ప్రకటన జారీచేస్తారు. అయితే లోగడ మాదిరిగా కాకుండా పంచాయతీరాజ్ చట్టం 245వ విభాగంలో "మొత్తం సభ్యుల సంఖ్య"అంటే అప్పట్లో కాళీగావున్న స్థానాలతో నిమిత్తం లేకుండా సంబంధిత పదవికి (ఇక్కడ ఉపసర్పంచ్ పదవి) జరుగు ఎన్నికలలో ఓటు వేయుటకు హక్కుగల సభ్యులు (సర్పంచ్‌తో సహా) అని వివరించడం జరిగింది.

నిర్ణీత సభ్యులు ఆ తీర్మానాన్ని బలపరిచనప్పుడు ఆ తీర్మానం వీగిపో యినట్లే. ఆ తరువాత ఆ ఉపసర్పంచ్‌పై ఆయన పదవీకాలంలో విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపా దించరాదు. అదేవిధంగా ఉపసర్పంచ్ పదవీస్వీకారం చేసిన తేదీ నుండి రెండు సంవత్సరాల లోగా అటువంటి తీర్మానాన్ని ఆయనపై ప్రతిపాందించరాదు. తీర్మానం నెగ్గిన వెంటనే ఉపసర్పంచ్ తన స్వాధీనంలోగల పంచాయతీ రికార్డులను, ఆస్తులను సర్పంచ్‌కిగాని, సంబంధితపంచాయతీలవిస్తరణాధికారికిగాని అప్పగించాలి.

పంచాయతీ సమావేశ నిర్వహణ ఎలా

అధ్యక్షత వహించు సభ్యుని విచక్షణాధికారానికి లోబడి ప్రజలందరూ పంచాయతీ సమావేశాలకు ప్రేక్షకులుగా హాజరుకావచ్చు. పంచాయతీ ముందు చర్చకు వచ్చు ప్రతి విషయం సమావేశానికి హాజరై ఓటింగ్‌లో పాల్గొన్న మెజారిటీ సభ్యుల అభిప్రాయం ప్రకారం నిర్ణయించబడుతుంది. ఏదైనా ఒక అంశంపై సరిసమానంగా ఓట్లు పడినప్పుడు అధ్యక్షత వహించుసభ్యునికి కాస్టింగ్ ఓటు వేసే అధికారం లభిస్తుంది. అప్పుడు ఆయన ఈ అధికారాన్ని వినియోగించుకోవాలి. ఏదైనా ఒక తీర్మానం ఏకగ్రీవంగా సభ్యులంతా ఆమోదించినప్పుడు, ఆ తీర్మానానికి అనుకూలంగానూ, వ్యతిరేకంగానూ ఓటు వేసిన సభ్యుల పేర్లను నమోదుచేయాలి. అనాటికి పంచాయతీలోగల సభ్యులలో మూడవవంతుమంది హాజరైనప్పుడు తప్ప సమావేశాలలో ఎట్టి నిర్ణయం తీసుకొనరాదు. సమావేశానికి నిర్ణయించబడిన సమయం నుండి అరగంట లోపుగా అప్పుడు పంచాయతీలో వున్న సభ్యులలో మూడవవంతు సభ్యులు హాజరుకాకపోయినప్పుడు ఆ సమావేశాన్ని వాయిదా వేయాలి. దీన్నే కోరం (అంటే సమావేశం జరగడానికి అవసరమైన కనీస సభ్యుల సంఖ్య) అంటారు. ఉదాహరణకు: ఒక పంచాయతీ మొత్తం సభ్యుల సంఖ్య పదమూడు అనుకోండి. సభ్యుల స్థానాలలో రెండు ఖాళీగా వున్నాయనుకోండి. అప్పుడు పంచాయతీలో వున్న సభ్యుల సంఖ్య పదకొండు మాత్రమే. పదకొండులో మూడవవంతు, అంటే ముగ్గురు సభ్యులు హాజరైతే కోరం అయినట్లే. సమావేశాలకు సంబంధించి కోరం నిర్ణయించేటప్పుడు శేషం వస్తే దాన్ని ఒకటిగా భావించాలని సంబంధిత నియమాలలో ప్రత్యేకంగా నిబంధించలేదు గనుక అలక్ష్యం చేయాలి. కోరం లేనప్పుడు సమావేశం ప్రారంభమగుటకు నిర్ణయించిన సమయం నుండి అరగంట వరకు వేచి వుండాలి. హాజరైన సభ్యులు మరికొంతసేపు వేచి వుండుటకు సమ్మతిస్తే అరగంటకు మించి కూడా వేచి వుండవచ్చు. అధ్యక్షత వహిస్తున్న సభ్యుడు హాజరుపట్టీలో సమావేశానికి హాజరైన సభ్యులందరితో సంతకాలు చేయించాలి. సభ్యులు సమావేశానికిహాజరైన సమయాన్ని, సమావేశాన్ని విడిచివెళ్లిన సమయాన్ని హాజరుపట్టీలో నమోదు చేయాలి.

ఈ సందర్భంలో కోరంను గురించి ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన వివరణ చాలా ఆసక్తికరంగా వుంది. ఈ వివరణ మెమో నెం. 72054/ పంచాయతీలు-4/85-1, తేదీ: 27.2.87 ద్వారా జారీ చేయబడింది. దీనికి 1979లో ఇవ్వబడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు (2 ఎ.ఎల్.టి.88, ఎన్.ఆర్.సి) ప్రాతిపదిక, పంచాయతీలోగల సభ్యులందరూ రాజీనామా చేసినందువలన సర్పంచ్ ఒక్కడే మిగిలిపోయాడు. అయినప్పటికీ పాత చట్టంలోని 1వ షెడ్యూల్-7వ నియమం ప్రకారం సర్పంచ్ ఒక్కడే హాజరై సమావేశాలు జరుపుకొన్నా వాటికి కోరం ఉన్నట్లేనని, కాబట్టి అలాంటి సందర్భాల్లో పంచాయతీని రద్దు చేయడానికి తగు కారణాలు లేవని హైకోర్టు అభిప్రాయపడింది. కాబట్టి కోరంను లెక్కించేటప్పుడు అప్పట్లో పంచాయతీకి గల సభ్యులలో (సర్పంచ్‌తో సహా) మాత్రమే మూడవ వంతు తీసుకోవాలి గాని, పంచాయతీకి మంజూరైన మొత్తం సంఖ్యాబలంతో కాదు. ఈ సందర్భంలో సభ్యులందరూ ఎందుకు రాజీనామా చేసినట్లు? తామందరూ రాజీనామా చేస్తే, సమావేశాలకు కోరం వుండదని, సర్పంచ్ ఒక్కడే సమావేశాలు జరుపలేడని, అందువలన పంచాయతీ రద్దు చేయబడుతుందనే పొరపాటు అభిప్రాయంతో వారు రాజీనామా చేశారు. హైకోర్టు తీర్పు దానిననుసరించి ప్రభుత్వం ఇచ్చిన వివరణ మూలంగా వారనుకొన్నది జరుగకపోగా, వారి పదవులే పోయాయి. సర్పంచ్ తన పనులను నిరాటంకంగా చేసుకుంటూనే వున్నాడు.

అప్పుడు పంచాయతీలో వున్న సభ్యులలో మూడవవంతు సభ్యులు వ్రాత పూర్వకంగా కోరినప్పుడు కార్య నిర్వాహక అధికారి పంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. దీన్నే రిక్విజిషన్ సమావేశం అంటారు. రిక్విజిషన్ నోటీసులో ఎప్పటిలోగా మరియు ఎందునిమిత్తం సమావేశాన్ని ఏర్పాటు చేయవలెనో తెలియపర్చాలి. సమావేశానికి ప్రతిపాదించబడిన తేదీకి స్పష్టమైన పదిరోజుల ముందు రిక్విజిషన్‌ను సర్పంచ్‌కుగాని, కార్యనిర్వాహక అధికారికిగాని లేక అప్పుడు ఆఫీస్ ఇన్‌చార్జిగా ఉన్న వ్యక్తికిగాని అందజేయాలి. రిక్విజిషన్ అందిన తేదీ నుండి 5 రోజులలోగా రిక్విజిషన్‌లో పేర్కొనబడిన తేదీనగాని లేదా అంతకు ముందు గాని కార్యనిర్వాహక అధికారి సమావేశం ఏర్పాటు చేయకపోతే రిక్విజిషన్ ఇచ్చిన సభ్యులే ఆ సమావేశాన్ని ఏర్పాటుచేసుకొనవచ్చు. అయితే వారు మిగిలిన సభ్యులకు కూడా సమావేశం తాలూకు ఎజెండా, నోటీసు అందజేయాలి. రిక్విజిషన్ సమావేశాన్ని పంచాయతీ కార్యాలయంలో తప్ప మరొకచోట జరపరాదు.

కార్యనిర్వాహక అధికారి గ్రామసభ సమావేశాలను కూడా ఏర్పాటుచేయాలి. గ్రామసభలో పంచాయతీ ఓటర్ల జాబితాలో పేర్లుగల వ్యక్తులందరూ సభ్యులే. గ్రామ సభల సమావేశాలను ప్రతి సంవత్సరం రెండు సార్లు జరపాలి. సభ్యులందరూ అత్యంత అనుకూలంగా వున్న కాలంలోను, సభ్యులంతా పాల్గొనుటకు వీలుగా వున్న ప్రాంతంలోను సమావేశాలను ఏర్పాటు చేయాలి. పంచాయతీలో ఒకటికన్నా ఎక్కువ గ్రామలు ఉంటే అట్టి గ్రామాలన్నింటిలోను వరుసగా ఒకదాని తరువాత మరొక గ్రామంలో ఈ సమావేశాలను ఏర్పాటు చేయాలి. ఈ సమావేశాలకు సంబంధించిన ఎజెండా, నోటీసు సమావేశం తేదీకి స్పష్టమైన రెండురోజుల గడువుతో దండోరా మూలంగాను, గ్రామంలోని ముఖ్య ప్రాంతాలలో అంటించడం ద్వారాను ఇవ్వాలి. గ్రామసభ సభ్యులలో పది శాతం సభ్యులుగాని, 50 మంది సభ్యులుగాని, ఏది ఎక్కువైతే అంతమంది సభ్యులు కోరినప్పుడు గ్రామసభ సమావేశాన్ని ఏర్పాటుచేయాలి. అట్టి సమావేశాన్ని కార్యనిర్వాహక. అధికారి ఏర్పాటు చేయకపోతే, అవసరమైన నోటీసు ఇచ్చిన మీదట ఆ సభ్యులే ఆ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. సమావేశం ముందు వుంచబడిన అంశాలపై ఉపన్యాసాల ద్వారా వెల్లడగు సభ్యుల అభిప్రాయం ప్రకారం నిర్ణయాలు జరగాలి. సమావేశం పూర్తికాగానే అధ్యక్షత వహించిన సభ్యుడు గ్రామసభ తీర్మానాలను చదివి వినిపించి సభ్యుల ఆమోదాన్ని పొందాలి. ఆమోదాన్ని సూచిస్తే సభ్యులంతా చేతులు ఎత్తాలి. సమావేశం ముందు వుంచబడిన విషయాలపై సభ్యులు వేసిన ప్రశ్నలకు అధ్యక్షత వహిస్తున్న సభ్యుడు జవాబులు చెప్పాలి. హాజరైన సభ్యుల సంతకాలను హాజరు పట్టీలో చేయించాలి. సమావేశంలో సభ్యులు చేసిన సూచనలను అధ్యక్షత వహించిన సభ్యుడు తగు పరిగణనకోసం మరుసటి సమావేశంలో పంచాయతీ ముందు వుంచాలి.

(మిగతా 126 పేజీలో)

ఓపెన్‌స్కూళ్ల ద్వారా సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తాం

రానున్న మూడేళ్ళలో అందరికి విద్య నేర్పించడానికి ఓపెన్ స్కూళ్ళను ప్రారంభిస్తున్నామని, వాటి ఫలితాలు ఆశించిన మేరకు ఉండగలవని జిల్లా విద్యాధికారిణి శ్రీమతి దాసరి కమలకుమారి అన్నారు. 2000 సంవత్సరం నాటికి రాష్ట్రంలో చదువురానివారు వుండకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఓపెన్‌స్కూల్స్ పథకం ద్వారా అందరికీ విద్య నేర్పించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. 10 ప్రాజెక్టుల కింద 945 ఓపెన్ స్కూల్స్‌ను ప్రారంభించి ప్రతి ఒక్కరికి ఐదోతరగతి వరకు ప్రాథమిక విద్య భోధిస్తామని, మధ్యలో చదువు ఆపివేసిన బాలికలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

శ్రీమతి కమలకుమారి
డి.ఇ.ఓ.

గతంలో చేపట్టిన అనియత విద్యాపథకంలా కాకుండా ఈ పథకం కింద చదువుతున్న వారికి పుస్తకాలు ఇళ్ళకు సరఫరా చేస్తామని, రెండు సంవత్సరాలు చదివిన వారికి సర్టిఫికెట్లు ఇస్తామని ఆమె తెలిపారు. ఓపెన్ స్కూల్స్ కార్యక్రమానికి ప్రపంచబ్యాంకు ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. ఓపెన్ స్కూల్స్‌లో బోధించే పాఠ్యాంశాలలో ప్రస్తుత పాఠ్యాంశాల్లోని 30శాతం సిలబస్‌ను తొలగించారన్నారు.

ఎస్.ఎస్.సి. ఫలితాల్లో మెరుగుదల

1994లో ఎస్.ఎస్.సి. పరీక్షల్లో మెదక్‌జిల్లాలో 48.3శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, 1995లో 56.7శాతం, 1996లో 58.8శాతం, 1997లో 53.2శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈసారి ఎస్.ఎస్.సి. పరీక్షల్లో జిల్లాకు రెండు స్టేట్‌ర్యాంకులు వచ్చాయని, 7వ ర్యాంకు, 9వ ర్యాంకు సాధించగలిగామని అన్నారు. ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణతలో బాలికలదే పైచేయిగా ఉందని, 1994లో బాలికల్లో 55.9శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 46.5శాతం ఉత్తీర్ణత సాధించగలిగారని చెప్పారు. 1995లో 50.1శాతం బాలికలు, 55.9శాతం బాలలు, 1996లో 58.4శాతం బాలికలు, 58.4శాతం బాలురు, 1997లో 53.1శాతం బాలికలు, 53.3శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది రెసిడెన్షియల్ పాఠశాలలు వున్నాయి. వాటిలో రాష్ట్ర గురుకుల పాఠశాలలు మూడు కాగా అందులో రెండు బాలుర, ఒక బాలికల పాఠశాల వున్నాయి. సాంఘిక సంక్షేమ శాఖ వారి గురుకుల పాఠశాలలు ఐదు వుండగా, వాటిలో మూడు బాలుర, రెండు బాలికల పాఠశాలలు వున్నాయని శ్రీమతి కమలకుమారి తెలిపారు. జిల్లావ్యాప్తంగా వున్న పాఠశాలల్లో 7,73,537 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో ఎస్.ఎస్.సి.లో వెనకబడి వున్న విద్యార్థులను మెరుగుపర్చడానికి ఒక్కో పాఠశాలలో మూడుచొప్పున విద్యార్థుల బ్యాచ్‌లను చేసి ప్రత్యేకంగా పాఠ్యాంశాలు చెప్పున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఏ పాఠ్యాంశంలో వెనుకబడి వున్నారో ప్రత్యేకంగా ఆ అంశాన్ని బోధిస్తున్నారని అన్నారు. గత పదేళ్ళ ఎస్.ఎస్.సి. పరీక్ష పేపర్లను తీసుకొని విద్యార్థులకు ఆ ప్రశ్నలను బోధిస్తూ, ఈసారి 80శాతం ఉత్తీర్ణతకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. జిల్లాలో లెక్కలు, సైన్సు టీచర్ల కొరత అధికంగా వుందని, పాఠశాల భవనాల కొరత వుందని అన్నారు.

